ఆంధ్రపత్రిక

విడిప్రతి వెల నాలుగు రూపాయలు!

సంపుటం 82 | స్థాపితం 1908 బొంబాయి : 1914 మద్రాసు | సంచిక 35

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

(1938-1972 సంపాదకులు : శివలెంక శంభుప్రసాద్)

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ-3, ఫోన్‌లు : 75667, 61247, 61248

వీక్లీ పోస్ట్

భానుప్రియ

ఈ వారం గళ్ళనుడికట్టు లేని లోటు స్పష్టంగా కన్పిస్తోంది. నేటి పంజాబ్ పరిస్థితిపై మీ సంపాదకీయం నేటి కుహనా రాజకీయాలకు దర్పణం పట్టింది. కాని అక్కడి సమస్యలు తీరడానికి తగు పరిష్కారం సుదూర తీరంలో కానరాదు. టెర్ర రిస్టుల ఆగడాలు ఆగేదెప్పుడు? అది ఏ ప్రభుత్వమూ చెప్పలేదు. యువ కవితలకు మీ ప్రోత్సాహం ఇతర పత్రికలకు అనుసరణీయం. "ద్రౌపది", "హిట్ లిస్టు", స్వచ్ఛంగా, స్వేచ్ఛగా సాగేసెలయేరులు.

–బి. ఆర్. మూర్తి, మచిలీపట్నం.

ప్రయోగం

గత 82 సం. లుగా నిరాటంకంగా వెల్వడుతున్న "ఆంధ్రసచిత్ర వారపత్రిక"కు వారపత్రికా రంగంలో ఒక సముచిత స్థానం కలదంటే ఆశ్చర్య పోనక్కర్లేదు! కాగా నవ సంపాదకుల సారథ్యంలో పత్రిక బహుళ ప్రజాదరణ చూరగొందన్న మాట వాస్తవమైతే– వారి ఆకర్షణీయమైన పదప్రయోగంతో నిష్పక్షమైన సంపాదకీయం నేటి రాజకీయ కలుషిత వాతావరణంలో ఆహ్వానించదగ్గ "సుప్రయోగం"!

23–3–90 సంచికలో "గడియారాలు మారుతున్నాయి కాని కాలం మారటం లేదు" వ్యాసగుచ్ఛం – దాదాపు 5000 ఏళ్ళ నాటి సూర్య గడియారం మొదలు అధునాతన మైన క్వార్ట్జ్ గడియారం దాకా అత్యంత విలువైన సమాచారాన్ని అందించింది. జి. కె. ని ఇంప్రూవ్ చేసే ఇలాంటి కమెండబుల్ ఆర్టికల్స్‌ను కవర్ చేస్తున్నందుకు– కంగ్రాట్యులేషన్స్!!

టానా – ఆం. స. వా. ప. సంయుక్త సాహితీసంబరం పోటీలో నెగ్గిన "వాడేవీడు" కథ సగటు మనిషిపై పల్లె– పట్నాల వాతావరణ ప్రభావాన్ని ప్రస్ఫుటించింది– 'కిట్టయ్య' రాయలసీమ యాస రక్తి కట్టించింది!!!

–శ్రీధరాచార్యజ్యోషి. ఎ.,

("విశ్వశాంతి లేఖా రచయితల సంఘం" ఉపాధ్య క్షులు)

అయిజ

(74 వ పేజీ చూడండి)

పదండి లోపలికి!



ముఖచిత్రం: 'కుడి ఎడమైతే పొరపాటులేదోయ్' అంటున్న వాణీవిశ్వనాథ్ (ఫొటో: రామకృష్ణ)

64137

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్!

ఆంధ్రపత్రిక

ఎడిటోరియల్ అడ్వయిజర్: శివలెంక రాధాకృష్ణ ఎడిటర్: పీరాజీ ముద్రాపకుడు: ప్రచురణకర్త: శివలెంక నాగేశ్వరరావు

విజయవాడ 20-4-1990 శక సం. 1912 చైత్రమాసం 30వ తేదీ

హిమాలయాల వాడిలో అలజడి ఉధృతి

శ్రీ వి. పి. సింగ్‌గారు మొట్టమొదటిసారి అమృత్‌సర్ వెళ్ళి స్వర్ణదేవాలయాన్ని సందర్శించి తిరిగివస్తున్నప్పుడు - ఒక వయో వృద్ధుడు భద్రతాయేర్పాట్లను ఛేదించుకొని ముందుకువచ్చి ప్రధానమంత్రితో "స్వామీ - నువ్వు భింద్రేన్‌వాలాతో సంప్రదించు" అంటూ సలహాయిచ్చాడు. ఇది ఒక ఉన్మాద చర్యగా తీసి పారేయవలసిన అంశంకాదు. "భింద్రేన్‌వాలా"ను యింకా "సజీవునిగా" భావించే జనాభా చాలామంది పంజాబ్‌లో వున్నారు - ఉదాహరణకి ఎంతదూరమో వెళ్ళనక్కరలేకుండా యీ "వున్మాది" కొత్త ప్రధానమంత్రికి అభిముఖుడై వచ్చాడు. "మాన్ నామాన్ మైతేరా మెహమాన్" అంటూ వచ్చిన సిమ్రాంజిత్‌సింగ్ మాన్ ఉత్త మేకవన్నె పులి - కేవలం టెర్రరిస్టుల చేతిలో ఒక కీలుబొమ్మ! కృపాణం ధరించి పార్లమెంట్‌భవనంలోకి వెళ్తానంటూ బెదిరించి ఆ 'సాకు'తో తీవ్ర వేర్పాటువాదులకు మకుటంలేని మహారాజు అయిపోవడమే శ్రీ మాన్ లక్ష్యం. సిమ్రాన్‌జిత్‌సింగ్ మాన్ ప్రజాస్వామ్య అవ్యవస్థవల్ల - పంజాబ్‌లో రాష్ట్రపతిపాలన మీద తన "కత్తి దూస్తున్నట్లు" బయటికి కనపడుతున్నాడే తప్ప అతను ప్రచ్ఛన్నంగా వుంటూవున్న "భింద్రేన్" వారసుడు అన్నది యీమధ్యకాలంలో శ్రీ వి. పి. సింగ్‌గారికికూడా స్పష్టమైపోయింది. రాజ్యాంగాన్ని అధిగమించబోమని శ్రీ మాన్ అంటున్నమాటలు మొదటినుంచి "అంగిట్లో బెల్లం ఆత్మలో విషం"గా - కేంద్ర నాయకత్వం మాట తెలియలేదు కాని - సామాన్యులందరూ గ్రహిస్తూనేవున్నారు. కాశ్మీర్‌లో ఏనాడో తలయెత్తిన అర్థంలేని నినాద మొకటి యీ "మాన్" యివాళ పంజాబ్ లోకూడా తీసుకొనివస్తున్నాడు - దేశంలో వుండడమా మానటమా అన్నది "చిటికెలో" కొంతమంది స్వార్థపరులు కలిసి నిర్ణయించే విషయంగా యిటీవల చాలామంది ఉగ్రవాదులకు తోస్తున్నట్లుగావున్నది. అటు కాశ్మీర్‌లో దేశవ్యతిరేక ఉగ్ర రాబందులు స్వైరవిహారం చేస్తున్నాయి - ఈశాన్యభారతంలో దేశం నుంచి విడిపోవాలన్న "అంతర్జాతీయ కుట్ర"లు జరుగుతున్నాయి - పంజాబ్‌లో "టెర్రరిస్టులు" యించుమించు సమానాంతర పరిపాలన కొనసాగిస్తున్నారు. "అట్టు" అంచుకు చీమలుపట్టి కొరుకుతున్నట్లుగా యీ దేశ విద్రోహక ఉద్యమాలు సాగిపోతూవుంటే దేశంలోని వింధ్యకి యివతల నివసిస్తున్న జాతులవారికి ఆశ్చర్యాన్ని, ఆందోళనను కలిగిస్తున్నాయి!

ఏదో వొక ప్రాంతం - ఏదోవొక సమస్య - యేదోఒకవ్యాధి - పట్టిపీడిస్తూవుంటే దాన్ని "ఏకాకి"గా చేసి - ఏకోన్ముఖ యత్న కార్యకలాపాలు సాగించి - ఎదుర్కొనవచ్చుగాని హిమాలయ పర్వతసానువుల వొడిలో చల్లగావుండగల భారతదేశపు సరిహద్దు ప్రాంతాలన్నింటా మంటలుచెలరేగి కేంద్రప్రభుత్వమన్నా, వారి విధానాలన్నా విపరీతమైన అయిష్టం కానవస్తున్నట్లుగా రానురాను స్పష్టమవుతున్నది. అస్సాంలో "యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్" బర్మాలో శిక్షణపొందిన సాయుధులైన ప్రాణాలకు తెగించిన గెరిల్లాదళాలతో నిండివుండి దేశంనుంచి సర్వస్వతంత్ర అస్సాంను "విడిపించుకుపోతామంటూ" ప్రేలుతున్నది. పంజాబ్ టెర్రరిస్టుల ఆగడాలను - రాజకీయంగాకాని, అణచివేత చర్యలద్వారాకాని లేదా "విడగొట్టి విభజించి పరిపాలించే" కుటిల మార్గాలద్వారాగాని కేంద్రంలోవున్న నాయకత్వం లొంగదీసుకోలేకపోయింది. కేవలం పదవీ వ్యామోహ పునాదిగల రాజకీయ నీతిగల దేశంలో రాజకీయాలద్వారా జాత్యహంకార సమస్యలు పరిష్కరింపబడవు అన్న సంగతి యిప్పుడు రుజువైపోయింది! కాశ్మీర్‌లో "కిడ్నాప్‌లు" కిరాతక హత్యలు - సరిహద్దుల వెంబడి కవ్వింపుచర్యలు పంజాబ్‌లోని అల్లకల్లోలస్థితిని మరిపించుతున్నాయి! దేశ సమైక్యతకోసం యిష్టుల అనుయాయుల - ఆశ్రితుల గుంపులను ఏర్పాటుచేయడంద్వారానే - సమస్య పరిష్కరింపబడిపోతుంది అనుకోడం కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న "ఉష్ట్రపక్షి" విధానానికి మచ్చుతునక. ఇరుగుపొరుగు రాష్ట్రాలనుంచి ప్రజలు - అటూ యిటూ తిరుగాడవీలులేని "రవాణా విధానం"వున్న దేశంలోని ఉత్తరసరిహద్దుల వెంబడేవున్న దేశాలనుంచి, తర్ఫీదుపొందిన సాయుధులు - "దొంగసంచుల పైకం" కూడా దిగుమతి అయిపోతూవుంటే ప్రభుత్వం అక్కడి పరిస్థితులను చక్కబెడ్తున్నామంటూ పదేపదే ప్రకటనలు చేయటం బాగులేదు - పాకిస్తాన్ యుద్ధానికి "కాలు దువ్వుతున్నది" అని ప్రతిక్షణం చెబుతూ మనబుద్ధిని అటుమళ్ళించజేయడం జరుగుతున్న చరిత్ర.

పాకిస్తాన్ యిప్పుడు కాశ్మీర్ పంజాబ్‌లలో చేస్తున్న ప్రచ్ఛన్నయుద్ధం - విచ్ఛిన్నకర ఆగడాలు "యిపేచాలు" ఆదేశానికి పదివేలు. "మీసం మెలిత్రిప్పడానికి - యీ కుతంత్ర పటిమచాలు - వేరే సరిహద్దు రేఖ వెంబడే శతఘ్నులు ప్రేల్చి యుద్ధంచేసి అందులో వోడిపోడానికి ఆదేశం ప్రయత్నించకపోవచ్చునేమో......కాని దేశ సమగ్రతకోసం మనవారు - జాతి మత కుల ప్రాంతాలు ఆధారంగా నిర్మించుకున్న పునాదులే నేటి యిట్టి ఘోర దుర్భరస్థితికి కారణాలేమో? ఆలోచించారా? "కీలెరిగి వాతపెట్టలేని" వెనుకటి హోంమంత్రి బూటాసింగ్ పంజాబ్‌ను అగ్నిగుండంగా మార్చాడు - యిప్పుడు ముఫ్తీ మహమ్మద్ సయీద్ "కాశ్మీర్ రాష్ట్రాన్ని" కత్తులబావిగా కల్లోలసాగరంగా మార్చివేస్తున్నాడు. అస్సాం, కాశ్మీర్, పంజాబ్ సమస్యల అవగాహనకు వేరే మంత్రుల, నిపుణుల, వేగులసంఘాలు ఏర్పడి సత్వరం రంగంలోకిదూకి కృషిచేయవలసిన సమయం ఆసన్నమయింది. ఇవాళే యిప్పుడే ఆపని చేయాలి - ఒకరిపైపు ఒకరు వేళ్లు, దంతాలు, చూపించుకుంటూ కాలహరణంచేయక రాజకీయపార్టీలు అన్నీ చేతులు కలపాలి! "కమాన్ లెటజ్ మేకిట్ ఫాస్ట్"

[17-4'-90]

కొత్త (రకం) దోపిడి. సి.వి. సర్వేశ్వర శర్మ


సిమ్మెంటు రోడ్‌ను అనుకుని ఉన్న పెంకుటింటి అరుగుమీద కూర్చు న్నారు కోదండం, అమ్మిరాజు. అరుగుకు సమీపంలో రోడ్డుమీద వారిద్దరి సైకిళ్లు స్టాండు వేసి ఉన్నాయి.

ఎన్నో వాహనాలు, ఎందరో ప్రజలు నిరంతరం వెడుతున్నారు. ఎండకి ఎండుతున్నా, వానకి తడుస్తున్నా రోడ్డు చెక్కు చెదరటం లేదు. కోదండం అన్నాడు 'ధర్మ పెబువులు. సిమ్మెంటు రోడ్డు ఏయించి పున్యం కట్టుకున్నారు'. అమ్మిరాజు 'అవును' అన్నట్లు తలూపాడు.

ఇంట్లోంచి అరుగుమీదకు అడుగుపెడుతున్న చిట్టిబాబు ఆశ్చర్యంగా అమ్మిరాజు, కోదండం కేసి చూశాడు. 'దండాలండి బాబుగారు; వినయంగా అన్నారు ఇద్దరూ. చిట్టిబాబు తనకేసి తను ఒకసారి గర్వంగా చూసుకున్నాడు. ఇంట్లోంచి కుర్చీ తీసుకువచ్చి అరుగుమీద వేసింది సరోజ. లేని దర్జా ఒలకబోస్తూ కుర్చీలో చతికల బడ్డాడు చిట్టిబాబు. సరోజ తలుపునానుకుని నుంచుంది.

'ఎవడు ధర్మ పెబువులు. చెప్పు. ఈ సిమ్మెంటు రోడ్డు ఏయించి నాడా? గొప్ప అమాయుకులురా మీరు. ఈ రోడ్డు ఏయించినవాడు ఎవడు? ఆడి కుల గోత్రాలు ఎవడికి తెలీదు! ఈ రోడ్డు కాంట్రాక్టులో ఎంత మింగేశాడో తెలుసా? ' చిట్టిబాబు క్లాసుమొదలు పెట్టాడు.

సిమ్మెంటు రోడ్డును అనుకున్న ఇళ్లన్నీ చాలామటుకు మంచి భవంతులే. కాలం కలిసి రాక, గుర్తింపు నోచుకోని చిన్న సైజు రాజకీయ నాయకుడిగా చిట్టిబాబు మిగిలిపోయాడు. ఆదాయం వచ్చేమార్గం కోసం అన్వేషించకపోయినప్పటికి ఎలాంటి విషయాన్నైనా అవలీలగా మాట్లాడగల ధోరణిని మాత్రం బాగా అలవరచుకున్నాడు.



అందుకే చిట్టిబాబు అరుగుమీద ఎవరూ కూర్చోరు. కూర్చుంటే వాళ్ల చెవులు పని చెయ్యడం ఆగిపోయేదాకా వాళ్లని వదలడు. కోదండం, అమ్మిరాజులు చిట్టిబాబుని గుర్తించిన ఇద్దరు మనుషులు. అందుకే తన అభిమానుల దగ్గర విద్యలన్నీ ప్రదర్శిస్తూ ఉంటాడు చిట్టిబాబు.

అమ్మిరాజు, కోదండం కలసి వ్యాపారం చేసుకుంటారు. ఆ పట్టణంలో వారిద్దర్నీ ఎరగనివారు బహుశా ఎవరూ ఉండరు. ఎందుకంటే ఏదో ఒక వీధిలో 'పేపర్లు కొంటాం! చిత్తుకాగితాలు కొంటాం' అనే అరుపులు విని పిస్తూనే ఉంటాయి.

వాళ్ళిద్దరూ ఎంతో కష్టపడి తిరుగుతారు. చిత్తుకాగితాలు, పేపర్లు, వీక్లీలు, పుస్తకాలు ఒకటేమిటి కాగితాలున్న ఏది దొరికితే దానిని కొంటారు. ఎండా, కొండ తేడా లేకుండా కష్టపడతారు.

చిట్టిబాబు భార్య సరోజ. కొంతవరకూ చదువుకుంది. కాని భర్త ఇష్టప్రకారం గడప దాటి బయటకు వచ్చి నలుగురితో స్వేచ్ఛగా మాట్లాడదు. ఇప్పుడు సరోజను అందరూ చిట్టిబాబుగారి భార్య అని చెప్పుకుంటున్నారు. ఆమె తెలివికి ఆమెను వదిలివేస్తే సరోజ మొగుడిగా పదిమందికి తను పరిచయం అవుతాడనే భయం చిట్టబాబుకి లేకపోలేదు.

'అమ్మగారు పుస్తకాలు చూడండి' అమ్మిరాజు కొనుగోలు చేసిన చిత్తుకాగితాల కట్ట లోంచి పాత వీక్లీలను వేరుచేసి ఇచ్చాడు. సరోజ గుమ్మం లోపల కూర్చుని వీక్లీలు తిరగేయడం మొదలుపెట్టింది. రోడ్డున పోయే వారికి సరోజ ఏమి చూస్తోందో తెలియదు. ఎందుకంటే సరోజ చూస్తున్న వీక్లీకి బదులు గుమ్మం గడపరోడ్డు మీద వారికి కన్పిస్తుంది.

ఒకసారి చిట్టిబాబుని సరోజ అడిగింది. ' ఈ చిత్తుకాగితాలు కొని అమ్ముకునే కోదండం, అమ్మిరాజు చాలా కష్టపడతారు కదా! వాళ్ళు ఏమీ సంపాదించినట్లు కనబడరు. ఎప్పుడూ పాతబడిపోయిన పొట్టిలాగు, బాగా చిరిగిపోయిన చొక్కాలతో తినీ, తినక కళ్ళు లోతుకుపోయి ఎప్పుడూ దరిద్రంతో బాధపడుతున్నట్లు కన్పిస్తారెందుకని? '

'ఎవడి అదృష్టం ఆడిది. కాలం కలసిరాక మనం ఇలా ఉన్నాం. చిత్తుకాగితాల వ్యాపారం చేస్తున్న అప్పలస్వామి కాలు బయటపెట్టకుండా ఎంత సంపాదించాడు. అప్పలస్వామి కట్టిన మేడ చిత్తుకాగితాల మేడ- అంటారు. అప్పలస్వామి అదృష్టం అది. చిత్తుకాగితాల వ్యాపారం చేసే మేడ కట్టవచ్చునని ఎవడైనా ఈ వ్యాపారంలో దిగాడంటే ఆడు చిత్తయిపోతాడు. ' చిట్టిబాబు సరోజకు క్లాసు తీసుకుంటున్నాడు.

'అంతెందుకు! నా ఇషయం తీసుకో! అసలు నా పొజిషన్ ఎలా ఉండాలి. ఎలా ఉంది. మన కౌన్సిలర్ నా దగ్గర ఓసమాలు దిద్దాడు. ఆడి అదృష్టం బాగుంది మన అదృష్టం ఇట్టాగుంది' చిట్టిబాబు మాట్లాడుతున్నాడు.

'కూరమాడేటట్లుంది' అని సరోజవంటింట్లోకి వెళ్ళిపోయింది. గళ్లలుంగీ, జేబు బనీను వేసుకుని ఉంటాడు చిట్టిబాబు ఇంట్లో. బయటకు వెళ్ళేటప్పుడు పొడుగు చేతుల లాల్చీ, పైజామా వేసుకుని వెడుతూ ఉంటాడు.

అన్ని కాలాల్లోనూ ఎండ ఉండదు. మబ్బు రోజులు ఉంటాయి. ఎండరోజున అన్నీ ఎండబెట్టుకోవాలి. ప్రతి మనిషికి మబ్బురోజులుంటాయి. మబ్బు విడి ప్రకాశవంతమైన రోజులు వచ్చినపుడు మనిషి జాగ్రత్త పడాలంటాడు చిట్టిబాబు. సంఘంలో ఏవిధమైన స్థానం నోచుకోని చిట్టిబాబు ఆలోచనలన్నీ సరోజకు, కోదండం, అమ్మిరాజుల వంటి వారికే పరిమితం అయిపోతున్నాయి.

సరోజ కాపరానికి వచ్చి పదేళ్లయింది. పద్దెనిమిదవ ఏట పెళ్లయింది. ఈ పదేళ్ల లోను భర్తకు అనుకూలవతిగా ఎంతో పేరు తెచ్చుకుంది. సరోజకు పెళ్లయిన కొత్తలో ఒక రోజున ఒక వ్యక్తి తలుపు తట్టాడు. తలుపు తీసిన సరోజకు ఎదురుగా రాజశేఖర్ కన్పించాడు.

తన పేరు చెప్పుకున్నాడు. కొత్తగా టీచర్ ఉద్యోగంలో చేరినట్లు చెప్పాడు. ఉండేందుకు ఇల్లు కోసం వెతుకుతున్నట్లు, చిట్టిబాబుగారింట్లో ఒక పోర్షన్ అద్దెకు ఇస్తారని తెలిసిందని, చెప్పాడు.

చిట్టిబాబు సాయంత్రం వస్తారని వారితో మాట్లాడమని చెప్పింది. బ్రహ్మచారికి కొంప ఇస్తే కొంప మునుగుతుందని ఆ విధంగా ఎక్కడ, ఎప్పుడు ఎలా ప్రమాదాలు జరిగాయో ఒక మంచి క్లాసు తీసుకుని రాజశేఖర్ కి చెప్పాడు చిట్టిబాబు.


అదే వీధిలో చివర ఎక్కడో రాజశేఖర్ కు ఇల్లు దొరికింది. అమాయకంగా ఉండే రాజశేఖర్ రోడ్డున కాలినడకన స్కూలుకు వెళ్ళేవాడు. పదేళ్ళ కాలంలో రాజశేఖర్ లో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి.

రాజశేఖర్ సైకిలుమీద స్కూలుకు వెళ్లడం, ఖరీదయిన బట్టలు ధరించడం, స్కూటర్ కొనుక్కుని కొత్త పెళ్ళాన్ని ఎక్కించుకుని తిరగడం, అన్నిటికన్నామించి ఉన్నట్టుండి ఒక రోజున తన స్వంత గృహంలోకి గృహప్రవేశం చేయడం సరోజ కళ్లెదుట జరిగిన నిజం.

సరోజకు జవాబు దొరకని ప్రశ్నగా మిగిలింది. 'కష్టే ఫలి' అంటారు. కష్టపడుతున్న కోదండం, అమ్మిరాజులాంటి వాళ్ళు అలాగే ఉండిపోతున్నారు. రాజశేఖర్ లాంటివాళ్లు ఎలా ఉన్నతి సాధించగల్గుతున్నారు?

వేసవి ఎండ తీవ్రంగా ఉంది. చిట్టిబాబు అరుగుమీద కోదండం, అమ్మిరాజు కూర్చున్నారు. సరోజ తలుపు తీసింది. వాళ్లిద్దరకూ మంచినీళ్లు ఇచ్చింది. చిట్టిబాబు ఇంట్లోలేడు. ఎక్కడికో వెళ్లాడు. ఎండ తీవ్రతకు రోడ్డుమీద జన సంచారం ఎక్కువగా లేదు.

600 నాటౌట్!



ప్రముఖ మళయాళ నటుడు ప్రేమ్‌నజీర్ ఆరొందల చిత్రాల్లో నటించి ప్రపంచ రికార్డు సృష్టించాడు.

మళయాళ సినిమాలే కాకుండా తెలుగు, తమిళ, కన్నడ భాషా చిత్రాలలో ప్రధాన భూమికలను నిర్వహించిన ప్రేమ్ ఇరవై రెండవ యేడులోనే సినీరంగ ప్రవేశం చేశాడు.

ఎక్కువమంది హీరోయిన్లతో నటించిన రికార్డు కూడా ప్రేమ్‌నజీర్‌దేనట. ఒక్క షీలా అనే నటితో నే నూట పది మళయాళీ సినిమాల్లో హీరోగా నటించాడు. ఒకే సంవత్సరంలో ఎక్కువ సినిమాలు విడుదలైన ఘనత కూడా ప్రేమ్‌నజీర్‌కే దక్కింది. ఈ ప్రపంచ రికార్డుల హీరోకు పద్మభూషణ్ కూడా ప్రదానం చేయబడింది.

— స్కూటర్ వస్తున్న చప్పుడు. రాజశేఖర్ స్కూటర్ మీద ఎండలో ఎక్కడికో వెడుతున్నాడు. ముగ్గురూ చూశారు.

'బాబుగారు భలే నిక్కచ్చి మనిషి ' కోదండం అన్నాడు.

'అవును' అన్నాడు అమ్మిరాజు.

' నీకు ఎలా తెల్సు?' సరోజ అడిగింది.

'ఆరి లెక్క ఏరండి!' కోదండం అన్నాడు.

సరోజకు ఆసక్తి అధికమయింది. అయితే తన ఆసక్తి బయటపడకుండా విషయం తెలుసుకోవాలనుకుంది.

'స్కూల్లో మాష్టారు కదా!' సరోజ అంది.

'ఆరి దగ్గర ఎంతమంది చదువుకుంటారో తెలుసాండి. చాలామందిని ఆ బాబు వృద్ధిలోకి తీసుకువస్తారు.' అమ్మిరాజు అన్నాడు.

'ఒకసారి కోదండం ఆరి చేతిలో గొప్ప దెబ్బతినేశాడు' అమ్మిరాజు కోదండం కేసి చూసి నవ్వుతూ అన్నాడు.

' లేదండి అమ్మగారు! రూపాయి దబ్బులు లేకపోతే మా కష్టానికి ఫలితం ఏంటి చెప్పండమ్మా! ఒకసారి ఆరి ఇంట్లో పేపర్లు కొనడానికి ఎళ్లానండమ్మా. '

'ఊ! చెప్పు! వింటున్నాను' సరోజ అంది.

'మహాగొప్ప తెలివైన ఆసామీ! నా కేటుకు ఇట్టే పట్టేశాడు ఆ బాబు. నాతక్కెడ తప్పుడు తూకం పట్టేశారు. దండం పొట్టిగా ఉన్న తక్కెడలో పేపర్లు, పొడగు దండం ఉన్న వైపు తక్కెడలో తూకం రాళ్లు వేశాను. దయగల బాబు కాబట్టే రిపోర్టు ఇవ్వలేదు. ఆరంటే నాకు భలే భయం' కోదండం చెపుతున్నాడు.

'రిపోర్టు ఏమిటి?' సరోజ అడిగింది.

'తప్పుడు తూకం వేస్తే నేరం కదండి. శిక్షపడుతుంది. చాలా ఇసయాలు ఆ బాబుకి తెల్సు. చాలా భయం వేసింది ఆరు చెబుతూంటే. మొత్తంమీద నన్ను వదిలేసారండి. నేను కన్పిస్తే ఆ బాబు ఎంతో అభిమానంగా పలుకరిస్తారండి' కోదండం చెప్పాడు.

రాజశేఖర్ నిజాయితీ, మంచితనం అతనికి ఎంతో సహాయ పడుతున్నాయి. అందుకే ఉన్నతి సాధించగల్గుతున్నాడనుకుంది. ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క రకం. ప్రపంచం పలు వింతల మయం. ఆలోచించే కొద్దీ మనిషి ఊహకందని మనిషి మనస్తత్వాలు. సరోజ ఆలోచనలు అనేక రకాలుగా మొదలయ్యాయి.

రోజులు దొర్లిపోతున్నాయి. ఎవరి అదృష్టాలనుబట్టి వారి జీవితాలు దొర్లుతున్నాయి. ముష్టివాడు మొదలు జమీందారు వరకూ దైనందిన జీవితంలో కార్యక్రమాలను విధి

తప్పకుండా నిర్వహించుకుంటున్నారు. విధానాల్లో తేడా ఉండవచ్చు.

వేసవి ఎండల తీవ్రత తగ్గలేదు కాని ఎండాకాలం నిష్క్రమించే రోజులు వచ్చాయి. కోదండం, అమ్మిరాజు ఊరంతా తిరిగేరు. సేద తీర్చుకునేందుకు చిట్టిబాబు అరుగుమీద కూర్చున్నారు. అరుగువారగా రోడ్డు మీద సైకిళ్లు రెండూ స్టాండు వేశారు. సైకిలు కేరియర్ మీద కొనుగోలు చేసిన పుస్తకాలు, పేపర్లు ఎత్తుగా కట్టబడి ఉన్నాయి. పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు అమ్మిరాజు, కోదండం.

రాజశేఖర్ హడావిడిగా స్కూటర్ మీద వెడుతున్నవాడు సైకిలు వెనుక ఉన్న పుస్తకాలు చూసి ఆగిపోయాడు.

'కోదండం! ఈ పుస్తకాలు ఎవరు అమ్మారు?' రాజశేఖర్ అడిగాడు. సరోజ అనుకోకుండా కిటికీ దగ్గరకు వచ్చింది. వీధి తలుపు వేసి ఉంది. కిటికీ లోంచి చూస్తోంది. ఆమెకు రాజశేఖర్ కన్పిస్తున్నాడు. కాని రాజశేఖర్‌కి ఆమె కన్పించదు.

'దండాలు! బాబయ్యా! ఎవరు అమ్మారంటే ఏం చెప్పం బాబయ్యా! అనేక ఇళ్లు తిరుగుతాం! ఏం జ్ఞాపకం ఉంటుంది. ఏంటి బాబయ్యా' కోదండం భయంగా చెప్పాడు.

'ఆ పుస్తకాలు చూడనీ' రాజశేఖర్ దాదాపు పుస్తకాలు కట్ట విప్పే ప్రయత్నానికి వచ్చేశాడు.

'నేను తీసి ఇస్తానుండండి బాబయ్య ' అమ్మిరాజు పుస్తకాల కట్ట విప్పి ఇచ్చాడు.

'రెన్ అండ్ మార్టిన్ రాసిన ఇంగ్లీషు గ్రామరు పుస్తకం. స్టాటిస్టిక్సు పుస్తకం మంచి మంచి విలువైన పుస్తకాలు 'నాల్గున్నాయి' రాజశేఖర్ ఆశ్చర్యంగా చూశాడు.

నాల్గు పుస్తకాలలో రెన్ అండ్ మార్టిన్ గ్రామర్ పుస్తకం ఎవరు అమ్మారోగాని కొత్త పుస్తకం. చిత్తు కాగితాలతో అమ్మేశారు!

'ఇవి ఏంచేస్తారు?' రాజశేఖర్ అడిగాడు.

'ఏముంది బాబయ్యా. కిలో రెండు రూపాయలు' కోదండం అన్నాడు.

'కిలో మూడు రూపాయలు ఇస్తాను. ఈ పుస్తకాలు నాకు ఇవ్వండి' రాజశేఖర్ స్పీడుగా అన్నాడు.

'ఏరా? ' కోదండం అమ్మిరాజుకేసి చూశాడు.

'ఆడికి తెలీదు బాబయ్యా! ఈ పుస్తకాలు సగం రేటుకు కొనే ఆ సామీ ఉన్నాడు.



సౌందర్యానికి

- అరకప్పు పాలలో సగం నిమ్మపండు పిండి బాగా కలిపి, ఆ మిశ్రమాన్ని నిద్రపోయే ముందు ముఖానికి రాస్తే మృదువుగా, అందంగా, ఆకర్షణీయంగా ముఖం ఉంటుంది.
- నిమ్మకాయ బద్దని గోళ్ళ మీద రుద్దితే అవిఎంతో దృఢంగా వుంటాయి.
- నిమ్మరసం ఉడకబెట్టి చల్లారాక చర్మానికి రాసి గంట తరువాత స్నానం చేస్తే చర్మానికి బలం, సౌందర్యం చేకూరుతుంది. రోజూ చెయ్యొచ్చు.
- నిమ్మరసంలో తేనె కలిపి ఉపయోగిస్తుంటే శరీరం పైని నల్ల మచ్చలు ఉంటే పోతాయి.
- 2 వారాల కోసారి నిమ్మకాయ రసం రాసి వేడి నీళ్ళతో కాపడం పెట్టుకొంటే ముఖం ఎంతో మృదువుగా ఉంటుంది.
- నిమ్మరసాన్ని తలకు పట్టించి 2 గంటలు ఉండి తరువాత తలస్నానం చేస్తే వెంట్రుకలు సిల్కులా ఉంటాయి. చుండ్రు పట్టదు. జుట్టు రాలిపోదు.
- ముఖం జిడ్డు కారితే నిమ్మకాయ రసాన్ని రాస్తే జిడ్డు కారడం ఆగుతుంది.
- నిమ్మరసాన్ని పెరుగులో కలిపి మొహం శుభ్రం చేస్తే మొటిమలు, మచ్చలు, జిడ్డు తేలడం లాంటి బాధలుండవు. 15 నిముషాల తర్వాత మొహం కడగాలి.

ఆయనకు అమ్ముతాం' అమ్మిరాజు తన తెలివికి మురిసిపోతూ అన్నాడు.

చుట్టూ కలియచూశాడు రాజశేఖర్. ఎండ తీవ్రంగా ఉంది. జనసంచారంలేదు. తనను ఎవరూ గమనించటంలేదని రాజశేఖర్ గుర్తించాడు.

'నీ యిష్టం. వచ్చే డబ్బులు పాడుచేసుకోకు. కాని కొట్లో తూకానికి ఇచ్చేస్తే మాత్రం నాకు ఇచ్చెయ్. మూడు రూపాయలు ఇస్తాను కిలోకి' రాజశేఖర్ చెప్పాడు.

'తమరేం చేసుకుంటారు బాబు' ఆతృత ఉండబట్టలేక అడిగాడు అమ్మిరాజు.

'ఆ గొడవ నీకెందుకు. నీకు ఇష్టమైతే ఇయ్యి. లేకపోతే బాబుగారు వెళ్ళిపోతారు.' అన్నాడు కోదండం.

'సరుకు అడిది బాబయ్య ' వినయంగా చెప్పాడు కోదండం. క్షణం ఆలోచించాడు రాజశేఖర్.

'ఏమి చెయ్యదలచావ్. ఇస్తానంటే నాకు ఇయ్యి. లేకపోతే నీ యిష్టం!'

'తమరేం చేస్తారు?' అమ్మిరాజుకు తెలుసుకోవాలని ఉంది.

'నువ్వు అడిగావ్ కాబట్టి చెబుతున్నాను. అడగకపోయినా చెప్పాలనుకున్నాను. 'నీకు సంతానం ఎంతమంది? '

'ఇద్దరు కొడుకులు బాబు. '

'ఏం చేస్తున్నారు. '

'ఏం చేస్తారు బాబు. నాలాగే అళ్లు ఎక్కడో తిరుగుతూ ఉంటారు. '

'చదువు ఎందుకు చెప్పించలేదు. '

'డబ్బులేదు బాబు. '

'అదే విషయం నేను చెప్పాలనుకుంటున్నాను. డబ్బులేక నీ కొడుక్కి చదువు చెప్పించలేకపోయావు. కొంచెం డబ్బుండి పుస్తకాలు కొనుక్కోలేకబాధపడే పేదలు బోలెడుమంది ఉన్నారు. '

వినడానికి బాగుంది. న్యాయం కన్పిస్తోంది. ఇద్దరూ వింటున్నారు. సరోజ కూడా వింటోంది.

'నీకు బాధ కలిగితే ఎవరిని తిడుతున్నావ్. దరిద్రగొట్టు సమాజం అంటూన్నావు. సమాజం అంటే ఎవరు? నువ్వూ, నేను, ఇంకా మనలాంటి వారందరూ. ఏమంటావ్. '

'అవును బాబయ్య. '

'పేదవానికి సహాయం ఎవరు చేస్తారు. ప్రభుత్వం చేస్తోంది. సమాజంలో వ్యక్తులుగా మనం కూడా చెయ్యాలి. ఏమంటావ్. '

'నిజమే బాబయ్య. కాని పేదోళ్లం, చదువుకోని వాళ్లం మేము ఏమి చెయ్యగలం బాబు'కోదండం అమాయకంగా అడిగాడు.

'అదేం మాట కోదండం. చదువుకోని వాళ్లం చదువుకోనివాళ్లం అని పదిసార్లు అనుకుని మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోకండి. సమాజంలో ప్రతివ్యక్తికి విలువ ఉంటుంది. అంతవరకూ ఎందుకు గడ్డిపరక అని తేలికగా మాట్లాడతాం. పదిగడ్డిపరకలు కలిస్తే ఏనుగునే బంధించగలవు. '

'గొప్పగా చెప్పారు బాబు' కోదండం అన్నాడు.

'అసలు విషయానికి వస్తున్నా. మీది వ్యాపారం. రూపాయి లాభం వస్తే మీ వ్యాపారం చేసుకోవచ్చు. కిలో బరువుకు మీకు వచ్చే రెండు రూపాయలకన్నా ఒక రూపాయి ఎక్కువ ఇస్తానన్నాను. ఎందుకో తెలుసా. ఈ పుస్తకం పదహారు రూపాయలు. కాని నీ తూకం లెక్కలో కొంటే రూపాయికి వస్తుంది. '

అమ్మిరాజు వింటున్నాడు.

'ఒక రూపాయి ఖర్చు పెట్టేస్తోమత నాకు ఉంది. ఈ పుస్తకం నేను కొంటాను. ఒక పేద విద్యార్థికి దీన్ని ఉచితంగా ఇస్తాను. పదహారు రూపాయలు పెట్టికొని ఇచ్చే స్తోమత నాకు లేదు. నీ వృత్తి రీత్యా ఈ పుస్తకం నీ దగ్గరకు వచ్చింది. వ్యాపార పరంగా నీకు రూపాయి లాభం వస్తుంది. పేదవానికి చేసే సహాయంలో నీ సహకారం కూడా ఉన్నట్లవుతుంది. ఏ మంటావ్ ' అడిగాడు.

'నాకు చాలా హడావుడి పని ఉంది. అర్జంటుగా వెళ్లిపోవాలి. ఏదో ఒక విషయం చెప్పు. ' తొందర పెట్టసాగాడు రాజశేఖర్. అమ్మిరాజు ఏమి చెప్పటంలేదు.

ఒక విషయం చెబుతాను విను.నీ కొడుకు చదువుకుంటున్నాడనుకో. వాడికి ఈ పుస్తకం అవసరం. పదహారు రూపాయలు పెట్టికొనే తాహతు నీకులేదు. నాలాంటి వాడు ఎవడైనా ఈ పుస్తకం నీ కొడుక్కి ఊరికే ఇచ్చాడనుకో నీకు ఎంత బరువు తగ్గినట్లవుతుంది?

అమ్మిరాజు రాజశేఖర్ చెప్పిన మాటల్లో గొప్పదనం గ్రహించగల్గుతున్నాడు.


నీకొడుక్కి ఒక న్యాయం. మరొకరికింకొక న్యాయం కాదుగదా! ఆలోచించు. రాజశేఖర్ అన్నాడు.

అమ్మిరాజులో మార్పు వచ్చినట్లు లేదు.

"కోదండం. ఒక పని చెయ్యి. ఈ నాల్గు పుస్తకాలు నేను పట్టుకు వెళ్లిపోతున్నాను. అరగంటలో ఇంటికి వెడతాను. ఆలోచించుకో. నీకు ఇష్టం లేకపోతే పుస్తకాలు పట్టుకుపో" రాజశేఖర్ పుస్తకాలు స్కూటర్ ముందున్న పెట్టెలో వేసుకొని వెళ్లిపోయాడు.

రాజశేఖర్ విశాల భావాలు స్వయంగా అవగాహన చేసుకుంది సరోజ. పేదల పాలిటి పెన్నిధి రాజశేఖర్. అందుకే అంత ఉన్నతానికి వచ్చాడు. సమాజంలో దరిద్రాన్ని

నిమ్మ పండు



పెరుగుతో తల బాగా మర్దన చేసుకుని తలస్నానం చేస్తే ఆడవారి కురులు అందంగా, మృదువుగా, నిగనిగ లాడుతూ ఉంటాయి.

- తులసి ఆకులు నూరి అందులో నిమ్మరసం పిండి ముఖానికి రాయండి. ముఖం మీది మడతలు పోతాయి.
- ముఖంపై మొటిమలు వచ్చిన వారు సాయంత్రం పూట నిమ్మరసం కొద్ది రోజులు వ్రాస్తే తగ్గిపోతాయి.
- పళ్ళు ముత్యాల్లా మెరవాలంటే వారానికోసారి నిమ్మరసంలో ఉప్పును కలిపి పళ్ళుతో మితే తెల్లగా తళతళా మెరుస్తాయి.
- కొబ్బరి లేదా ఆలివ్ నూనెతో నిమ్మరసం కలిపి రోజూ తలకు రాసుకుంటే చుండ్రు పోతుంది. వెంట్రుకలు రాలకుండా ఉంటాయి.
- నిమ్మ బద్దలతో మొహం రుద్ది, నీటిలో నిమ్మరసం పిండి 10 నిముషాలాగి స్నానం చేస్తే చర్మవ్యాధులు రావు. ముడతలు, మచ్చలు, జిడ్డు పోతాయి.

–శ్రీమతి ఎ. సుబ్బలక్ష్మి





పెళ్ళిళ్ళోయ్!

రేఖ వివాహం అయింది. సోనమ్ పెళ్ళయ్యి వెళ్ళిపోబోతోంది. ఇప్పుడు కిమీ కాట్కర్ తనపెండ్లి విషయం ప్రకటించింది. ఇక మిగిలిందల్లా శ్రీదేవి, మీనాక్షి శేషాద్రి, అమృతాసింగ్. మరి వీళ్ళ పెళ్ళిళ్ళు ఎప్పుడు జరుగుతాయో! ఈ సంవత్సరం వీళ్ళకు అదృష్టం కలిసొచ్చే సంవత్సరంగా చిత్ర రంగంలో పెద్దలందరూ అనుకుంటున్నారు గాని మాధురీ దీక్షిత్‌కు అవకాశాలన్నీ వదిలేసి వీరంతా సంసార జంఝాటంలో పడిపోయేందుకు సిద్ధమవుతున్నారట. చిత్రసీమకు హీరోయిన్లు కరువైపోతున్న ఈ రోజుల్లో వీళ్ళందరికీ ఈ వైరాగ్యం ఎందుకొచ్చిందో ఎవ్వరికీ అంతు చిక్కటంలేదు.



పాత్రధారులంటే రాజశేఖర్‌లాంటి యువకులు ఎంతో అవసరం అనుకుంది సరోజ.

చిట్టిబాబుకి చెప్పింది. చిట్టిబాబు ఏదో క్లాసు తీసుకోబోయాడు. ఈ సారి సరోజ తీసుకుంది క్లాసు చిట్టిబాబు జీవితంలో ఎందుకుపైకి రాలేకపోతున్నాడో చెప్పింది. పేదలకు సహాయపడి వారికి సాంఘిక న్యాయం జరిగేందుకు కృషి చేయాలని ఉపన్యాసం దంచేసింది.

తెల్లబోయి చూస్తున్న చిట్టిబాబుకి చెప్పింది సరోజ. ఆరు నెలలు సహవాసం చేస్తే వీరు వారవుతారు. కాని మీరు నేను, నేను మీరు అయ్యేందుకు పది సంవత్సరాలు పట్టింది.

సరోజ సాధారణంగా మార్కెట్‌కు వెళ్లదు. ఎందుకంటే అన్నీ చిట్టిబాబు తీసుకువస్తాడు. చిట్టిబాబుకు పెద్ద సెంటిమెంట్. ఏ వస్తువైనా తీసుకువస్తాడు గాని గాజులు మాత్రం తను కొనడు. అవి మాత్రం సరోజ బ్యాంగిల్స్ దుకాణంకు వెళ్లి కొనుక్కుంటుంది.

సరోజ గాజులు కొనుక్కునేందుకు మార్కెట్‌కి వెళ్లింది. గాజులు రకరకాలవి చూస్తోంది. గాజుల దుకాణం ప్రక్కనే పుస్తకాల షాపు ఉంది. సరోజ కొట్టు వెలుపల నుంచుని తనపని చేసుకుంటోంది. రాజశేఖర్ వచ్చాడు. స్కూటర్ పుస్తకాలదుకాణం ముందు ఆపాడు.

స్కూటర్ ముందు భాగంలో ఉన్న పెట్టెలోంచి నాల్గు పుస్తకాలు తీసాడు. సరోజకు తెలియకుండానే ఆమె కళ్లు అటుకేసి తిరిగాయి. ఈ పుస్తకాలు ఎక్కడో చూసినట్లనిపించింది సరోజకు.

కొత్త (రకం) దోపిడీ

బాగా గుర్తు తెచ్చుకుంటోంది. పుస్తకాలు నాల్గు కొట్లో ఇచ్చేశాడు. షావుకారు పుస్తకాలు తీసుకున్నాడు.

"ఇవి బెస్టు పుస్తకాలు. నీ యిష్టం వచ్చినట్లు తగ్గించుకొంటే నేను ఒప్పుకోను. రెన్ అండ్ మార్టిన్ గ్రామరు పుస్తకం పదహారు రూపాయలు. నాల్గు రూపాయలు తగ్గించి పన్నెండు రూపాయలూ ఇవ్వాల్సిందే" రాజశేఖర్ చాలా నిక్కచ్చిగా చెబుతున్నాడు.

సరోజ చాలా ఆశ్చర్యపోయింది.

'బాబు వ్యాపారం కిట్టడంలేదు. మీమాట కాదనలేక ఇస్తున్నాను' షావుకారు పళ్లికిలించి మాట్లాడుతున్నాడు.

రాజశేఖర్ చెప్పినవన్నీ డైలాగులేనా? నిజజీవితంలో ఇంత నీచంగా ఉంటాడా? పైకి ఎక్కడా తన మరకల జీవితం కనబడకుండా ఎంత నిజాయితీగా కన్పిస్తాడు.

పేదల పేదరికాన్ని ఆసరా చేసుకుని అమ్మిరాజుకి నచ్చజెప్పి రూపాయికి కొన్న పుస్తకం పన్నెండు రూపాయలకు బజారులో అమ్ముతున్నాడు. పేదలపాలిటి పెన్నిధిగా రాజశేఖర్‌ని అమ్మిరాజు అందరకూ చెబుతున్నాడు. మంచి పబ్లిసిటీ.

కాని రాజశేఖర్ పేదల పేదరికాన్ని సొమ్ము చేసుకోగల నేర్పరి. సమాజంలో రాజశేఖర్ లాంటి వారు ఉంటే ఏమవుతుంది? ఆలోచించసాగింది సరోజ.

నాల్గురోజుల క్రితం రాజశేఖర్ లాంటి వ్యక్తులవల్ల సమాజంలో పురోభివృద్ధి ఉంటుందనుకుంది తను. కాని రాజశేఖర్ నిజస్వరూపం తెలిసిన తరువాత ఆ అభిప్రాయం ఎలా నిజమనుకోగలదు.

రాజశేఖర్ చదువుకున్న స్వార్థపరుడు. తన తెలివిని ఉపయోగించి సులువుగా చదువుకోని అమ్మిరాజును ఒప్పించాడు.

అందుకే చదువులేని జనాభా చదువుకున్న వారి చేతిలో సులువుగా పల్టీకొడుతున్నారు. సమాజసేవ గురించి ఉపన్యాసాలు దంచే రాజశేఖర్ ఆలోచనలో మార్పు తీసుకురావాలంటే ఎవరితరం.

చదువుకున్న రాజశేఖర్‌కు తను చేసే, తప్పు తప్పుగా కన్పించదు. అది తన తెలివికి ప్రతిఫలం అనుకుంటాడు. చదువుకున్న కారణంగా అతనికి తోచదు మరొకరు చెపితే వినడు.

చదువుకోని అమ్మిరాజు తనకు చెప్పగలిగిన వాడు చదువుకున్న మహారాజు అని నమ్మాడు. రాజశేఖర్ చెప్పినట్లు విన్నాడు. తప్పుడుతూకం అని హడలుగొట్టి కోదండాన్ని గుప్పిట్లో పెట్టుకున్నాడు రాజశేఖర్.


మనిషి డబ్బు సంపాదించి ఉన్నతుడయ్యాడనే తన భావం లోని దోషాన్ని దిద్దుకోవాలనుకుంది సరోజ. మొదటిసారిగా అనుకుంది ఈ సమాజానికి అసలైన సిసలైన ప్రమాదకారులు స్వార్థపరులని.

అది తన అభిప్రాయం. తన అభిప్రాయంలో న్యాయాన్యాయాలను మరికొన్ని అనుభవాలవల్ల నిర్ణయించుకోవాలనుకుంది సరోజ. ○



సీరియల్

సూపర్ హీరో



మన్నెం శారద

(గత సంచిక తరువాయి)

సరిగ్గా ఉదయం ఆరు గంటలకి కరుణాకర్ టాక్సీలో విజయేంద్ర ఇంటి ముందు దిగేడు.

అప్పటికేవిజయేంద్ర మేకప్‌తో షూటింగ్‌కి రెడీగా వుండి లాన్‌లో కూర్చొని కాఫీ తాగుతున్నాడు. ఎదురుగా అతని తల్లి నిఖిలేశ్వరి కూడ కూర్చొని వుంది. వారిద్దరూ ఏదో మాట్లాడుకుంటుండగా కరుణాకర్ సుడిగాలిలా వచ్చేసి నిఖిలేశ్వరి కాళ్ళని చుట్టేసు కొన్నాడు. ఆ ఆకస్మిక చర్యకి నిఖిలతో పాటూ విజయేంద్ర కూడ విస్తుపోయేడు.

"ఏం జరిగింది? పైకి లే ముందు!" అన్నాడు విజయేంద్ర కంగారుగా.

"ఏం చెప్పను! ఈ రోజు నా పెళ్ళి!" అన్నాడు కరుణాకర్ కన్నీళ్ళతో.

ఆ మాటకి తల్లీ కొడుకు అతని వైపు విస్తుపోయి చూశారు.

"వ్వాట్! ఏమంటున్నావు నువ్వు!" అని రెట్టించి అడిగేడు విజయేంద్ర.

"నిజమేరా! ఇంకో గంటలో శ్రీనగర్ వేంకటేశ్వర స్వామి గుడిలో నా పెళ్ళి!" అన్నాడు కరుణాకర్ ఏడుపు గొంతుతో.

"పెళ్ళి అని ఏడుస్తూ చెప్పే వెధవని నిన్నే చూశాను. ఇంతకీ నీ కాపెళ్ళి ఇష్టంలేదా?" అన్నాడు విజయేంద్ర కాస్త విసుక్కుంటూ.

"ఇష్టం లేకపోతే ఈ ఏడుపు దేనికి? మాది లౌ మ్యారేజ్. ఎటొచ్చీ పెద్దవాళ్ళకే ఇష్టం లేదు."

నిఖిల చిన్నగా నవ్వి "ఇంతకీ మీ రిద్దరూ మేజర్లేగా!" అనడిగింది.

"శుభ్రంగా!"

"మరిక భయం దేనికి? నిక్షేపంగా చేసుకోండి!" అందామె భరోసా ఇస్తున్నట్టుగా.

"కాని... పెళ్ళికి మీ రిద్దరూ రావాలి. మిమ్మల్ని ప్రత్యేకించి పిలిచే తీరిక లేకపోయింది. అనుకోకుండా రాత్రికి రాత్రి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది" అన్నాడు కరుణాకర్ విజయేంద్ర చేతులు పట్టుకొని ప్రాధేయ పూర్వకంగా.

"ఇప్పటి కిప్పుడెలా! నా కిప్పుడు పాట షూటింగ్ వుంది" అన్నాడు విజయేంద్ర ఇబ్బందిగా మొహం పెట్టి.

"ఒక్క క్షణం నిలబడి అక్షంతలు వేసి వచ్చెయ్! అదే నాకు పదివేలు. నువ్వు రాకపోతే నే నసలు పెళ్ళే చేసుకోను" అన్నాడు కరుణాకర్ మొండికేసినట్టు కుర్చీలో కూర్చొని.

"పద! అతనంత బ్రతిమాలుతుంటే కాదనడం బాగోదు. ఒక్క క్షణంలో తిరిగి వచ్చేద్దాం!" అని లేచి నిలబడింది నిఖిలేశ్వరి.

విజయేంద్ర కొంత అయిష్టంగానే కదిలేడు.

కరుణాకర్ టాక్సీ వెనుక విజయేంద్ర తల్లితో ఎక్కిన కారు ముందుకి సాగింది. మరో అయిదు నిముషాల్లో గుడి దగ్గర టాక్సీ, కారు ఆగేయి.

కరుణాకర్ గబగబా టాక్సీ దిగి వాళ్ళని ఆహ్వానించేడు!

వాళ్ళు గుడిలోకి ప్రవేశించేసరికి గుడి దగ్గర ఆహ్వానితులకి గులాబీ పూలు, కుంకుమ అందిస్తున్న కోకిలని చూడగానే విజయేంద్ర, నిఖిలేశ్వరి ఆశ్చర్యపోయేరు.

"కోకిలా! నువ్విక్కడ... మీ వూరెళ్ళిపోలేదూ!" అనడిగేడు విజయేంద్ర.

కోకిల మూతి ముడిచి "ఎందుకు వెళ్ళిపోవాలి?" అనడిగింది కోపంగా.

"దమయంతిగారు నువ్వెళ్ళిపోయేవనే అనుకొంటోంది. మీ వాళ్ళెవరో నీ కోసం ఆమెను వాకబు చేసేరట!" అంది నిఖిలేశ్వరి.

"ఆవిడకి నా గొడవ అనవసరం మేడమ్. కరుణాకర్‌గారి దయమీద నేను ఏ లోటూ లేకుండా బ్రతుకుతున్నాను. అవతల ముహూర్తం దాటి పోతుంది. లోనికెళ్ళండి" అంది కోకిల అసహనంగా.

విజయేంద్ర కోకిల వైపు కోపంగా చూశాడు.

నిఖిల కళ్ళతో నే కొడుకుని వారించింది.

వాళ్ళిద్దరూ లోనికెళ్ళేరు. నిజానికి అక్కడెవరూ ఆహూతులు లేనేలేరు. విజయేంద్ర అనుమానంగా చుట్టూ చూశాడు.

ఒక్క పురోహితుడు మాత్రమే మంత్రాలు చదువుతున్నాడు. వీడియో కెమెరా ఒకటి పెళ్ళి తంతుని షూట్ చేస్తోంది. విజయేంద్ర, నిఖిల ఒకరి మొహాలొకరు చూసుకున్నారు సాలోచనగా.

ఈలోగా కరుణాకర్ పెళ్ళి కూతురు మెడలో తాళి కట్టేసేడు.

వాళ్ళిద్దరూ విజయేంద్ర, నిఖిలేశ్వరి పాదాలకి నమస్కరించేరు.

కెమెరా ఆ తతంగాన్ని కూడ షూట్ చేసింది.

వాళ్ళిద్దరూ వధూవరులపై అక్షింతలు చల్లి శెలవు తీసుకొన్నారు.

దార్లో నిఖిలే అన్నది, "ఈ పెళ్ళి వ్యవహారం నా కేదో అనుమానంగా వుంది విజయ్! ఈ కరుణాకర్‌ది అసలే తోడేలు మొహం. ఆ పిల్లనేం మోసం చెయ్యడుకదా!" అని.

"నాకూ అదే అర్థం కావడం లేదు. ఈ కోకిల వాడి దగ్గర ఎందుకున్నదో కూడ తెలియడం లేదు. ఏదైనా మన కొచ్చిన నష్ట మేముంది. వాడు పెళ్ళికి

<u>ఇంతవరకూ సాగినకథ - *13:*</u> కాంట్రాక్టరు గోపాలరావుతో వివాహమై మనస్పర్థలు కారణంగా విడిపోయిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు నిఖిలేశ్వరి అనతి కాలంలోనే బిజీ హీరో అయిన తన కొడుకు విజయేంద్ర విజయావకాశాలను చూసి మురిసిపోతుంటుంది. సుధీర్- దమయంతి వివాహం చేసుకోవాలను కుంటారు. ఎన్నికల్లో గెలిచి హోం మినిస్టరయిన రాయుడు తన మేనకోడల్ని పెళ్లి చేసుకోమని సుధీర్‌ను అడుగుతాడు. విజయేంద్రతో తిరుగుతున్న కూతురు పీయూషకు తండ్రి దేహశుద్ధి చేస్తాడు.

ఆహ్వానించేడు, మనం వెళ్ళేం! అంతే!" అన్నాడు విజయేంద్ర.

నిఖిల తల పంకించింది.

* * * * *

సాయంత్రం ఆరు గంటలవుతుంటే ఒక రకమైన టెన్షన్‌కి గురి కాసాగింది దమయంతి.

సుధీర్ తనకి కొత్తవాడేం కాదు. అయినా హోటల్లో కలుసుకోవాలంటే ఏదో బెరకుగా వుంది. తననేకసార్లు అవుట్‌డోర్ షూటింగ్‌కి వెళ్ళినప్పుడు హోటల్లో బస చేసింది. ఒక కుటుంబంలోని వ్యక్తిలా తనని ఆదరించి చూసేది యూనిట్. తను గలగల లాడుతూ కబుర్లు చెబుతూ తిరిగేది. గణేశన్‌గారి వ్యక్తి అనో, మరేమోకాని ఎవరూ ఎప్పుడూ తనని తప్పుగా మాట్లాడి ఎరుగరు. నిజానికి ఈ సినిమా రంగంలో వ్యక్తులకన్నా బయటివారే ఎంత చదువుకొన్నా సినిమా మనుషుల గురించి చెడుగా మాట్లాడుతారని ఆమెకు తెలుసు. తమమీద స్కాండల్స్ రాసుకునే కొందరు పెళ్ళాం బిడ్డల్ని పోషించుకొంటారని కూడ ఆమెకు తెలుసు. అలాంటి వాళ్ళ కళ్ళలో పడితే ఏం జరుగుతుందో ఊహించుకొని మరింత భయానికి గురి కాసాగింది దమయంతి.

చివరికి ఏడు గంటలకి పది నిముషాలుండనగా ఆమె తన కారు తానే డ్రైవ్ చేసుకొంటూ హోటల్ వినోదిత వైపు బయల్దేరింది.

అప్పటికే కొద్దిగా చీకటి పడింది. ఆమె లేత గులాబీ రంగు చీర కొంగుని భుజాలమీదుగా కప్పుకొని రిసెప్షనిస్టు దగ్గర కెళ్ళి "రూమ్ నెంబర్ ఒన్నాట్ వన్‌కి కనెక్షన్ కావాలి" అనడిగింది సాధ్యమైనంత మెల్లిగా.

"మీ పేరు దమయంతి కదూ!" అనడిగిందామె స్పష్టమైన ఇంగ్లీషులో.

రిసెప్షనిస్టు మాట విని ఆమె కాళ్ళు సన్నగా వణికేయి.

అవునన్నట్టుగా తల వూపింది.

కాని దమయంతి అదృష్టవశాత్తు రిసెప్షనిస్టు తెలుగు అమ్మాయి కాకపోవడంతో దమయంతిని సినిమా తారగా ఏవిధంగానూ గుర్తించలేదు. పైగా దమయంతి చాల నిరాడంబరంగా వుంది. ఆమె పెదవులపై లిప్‌స్టిక్ పూత కూడ లేదు.

"అతను ఇప్పుడే ఏదో పనిమీద బయటికి వెళ్ళేరు. మీరువస్తే రూమ్ తాళాలు ఇవ్వమన్నారు. వెళ్ళి కూర్చోండి" అంది తిరిగి ఇంగ్లీషులోనే.

దమయంతి బ్రతుకుజీవుడా! అనుకొంటూ తాళాలు తీసుకొని లిఫ్ట్‌లో రెండవ అంతస్తుకి వెళ్ళింది.



సూపర్ హీరో

ఇంతవరకూ తానెవరి కంటా పడలేదని ఆమె మనసులో కొద్దిగా సంతోషపడింది కాని ప్రముఖ సినిమా జర్నలిస్టు శ్యామసుందర్ అక్కడే రిసెప్షన్‌కి కాస్త దూరంగా వున్న సోఫాలో కూర్చొని సినిమా మాగజైన్ అడ్డం పెట్టుకొని తననే గమనిస్తున్నాడన్న విషయం ఆమెకే మాత్రం తెలీదు.

శ్యామసుందర్ మస్తిష్కంలో అనేక ఆలోచనలు దొర్లసాగేయి.

దమయంతి ఫీల్డులో మంచి పేరుంది. మరామె అంత సరైన పేరు లేని ఈ హోటల్‌కి ఎందుకొచ్చినట్లు! పైగా పైన సెమినార్ హాల్లో ఏ సినిమా తాలూకు ఫంక్షన్స్ జరగడం లేదు. శ్యామసుందర్ స్కాండల్స్ సృష్టించి పొట్ట పోసుకునే మనిషి కాదు. ఎవరో రెండో తరగతి ప్రొడ్యూసర్ తన విడుదల కాబోయే సినిమా తాలూకు న్యూస్ యిస్తానంటే వచ్చేడతను. ఇంకా ప్రొడ్యూసర్ హోటల్‌కి చేరకపోవడంతో అతను హాల్లో కూర్చున్నాడు. అతను ఆలోచనగా ఎంట్రన్స్ వైపు చూశాడు. సుధీర్ హడావుడిగా వస్తూ అతని కళ్ళలో పడ్డాడు. వెంటనే అతనికి విషయం అర్థమయినట్లయింది. దమయంతి గురించి, సుధీర్ గురించి ఇండస్ట్రీలో ఇప్పటికే పుకార్లు వున్నాయి. ఒకసారి శ్యామసుందర్ సూటిగా సుధీర్‌ని నిలవేసి అడిగేడు.

"అవును. మేమిద్దరం త్వరలోనే వివాహం చేసుకోవాలనుకుంటున్నాం. వయసేని అప్పుడే ఆ సంగతి పత్రికలకి ఎక్కించండి. నేనే ప్రెస్ మీట్ పెట్టి చెబుతాను" అన్నాడు సుధీర్ నవ్వుతూ.

ఆ సంగతి గుర్తొచ్చింది శ్యామసుందర్‌కి.

ఇప్పుడు పలుకరించడం సభ్యత కాదని మళ్ళీ అతను పత్రిక చాటు చేసుకున్నాడు.

సుధీర్ శ్యామసుందర్ని గమనించలేదు. గబగబా అతనికి కొద్ది దూరంలో వున్న వ్యక్తి దగ్గరకెళ్ళి ఏదో మెల్లిగా మాట్లాడేడు. అవతలి వ్యక్తిని ఎన్నడూ చూసినట్లనిపించలేదు శ్యామసుందర్‌కి.

"మరేం భయంలేదు కదా!" అనడిగేడు అవతలి వ్యక్తి.

"నేనున్నానుగా". అతని భుజం చరచి వచ్చినంత వేగంగానూ వెను తిరిగి వెళ్ళిపోయేడు సుధీర్.

దమయంతిని కలవకుండా సుధీర్ వెళ్ళిపోవడం శ్యామసుందర్‌కి కాస్త ఆశ్చర్యమనిపించినా ఆ విషయం తనకి సంబంధించినది కాదని పుస్తక పఠనంలో మునిగిపోయేడతను.

మరో పది నిముషాల్లో తన ఎదుట వ్యక్తి లిఫ్ట్‌లో పైకి వెళ్ళడం అతను గమనించలేదు.

ఇంకో అయిదు నిముషాల్లో ప్రొడ్యూసర్ రావడంతో శ్యామసుందర్ అదే రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ వన్నాట్ ఫైవ్‌లోకి వెళ్ళిపోయేడు.

* * * * *

కూతురు ఇంకా తిరిగి ఇల్లు చేరలేదన్న విషయాన్ని మొదటంత సీరియస్‌గా తీసుకోలేదు

భారతీయ సినీమా మాట-పాటలతో శబ్దం జోడించి 1931 సం.లో ఆరంభమయింది. అదే సంవత్సరంలో తెలుగులో కూడా శబ్ద చిత్రంగా "భక్త ప్రహ్లాద" హెచ్.ఎమ్.రెడ్డి దర్శకత్వంలో తీయబడింది. ఈ చిత్రంలో కథానాయిక లీలావతి పాత్రను సురభి కమలాబాయి ప్రతిభావంతంగా నటించి అందరి దృష్టిని ఆకర్షించింది.

తర్వాత పాదుకాపట్టాభిషేకం, శకుంతల, ద్రౌపదీ మానసంరక్షణం, వీరాభిమన్యు, కీచకవధ, భక్తజయదేవ చిత్రాలలో ప్రధానపాత్రలు ధరించి నాటి సినీమా ప్రేక్షకుల అభిమాన తారగా భాసిల్లింది.

ఆ తర్వాత కాలంలో ప్రతినాయిక, ఉపనాయికగా కొన్ని చిత్రాల్లో నటించింది. 1950 దశాబ్దం నుంచి అమ్మ, అమ్మమ్మలాంటి వృద్ధపాత్రలెన్నో నటించింది.

లక్ష్మమ్మ, కీలుగుర్రం, పాతాళభైరవి, దేవదాసు, మల్లీశ్వరి, పత్ని, అగ్నిపరీక్ష, సంక్రాంతి, సౌభాగ్యవతి, చంద్రలేఖ, రామదాసు, సెభాష్ రాముడు ఇత్యాది చిత్రాలలో చిన్న- పెద్ద పాత్రల్లో కనిపించి ప్రేక్షకుల మన్ననలందుకుంది.

తెలుగు, తమిళం, హిందీ చిత్రాల నటిగా ఒకప్పుడు ఉన్నతస్థానం అలంకరించిన కమలాబాయి వృద్ధాప్యంలో ఆర్థికంగా దెబ్బతింది.

తన తొలి సినీమా అనుభవాలను ఒకసారి ఇలా వివరించింది :-

"ఆ రోజుల్లో శోకరస సన్నివేశాల్లో నటీనటులు గ్లిసరిన్ పెట్టుకొని ఏడ్చేవారు కాదు. శోక సన్నివేశాన్ని మననం చేసుకొని మూడ్ తెచ్చుకొని, సహజంగా నటించి కన్నీరు కార్చేవారు. మొట్ట మొదట నేను 'ప్రహ్లాద'లో 'పరితాపభారం' అనే శోక గీతాన్ని పాడాను. ప్లేబాక్ పద్ధతిలేని ఆ కాలంలో ఆర్కెస్ట్రా- మాకు కొంచెం దూరంలో వుండి పాటకు అనుగుణంగా వాయించేవారు. ఆ చిత్రానికి సంగీత దర్శకుడు హెచ్.ఆర్. పద్మనాభశాస్త్రి. నా కంఠస్వరాన్ని సంగీత దర్శకుడు, చిత్ర దర్శకుడు ఎంతో మెచ్చుకున్నారు. 'ప్రహ్లాద' చిత్రంలో నటించేందుకు ఒప్పుకున్న మొత్తం నా పాలవాడిక ఖర్చుకే సరిపోయింది. అది గమనించిన ఆ చిత్ర నిర్మాత మాణిక్యాలాల్ సేఠ్ నాకు వెయ్యి నూట పదహార్లు అదనంగా ఇచ్చి సంతోష పెట్టారు. చిత్రం పూర్తయ్యాక రైలుఖర్చులు కూడా ఇచ్చారు."

తెలుగు నాటకరంగంలో "సురభి నాటక మండలి" సుదీర్ఘ చరిత్ర కలిగి

రాజన్న. అతనికున్న వెయ్యి వ్యాపారాల్లో అదంత ముఖ్యమైన విషయంగా అతను భావించలేదు.

"గాంధీ ఇంటికెళ్ళిందేమో కనుక్కో" అన్నాడు భార్యని.

"ఫోను చేసేను. ఇంట్లో ఎవరూ లేరట. పీయూష, సుందరమ్మగారు ఊరెళ్ళేరని పనివాడు చెప్పేడు" అందతని భార్య ఆందోళనగా.

"మరి రజనికింకెవరైనా స్నేహితులున్నారా?". అతను సాలోచనగా అడిగేడు.

"నాకేట్టే తెలీదు. ఈ మధ్య తరచు బయటకెళ్తోంది. ఏవో కోసెట్లు తెచ్చుకొని చూస్తోంది" అందామె.

రాజన్న ఆలోచనలో పడ్డాడు. కొడుకు కూడ సమయానికి ఊళ్ళో లేడు. కనుసైగ చేస్తే నిముషాల మీద కూతుర్ని వెదికి పట్టుకు రాగల గూండాలున్నారు తన చేతిలో. కాని ఇది వ్యాపార వ్యవహారం కాదు. తన కుటుంబ పరువుకి సంబంధించిన సంగతి. కాని ఆలస్యమయ్యే కొలది కూతురు ఎలాంటి విషవలయంలో నన్నా చిక్కుకుంటే బయటికి లాగడం బహుతర కష్టంగా పరిణమించవచ్చు.

రాజన్న వెంటనే లేచి రిసీవర్ అందుకొని డయల్ చేసేడు.

అవతలి వైపు నుండి "హలో! గాంధీ స్పీకింగ్!" అని వినిపించింది.

రాజన్నకి ప్రాణం లేచి వచ్చినట్లయింది.

"హలో! గాంధీగారూ! నేను రాజన్నని మాట్లాడుతున్నాను" అన్నాడు.

"చెప్పండి!"

"చాల ముఖ్య విషయం. మా అమ్మాయి రజని కనబడటంలేదు".

"ఎప్పటి నుండి?"

"ప్రొద్దుటే గుడికి వెళ్తానని చెప్పి వెళ్ళిందట. ఇంతవరకు ఇంటికి రాలేదు. మీ ఇంటికి వెళ్ళిందేమోనని మా ఆవిడ ఉపేక్షించింది. తీరా ఎంక్వైరీ చేస్తే మీ ఆవిడా, పీయూష ఊరెళ్ళారని తెలిసింది" అన్నాడు రాజన్న.

"అవును. చాల రోజులుగా ఎక్కడికీ వెళ్ళక మా

నటువంటిది. ఈ సంస్థ మూలవిరాటుల యిన వనారస కృష్ణాజీరావు- వెంకుమాంబ దంపతులకు రెండవ సంతానంగా స్టేజ్ పై నాటక ప్రదర్శన జరుగుతుండగానే కమ లాబాయి జన్మించింది... బాల్యం నుంచి నాటకాల్లో వివిధ పాత్రలు పోషిస్తుండేది.

అందం, నటన, సుమధుర కంఠస్వరం కలిగిన కమ లాబాయి నిర్మాతల దృష్టిలో పడింది. తన ఇరవైఏట 'ప్రహ్లాద'లో నాయికగా నటించింది. బొంబాయిలో హిందీ చిత్రాల్లో నటించి పేరు-డబ్బు సంపాదించి విలాసంగా జీవితం గడిపింది.

వృద్ధాప్యం వచ్చేసరికి ఇబ్బందులకు గురికాక తప్పలేదు. కమలాబాయి అప్పుడు ఒక బ్యాంక్‌లో 30 వేల రూపాయలు ఫిక్సేడ్ డిపాజిట్ చేసింది. అయితే దుర దృష్టవశాత్తు ఆ బ్యాంక్ దివాలాతీయడం, గల్లంతు కావడంవల్ల తీరనినష్టానికి గుర యింది.

చిన్ననాటి నుంచి కళనే నమ్ముకొని, సుమారు అర్ధశతాబ్దంపాటు నాటక, సినీ మారంగపు నటిగా యావద్భారత ప్రేక్ష కజనాన్ని అలరించిన ఈ మహానటి తే 30-3-1971 దిన ఏలూరులో తన స్వగృ హంలో దైవసాన్నిధ్యం చేరుకుంది.

(ఈ ఫొటో అందజేసిన సురభి కమ లాబాయి పెంపుడు కూతురయిన పిళ్ళా సుశీలగార్కి కృతజ్ఞతలతో)

-సేకరణ: ఆరిపాక సూరిబాబు



ఆవిడ బోర్ ఫీలవుతుంటే నేనే పంపించేను. ఇంతకీ మీ అమ్మాయి వెళ్ళేటప్పుడు కారు తీసుకెళ్ళిందా?" అనడిగేడు గాంధీ.

"లేదు. ఆ సంగతి ఇప్పుడే తెలిసింది!" అన్నాడు రాజన్న.

"నేనిప్పుడే స్టేట్‌లోని అన్ని పోలీస్ స్టేషన్లకి వైర్‌లెస్‌లో ఈ విషయం తెలియజేసి ఇరవై నాలుగ్గంటల్లో మీ అమ్మాయిని భద్రంగా అప్పజెప్పే బాధ్యత నాది!" అన్నాడు గాంధీ భరోసాగా.

"గాంధీగారూ!" అన్నాడు రాజన్న ఆందోళనగా.

"చెప్పండి!".

"పోలీసు రిపోర్టు ఇస్తే అమ్మాయి భవిష్యత్తు దెబ్బతింటుందనే ఇంతసేపు తటపటాయించేను. లేకపోతే నా మనుషులే రాష్ట్రమంతటా గాలించి క్షణాల్లో నా కూతుర్ని ఇంటికి తేగలరు. తర్వాత అమ్మాయి బ్రతుకేమవుతుంది! ఎంత డబ్బున్నా చెడ్డ పేరు వస్తే దాన్ని పోగొట్టుకోలేం. మీరు దయచేసి చాల రహస్యంగా నా కూతురు విషయం తెలుసుకోవాలనే నా కోరిక!" అన్నాడు రాజన్న అర్థింపుగా.

గాంధీకి ఒక తండ్రి హృదయం అర్థమయింది.

"సరే, రాజన్నగారూ! నా శాయశక్తులా అత్యంత రహస్యంగా ఈ సంగతి ఎంక్వయిరీ చేస్తాను.

"ఎంక్వయిరీ కాదు. రేపొద్దుటికల్లా మా అమ్మాయి...."

"మీ గుమ్మంలో వుంటుంది!" అంటూ ఫోను పెట్టేసేడు గాంధీ.

రాజన్నకి మాత్రం క్షణక్షణానికి ధైర్యం దిగజారు తోంది. నిజం చెప్పాలంటే ప్రభుత్వమే అతని చేతిలో వుంది. కాని... నా కూతురు కనిపించడంలేదని పరువు వీధిన పెట్టుకోవడానికి మనస్కరించడం లేదు. కొంత తడవు వేచి చూస్తే రజని తనంతట తానుగా ఇంటికి రాగలదేమోనని ఆశ! నిజానికి తన కూతురు ఎంతో అమాయకురాలు! తెగించి ఏ తప్పూ చేయదని అతని ప్రగాఢ విశ్వాసం. అయితే మరి... తన మీద కక్షతో ఎవరైనా.... ఎవరికి తన మీద కత్తిగట్టగల ధైర్యం! అతని ఆలోచనల్లో అతనుండగానే ఫోను గణగణమని మోగింది. రాజన్న గబుక్కున పరిగెత్తినట్టు అడుగులేసి రిసీవర్ అందుకున్నాడు. అతని భార్య ఆదుర్దాగా అతని పక్కకి వచ్చి నిలబడింది.

"హలో!" అంది అవతలి కంఠం.

– "ఎస్. రాజన్న స్పీకింగ్!" అన్నాడతను. అవతలి కంఠం గాంధీది కాదని గ్రహించగానే నీరసంగా.

"నమస్కారం. నా పేరు కరుణాకర్ అంటారు".

రాజన్న ఆ పేరు వినగానే నొసలు చిట్లించి "మీరెవరో నాకు తెలీదు" అన్నాడు.

"మీరెవరో మాత్రం నాకు తెలుసు. ఇప్పుడు నేనెవరో కూడ మీరు తెలుసుకోబోతున్నారు. నేను మీ అల్లుణ్ణి!"

ఆ మాట వినగానే ఉలిక్కిపడ్డాడు రాజన్న.

"ఏం కూసావ్!" అన్నాడు వణికిపోతూ.

"తప్పు. అల్లుణ్ణి అలా నిందించినందు వలన పెనాల్టీ పెరిగి పోతుంది. ప్రొద్దుట సరిగ్గా ఏడు గంటలకి దేవుడు సమక్షంలో రజనిని నేను పెళ్ళి చేసుకున్నాను. ఎందుకైనా మంచిదని అర్జెంటుగా శోభనం కూడ జరిపించేసుకున్నాను" అన్నాడు కరుణాకర్ కూల్‌గా.

రాజన్నకి మనసంతా భగ భగలాడిపోయింది ఆ మాట వినగానే.

"నా కూతుర్ని తెచ్చి వెంటనే అప్పజెప్పక పోతే నిన్ను అరగంట టైములో ముక్కలు ముక్కలు చేయిస్తాను" అన్నాడు రౌద్రంగా.

"అనవసరంగా అల్లరి చేసుకోకండి మామయ్యగారూ! మీ అమ్మాయి మేజర్. ఆ సర్టిఫికెట్ నా దగ్గర సిద్ధంగా వుంది. అదీగాక నేనేం మీ అమ్మాయిని కిడ్నాప్ చేసి పట్టుకుపోయి తాళి కట్టలేదు. స్వయంగా ఆమె తనంతట తానుగా వచ్చి కోరి పెళ్ళి చేసుకొంది. మరి కాస్సేపటిలో మా వివాహ మహోత్సవం వీడియో కాసెట్, రజని తను నన్ను ఇష్టపూర్వకంగా పెళ్ళి చేసుకొన్నానని ఇచ్చిన స్టేట్‌మెంట్ తాలూకు ఆడియో కాసెట్ మీ చేతికి అందుతాయి. అప్పుడు కూడ నన్ను ముక్కలు చేయించాలని అనుకొంటే మీ ఇష్టం!" అంటూ రిసీవర్ పెట్టేసేడు కరుణాకర్.

రాజన్న గుండెలు మండిపోతున్నాయి. అమాయకురాలనుకొన్న తన కూతురు ఎంతకి తెగించింది. నోట్లో నాలుక లేనట్టుండే పిల్లకి ఇంత ధైర్యం ఎలా వచ్చింది!

"సాబ్!"

రాజన్న వెను తిరిగి చూశాడు.

గేట్‌మన్ తన చేతిలో పాకెట్ ఒకటి అతని కందిస్తూ "మీకిమ్మన్నారు!" అన్నాడు.

"ఎవరు?"

"ఎవరో తెలీదు సాబ్! మోటార్ సైకిల్ మీద వచ్చి నాకిచ్చి మీకందజేయమన్నారు".

"ఉన్నాడా?" రాజన్న గబగబా బయటకి రాబోయేడు.

"లేదు సార్! ఒక అరగంట తర్వాత ఇవ్వమని చెప్పి వెళ్తే సరిగ్గా అరగంట తర్వాతనే తెచ్చేను!" అన్నాడు గేట్‌మన్.

రాజన్న హతాశుడయిపోయి చూశాడు.

ఆ వెంటనే గబగబా పాకెట్ విడదీసి కేసెట్స్ చూసి

మీ జి. కె. ఎంత?

(1) 'లిఫ్ట్ ఆఫ్' అనే పుస్తకం రచించిన వ్యోమగామి ఎవరు?

(2) మన జాతీయ గీతం 'జనగణమన' మొట్ట మొదటిసారిగా యే కాంగ్రెస్ సమావేశంలో గానం చేయబడింది?

(3) ఆస్కార్ అవార్డ్ పొందిన ఏకైక భారతీయ వ్యక్తి ఎవరు?

(4) ప్రస్తుతం 'ఎటామిక్ ఎనర్జీ కమిషన్' ఛైర్మన్ ఎవరు?

(5) "మేడమ్ మేరీ స్క్లొడోవ్‌స్కా" అనే వ్యక్తి యే పేరుతో ఖ్యాతి పొందింది?

(6) ఆంగ్లేయులు భారత దేశాన్ని పాలించినపు డు యే పట్టణాన్ని 'వేసవి రాజధాని'గా ఉపయోగించుకొనేవారు?

(7) డిమోస్, ఫోబోస్ యే గ్రహానికి ఉపగ్రహాలు?

(8) ప్రస్తుతం 400వ పుట్టిన రోజు జరుపుకుంటున్న నగరం ఏది?

(9) ఎమ్. ఆర్. టి. పి. సి. విస్తరణ ఏమిటి?

(10) అమెరికన్లు తమ స్వాతంత్ర్య దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?

-జైకిరణ్

(జవాబులు ఈ సంచికలోనే)

సూపర్ హీరో

అర్థమయిన వాడిలా వెంటనే హడావుడిగా గదిలోనికి నడిచేడు.

"ఏమండీ! ఏం జరిగింది?" అంటూ అతని భార్య అతని వెంట లోనికి నడిచింది గాభరాగా!

"ష్ '" అన్నాడతను భార్య వైపు చూసి.

ఆమె మౌనంగా అతని చర్యల్ని గమనిస్తోంది.

రాజన్న మొదట ఆడియో కాసెట్ టేప్ రికార్డర్‌లో పెట్టి ప్లే చేసేడు.

'కరుణాకర్‌ని నేను మనసారా ప్రేమించేను. మనస్ఫూర్తిగా ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాను. మా నాన్నగారంటే వున్న భయం వలన ఆయన ఒప్పుకోరన్న అధైర్యంతో మాత్రమే నేను ఇలా రహస్యంగా పెళ్ళి చేసుకోవాల్సి వచ్చింది. మా నాన్నగారు సహృదయంతో మమ్మల్ని ఆదరిస్తే అంతకంటే సంతోషించతగ్గ మరొక విషయం నాకు మరొకటి లేదు.'

రజని గొంతు వినగానే రాజన్న మనసదోలా అయిపోయింది.

వెంటనే వి.సి. ఆర్. లో వీడియో కాసెట్ పెట్టి టి. వి. ఆన్ చేసేడు.

రజని పెళ్ళి కూతురిగా, పక్కన అతనేనా కరుణాకర్... అక్షింతలు వేస్తూ వాళ్ళెవరు... 'అనుకుంటూ పెళ్ళి తతంగమంతా నిశ్చలంగా కూర్చొని దీక్షగా చూశాడు రాజన్న.

'అదెవరండీ, మన రజని కదూ! అదేమిటి మనకి చెప్పకుండా ఎంత అన్యాయమండీ! ఎవడా ముష్టి వెధవ! మన పిల్లకి మందు పెట్టి మోసగించేడేమో! నిక్షేపంగా ముఖ్యమంత్రి గారి మనవడికి అడుగుతుంటే.. ఈ దరిద్రాన్ని కట్టుకుందా!' అంటూ రాగం తీసింది రాజన్న భార్య.

రాజన్న కాస్సేపు మాట్లాడలేదు.

కళ్ళు మూసుకొని హఠయోగిలా కూర్చున్నాడు అయిదు నిముషాలు!

ఆ వెంటనే భార్య వైపు చూస్తూ "ఇక అతన్ని దరిద్రుడనకు. నా అల్లుడు ఎలా దరిద్రుడవుతాడు? అనడిగేడు చిరునవ్వుతో.

భార్య అతని వైపు విస్తుపోయినట్టు చూసి "ఈ పెళ్ళిని మీరంగీకరిస్తున్నారా?" అనడిగింది.

రాజన్న చిన్నగా నవ్వి భార్య తల నిమిరి "చూశావుగా మన పిల్ల మెడలో అతను తాళి కట్టడం. పైగా అదిష్టపడిన అబ్బాయి! చెడగొట్టి నేనేం బావుకుంటాను. ఇద్దర్నీ ఇంటికి పిలిచి తిరిగి ఘనంగా పెళ్ళి చేస్తాను" తిరిగి అతను ఫోను చేస్తాడని రాజన్న ఫోను దగ్గరే కూర్చుంటే ఆశ్చర్యం నుండి తేరుకోలేనట్టు అలానే కొయ్యబారి నిలబడి చూస్తుండిపోయిందామె.

* * * *

దమయంతి రూమ్‌లో కెళ్ళి చుట్టూ కలయజూసింది. రూమ్‌లో అంతకు ముందెవరూ వున్న జాడలేమీ లేవు.

ఆమె మెల్లిగా వెళ్ళి కుర్చీలో కూర్చుంది.

ఏమిటో నాలుక తడారి పోతున్నట్టు. గుండె దడగా వుంది.

తనెన్నో సాహసమైన దృశ్యాల్లో నటించింది, కెమెరా ముందు, ఫ్లడ్ లైట్ల ముందు నిర్భయంగా నిలబడింది. దేన్నయినా ధనధన లాడిస్తుందని పేరు తెచ్చుకొంది. అలాంటి తను ఈ క్షణం యిలా భయపడి పోతున్న దేమిటి? నిలువెల్లా హిమపాతం సోకినట్టు వణికి పోతున్న దేమిటి?

పెళ్ళికి ముందే తొందర పడి ఒక మగవాడిని పెళ్ళి భిక్ష అడిగే దీన స్థితి కొనితెచ్చుకొన్నందు వలనా!

ఆమెకంతా గుర్తొస్తోంది.

సుధీర్ తన ఇంట్లోకి ఎంత భయ భక్తులతో వినయంగా ప్రవేశించేడు!

ఆ కళ్ళతో ఎంత ఆరాధన కురిపించేడు!

తన ప్రేమ కోసం ఎంత పరితపించేడు!

చివరికి అతను గెలిచేక తనని ఏడిపించి ఓడిస్తున్నాడా!

అలా ఆలోచిస్తుంటే ఆమె కళ్ళ చివరల కన్నీటి బిందువులు నిలిచేయి.

తలుపు తెరచుకొన్న సవ్వడి విని ఆమె తల తిప్పి చూసింది.

ఎవరో తనకు తెలిసిన వ్యక్తి!

దమయంతి కంగారుగా లేచి నిలబడి "ఎవరు మీరు?" అంది.

అతను బదులు చెప్పకుండా తలుపు మూసి ఆమె దగ్గరగా వచ్చేడు.

అతని నుండి తాగిన వాసన గుప్పున వచ్చింది.

"ఇది రూమ్ నెంబర్ వన్నాట్‌వన్. మీరు పొరబాటుగా వచ్చినట్టున్నారు" అంది దమయంతి భయంగా.

ఆ మాట నేను మిమ్మల్నే అడిగితే మీరేమవుతారు! అయినా పొరబాటుగానో, అలవాటుగానో మనం ఈ రూమ్‌లోకి వచ్చేసేం. దానికి పెద్ద కంగారు పడాల్సిందే ముంది? సరదాగా కాలక్షేపం చేస్తే పోయే దానికి?"

"షటప్!" అంది దమయంతి కోపంగా.

"పోనీ మీరలా కూర్చోండి. నేనిలా మంచంమ్మీద పడుకొంటాను" అన్నాడతను దర్జాగా మంచం మీద పడుకొని.

దమయంతి గబగబా వెళ్ళి డోర్ తీయ బోయింది.

"మీ ప్రయత్నం నిష్ప్రయోజనం. నేను లాక్ చేసేసేను" అన్నాడతను చిద్విలాసంగా కాలు మీద కాలు వేసుకొని వూపుతూ.

"ఏంటి మీ దౌర్జన్యం!" అంటూ ఆమె గభాల్న రిసీవర్ తీసుకొని రిసెప్షన్‌కి ఫోను చెయ్య బోయింది.

జరగబోయేది ఊహించినట్టుగా అతను మెరుపులా మంచంమ్మీద నుండి ఉరికి ఆమె చేతిలోని రిసీవర్ లాక్కొని ఆమెను ఒక్క ఊపున మంచమ్మీదకి తోసేసేడు.

అతని మొండి బలానికి దమయంతి మంచమ్మీద వెల్లికిలా పడిపోయింది.

అతను రిసీవర్ని యధాస్థానంలో వుంచి "నేను నిన్నేం చేయను. కాస్సేపు నోరు మూసుకొని అలానే వుండు!" అన్నాడు ఆజ్ఞాపిస్తున్నట్టుగా.

అతని కళ్ళు ఎర్రటి నిప్పుకణికల్లా వున్నాయి.

అతన్ని చూస్తేనే నిలువెల్లా భయంతో వణికి పోతోంది దమయంతి.

సుధీర్ ఏ క్షణమైనా వచ్చి తనని రక్షించ గలడని ఆమె ఆశతో తలుపు వైపే చూస్తూ కూర్చొంది.

అరగంట యుగంలా గడిచింది.

దమయంతి వస్తోన్న దుఃఖం ఆపుకొంటూ అలానే శిలలా కూర్చొంది.

అతను ఆమెనేం గమనించనట్టు బట్టలు మార్చుకొని లుంగీ కట్టుకొని టైము చూసుకొన్నాడు.

తలుపు టకటక లాడింది.

దమయంతికి ఎక్కడలేని ధైర్యం వచ్చి గుమ్మం వైపు చూసింది ఆశగా.

అతనామె వైపు చూసి "కాస్సేపు టాయిలెట్ లోకి వెళ్ళు" అన్నాడు.

"ఎందుకు?" అంది దమయంతి మొండిగా.

"చెప్పింది విను. వచ్చింది నీ మొగుడు కాదు. పోలీసోళ్ళు" ఆ పేరు వినగానే ఆమె నిలువెల్లా వణికి పోయింది.

"ఊ! తొందరగా!"

ఆమె ఇంకేమీ ఆలోచించ లేనట్టు గబగబా బాత్రూంలోకి వెళ్ళి తలుపు మూసుకొంది.

అతను తలుపు తెరిచేడు.

తెరిచిన వెనువెంటనే ఇద్దరు కానిస్టేబుల్స్‌తో ఇన్స్‌పెక్టర్ లోనికి ప్రవేశించి రూమంతా కలయజూసేడు.

అతనికి టేబుల్ మీద వానిటీ బాగ్, తలుపు మూలగా స్లిప్పర్స్ కనిపించేయి.

"ఏ వూరు నీది?" అంటూ ఇన్స్‌పెక్టర్ ప్రశ్నించేడు.

"అనకాపల్లండి" అన్నాడతను వినయంగా.

"ఇక్కడి కెందుకు వచ్చేవ్?"

"బెల్లం అంతా అమ్మకం అయిపోగానే ఇలా వచ్చి పోటం రివాజే నండి. నాలుగు డబ్బులు చేతిలో వుంటాయి కదా!"

ఆ పిల్లెవరు?

"దమయంతని సినిమా ఏక్టరు"

"బయటికి రమ్మను"

అతను తలుపు కొట్టి "దమయంతీ! బయటికి రా! భయం లేదులే!"

అంత భయం లోనూ అతను పేరు పెట్టి పిలుస్తుంటే ఆశ్చర్య పోయింది దమయంతి.

వెంటనే బయటికి వచ్చి ఎదురుగా వున్న ఇన్‌స్పెక్టర్ని, కానిస్టేబుల్స్‌ని చూసి ఆమె నివ్వెర పోయింది.

"రా! రా! సినిమాల్లో నటించిన డబ్బు చాలకనా ఈ వృత్తి చేపట్టేవు! కోర్టులో నిలబడితే కాని నీ లాంటి వాళ్ళ తిక్క అణగదులే" అంటూ మోటుగా లాఠీతో పొడిచేడు ఇన్‌స్పెక్టర.

ఇన్‌స్పెక్టర్ మాటలకి సిగ్గుతో చిదికి పోయినట్టయింది దమయంతికి.

"సర్! నేనలాంటి దాన్ని కాను. ఇతనెవరో కూడ నాకు తెలీదు. నన్ను నమ్మండి!" అంది కన్నీళ్ళతో.

"ఇతనెవరో తెలీకుండానే ఇతని రూమ్‌కి వచ్చేసేవా?"

ఇన్‌స్పెక్టర్ ప్రశ్నకి వెంటనే జవాబు చెప్పలేక పోయింది దమయంతి.

"వట్టిదే సర్! అన్ని దొంగ మాటలు! ఒక రాత్రికని రెండు వేలు తీసుకొంది!" అన్నాడు అనకాపల్లి మనిషి.

దమయంతి అతని వైపు దిగ్భ్రమగా చూసి "అబద్ధం!" అని అరచింది.

"దాని పర్సు తెరచి చూడండి! అబద్ధమట! అబద్ధం!" అన్నాడతను దమయంతి వైపు ఛీదరగా చూస్తూ.

ఇన్‌స్పెక్టర్ బాగ్ అందుకొని తెరిచేడు. వందరూపాయిల నోట్లు ఇరవై మడిచి వున్నాయి ఒక అరలో. వాటి నెంబర్లు కూడ చెప్పేసేడు అనకాపల్లి వ్యక్తి.

ఇన్‌స్పెక్టర్ దమయంతి వైపు హేళనగా చూశాడు.

భూమిలో కుంచించుకు పోయినట్టు ఫీలయ్యింది దమయంతి.

సుధీర్ ఎంత నాటకం ఆడేడో అర్ధమయ్యేసరికి ఆమె గుండె ముక్కలయి పోయింది. దుఃఖం గుండెలో సుడులు తిరుగుతున్నా కంటినుండి ఓ చుక్క కూడ రాలి పడటం లేదు. స్థాణువులా నిలబడి పోయింది.

ఆ హడావుడికి మిగతా రూమ్స్‌లో వాళ్ళు బయట కొచ్చి నిలబడి వినోదంలా చూస్తున్నారు.

జర్నలిస్టు శ్యామసుందర్ ఆశ్చర్యంగా చూస్తున్నాడు.

"దమయంతికి ఇంత వరకూ ఏ చెడుపేరూ లేదు. ఎందుకిలా జరిగింది!" అతను విస్తుపోతున్నాడు.

ఇన్‌స్పెక్టర్ దమయంతి చేతులకి బేడీలు వేస్తుంటే శ్యామసుందర్ నిజంగానే అడ్డుపడ్డాడు.

"ఇంత ఘోరం చెయొద్దు సర్! ఆమెకు సినీ ఫీల్డులో మంచి పేరుంది. ఇక్కడ ఏదో తిరకాసు జరిగింది. ఆమెని అల్లరి చెయ్యకండి సర్!" అంటూ–

ఇన్‌స్పెక్టర్ అతన్నొక్క తోపు తోసేడవతలికి.

ఆ ఊపుకి శ్యామసుందర్ గోడమూలగా పడ్డాడు.

పోలీసులు ఆమెను ఊపుగా లాక్కెళ్తుంటే ఎప్పుడు, ఎలా సిద్ధమయ్యారో పత్రికలవాళ్ళు చకచకా ఫొటోలు తీసేసేరు.

జరుగుతున్న తతంగాన్ని నిస్సహాయంగా చూస్తున్న శ్యామసుందర్ ఏదో గుర్తొచ్చిన వాడిలా గబగబా ఫోను దగ్గరకి పరిగెత్తేడు.

(ఇంకా వుంది)



సోనమ్ భాగస్వామి!

హిందీ సినీ నటి సోనమ్ ఎట్టకేలకు తన జీవిత భాగస్వామిని ఎన్నుకుంది. ఆ జీవిత భాగస్వామి ఎవరో కాదు 'త్రిదేవ్' చిత్ర దర్శకుడు గుల్షన్‌రాయ్ కుమారుడు రాజీవ్‌రాయ్‌ట. 'త్రిదేవ్' చిత్రం సందర్భంగా రాజీవ్‌రాయ్ తప్పించుకు తిరిగే మనిషిగా భావించానంటోంది. ఇప్పుడు అతనిపై మంచి అభిప్రాయం ఏర్పడిందో.... ఏమో తన భాగస్వామిగా ఎంచుకున్నది. ఈ పెళ్లి ఎంతవరకు కార్యరూపం ధరిస్తుందో మరి వేచి చూడాల్సిందే!

మూడో అమావాస్య

ఎస్. అఫ్జల్

ఈ వారం కొత్త స్నేహ సంబంధాలు ఏర్పడతాయి. ఆదాయం సామాన్యంగా వుంటుంది. ప్రయాణాలు అనుకూలిస్తాయి. తొందరబాటు నిర్ణయాల వలన కష్టాల్లో పడతారు!

వారఫలాలు చదువుతూ ఇల్లు చేరాను. గుమ్మంలో అడుగు పెట్టగానే నా భార్య చెప్పటం ప్రారంభించింది–

"మన ప్రక్క వాటాలో ఎవరో భార్య భర్త అద్దెకొచ్చారండి.... మనలా వాళ్ళకి పిల్లా జల్లా లేరు... సామాను కూడా పెద్దగా లేదు.... వ్యాపారం గురించి హైదరాబాద్ నుంచి వచ్చారట!"

వీక్లీ టేబుల్ మీద పెట్టి షర్ట్ గుండీలు విప్పుతూ వింటున్నాను. ఓ క్షణం ఆగి మళ్ళీ ప్రారంభించింది.

"అతని పేరు డేవిడ్, అతని భార్య నిషా.... చూడ ముచ్చటైన జంట వాళ్ళది!"

"అంతేనా! ఇంక ఏమయినా వుందా?!... ముందు స్నానానికి నీళ్ళు పెట్టు.... స్నానం, భోజనం అయిన తరువాత నువ్వు సేకరించిన వివరాలు అన్ని చెబుదువుగాని!" విసుగ్గాఅన్నాను.

ఇక మారుమాట మాట్లాడకుండా తన పనిలో నిమగ్నమయింది.

స్నానం, భోజనం చేశాక ఆరుబయట కుర్చీలో విశ్రాంతిగా కూర్చుని ఉన్న నాకు ఏదో పెద్ద శబ్దం వినిపించింది. తల తిప్పి చూశాను. మా ప్రక్క వాటాలో భార్య భర్త మధ్య ఘర్షణలా అనిపించింది. పరీక్షగా చూశాను. ఆమె చేతులు, కాళ్ళు వంకర్లు పోతున్నాయి. కళ్ళు పెద్దవిగా తెల్లగుడ్లు మాత్రమే కనబడు తున్నాయి.... నాలుక కుక్క నాలుకలా బయటకు వ్రేలాడుతుంది....

జాకెట్ మీద నుంచి చీర తొలగిపోయి ఆమె రొమ్ములు ఎగిరిపడు తున్నాయి.... అతను గాజు గ్లాసులో రక్తం లాంటి ఎర్రని ద్రవాన్ని ఆమె పెదాలకు అందిస్తున్నాడు. కాని ఆమె వణకడం వలన ఆ ద్రవం దరిదాపు సగం శరీరం మీద వలిగిపోతుంది.

అప్రయత్నంగానే లేచి అటు వెళ్ళాను.

"సార్! వెళ్ళిపొండి, చూస్తే భయపడతారు.... ప్లీజ్!" అన్నాడతను.

నాకేమీ అర్థం కాలేదు. వచ్చి కుర్చీలో కూర్చుండిపోయాను. ఆ సంఘటన ఇంతకు ముందు ఎప్పుడూ తటస్థపడ లేదు. ఎప్పుడూ ఎవరినోటా వినలేదు! ఆలోచిస్తూ ఆకాశంలో చుక్కల వంక చూస్తూ ఉండిపోయాను.

"సార్! మీ కాళ్ళు పట్టుకుంటాను... ఇప్పుడు చూసింది ఎవరికీ చెప్పకండి... ఆమెకు దెయ్యం పట్టిందని తెలిస్తే ఈ వాడకట్టు నుంచి తరిమికొడతారు!... ప్లీజ్!!" అంటూ దరిదాపుగా ఏడ్పు స్వరంతో నా దగ్గరికొచ్చాడు డేవిడ్.

"ఫర్వాలేదు! మీరు కంగారు పడకండి... అలాంటి పని ఏదీ జరగదు!" అన్నాను. ఆ మాటలు నాకు తెలియకుండానే అనేశాను

"థాంక్స్!"

"ఇలా కూర్చోండి!" కుర్చీ చూపించాను.

"సార్! మిమ్మల్ని చూస్తే ఆప్తుల్లా వున్నారు... నాకు ఈ విషయంలో సహాయం చేస్తే మీ ఋణం మళ్ళీ జన్మలో తీర్చుకుంటాను.."

"చెప్పండి...!"

"సార్. నా భార్య నిషాకు ఓ దెయ్యం పట్టుకుంది. ఇప్పటికి రెండు అమావాస్యలు గడిచాయి. రేపటిది మూడో అమావాస్య...." అన్నాడు.

"భూత వైద్యుడికి చూపించారా?!" అడిగాను.

"నాకు చేతనయిన ప్రయత్నాలన్నీ చేశాను... లాభం లేకపోయింది."

"ఇప్పుడెలా వుంది ఆమెకి?"

"ఓ గ్లాసు పచ్చి రక్తం.. కాస్త పచ్చి మాంసం... వెంట్రుకలు... బొగ్గు తినిపించాను.... కాస్త శాంతించింది!"

ఆ మాటలకు నా వళ్ళు జలదరించింది.

"మీరు ఏం వ్యాపారం చేస్తుంటారు?" అడిగాను సబ్జక్ట్ మారుస్తూ.

"సార్! నా పూర్తి కథ చెబుతాను.... నేను హైదరాబాద్‌లో జనరల్ హాస్పిటల్‌లో సీనియర్ డాక్టర్ని. మెడ్రాస్ యూనివర్సిటీలో ఎం. బి. బి. ఎస్. చేసి హైదరాబాద్‌లో ప్రైవెట్ ప్రాక్టీస్ పెట్టాను. అప్పుడు స్టేట్ హెల్త్ మినిష్టర్ నా భార్య దగ్గర బంధువు కావటం వలన నాకు మంచి రికమండేషన్ దొరికింది. అలా ప్రైవేట్ నుంచి గవర్నమెంట్ సర్వీస్‌లో ప్రవేశించాను. కొద్ది కాలంలోనే సీనియార్టీ లిస్టులో పడ్డాను. మా జీవితం చాలా ఆనందంగా గడిచే రోజులవి... ఇంతలో విధి మా మీద పగబట్టింది –ఓ రోజు ఉదయం నా ఇంటి ముందు పోలీస్ జీపు ఆగింది. జీపులో వచ్చిన ఎస్. పి. నా చిన్ననాటి స్నేహితుడే. ఎస్. పి. రావ్ హైదరాబాద్ ట్రాన్స్‌ఫర్ అయి రెండు నెలలయినా అతన్ని పెర్సనల్‌గా కలుసుకోవడం పడలేదు. తిన్నగా అతనే నా ఇంటికి రావడం చాలా ఆనందమనిపించింది. నిషాను అతనికి పరిచయం చేద్దామనుకున్నాను. కాని ఎస్. పి. రావ్ నా చేతికిచ్చిన కాగితం చదివి వెంటనే అంబులెన్స్ పంపమని ఫోన్ చేసి జీపులో ఎక్కి కూర్చున్నాడు. రావ్ మా హాస్పటల్‌కు వెళ్ళి సూపరెంట్ చేత వ్రాయించి మరీ తెచ్చాడు. సామాన్యంగా నాకు పోస్టుమార్టం డ్యూటీ వుండదు. మిగిలిన డాక్టర్స్ ఖాళీగా లేనపుడు మాత్రమే పి. ఎం. రూమ్‌లోకి వెళతాను. జీపు సిటీ దాటి స్మశానం వైపు వెళుతుంది. జీపు వెనుక అంబులెన్స్ ఫాలో అవుతుంది ఎస్. పి. రావ్ నాతో చెప్పడాన్కి సంశయిస్తున్నాడని గమనించి "రావ్! ఆ అమ్మాయి నీకు దగ్గర బంధువా?" అడిగాను. "కాదు! ఈ మధ్యనే రిక్రూట్ అయిన క్రైంబ్రాంచ్ ఎస్. పి. చెల్లెలు" చెప్పాడు. "కేసు వివరాలున్నాయా?" అడిగాను క్షణం ఆగి. "ఆ అమ్మాయి పేరు గంగ! సుమారు ఇరవై ఏళ్ళు. చనిపోయి మూడు నెలల ఆరు రోజులయ్యింది!" అన్నాడు. "ఎలా చనిపోయింది?" అతను ఫైల్లోంచి డూప్లికేట్ పోస్టుమార్టం రిపోర్ట్ తీసి నా చేతికిచ్చాడు

మహాభారతం ఎవరుఎవరికి చెప్పారు?
కార్డు మీద రాయండి!

దాంట్లో ఆమెది సహజమరణం అనిఉంది.అందుకు రిజన్స్ కూడా వ్యక్తం చేశారు. ఆమె విషం లాంటిది త్రాగిఉంటే కళ్ళల్లో ఎర్రటి జీరలు వుండాలి. అవి లేవు. జీర్ణాశయంలో గాని, ప్రేవుల్లోగాని ఎలాంటి విషపదార్థాలు లేవు.... ఇలా చాలా రీజన్స్ వ్రాయబడి వున్నాయి. ఆ కాగితం రావ్‌కి ఇస్తూ "ఇప్పుడు పోస్ట్‌మార్టం అవసరంఎందుకొచ్చిందో తెలుసుకో వచ్చునా?" అడిగాను. రావ్ పోలీస్ బుద్ధి చూపించాడు. చిన్నగా నవ్వి ఊరుకున్నాడు.

స్మశానానికి పది గజాల దూరంగా జీపు ఆగింది. జీపు ధిగి ముందుకి నడిచాము. రావ్ ఫైల్లోంచి ప్లాను కాగితం తీసి దాని ప్రకారం మెటల్ టేపుతో కొలిచి రెండు సమాధుల మధ్య దీర్ఘ చతురస్రంగా సున్నంతో మార్కు వేయించాడు. "ఇక్కడ ఆమెను సమాధి చేసింది!" చెప్పాడు. మాతో వచ్చిన పనివాళ్ళు త్రవ్వడం ప్రారంభించారు. మూడు నెలలు దాటింది కనుక అస్తిపంజరంలో ఎముకలన్ని జాయింట్స్ వదిలేసి ఉండవచ్చు. లేదా కొన్ని పరిస్థితులలో అస్తిపంజరానికి సన్నటి మాంసం పొర అక్కడక్కడా మిగిలి ఉండవచ్చు. వాళ్ళు ఆరు అంగుళాల మట్టిని తొలగించేసరికి పైభాగానున్న గడ్డి, పిచ్చి మొక్కలు వేళ్ళతో పెగల్చ బడ్డాయి. వాళ్ళని ఓసారి ఆగమని చెప్పి అక్కడ మట్టిని ఓ బాటిల్లో నింపాను. మళ్ళీ వాళ్ళు త్రవ్వడం ప్రారంభించారు. సుమారు మూడు అడుగులు లోతు త్రవ్విన తరువాత మట్టి రంగు మారింది... కాస్త చెమ్మ కూడా వుంది. వాళ్ళు అంతవరకు ఉపయోగించిన పార, పలుగు లాంటివి ప్రక్కన పెట్టి చేతులతో మట్టిని తొలగించసాగారు. శవం





తాలూకు తల వెంట్రుకలు బయటపడ్డాయి. అవి తలనుంచి విడిపోయి ఉండడం వలన మట్టితో సులభంగా బయట కొచ్చేశాయి. రెండు నిమిషాలకు ఛాతీ ఎముకలు... కుడికాలు బొటనవ్రేలు ఎముక బయట పడ్డాయి. ఆ సమయంలో నేను లోనికి దిగి చేతి గ్లౌజ్‌లు పైవరకు లాగి మరోసారి మట్టిని బాటిల్లో నింపాను. శవాన్ని జాగ్రత్తగా బయటకు తీసే ఉపాయాలు చాలా వున్నాయి. కాని అస్థిపంజరాన్ని త్రవ్వి తీసిన కేసులు అరుదు. కనుక నా చూపు రెప్పార్పకుండా పనిలో లగ్నమైనాయి. అస్థిపంజరం పూర్తిగా బయటపడింది కాని.... పుర్రె కనిపించ లేదు...! ఆశ్చర్యం! మా మొహాల్లో జీవంలేనట్లు చూస్తూ ఉండిపోయాం. "మరో మీటరు సర్కిల్లో సెర్చ్ చేస్తే?" అడిగాడు రావ్. "నో! అలా జరగటానికి వీల్లేదు!" చెప్పాను. ఐదు నిమిషాలు ఆలోచనలతో నా తల వేడెక్కింది. నా సర్వీస్‌లో ఇలాంటి సమస్య ఎప్పుడూ ఎదుర్కో లేదు.



"మిస్టర్ రావ్! నాకు ఈ కేసు పూర్తి డీటైల్స్ కావాలి!.... పుర్రెలేని అస్థిపంజరాన్ని పోస్ట్ మార్టమ్‌కు ఎలా ఎలవ్ చేయను?... సమ్‌థింగ్ ఈజ్ రాంగ్!" అన్నాను.

"డేవిడ్! హైద్రాబాద్ సిటీ అంతా ఇప్పటికే ఈ గంగ పేరు పాకేసింది. ప్రజలు భయాందోళనలతో ఊరు విడిచి పారిపోతున్నారు. ఈ మధ్య ప్రతీ ఇంటి తలుపు మీద 'ఓ స్త్రీ రేపురా!' అని వ్రాసి ఉండడం గమనించలేదా?? రోజూ సిటీలో ఎన్నో ఏక్సిడెంట్స్ జరగడానికి ఈమే కారణం.... నిన్నటికి నిన్న అబిడ్స్ సెంటర్‌లో సిగ్నల్ లైట్స్ అన్ని గ్రీన్‌గా వెలగడం ప్రారంభించాయి. ఆ కొద్ది సమయంలో సుమారు పది ప్రాణాలు పోయాయి... బహుశ టెక్నికల్ డిఫెక్టని ఎలక్ట్రిషియన్‌ను సస్పెండ్ చేసింది డిపార్ట్‌మెంట్. కాని నూటికి నూరు పాళ్ళు ఇది దెయ్యం గంగ పనే!" అన్నాడు రావ్. నేను నమ్మలేదు. ఇప్పటికి దెయ్యాలు.... భూతాలు అనే పదాల్ని

మూడో అమావాస్య

వాడడం మన సైన్సును అవమాన పరచినట్లే అనుకుంటా! కాని వెస్ట్రన్ కంట్రీస్‌లో డెవిల్స్ ఉన్నాయట. "మిస్టర్ రావ్ ఐ వాంట్ ది ఫ్యాక్ట్!" అన్నాను. అతను నా వంక పిచ్చివాడ్ని చూసినట్లు చూశాడు. "ఐతే దీని స్కల్ ఏదీ?!.... చెప్పండి!" అన్నాడు. అప్పటికే చుట్టూ మట్టిని చేతులతో పెగిల్చి చూశారు. కాని ఆ పుర్రె జాడ లేదు. నాకు గంగను గురించి తెలుసుకోవాలని ఆత్రుత పెరిగింది. ఆ అస్థిపంజరాన్ని అంబులెన్సులో హాస్పిటల్‌కు తెచ్చాము. జరిగిందంతా సూపెర్నెంట్‌కు వివరించాను. "ఈ మధ్య ఓ లోకల్ పేపర్‌లో చూశాను గంగ అనే దెయ్యం ఆవహించి మహిళ మృతి చెందిందని!" అన్న సూపర్నెంట్ మాటలు నా చెవుల్లో పిస్తోలు గుళ్ళలా మారు మ్రోగాయి.

"అస్థిపంజరం తెచ్చాను!" అని ఆయనతో చెప్పాను. ఆయనలో ఏదో తత్తరబాటు.... అందోళన.... "కీపిట్ దేర్!" అన్నారు వెంటనే. రావ్ ఆయన కంగారు చూసి "సార్! పబ్లిక్ చాలా అందోళన పడుతున్నారు.... మనం ఈ ప్రాబ్లమ్ వెంటనే సాల్వ్ చేయాలి!" వినయంగా చెప్పాడు రావ్. "నిజమేనయ్యా, ఇది జబ్బయితే మెడిసిన్ ఇవ్వగలం! కాని... ఇది డెవిల్ ఏ సమయంలో ఏ పరిణామం జరుగుతుందో ఎవరికి తెలుసు?" అన్నారు సూపర్నెంట్. "సార్.... మీరూ డెవిల్స్‌నే నమ్ముతారా?" అన్నాను. "డేవిడ్! ఇంతకు ముందు ఎన్నడూ నమ్మలేదు... కాని గంగ మరణం తరువాత నమ్ముతున్నాను!" అన్నారు. నాకు ఆశ్చర్యం కలిగింది.

అంబులెన్స్‌లోనే అస్థిపంజరం ఉంది. రావ్ నేనూ సూపర్నెంట్ గారితో కలసి ఆయన రూమ్ వైపు నడుస్తుండగా అంబులెన్స్ గేటులోంచి బయటకు వెళ్ళడం గమనించి "ఎక్కడికి అంబులెన్స్!" అడిగాను రావ్‌ని. ఇంతలో డ్రైవరు పరుగున మా వైపు వస్తూ "సార్ బండి దానంతట అది వెళ్ళిపోతుంది...." అరిచాడు. రావ్, నేనూ పరుగున వెళ్ళి జీపు ఎక్కాము. అప్పటికే అంబులెన్స్ మెయిన్ రోడ్ ఎక్కింది. అరవైకిలో మీటర్ల వేగంతో దాన్ని ఫాలో అయ్యాము. రోడ్ మీద జనం ఆశ్చర్యంగా చూస్తూ స్థంబాల్లా నిలబడి పోయారు. మా జీపులో ఉన్న లౌడ్ స్పీకర్ ఆన్ చేసి రావ్ పురజనానికి హెచ్చరిక చెబుతూ డ్రైవ్ చేస్తున్నాడు. అప్పటికే దరిదాపు జనసంచారం స్థంభించిపోయింది. తమాషా చూడ్డానికి జనం డాబాలు, మేడలు, పెంకుటిళ్ళు, రోడ్‌పక్క ఉన్న చెట్లపైకి ఎక్కేసారు. రావ్ ముందు జాగ్రత్త కోసం వైర్‌లెస్ మెసేజ్ అన్ని స్టేషన్స్‌కి అందించేశాడు. అంబులెన్స్‌లో అస్థిపంజరం ఎగిరెగిరి పడుతుంది... కొంత సేపటికి అంబులెన్స్ ఓ పెద్ద బంగ్లా ముందు ఆగింది.

ఆ బంగ్లాలో ఎవరూ ఉన్నట్లుగా లేదు. కొత్త బంగ్లా అయినా ఇంటి ముందు చనిపోయిన పూలమొక్కలు, బాగా ఎదిగి ఉన్న లాన్‌లో గడ్డి, తుప్పుపట్టి బిగుసుకు పోయిన గేటు!

జీపు ప్రక్కగా ఆపి అంబులెన్స్‌లోకి తొంగి చూశాము. అస్థిపంజరం మామూలుగానే ఉంది.

బంగ్లా గేటు గట్టిగా నెట్టి లోపలికి నడిచాము. తలుపుకు పెద్ద తాళం వేలాడుతోంది. కిటికీ గాజు రెక్కలు మసగ్గా దుమ్ము పట్టి ఉన్నాయి. గాలికి ఓరగా తెరుచుకొని ఉన్న కిటికీ రెక్కను తన లాఠీతో నెట్టాడు. "డేవిడ్! ఇలా చూడు...." అంటూ లాఠీ అటు చూపించాడు. నా కళ్లను నేను నమ్మలేక పోయాను. ఆ గదిలో సోఫా పైన ఉంది ఓ పుర్రె!.... అది గంగ తాలూకు పుర్రె అని నమ్మకం కుదిరిపోయింది. కాని దాన్ని పూర్తిగా పరీక్ష చేస్తేగాని రిపోర్ట్ వ్రాయడం కుదరదు.

రావ్ వెంటనే ఆ చుట్టు పక్కల ప్రాంతమంతా మంచి బందోబస్తు ఏర్పాటు చేశాడు. ప్రజలు భయపడకుండా జరిగిన సంఘటనను మరో విధంగా ప్రజలను మభ్యపెట్టాడు. గ్రేట్ హిప్నటిస్ట్ నాగరాజాగారు అంబులెన్స్‌ను డ్రైవ్ చేసి విచిత్రాలు చూపించారని పుకారు పుట్టించాడు.

నన్ను ఇంటి దగ్గర డ్రాప్ చేయడాన్కి జీపులో వచ్చాడు రావ్. దారిలో అతను గంగను గురించి తనకు తెలిసిన విషయాలు చెప్పాడు. గంగ చాలా అందమైన అమ్మాయి. తను ఓ అబ్బాయి ప్రేమలో పడి కాలు జారింది. ఎబార్షన్ కోసం ఓ డాక్టర్ దగ్గరకు వెళ్ళింది. ఆ డాక్టరు ఆమెకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి ఆమెను నగ్నంగా వీడియో కేసట్ తీసుకున్నాడు. ఆమెకు తెలియకుండా వీడియో కెమెరా ఓ గదిలో ఏరేంజ్ చేసి ఆ గదిలో ఆమెకు ఎబార్షన్ చేశాడు. గంగకు ఈ విషయాలు తెలియవు. తన కుటుంబ సభ్యులకు ఎవరికి తెలియకుండా ఎబార్షన్ అయినందుకు చాలా సంతోషపడింది. కాని తన ప్రియుడు అప్పటికే దుబాయ్

పారిపోయాడని తెలిసి కుమిలి పోయింది. కొంత కాలానికి గంగ ప్రియుణ్ని మరిచిపోయింది. మరో వ్యక్తిని పెళ్లి చేసుకొని లక్షణంగా కాపురం చేసుకుంటుండగా ఓ రహస్య వీడియో సెంటర్ వాళ్లు ప్రదర్శించిన గంగ బ్లూ ఫిలిం, ఎబార్షన్ ఫ్యాక్ట్స్ తన భర్త కళ్లారా చూశాడు. ఆ రోజు నుంచి భార్యను వేధించ సాగాడు. ఓ రాత్రి గంగ హఠాత్తుగా మాయమయింది. మూడు రోజుల తరువాత డాక్టరు ఖూనీ చేయబడ్డాడు. ఆ రోజు సాయంత్రం గంగ శవం నడివీధిలో దొరికింది. ఆ డాక్టర్ బంగ్లాయే ఇప్పుడు పుర్రె ఉన్న బంగ్లా!

జీపు మా ఇంటి ముందు ఆగింది. ఎస్. పి. రావ్‌ను ఇంట్లోకి ఆహ్వానించాను. నిషాను పరిచయం చేశాను. నిషా మాకు రెండు కప్పుల్లో టీ ఇస్తూ "ఇంతకు ముందు ఎవరో పిచ్చి పిల్ల వచ్చింది.... టీ ఇచ్చాను.... ఆ పిల్ల ఓ కప్పు రక్తం ఇవ్వండి! అంది...." అంటూ ఇంకా ఏదో చెప్ప బోయింది. "ఎవరూ? ఎలా వుంది?" అడిగాను కంగారుగా. "పేరు గంగ?...." అంది నిషా. నా నెత్తి మీద పిడుగు పడినట్లు అయింది. రావ్ కళ్లప్పగించి చూస్తూ ఉండిపోయాడు. ఓ నిమిషం తరువాత రావ్, నేనూ లాన్‌లోకి దూరంగ వెళ్లి ఇప్పుడు ఏం చేయాలని ఆలోచించ సాగాము. "పాత బస్తీలో దాదాభాయ్ అని ఓ భూత వైద్యుడున్నాడు. ఒకసారి అతన్ని కలుసుకుందాం!" చెప్పాడు రావ్. హుటాహుటిన బయలుదేరాం. మాతో పాటు నిషా కూడా వుండడం మంచిదని భావించి ఆమెను కూడా తీసుకు వెళ్లాము.

దాదాభాయ్ నివశించే ప్రాంతం చాలా ఇరుకుగాను, రొచ్చుగాను ఉంది. పెంకుటిల్లు కప్పు కూలిపోయివుంది. నీడకోసం సిమెంట్ సంచులతో కుట్టిన డేరా... గోడలు సిమెంట్ పూత పోయి ఇటుకలు బయటబడి ఉన్నాయి. వీధికుక్కలు మొరగడంతో ఎవరో ముసలివాడు బయటకు వచ్చాడు. "దాదాభాయ్ ఇల్లు ఎక్కడ!" అని అడిగాడు రావ్. ఆ ఇల్లు దాదాభాయ్‌దని తనకు తెలుసు. "బాబు! కుచ్ ఖాస్ బాత్..." అన్నాడు ఆ ముసలాడు. "జీ హా(!" చెప్పాడు రావ్. ముసలాడు రెండడుగులు ముందుకేసి హిందీలో నే చెప్పాడు దాదాభాయ్ స్మశానానికి వెళ్లాడని, ప్రతి అమావాస్య అతను క్షుద్రశక్తులను కలుసుకో డానికి మాంసము, రక్తము, వెంట్రుకలు లాంటివి తీసుకువెళ్లి వాటికి విందు చేస్తాడని.

తిరుగు ప్రయాణంలో రావ్ క్వార్టర్స్ దగ్గర ఆగిపోయాడు. నేనూ నిషా ఇంటికి చేరుకున్నాం.

నిషా భోజనం దగ్గర చెప్పింది "గైనకాలజిస్ట్ సుజాత నా గర్భంలో పెరుగుతున్నది మగబిడ్డ అని చెప్పింది. రెస్ట్ ఎక్కువ తీసుకోమని సలహా ఇచ్చిందండి!" అంది. నాకు నిషా మాటలు అస్పష్టంగా వినబడుతున్నాయి. నా ఆలోచనలు గంగ దెయ్యంగా ఎలా మారిందని?

రాత్రి పదకొండు గంటల ప్రాంతంలో నిషా నిద్రనుంచి లేచింది. నాకు ఇంకా నిద్ర పట్టలేదు. ఆమె బాత్‌రూమ్‌లోకి వెళ్లి పది నిమిషాల తరువాత వచ్చింది. ఆమె పాదాలకు రక్తం చూసి కంగారుగా మంచం మీద లేచి కూర్చున్నాను. కాళ్లను పరీక్షగా చూశాను. ఎర్రని రక్తం. వెంటనే డాక్టర్ సుజాతకు ఫోన్ రింగ్ చేసి చెప్పాను. మరో పది నిమిషాల్లో సుజాత వచ్చి టెస్ట్ చేసి చెప్పింది. ఎబార్షన్ అయిందని? మాట విని నిషా స్పృహ తప్పింది.

ఆ రాత్రి చాలా కష్టంగా గడిచింది. నా వైద్య వృత్తి నా భార్యను కాపాడ గలదని నమ్మకం కోల్పోయాను. దేవుడి మీద భారం వేశాను.

ఉదయం ఎస్. సి. రావ్‌ను ఫోన్లో కలసి జరిగిందంతా చెప్పాను.

దాదాభాయ్‌ను వెంట పెట్టుకొని నా ఇంటికి వచ్చాడు. దాదాభాయ్ నిషా మొహంలోకి చూస్తూ "దెయ్యం ఆవహించి ఇరవైనాలుగు గంటలయింది, నిన్న అమావాస్య కదా?!.... నిన్నటి రోజున ఆమె అస్థిపంజరాన్ని బయటకు తీయడం మొదటి పొరబాటు!' అన్నాడు. "దాదాభాయ్! నా భార్యను రక్షించు ఎంత డబ్బయినా ఖర్చు చేస్తాను?" అని వేడుకున్నాను. "చూడండి డాక్టర్ సాబ్? గంగ చాలా బద్మాష్ షైతాన్! ఇప్పటికి ఇరవై గర్భాల్లో పిండాల్ని ఖతమ్ చేసింది!' చెప్పాడు. "దాదాభాయ్ మా మందుల మీద నమ్మకం లేదు. నువ్వు కాదంటే నా భార్య ఏమయిపోతుంది?! ప్లీజ్!" ఏడ్చాను. అతను నా భుజం తడుతూ "ఘీరు డాక్టర్ కదా! మీకు మంచి ఆరోగ్య వంతుడి బ్లడ్ దొరికితే ఓ బాటిల్‌లో రెడీగా ఉంచుకోండి! మీ భార్యగారు ఆయాసంగా రొప్పుతూ, కాళ్లు, చేతులు వంకర్లు తిరుగుతాయి.... ఆ సమయంలో ఆమెకు ఓ కప్ బ్లడ్ తాగించండి!... దెయ్యం శాంతిస్తుంది!" అని చెప్పాడు.

అతను చెప్పిన విధంగా అలా చేస్తూ నిషాను కంటికి రెప్పలా చూసుకుంటూ వచ్చాను.

ఓ నెల గడిచింది. అమావాస్య దగ్గర పడింది. భయంతో దాదాభాయ్‌ను సలహా అడిగాను. అతను చెప్పిన విధంగా ఆ రాత్రి నా ఇంట్లో విందు ఏర్పాటు చేశాను. నా బంధు మిత్రులందర్ని ఆహ్వానించాను. ఇంటిని విద్యుత్ దీపాలతో అలంకరించాను. చీకటి అనేది కనబడకుండా చేశాను. విందు భోజనాల తరువాత తెల్లవారే వరకు డాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశాను. కాని... ఆ రాత్రి వచ్చిన వాళ్లలో ఇద్దరు గర్భిణీ స్త్రీలున్నారు. వాళ్లను గురించి నాకు ముందుగా ఆలోచన లేదు.

రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో భోజనాలు పూర్తి చేసుకొని లాన్‌లో విశ్రాంతిగా కూర్చున్న ఓ స్త్రీ క్రింద పడి దొర్లడం ప్రారంభించింది. ఆమె కట్టుకున్న తెల్ల చీర రక్తంతో ఎర్రగా మారింది. ఆమె ప్రెగ్నెంట్ అని ఎవరో చెప్పారు. ఆమెకు ఎబార్షన్ అయింది.

మరో అరగంట తరువాత ఇదే విధంగా మరో స్త్రీకి ఎబార్షన్ అయింది. విందుకు హాజరైన ఇద్దరు గర్భిణీ స్త్రీలకు ఇలా జరగడంతో అందరికి అనుమానం వచ్చింది. ఒక్కొక్కరూ నెమ్మదిగా జారుకున్నారు. నా భార్య, నేను మాత్రమే మిగిలాము.

ఉదయం దాదాభాయ్ స్మశానం నుంచి తిన్నగా నా ఇంటికి వచ్చాడు. అతని మొహం చూసి త్రుళ్లి పడ్డాను. మొహం నిండా రక్తం.... లోతైన గాయాలు ఉన్నాయి. "డాక్టర్ సాబ్! రాత్రి గంగను స్మశానం నుంచి బయటకు రాకుండా చాలా ప్రయత్నించాను. కాని ఆమె నన్ను రక్కి, నాపై కలబడి, నన్ను వదిలించుకొని వచ్చింది. ఆమె వెంట ఓ ఆరు నెలల పిండం, మరో ఏడు నెలల పిండాన్ని తెచ్చుకుంది!... ఆమె వంద గర్భాల్లో పిండాన్ని తినే వరకు విశ్రమించదు!" అన్నాడు దాదాభాయ్.

"దాదాభాయ్! నా భార్యకు ప్రమాదం లేదుకదా?" అడిగాను. "సాబ్! రెండు అమావాస్యలు

పూనమ్ వ్యాపారం



పూనమ్‌కు సినిమాలు కరువు అవటంతో వ్యాపారంలో పడిందట. నటీనటుల మేకప్‌కు సంబంధించిన అన్ని అట్టహాసాలతో ఒక వ్యాన్‌ను నడుపుతోంది పూనమ్. షూటింగ్‌లు జరిగే లొకేషన్సుకు ఈ వ్యాన్‌ను పంపిస్తుంటుందట. ఇటీవలే ఈ వ్యాన్‌కు అనిల్‌కపూర్, శ్రీదేవి ప్రారంభోత్సవం జరిపారు. ఈ కొత్త వ్యాపారంలో దిగి పూనమ్ చేతులు కాల్చుకోదుకదా! అని పెద్దలు అనుకుంటున్నారు. మొగుడి డబ్బులేగా పోతే అతనివే పోతాయి అని కొందరు సరిపెట్టు కుంటున్నారు. ఎలా వుంటుందో మరి పూనమ్ వ్యాపారం!

గడిచాయి.... మూడో అమావాస్య పెద్ద గండం!... ఊళ్లో ఎక్కడా గర్భిణీ స్త్రీ అందుబాటులో దొరక్కపోతే నీ భార్యను చంపడం ఖాయం!ఎందుకైనా మంచిది నీ భార్యను తీసుకొని మరో ఊరు పారిపో!" అని సలహా ఇచ్చాడు. అందుకే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ఈ వూరు వచ్చాము!" అన్నాడు.

డేవిడ్ చెప్పిందంతా వింటూ వుంటే నాకు చెవుల్లోంచి ఆవిర్లు వస్తున్నాయి. నా భార్యకు ఆరో నెల గర్భం. గంగ దెయ్యం ప్రస్తుతం నిషాను ఆవహించి ఉంది. రేపు అమావాస్య! ఎలా? ఏం చేయాలి?! నా భార్యను కాపాడుకోవడం ఎలా?.. ఆలోచించ సాగాను

"సార్! మీరు ఈ రహస్యాన్ని బయట పెడితే...." అంటూ ఏదో చెప్పబోయాడు.

"డేవిడ్‌గారు' మీరు భయపడకండి' ఈ విషయం మీకు నాకు మాత్రమే తెలుసు.... నేను ఎవరికి చెప్పను! అయినా చెప్పడం మరిచాను. రేపు ఉదయం ఫస్టు బస్‌కి నేనూ నా భార్య కాకినాడ వెళుతున్నాం!" అని చెప్పాను.

"సార్! మీరు కొండంత అండగా ఉన్నారనుకున్నాను. రేపు మీరు కూడా వుండరన్నమాట!" అన్నాడు.

"డేవిడ్‌గారూ! నాకూ ఉండాలనే ఉంది! కాని చాలా ముఖ్యమయిన పనుంది కనుక వెళ్లక తప్పదు!" అని అబద్ధమాడాను.

మూడో అమావాస్య

రెండు నిమిషాలు మౌనంగా కూర్చున్నాం.

గోడగడియారం మూడు గంటలు కొట్టింది.

"చాలా ట్రబుల్ ఇచ్చాను!... సారీ! వెళ్లి పడుకోండి! ఎలా జరగాలని వ్రాసి వుందో అలా జరుగుతుంది!" అన్నాడతను.

రాత్రంతా డేవిడ్ చెప్పిన సంఘటనలు నా కళ్లముందు తిరిగాయి. దారినపోయే దరిద్రాన్ని నెత్తిమీద పెట్టుకున్నాం! మనసు దిగులుతో భారమయింది

గాయం

ప్రియా
నా హృదయాన్ని పువ్వును చేసి
దానిలో ప్రేమనే పరిమళాన్ని నింపి
నీకోసం దాచాను
ఒక్కసారి ఆ పరిమళాన్ని పీల్చి
సిగలో తురుముకుంటావని
మురిసిపోయాను! కాని
రెక్కలను త్రుంచి
నా హృదయాన్ని ముక్కలు చేసి
వీధిలోకి విసిరి వేస్తావని
ఊహించలేక పోయాను!

-దాసరి విజయభాస్కర్

ఉదయం ఐదు గంటలకే లేచి నా భార్యను తీసుకొని బస్టాండుకు వెళ్లాను. అమావాస్య కావడం వలన కాబోలు బస్సు ఖాళీగా ఉంది. బస్సెక్కి కూర్చున్నాం. నా భార్యకు ఆ దెయ్యం విషయం చెప్పడం ఇష్టంలేదు. నిర్లిప్తభావంతో కూర్చున్నారు

* * * * *

వారం రోజుల తరువాత ఇంటికి తిరిగి వచ్చాము. రిక్షా దిగి రిక్షావాడికి డబ్బు ఇస్తుండగా "మన తలుపు తాళం పగిలి ఉందండి!" అంది నా భార్య


"డేవిడ్‌గారు!" పిలిచాను. ఎవరూ పలక లేదు.


నా చూపులు కిటికీలో ఉన్న చీటి మీద పడ్డాయి.

డియర్ పిచ్చి వెధవా!

దెయ్యం కథ చెప్పి బెదరకొడితే ఊరు విడిచి పారిపోతావని నాకు తెలుసు. నీ ఇల్లు దోచుకోవడాన్కి ఇది చిన్న నాటకం. నేను కథ చెబుతున్నంత సేపూ గుడ్లగూబలా చూస్తూ కూర్చున్నావు. నీకు ఏమాత్రం ఇంగితజ్ఞానమున్నా ఒకసారైనా నన్ను క్రాస్ చేసి "ఇలా ఎందుకు జరిగింది?!" అని అడిగి ఉండేవాడివి. నీ ఇంట్లో సామాన్లు ఒక్కటి కూడా విడిచి పెట్టలేదు. తల బాదుకోడాన్కి గోడలు మాత్రమే ఉన్నాయి. నేను వ్యాపారిని కాను, డాక్టర్ని అంతకన్నా కాను. నా నిజరూపం తెలిసింది కదా?!

ఇట్లు
నీ డేవిడ్. ○





"గుళ్లో కెళ్దామా? సినిమా థియేటర్‌లో కెళ్దామా?"

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలే గాని బాధించకూడదు. రసభరితంగా వుండాలే గాని అశ్లీలం కొట్టవచ్చి నట్టుండరాదు. కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి. మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికి రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.

5-5-'90లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!



టిట్ ఫర్ టాట్ (49) ఫలితాలు

'మరీ యింత మెత్తగా వుంటే కష్టం?'

★ **రు. 25 బహుమతి పొందిన రిపార్టీ**

"స్ప్రింగ్‌లు పోయినై ఏం చేస్తాం!"

-జి. యు. ఎం. నాగేంద్రన్ (తణుకు)

★ **రు. 15 బహుమతి పొందిన రిపార్టీ**

"మరీ అంత గట్టిగా వున్నా కష్టమే!"

-సత్య, పి. (కొత్తవాడ)

మరికొన్ని వాగ్బాణాలు

"అటిన్షన్‌లో కొచ్చాక అనాలా మాట!"

-బి. కుమారస్వామి (వరంగల్)

"అయ్యో! అది "స్పాంజి" బాబూ"

-జి. సూర్య మోహనరావు (ముంగండ)

-షేక్ బాబ్జీ (మార్టేరు)

-జి. ఎ. బి. రావు (తణుకు)

"అందుకేగా నిన్ను పెళ్లి చేసుకుంది!"

-ఇ. ఇజ్రాయెల్ (కాకినాడ)

లక్కీ పేర్లు

టి. రాంప్రసాద్ (ప్రొద్దుటూరు), ఎం. శ్రీనివాసాచారి (హైద్రాబాద్), శక్తినాథ్ (బాపట్ల), బి. ఐశ్వర్యకుమార్ (రాజమండ్రి), వై. జగన్నాథం (విజయవాడ), కె. బి. రామారావు (మానేపల్లి), సి. హెచ్. శ్రీనివాసరావు (ఉయ్యూరు), పి. బాలాజీ (శ్రీహరికోట), ఉదయ్ (పాలకొల్లు)

హాస్యనవలిక

నవ్వుల నదిలో...

డా॥ శాంతికుమార్

మా మహిళా మండలి అత్యవసర సమావేశం జరిగింది. 'కోరం' లేకున్నా సమావేశం జరగటం మా మహిళామండలి ఏర్పడ్డాక యిదే మొదటిసారి. అంతకు ముందయితే, సమావేశాలు వాయిదా పడుతుండేవి.

"ఎజెండా"లో ఉన్న ఒకే ఒక్క అంశాన్ని తీవ్రంగా చర్చించటం జరిగింది.

"త్రిమూర్తుల భార్యలకి కష్టాలు" అనే ఆలోచనే అపచారం అని కొందరు వాదించారు.

"ఏం? వాళ్లు మాత్రం స్త్రీలు కాదా?" అని మరో వర్గం ప్రతిఘటించారు.

చివరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటింగ్ జరిగింది. రెండో వర్గానికి నా ఓటుతోనే మెజారిటీ వచ్చి, దేవతా స్త్రీల కష్టాలు, సమస్యల గురించి పరిశీలించి, పరిశోధించి సమగ్ర నివేదిక తయారుచెయ్యాలన్న తీర్మానం చెయ్యబడింది.

ప్రతిపాదించింది నేనే గనక నన్ను అధ్యక్షురాలిగా నియమిస్తూ, మిసెస్‌రావ్, మిసెస్ శ్రీధర్‌లను సభ్యులుగా ఎంపిక చేశారు.

మా త్రి సభ్య కమిటీ వచ్చే 'అట్ల తద్దినాటికి' త్రిమూర్తుల సతీమణులపై సమగ్ర నివేదిక సమర్పించాలని నిర్ణయించింది మా మహిళా మండలి.

దేవతలను అడగాల్సిన ప్రశ్నలు తయారుచేసే బాధ్యత.... నేను రచయిత్రిని కూడా కనుక నాకే అప్పగించారు. మా వారి సహకారంతో మూడు రాత్రులూ, నాలుగు పగళ్లూ చర్చించి, కష్టపడి పగడ్బందీగా ప్రశ్నావళి తయారుచేశాను.

మిసెస్ రావ్ వాళ్లింట్లో వున్న పోర్టబుల్ స్టీరియో టేప్ రికార్డర్, క్యాసెట్లు తెచ్చింది.... మా ఇంటర్వ్యూలు రికార్డు చెయ్యటానికి. రానూపోనూ ప్రయాణంలో తినేందుకు జంతికలు, చేగోడీలూ తదితర తినుబండారాలు మిసెస్ శ్రీధర్ సమకూర్చింది.

"హిమసాగర్" ఎక్స్‌ప్రెస్‌లో జమ్మూ

(గత సంచిక తరువాయి)

దాకా ప్రయాణం చేశాం. అక్కడినించి హిమాలయ పర్వత పాదాలవరకూ కాశ్మీర్ ఆర్.టి.సి. ప్రయాణం. ఆ తరువాత కాలి నడకన హిమవన్నగం చేరాం.

చలివిముకలు కొరికేస్తోంది. ముందు జాగ్రత్తతో స్వెట్టర్లూ, కాశ్మీర్ శాలువ లూ, వూలు టోపీలు వంటి సరంజామాతో బయల్దేరాం గనుక చలిముమ్మల్నంతగా బాధించటంలేదు.

ముందుగా పార్వతీదేవిని కలిశాం.

మేము వెళ్లేసరికి ఆమె చలిమంట వూదుతూ, చలికాగుతోంది. కింద, పైన, పక్కన.... సర్వత్రా వ్యాపించిన మంచుకి మంటసరిగా మండటంలేదేమో... ఆవిడ మంట దగ్గర కూర్చుని కూడా గడగడ వణుకుతోంది.

తొలి చూపులోనే ఆవిడ స్థితికి మా హృదయాలు మంచులా కరిగిపోయాయి.

"నమస్తే మిసెస్ శివగారూ!" అందరు ఒక్కసారే విష్ చేశాం.

ఆమె ప్రతి నమస్కారం చెయ్యలేదు. ఒక్కసారి చుట్టూ తలతిప్పి చూసి, "ఎవరికి విష్ చేశారు?" అది కోపంగా.

"మిమ్మల్నేనండీ!" అన్నాను కొంచెం భయంగా, ఎంతో భక్తిగా.

"నాకు పార్వతి, ఉమ, గౌరి... ఇలా అందమైన పేర్లెన్నో ఉండగా... 'మిసెస్' అంటూ ఏమిటీ నాన్సెన్స్?" అంది చలిమంటకన్నా ఎక్కువగా భగ్గుమంటూ.



"ఇంగ్లీషు దంచేస్తోంది, ఇక్కడకు ఫారిన్ కంట్రీస్ నుండి కూడా టూరిస్టులు వస్తుంటారన్న మాట!" అంటూ నా చెవిలో గుసగుసలాడింది మిసెస్ శ్రీధర్.

"ఏమిటి రహస్యంగా మాట్లాడుకుంటున్నారు? ఇక్కడ రహస్యాలుండకూడదని తెలుసా?' ' అంది పార్వతి.

"సారీ!" అన్నాను మిసెస్ శ్రీధర్ తరపున.


"మేము భూలోకం నుండీ మీ సమస్యలపై 'స్టడీ' చెయ్యటానికొచ్చామండీ" వినయంగా అన్నాను.

"స్వపరిచయం చేసుకునే సభ్యత తెలీదా మీకు?" అంది పార్వతి.

"క్షమించండి, మర్చిపోయాం. నా పేరు మిసెస్ కుమార్, ఈమె మిసెస్ రావ్, ఆవిడ మిసెస్ శ్రీధర్" అన్నాను.

"పుట్టినప్పట్నుంచి అవేనా మీ పేర్లు? ఇంకా కన్యాశుల్కం నాటి కాలంలో లాగా ఆడశిశువులు గర్భంలో ఉండగానే వివాహాలు జరిగిపోతున్నాయా?" ఆశ్చర్యంగా అడిగింది పార్వతి.

"అబ్బే! ఆ పరిస్థితి ఎప్పుడో మారిపోయిందండీ! ఇప్పుడు గర్భస్థ శిశువుని 'ఆడ'



అయితే పిండదశలోనే యమధర్మరాజు గారి దగ్గరకు పంపే దశకెదిగిపోయాం మేము! అవి మా పెళ్ళిళ్లయ్యాక పేర్లు"

"మీ తల్లిదండ్రులు పెట్టిన పేర్లు చెప్పండమ్మా!"

"మిసెస్ రావ్‌గారూ! నా అసలు పేరేమిటో గుర్తుందా మీకు?" అడుగుతోంది మిసెస్ శ్రీధర్.

"మీరు నాకు పరిచయమైంది 'మిసెస్ శ్రీధర్'గానే. నా అసలు పేరు నాకూ గుర్తు రావటంలేదు. మిసెస్ కుమార్ గారూ! మా అసలుపేర్లు మీగానీ తెలుసా?" అంటూ నన్నడగింది మిసెస్ రావ్.

నిజానికి నేనూ అదే పరిస్థితిలో ఉన్నాను.

"ఏమిటి చెయ్యడం? ఏదో ఒక పేరు చెప్తేపోలా? దేవత! ఆవిడకి తెలియందేముంటుంది? అబద్ధమని తెలుసుకుంటే ఇంకేమన్నా వుందా?"

"అత్తగారింటి గడపదగ్గరలాగా పేర్లు చెప్పేందుకు అంత సిగ్గుపడుతారేమిటి? నేనడిగింది మీ పేర్లేగా!" ఆశ్చర్యపోయింది పార్వతి.

"క్షమించండి, మర్చిపోయాం" అన్నాను దాపరికం లేకుండా.

"ఇట్సాల్‌రైట్! ఇక మీరొచ్చిన పని కానివ్వండి"

ప్రశ్నావళి అందించాను.

"ఈవిడకేం కష్టాలు? నడిచే పనా? నంది వాహనముంది. మంచి ఎక్సర్‌సైజుగా ఎంటర్‌టెయిన్ మెంట్‌గా నాట్యముంది. వేసవికాలంలో ఉక్కపోత, వళ్లు పేలటం, వడదెబ్బ వంటి సమస్యల్లేకుండా 'నేచురల్ ఎయిర్ కూలింగ్'.... మంచుకొండల్లో కాపురం. వంట, అంట్లూ, చీపుళ్లూ, చేటలూ వంటి పనులసల్లేవు కదా!" అసూయగా మూలిగింది నా మనస్సు.

పార్వతీదేవి నా మనసులోమాట గ్రహించినట్లుంది. "చూడమ్మా. ఇక్కడి రహస్యాలుండవని ముందే చెప్పానా! అలాగే స్వగతాలూ ఉండవు. నువ్వు మనసులో ఏమనుకుంటున్నావో నాకు తెలుసు" అందామె.

నేను తప్పుచేసినట్లు తలవంచుకున్నాను.

ఓ క్షణం తరువాత 'వెక్కిళ్ళు' వినిపించితలెత్తాను.

ప్రశ్నావళి చూస్తున్న పార్వతి కళ్లలో నీళ్లు గిర్రున తిరిగి, బొటబొటా చెక్కిళ్ళమీద నుంచి జారి మంచుపై రాలి, మంచుతో కలిసి చిన్నసైజు గంగానదిలా ప్రవహిస్తోంది. మాకు ఆశ్చర్యంతో పాటు నోటమాటకూడా రాలేదు.

నేనే ముందు తేరుకున్నాను.

"చూడండి మిసెస్ శివ....సారీ! పార్వతిగారూ! కష్టాలు స్త్రీలక్కాక మానులకొస్తాయా చెప్పండి! గుండె దిటవు చేసుకోవాలి! సమస్యలకి కన్నీళ్లు ఎప్పుడూ పరిష్కారం కావు. మీ సమస్యలేమిటో చెప్పండి" అన్నాను ధైర్యం చెప్తూ. ఈమెని 'సెక్రటరీ' చేస్తే ఎలా వుంటుంది! అనుకుంటూ.

మిసెస్ రావ్ టేప్ రికార్డర్ ఆన్ చేసి, మైక్ పార్వతి వైపు తిప్పి పట్టుకుంది. పార్వతి వెక్కిళ్లు అణచుకుంటూ దీనంగా చెప్పటం ప్రారంభించింది.

"మీ మనుషుల్లో ఉన్నట్లే దేవతల్లోనూ ధనిక, పేదతేడాలున్నాయమ్మా! మీలో ధనికులు పదిశాతం పేదలు తొంభైశాతమైతే... మా దేవతల్లో మాత్రం పేదవాడు మా ఆయనొక్కడే! మిగతా వాళ్లంతా ఎంతో రిచ్ ఫెలోస్! అల్పసంతోషి, భోళాశంకరుడైన నా భర్తకి 'లయకారు'డన్న బిరుదొకటి తగిలించి మీ మురికివాడల కంటే అధ్వాన్నమైన స్మశానంలో కాపురం పెట్టించారు. ఇదంతా మిగతా దేవతల కుట్ర. మా ఆయనలాంటి వాళ్లు మరికొందరన్నా వుంటే సంఘం పెట్టుకుని హక్కుల కోసం పోరాడవచ్చు. 'ఏకో నారాయణ' అన్నట్లు అందుక్కూడా వీల్లేదు.

"ఎప్పుడన్నా పిక్నిక్‌లా ఈ హిమాలయాలకు రావటం తప్పించి... బ్రతుకంతా స్మశానం పాలైంది. కాలుతున్న శవాల కంపు పెంచుతున్న వాతావరణ కాలుష్యంతో ముక్కుపనిచెయ్యటమేమానేసినట్లుంది. మల్లెపూల వాసనెలా వుంటుందో పెళ్లినాడే మర్చిపోయానంటే నమ్మండి!" అంది పార్వతి మిసెస్ శ్రీధర్ తలలో వున్న వాడిన మల్లెల్నే

ఆశగా చూస్తూ.

"ఇంత బాధపడుతూ కూడా మీ వారితో ఒక్కసారన్నా చెప్పలేదా?" అడిగాను.

"అదీ అయిందమ్మా, నేను చెప్పగానే అసమ్మతి వాదిలాగా ఆవేశంతో వెళతారు...' అటో ఇటో తేల్చుకొస్తాను, సానుభూతితో పరిష్కారమైయేట్లు చూస్తారా సరి! లేకపోతే రాజీనామా ఇచ్చొస్తాను...' అంటూ! అక్కడికి వెళ్లగానే వాళ్లేం మళయాళ మంత్రమే స్తారో.....తిరిగి వచ్చినన్నే కేకలేస్తారు! సర్దుకుపోవటం నేర్చుకోమని నన్నే మందలిస్తారు. ఆయన 'శివాలన్నీ' నా మీదే!"

"కుటుంబ జీవితంలో మీపట్ల మీ వారు ఎలా వ్యవహరిస్తుంటారు?"

"అంటే ఫ్యామిలీ రిలేషన్స్ గురించా?"

"ఔనండీ! మీ అన్యోన్యత, దాంపత్య జీవితంలో పరస్పర అవగాహన...వీటి గురించి చెప్పండి"

"ధనిక దేవుళ్లయినా, పేద దేవుళ్లయినా, భార్యల్ని బానిసలుగా భావించటంలో మీ మనుషులకేం తీసిపోరు. దేవతలమని పేరేగానీ నాకూ సవతిపోరు తప్పలేదు కదా!"

"అంటే...సెకండ్ ఫ్యామిలీ సమస్యా?"

"ఆ ! అదేనమ్మా! 'చిన్నిల్లు' సమస్య. స్మశాన దరిద్రంతో కాపురం నెట్టుకొస్తున్న 'మీ శివుడి'కి రెండో పెళ్లామెందుకు చెప్పండి? ఒళ్లంతా బూడిద పూసుకుని...ఛీ! ఛీ! దరిద్రం కన్నా కంపరం పుట్టిస్తోంది కాపురం. పక్కనున్న నాకూ, నెత్తినున్న గంగకీ ఆ పామెుక్కటి కావలా! ఒకసారి కాకపోతే ఒకసారన్నా మనసులో బాధ విప్పి చెప్పుకుందామన్నా..... ఆయనేమో! ఆ తాండవ నృత్యాలేమో! పైగా 'నాకు ఓపిక లేదు మొర్రో!' అన్నా వినకుండా నన్నూ డాన్స్ చెయ్యమని ప్రాణం తోడేస్తారు. ఆ 'గంగ'న్నా కొంచెం నయం.

నవ్వుల నదిలో...

ఏకాంతంగా ఆయన్తో మాట్లాడగలుగుతుంది! నాకా అవకాశం కూడా లేదు కదా!" వెక్కిళ్లు ఎక్కువై చెప్పటం ఆపింది పార్వతీదేవి.

అప్పటికే మా గుండెలు మంచుగడ్డల్లా ఘనీభవించాయి.

అంతలో.....వృషభరాజు నంది రంకెదిక్కులు పిక్కటిల్లేలా వినిపించింది. మెళ్లో గంటల రవళి 'నడక'తో లయబద్ధంగా మ్రోగుతూ శ్రావ్యంగా వినిపించసాగేయి.

పార్వతి కంగారుపడింది. గబగబా కళ్లొత్తుకుని 'ఇంత' మంచు తీసి మొహానికి రుద్దుకుని పమిటకొంగుతో తుడుచుకుంది!

"మీరు వెంటనే వెళ్లిపోండి. ఆయనొస్తే ఈ "మీటింగు" లేమిటని మండిపడతారు. మా వారి కోపం మీకు తెలుసుగా! మూడో కన్ను తెరిచారంటే మీ అణు బాంబుల కంటే ఎక్కువ విధ్వంసం జరిగిపోతుంది. వెళ్లండి! వెళ్లండి!!" అంది పార్వతి.

ఆమెకు మా కమిటీ తరపున, మా మహిళా మండలి తరపున ప్రగాఢ సానుభూతి తెలిపాం.

సమస్యల పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలు మా మహిళా మండలిలో చర్చించాక మరోసారి వస్తామని చెప్తుండగా, గంటల చప్పుడు దగ్గరవుతున్నట్లు గ్రహించి, సరంజామా తీసుకుని హడావుడిగా పరుగెత్తాం.

*** *** *** ***

రెండు గంటలు ఆకాశమార్గాన పయనించాక....దూరంగా వీణానాదం వినిపించసాగింది..... కర్ణపేయంగా. సరస్వతీదేవి గారి ఇల్లు ఆవైపే ఉండవచ్చు ననుకుంటూ ఆ వైపు వెళ్లాం.

మేం వెళ్లేసరికి మిసెస్ చతుర్ముఖ తెగిపోయిన వీణ తీగెలు సరి చేసుకుంటోంది. ముగ్గురం ఎదురుగా నిల్చున్నా గమనించలేదు. ఆమె ఏకాగ్రతకి ఎంతో ముచ్చటేసింది నాకు! అందుకే ఆమె చదువులకీ, సంగీతానికీ 'అధిదేవత' కాగలిగింది.

మేము మాట్లాడగలగాలే గానీ....ఆమె ఏ భాషలోనైనా అనర్గళంగా మాట్లాడగల మేధావిని! పక్కనే ఉన్న లైబ్రరీ చూస్తుంటే ఆశ్చర్యమేసింది. అబ్బ! ఎన్ని పుస్తకాలో! నాకైతే నవల్లు చదువుకుంటూ అక్కడే వుండి పోవాలనిపించింది. మా 'బుచ్చిబాబు' గుర్తొచ్చి ఆ ఆలోచన విరమించుకున్నాను.

లైబ్రరీలో నేను గమనించిన మరో విశేషం.....రామచరిత మానస్, కంబరామాయణం, మొల్ల రామాయణం ఒకదాని పక్కనే మరొకటి పేర్చి వున్నాయి. సరస్వతి సమభావానికి నాకెంతో సంతోషం కలిగింది. ఎంతైనా దేవతలు దేవతలే! మనుషుల్లా..... భాష, ప్రాంతీయత అంటూ తన్నుకుచస్తే, విషక్షతలు పాటిస్తే......వాళ్లు దేవతలెలా కాగలరు?

సరస్వతి దృష్టిలో సాహిత్య పరిణామాల పట్ల కూడా విషక్షతలేదేమో! వేయిపడగలు, మహాప్రస్థానం ఒకే అరలో ఉన్నాయి! ఆధునికం, ప్రాచీనం, విప్లవం అని మనం జుట్లు పట్టుకోవాల్సిందేగానీ, అందరికీ తన గ్రంథాలయంలో సమాన గౌరవం కలిగించిందామె.

ఆశ్చర్యాన్ని కాసేపు పక్కనపెట్టి,

"నమస్కారమండీ సరస్వతీదేవి గారూ!" అన్నాను, పార్వతి కోపం గుర్తుంచుకుని అచ్చ తెలుగులో!

వీణతీగలు సవరించి, శ్రుతి చేసుకోబోతున్న సరస్వతి తల ఎత్తి, "నమస్కారం. రండి. కూర్చోండి" అంటూ ఓ పెద్ద తామర పువ్వు చూపించింది.


ముగ్గురం కూర్చున్నాం.

"ఏమిటో బిజీగా వున్నారు" పలకరిస్తూ అన్నాను.

"ఇప్పుడే దేవతల పిల్లలకు సంగీతం 'క్లాసు' పూర్తయింది. మా వారు రాగానే మళ్లీ ఆయన కోసం వీణ వాయించాలి. నా వీణాగానం వినిపించకపోతే ఆయనకు కునుకే పట్టదు" అన్నది సంగీత సరస్వతి.

"మరి మీకు కునుకు పట్టాలంటే?"

నా ప్రశ్నను పూర్తి కానివ్వకుండానే మధ్యలో అందుకుని "నా కునుకు సంగతి మనుషులెరుగు! ఆయన ఒక్కో తలా లెక్కన నిద్రపుచ్చుతూ....నాలుగో తల నిద్రపోయే సరికి తెల్లవారు జామవుతుంది. ఈ లోపల మొదటి తల లేస్తుంది. పిచ్చాపాటీ కాలక్షేపం కబుర్లు....నేనే చెప్పాలి! ఇక కునుకు తీసేదెక్కడ?" నిన్న రాత్రి కూడా నిద్రలే





దేమో ఆవులించి, కళ్లు నలుపుకుంటూ అంది సరస్వతి.

"మరి పగలు నిద్రపోరా?"

"రాత్రి కూడా కుదరదంటే ఇక పగలు నిద్రా? మీ ధర్మసందేహం బాగుంది....నా సంగతలా వుంచండి. ఇంతకీ మీరెందుకొచ్చినట్లో?"

నేను మౌనంగా ప్రశ్నావళి అందించాను.

మిసెస్ రావ్ రికార్డింగ్ ఏర్పాట్లు చూసుకుంటోంది.

ప్రశ్నావళి పైనించీ కిందికి చదువుతూనే రాగయుక్తంగా రోదించింది సరస్వతి

"అసూయ ముందు పుట్టి ఆడది తరువాత పుట్టిందని భూలోకంలో వాడుక! అలాగే- దుఃఖం ముందు పుట్టి దేవతా స్త్రీలు తరువాత పుట్టారేమో!" అన్నది మిసెస్ శ్రీధర్, జంతికలు కరకర నములుతూ.

సరస్వతి చెప్పటం ప్రారంభించింది:

"మీ మనుషుల్లో మాదిరిగానే దేవతల్లోనూ ఆడ, మగల మధ్య తేడాలున్నాయి తల్లుల్లారా!" అని సరస్వతి అనగానే,

"వాళ్లిద్దరే తల్లులు! నాకింకా పిల్లల్లేరు! వాళ్లకంటే నేను ఆరేళ్లా రెండు నెలలా పదకొండు రోజులు చిన్నదాన్ని" అంది మిసెస్ శ్రీధర్ ఉక్రోషంగా.

"అదేమిటమ్మా! తల్లీ....అమ్మా.... వంటి పదాలు ఆప్యాయతని సూచించేందుక్కూడా ఉపయోగించుకోవచ్చునని మీ వ్యాకరణంలో వ్రాయించింది నేనే కదా! ఎందుకమ్మా ఆవిడంత గింజుకుంటోంది?" అని నన్ను అడిగింది సరస్వతి.

"మరే మనుకోకండి. ఆవిడంతే! మీరు 'ఇడియట్' అని తిట్టినా ఈజీగా తీసుకుంటుందిగానీ, వయస్సు విషయంలో నిమిషం ముందు పుట్టిన వాళ్లని కూడా తనతో సమవయస్కులుగా అంగీకరించదు. 'చిన్నరికం' విషయంలో ఆవిడకు 'కంప్యూటర్ ఏక్యురసీ' కావాలి" అని సర్ది చెబుతూ, "మీరు కానివ్వండి!" అన్నాను.

"దేవతల్లోనూ ఆడ, మగల మధ్య సమానత్వం లేదన్నాను కదూ! ఎన్ని కళలు నేర్చినా, ఎంత చాతుర్యమున్నా యిక్కడా స్త్రీలపై పురుషుల ఆధిక్యత, పెత్తనం మెండుగానే ఉన్నాయి. మాకూ వెట్టిచాకిరీ తప్ప లేదు కదా! బొమ్మలు చేసుకోవటం, ఆడుకోవటం తప్ప నన్ను గురించి 'అస్సలు' పట్టించుకోరు"

"అందుకేనండీ! 'బొమ్మను చేసీ ప్రాణము పోసీ.... ఆడేవునీకిది వేడుకా!' అని బ్రహ్మగార్ని ఉద్దేశించి మాలోకంలో ఓ హిట్ సాంగ్ వుంది" అన్నది మిసెస్ రావ్, సినిమా పాటల స్పెషలిస్ట్, ప్రస్తుతం మా రికార్డిస్టు!

"తరవాత ఆ పాట నాకు రాసివ్వమ్మా! మనసు బాగుండనప్పుడు పాడుకుంటుంటాను....భూలోకంలో ముఖ్యంగా ఆంధ్రదేశంలో జనాభా విపరీతంగా పెరిగి పోయారు. దానికి తగిన నిష్పత్తిలో రచయితలూ రచయిత్రులూ కూడా పెరిగిపోయారు. ఎవరు రచనలు చెయ్యాలన్నా.....అందరికీ నా సహకారం కావల్సిందే కదా! ఎంత పని భారమో చూడండి! 'కొన్నాళ్లు సృష్టి ఆపండీ' అంటే వినిపించుకుంటేనా? ఆయన విననందువల్ల నా ఒక్కర్తికీ మాత్రమే శ్రమయితే 'పోన్లెమ్మ'ని సరిపెట్టుకుందును. భూదేవికెంత బరువో ఆలోచించరు. వీళ్లలో ఎక్కువమంది రచయి(త)త్రులు సామాజిక స్పృహ మరచి, తలాతోకాలేని రచనలు చేసి నా పరువు తియ్యటంతో పాటు పత్రికా సంపాదకులకు పెద్ద తలనొప్పిగా పరిణమించారు.

అంతేనా? రచయిత(త్రు)ల్లో రాజకీయాలు కూడా ప్రవేశిస్తున్నాయి. సాహిత్యానికి ప్రతిరూపమైన నన్నే....వీళ్ల కుళ్ళు రాజకీయాలతో మలినం చేసి....నగ్నంగా నడివీధిలో నిలబెడుతున్నారు. అంతటితో ఆగినా.... క్షమించగలను!......తల్లి మనసుతో సర్దుకుపోదును! 'ఫలానా రచయిత ఫలానా రచన ప్రచురించవద్దని ఎడిటర్ల మీద పైరవీలు చేసే రచయితలు' కూడా తయారవుతున్నారు. పనిగట్టుకుని పత్రికాఫీసుల చుట్టూ తిరుగుతూ 'నాకు భూమ్మీద ప్రత్యక్ష పరిరక్షకులైన సంపాదకుల ఏకాగ్రతనీ, విలువైన సమయాన్నీ వృధా చేస్తూ,' తమ వ్యక్తిగత ప్రాధాన్యతని పెంచుకోటానికి ప్రయత్నించే రచయితలు కూడా తయారవుతున్నారంటే....వీళ్లు నా పరిస్థితి నెంతగా దిగజార్చేస్తున్నారో ఆలోచించండి" అంటూ శ్వాస కోసం ఆగింది సరస్వతిదేవి.

"ఈవిడా రచయిత్రేనండీ!" అంది మిసెస్‌రావ్, సరస్వతితో....నన్ను చూపుతూ. ఈ బాధలో ఆవిడ నా మీద విరుచుకుపడి, ఏమన్నా 'వడ్డిస్తే' తాను ఆనందపడాలని ఆవిడ వుద్దేశమై వుంటుంది.

"ఏమేం నవల్సు రాశావమ్మా?" ఆప్యాయంగా అడిగిందామె. మిసెస్ రావ్‌కి తీవ్ర ఆశాభంగం కలిగి వుండవచ్చు.

"మొగలిపొదల్లో గులాబి పూలు, గుమ్మడిపాదుకు బీరకాయలు....ఇంకా నాలుగైదు వ్రాశానండి! మీరు చదివారా? నేనూ రచనలు ఈ మధ్యనే ప్రారంభించాన్లెండి" అన్నాను బిడియంగా.

"మా గ్రంధాలయంలో ఉన్నాయో లేదో? ప్రచురణకర్తలు కాంప్లిమెంటరీ కాపీలు పంపే వుంటారు, చదివి, తరువాత అభిప్రాయం వ్రాస్తాన్లేమ్మా!" అంది సరస్వతి.

'సాక్షాత్తూ సరస్వతి ఇచ్చే యోగ్యతాపత్రంతో రెండో ముద్రణలు వేస్తే రికార్డు స్థాయిలో అమ్మకాలుంటాయి! ఆ దెబ్బతో సినిమా ప్రొడ్యూసర్లకి లక్షలకి అమ్ముకోవచ్చు' అనుకుంటూ మైమరచిపోయాను, గేటు బయటపడిగాపులు పడుతున్న ప్రొడ్యూ



రేఖా కళ్యాణం కబుర్లు

పదమూడేళ్ళ వయసులో తల్లిదండ్రుల నుంచి విడిపోయి బ్రతుకు తెరువు కోసం యింటింటికి తిరిగి టూత్‌బ్రష్‌లు, హెయిర్ బ్రష్‌లు అమ్ముకొంటూ జీవించిన వ్యక్తి యివాళ ఎంతో మంది సినీ నటులు గాలం వేసినా చిక్కని ఒక మహానటిని తన గాలానికి చిక్కించుకున్నాడంటే చెప్పుకోదగిన విశేషమే!

ఇంతకీ ఆ గాలం వేసిన వ్యక్తి ఎవరో కాదు. యిప్పుడు ఢిల్లీలో ప్రముఖ పారిశ్రామికవేత్త అయిన ముఖేష్ అగర్వాల్. అతన్ని వరించినది రేఖ.

ఇటీవలే వీరిద్దరూ దంపతులై ఎంచక్కా హనీమూన్‌కు లండన్ వెళ్ళారు. శ్రీ అగర్వాల్‌లో ఏంచూసి రేఖ ఆకర్షితురాలైందన్న విషయమై పలువురు పలురకాలుగా గుసగుసలాడుకుంటున్నారట.

పారిశ్రామిక సంబంధాలున్న ఒక వ్యక్తి ద్వారా జరిగిన వీరిద్దరి పరిచయం ఆరు వారాల్లోనే ప్రణయంగా మారి పెళ్ళికి దారి తీసిందట! "అగర్వాల్ మెస్మరిజం ఏమిటో?"నని అంతు చిక్కక స్నేహితులందరూ విస్తుపోయారట!.

'హాట్‌లైన్ కంపెనీ పెట్టి స్టవ్‌లు తయారు చేస్తూ వుండే శ్రీ అగర్వాల్ మొదట్లో ఒక యువతి ప్రేమలో పడి మానసికంగా దెబ్బ తిన్నాడట. చాలా ఏళ్ళ క్రితం ఢిల్లీ సమీపంలోని ఒక అపార్ట్‌మెంటులో అద్దెకుంటూ తన వ్యాపారాన్ని కొనసాగించాడు శ్రీ ముఖేష్. ఆ వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా వర్ధిల్లి, ఆ అపార్ట్‌మెంటునే కొనే స్థితి కెదిగాడు.

కాలేజీ బీట్

ఎప్పుడూ అమ్మాయిల కళాశాలల ముందు చక్కర్లు కొడుతుండే అగర్వాల్ 'ఇంద్రప్రస్థ కళాశాల' హీరోగా పేరు పొందాడు. అంత అందగాడేం కాదు కాని అగర్వాల్‌ను 'ఏమి' చూసి రేఖ ప్రేమించిందో అంతుచిక్కక అల్లాడుతున్నారు ఫీల్డులో చాలామంది.

బహుశా అగర్వాల్ తన పొలాల్లో కట్టుకున్న పెద్ద భవంతి రేఖను ఆకర్షించిందేమోనని సరి పెట్టుకుంటున్నారట వాళ్ళు. ఆ భవంతిలో స్విమ్మింగ్ పూల్‌వంటి అనేక సౌకర్యా లున్నాయట.

కాని వీళ్ళిద్దరి పెళ్ళి ముఖేష్ అగర్వాల్ తల్లిదండ్రులకు, బంధువులకు ఏమంత ఆశ్చర్యం కలిగించలేదట. కారణం అగర్వాల్‌కు అమ్మాయిలపట్ల వున్న వ్యామోహం వాళ్ళు ఎరిగిన విషయమే. బొంబాయి చిత్ర పరిశ్రమకు చెందిన చాలామందిని అప్పుడప్పుడు తన యింటికి ఆహ్వానించి 'విందు'లిస్తుండే వాడు శ్రీ అగర్వాల్. అందుకే రేఖను పెళ్ళి చేసుకున్నాడని విని అంతగా పట్టించు కోలేదట వాళ్ళు. కాని తమ సంప్రదాయానికి విరుద్ధంగా ముఖేష్ చేసిన పని వాళ్ళకు బాధ కలిగించిందట. ఎవరు ఏమనుకుంటేనేం, రేఖ అతని భార్య అయింది.

చిన్నప్పటినుంచి పట్టుదల, కృషితో పైకి వచ్చిన అగర్వాల్ గత ఏడాది 36 కోట్ల రూపాయల వ్యాపారం చేశాడు.

లండన్ నుంచి ఈ జంట ఎప్పుడు తిరిగి వస్తుందో ? అని ఎదురు చూస్తున్నా రట జనం. ముఖ్యంగా రేఖ అభిమానులు. ఎందుకని ఆతగరేం? ముఖేష్‌ను ఏం చూసి పెళ్ళి చేసుకున్నావని నిలదీస్తా రట. ఇదెక్కడి చోద్యం!

రేఖ ఏం సమాధానం చెప్పి వీళ్ళను శాంతపరుస్తుందో సినీ పండిట్స్ వూహించాలని ప్రయత్నం చేస్తున్నాను.

నవ్వుల నదిలో...

సర్లని ఊహిస్తూ.

"సరస్వతిగారూ! ఆవిడ తిరిగొచ్చిన నవల్ల గురించి మీకు చెప్పలేదండోయ్. అవి.... దాదాపు పాతికైనా వుంటాయి" అంది మిసెస్ శ్రీధర్, హరిశ్చంద్రుడి ఆడపడుచులా, అసూయతో.

"నీకంత ఆనందం పనికిరాదు తల్లీ. ఆవిడ నవల్లు పాతిక తిరిగివస్తే....నీవి వంద అచ్చయినంత ఆనందపడుతున్నావు చూడు.... సరిగ్గా ఈ మనస్తత్వం గురించే నేనిందాక అంతసేపూ చెప్పింది" కోప్పడింది సరస్వతి. "నా పరిస్థితి ఇంత అధ్వాన్నం కావటానికి మూలకారణం బ్రహ్మగారు, అంటే మా వారి అపరిమిత సృష్టే కదా! అందుకే కొంతకాలం సృష్టి ఆపమని మా వార్ని ప్రాధేయపడటం!" అన్నది సరస్వతీదేవి.

"బ్రహ్మగారు సృష్టి ఎలా ఆపుతారండీ? వారి 'డ్యూటీ' అదే కదా! వారేమన్నా మా గవర్నమెంటు ఉద్యోగా? 'అసలు డ్యూటీ తప్ప' అన్ని పనులూ చెయ్యటానికి? ఫైళ్లు పెండింగ్‌లో పెట్టి క్రికెట్ మేచ్‌లు చూస్తుండటానికి? అయితే మీ డిమాండ్ మేము చాలా కాలంగా అమలు జరుపుతున్నాం. ఆ క్రమంలోనే కుటుంబ నియంత్రణ ప్రచారం జరుపుతున్నాం" అన్నాను ఆవిడ ఆవేదనకి సానుభూతి ప్రకటిస్తూ.

"అదేదో ఉధృతం చేసి పుణ్యం కట్టుకోండమ్మా! ఈ కష్టాలనుండీ యికనన్నా కాస్త ఉపశమనం పొందుతాను" నిట్టూర్పు విడుస్తూ అంది సరస్వతి.

"మీ వారి కుటుంబ సహకారం గురించి చెప్పండి" అడిగాను.

"సహకారమా? యిటువంటి 'వికారాలకు' యిక్కడ చోటు లేదమ్మా. ఆ కష్టాలు మరో ప్రహసనం"

"అదేమిటండీ కష్టాలంటారు? బ్రహ్మగారు మిమ్మల్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటుంటే. ఇంత అపురూపంగా భార్యల్ని చూసుకునే భర్తలెంత మందున్నారు?" అన్నాను ఒత్తుగా వున్న తామర పువ్వు మీద మెత్తగా కూర్చున్న సరస్వతిని చూస్తూ.

"మద్దెలని చూసి రోలు ఈర్ష్యపడ్డట్లు, నన్ను చూసి అసూయపడుతున్నావా?" అంటూ వీణ అందుకుని 'అమృత వర్షిణి' ఆలాపించింది సరస్వతి. ఆమె కన్నీటి వర్షంతో మేము కూర్చున్న తామర పూలు రెండు అంగుళాలు పైకి లేచాయి.

(ఇంకా వుంది)

ఆహారంలో బల్లి, సాలీడు పడితే ప్రమాదమా?

హలో డాక్టర్ నేనేం చెయ్యాలి?



డా. కొత్త రవీంద్రబాబు

ఎ.కె.రావు, గుంటూరు.

పుట్టుకతో వచ్చిన చప్పిడి ముక్కును ప్లాస్టిక్ సర్జరీ ద్వారా సరి చేయవచ్చా?

చేయవచ్చు. గుంటూరు గవర్నమెంటు హాస్పిటల్ ప్లాస్టిక్ సర్జరీ డిపార్ట్‌మెంట్‌లో సంప్రదించండి. డాక్టరు వై.వి.సుబ్బారావుగారిని కూడా సంప్రదించవచ్చు.

జె. అర్జునరావు, జానకిరావుపేట, తూ.గో. జిల్లా.

వయసు 18 సంవత్సరములు. స్వయం తృప్తికలవడ్డాను. ఇంకా నాలుగేళ్లకు గాని పెళ్లికాదు. కామం తగ్గాలంటే ఏం చేయాలి? అమ్మాయిలను చూడగానే కామోద్రేకం కల్గుతుంది.

చదువుమీద శ్రద్ధ ఎక్కువచేసి వీలున్నప్పుడు కాయకష్టం చేయడం లేదా గేమ్సు ఆడటం, సెక్స్ పుస్తకాలు, సినిమాలకు దూరంగా వుండడం, వొంటరిగా వుండకుండా వుండడం జీవితంలో ఏదైనా సాధించాలని అనుకోవడం వలన మీ సమస్యకు పరిష్కారం లభించవచ్చు. స్పీమన్ బిళ్లలు రోజు మూడు మార్లు నెలపాటు వాడిచూడండి.

ఎం. వినయ్‌కుమార్, ఎస్.జె.బి.

సెక్స్ బొమ్మలు చూచినప్పుడు వికారంగా అదోలా వుంటుంది. సన్నగా వుంటాను.

వికారం కల్గించే బొమ్మల వంక చూడకుండా వుండండి. ఒరబాలిన్ రోజుకో బిళ్ల వాడండి. పళ్లు పాలు తీసుకోండి. వ్యాయామం చేయండి. సన్నగా వున్నందుకు బాధపడవద్దు.

ఆర్. సుబ్బారావు, కర్నూలు.

యూరినరీ యిన్‌ఫెక్షన్ వుంది. మలంలో నెత్తురు చీముపడుతుంది. నీరసం.

మూత్రం కల్చర్ చేయించి ఏ మందు పనిచేస్తుందో తెల్సుకుని ఆ మందు వాడండి. మలంలో చీమూనెత్తురు పడుతున్నదంటే ఫిస్ట్యులా వుండి వుండవచ్చు. డాక్టరుగారికి చూపించుకుని అవసరమైతే ఆపరేషన్ చేయించుకోండి.

కె. శ్రీను

జుట్టుకు తేనె తగిలితే తెల్లబడుతుందా? ఆహారంలో బల్లి, సాలీడు పడితే ప్రమాదమా? ఏం చేయాలి?

తేనె తగిలినందు వలన జుట్టు తెల్లబడదు. బల్లి, సాలీడు పడిన ఆహారం వలన సాధారణంగా ప్రమాదం వుండదు. అయితే చెడు లక్షణాలు, వాంతులు విరోచనాలు మొదలయితే అందుబాటులో ఉన్న డాక్టరుగారికి చూపించుకోవాలి.

కె.ఎస్. రావు, విశాఖ.

గాలి పీల్చినప్పుడు దోమలు లోపలకు వెళ్లాయి. అవి బయటకు ఎలా వెళ్తాయి?

బతికి వుంటే వచ్చిన దారినే వెళ్తాయి. గుటకవేసి వుంటే మలం ద్వారా విసర్జించబడుతవి.

అవి ఊపిరి తిత్తులలోకి వెళ్లే అవకాశాలు తక్కువ.అందువలన ప్రమాదం కలిగే అవకాశాలూ తక్కువే!

అనుమానం వుంటే డాక్టరుగారికి చూపుకోండి.

కరుణ, గుడివాడ.

మీ దృష్టిలో సామాజిక స్పృహగల రచయిత లెవరు? ఏది మంచి రచన?

తెలుగులో మొదట కవిత్వం రాసిన నన్నెచోడుడు, తిక్కన, వేమన, గురజాడ సమకాలీన సమాజాన్ని తర్వాత తరాల వారిని ఎంతో ప్రభావితం చేసారు.

రచయితలో రసానుభూతి పెల్లుబికినప్పుడే రచన సాగుతుంది. పాఠకుల ప్రతిస్పందన పొందగల్గిన ప్రతి రచనా మంచి రచనే!

లక్ష్మి, ఎం.బి.ఎస్.ఆర్.

లావుగా వుంటాను.

అన్నం తగ్గించండి. తీపి వస్తువులు కొవ్వు పదార్థాలు తగ్గించండి. కమల, బత్తాయి పళ్ళు తినండి. తగు వ్యాయామం చెయ్యండి. తింటున్న దాంట్లో మూడోవంతు తగ్గించి చూడండి.

ఎన్.ఎస్. ప్రసాద్, ఖర్గపూర్.

జ్ఞాపకశక్తి తక్కువ.

ఎన్‌సి ఫబాల్ బిళ్ల రోజుకొకటి చొప్పున రెండు నెలలు వాడండి.

ఎన్. ప్రసాద్, భీమవరం.

మీ సలహాలు విచారంగా వున్నాయి. రాక్సిన్ బిళ్ళలు ఎత్తు ఎదగటానికి వాడమని రాసారు. ఈ బిళ్ళలు ఫిట్స్ వచ్చిన వారికి వాడుతారు. ఈ బిళ్ళల వలన శరీరం వంకర తిరిగిపోయి వున్న ఆరోగ్యం చెడిపోతుంది. పొడవు ఎదగటానికి వ్యాయామ సలహాలు యివ్వండి. మందులు లేవు!

రాక్సిన్ బిళ్లల వలన ఫిట్స్ రావు శరీరం వంకర తిరిగి ఆరోగ్యం చెడిపోదు. పొడుగు పెరగటానికి వ్యాయమం సహాయం చెయ్యదు. మీరీ శీర్షిక పరిధిని గమనించడం మంచిది. నా సలహాపై అనుమానం వున్నా సలహా పనిచేయకపోయినా అందుబాటులో డాక్టరును సంప్రదించమని చాలాసార్లు వ్రాసాను.

మీకు నామీద యీ శీర్షికమీద కల్గిన కోపం, అసంతృప్తికి కారణం కనపడడం లేదు.

అయితే ఆంధ్రపత్రిక వారపత్రికను అతి శ్రద్ధగా చదువుతున్న మీకు నా కృతజ్ఞతలు.

టి. వెంకటకృష్ణ, భీమవరం.

కంటిలో జామపువ్వు పడింది. మందులు వాడితే తగ్గుతుందా.

మీ వూరిలో వున్న కంటి డాక్టరుగారికి చూపించుకోండి.

సుశీల,రాజోలు.

జుట్టు వూడుతున్నది.

జెబెక్స్ రోజుకో బిళ్ల వాడండి. పండ్లు పాలు విరివిగా వాడండి.

○

త్వరలో ప్రారంభం!

పాము పగ

కాకాని కమల

పెద్ద కథ

[illegible]

— [illegible]

ఆ స్టార్ హోటల్ ఎత్తైన గుట్ట మీద ఉండడంతో దూరాన్నుంచే కనిపిస్తోంది. ఆ రోజు రిపబ్లిక్‌డే కావడంతో రంగు రంగుల దీపాలతో రకరకాల డిజైన్లతో అద్భుతంగా అలంకరించారు ఆ హోటల్ని. ఆ దీపాల కాంతులు కృష్ణపక్ష దశమినాటి చీకట్లను పారద్రోలుతూ పట్టపగలును తలపింపజేస్తున్నాయి.

రజనీకాంత్ ఎక్కి వచ్చిన టాక్సీ స్లోప్స్ మీద ప్రయాణం చేసి హోటల్ ముందు పోర్టికోలో ఆగింది.

మీటర్ చూశాడు.

పదిహేను రూపాయల అరవై పైసలు అయింది.

జేబులోంచి ఇరవై రూపాయల నోటు తీసి టాక్సీ డ్రైవర్ చేతిలో పెట్టాడు రజనీకాంత్.

దాన్ని తీసుకుని జేబులో వేసుకుని నవ్వు ముఖంతో ఓ సలాం కొట్టి మారు మాట్లాడకుండా కారు స్టార్టు చేసి వెళ్ళిపోయాడు డ్రైవర్.

మిగిలిన చిల్లర, కనీసం రూపాయలేనా డ్రైవర్ తిరిగి ఇచ్చింది లేదు.

ఇమ్మని రజనీకాంత్ అడిగిందీలేదు.

స్టార్ హోటల్స్‌లో దిగేవాళ్ళు డబ్బుని విచ్చలవిడిగా ఖర్చుపెట్టాలి. అది రూలు. పైగా సోషల్ స్టాటస్‌కి ముఖ్యమైన క్వాలిఫికేషన్.

చిల్లర అడగడం అవమానం. అడిగితే మనవంక అదోలా చూస్తారు డ్రైవర్లు. మనసులో పీకుతున్నా మాట్లాడకూడదు. సాధారణంగా ఏ డ్రైవరూ తిరిగి ఇయ్యడు. అతగాడు ఇస్తే కస్టమర్‌ని అవమానించినట్లన్న మాట. ఎవడైనా సత్యకాలపు డ్రైవర్ తిరిగి ఇయ్యబోతే, అతని వంక చిరునవ్వుతో చూస్తూ "ఫర్వాలేదు-ఉంచుకో" అనాలి. అది మర్యాద.

రిసెప్షన్ దగ్గరకి వెళ్ళి తన రూం నెంబరు చెప్పి తన కోసం ఎవరైనా వచ్చారా? అని అడిగాడు రజనీకాంత్.

సమయం 8-30 అవుతోంది.

గోపాల్ 8-30 - 9-00 మధ్య వస్తానన్నాడు.

ఇప్పుడో మరి కొంచెం సేపట్లోనో అతను వస్తాడు.

బయట చాలా చోట్ల తిరిగి రావడంతో విసుగ్గా ఉంది.

"నా కోసం మిస్టర్ గోపాల్ అనే ఆయన వస్తారు. నేను రూఫ్‌గార్డెన్‌లో ఉంటాను. ఆయన వస్తే అక్కడికి డైరెక్టు చేయండి" అని రిసెప్షనిస్ట్‌తో చెప్పి ముందుకి సాగాడు రజనీకాంత్.

తిన్నగా పోయి రూఫ్ గార్డెన్‌లో ఓ మూలన కూర్చున్నాడు.

అక్కడి నుంచి క్రిందన వున్న స్విమ్మింగ్ పూల్ చుట్టూ వున్న దీపాలకాంతిలో కరగించిన వెండి పోసినట్లుగా మెరుస్తూ కనిపిస్తోంది. ఇంక నగరంలో నాలుగు వైపులా మైళ్ళతరబడి వున్న లైట్లు కన్నుల పండువ చేస్తున్నాయి.

జనవరి నెల-నిజానికి బయట చలి వణికించాలి. కాని ఈసారి చలి తక్కువగా ఉంది. పైగా ఆ దీపాల వేడికో ఏమో చల్లగానే ఉంది కాని చలి మాత్రం అనిపించడంలేదు.

మనసుని ఆహ్లాదపరచే అటువంటి వాతావరణంలో కూర్చుని వుంటే చక్కని ఆలోచనలు వచ్చి కలం ముందుకి సాగుతుందేమోనని రజనీకాంత్ ఆశ.

టానా-
ఆంధ్రసచిత్ర వార పత్రికల
సంయుక్త సాహితీ -
సంబరంలో
రు. 500/- బహుమతి
పొందిన కథ

రజనీకాంత్ మనసులో ఏవేవో ఆలోచనలు వస్తున్నాయి. కానీ ఏదీ ఓ రూపం అంటూ సంతరించుకోకుండానే మస్తిష్కపు పొరలలో మాయం అవుతోంది.

మరో పది నిమిషాలలో గోపాల్ అక్కడికి వచ్చాడు.

"హల్లో రజనీ.....ఏం....ఇతివృత్తాల వేట ఇంకా పూర్తి కాలేదా?" అని అడిగాడు ఎదురుగా కూర్చుంటూ.

"చూడు...ఈ ఇతివృత్తాలనేవి ఉన్నాయే ఇవి నీడ వంటివి. నీడ కోసం పరిగెత్తామనుకో ఎంతదూరం పరుగెత్తినా అది మనకు అందదు. దాన్ని లెక్క చేయకుండా వెనక్కి తిరిగా మనుకో ఆ నీడే మన వెంట పడుతుంది.

ఇతివృత్తాలనేవి మనసుకి స్పందన కలిగినపుడు మదిలో మెదలాలేకాని, కావాలి కావాలి అంటే దొరుకుతాయా?" అన్నాడు రజనీకాంత్.

"ఫైన్. మొత్తం మీద మంచి రచయితవనిపించావు. నువ్వు చెప్పిన దాన్నిబట్టి ఫైవ్‌స్టార్ హోటల్లో మందు కొట్టూ కూర్చున్నా, గండిపేట గెస్టు హౌస్‌లో గడిపినా, కిద్వాయ్ గార్డెన్స్‌లో కిమ్మనకుండా కూర్చున్నా, పబ్లిక్ గార్డెన్స్‌లో పబ్లిక్ కంట పడకుండా తిరిగినా నీకు కావలసిన కథావస్తువు మాత్రం దొరకలేదన్నమాట..."

నవ్వుతూ అన్నాడు గోపాల్.

"అరే...నా దిన చర్య అంతా నా వెనకాలే డిటెక్టివ్‌లా వచ్చి చూసినట్లు చెప్పేస్తున్నావే. నిజంగా అవన్నీ తిరిగి తిరిగి వచ్చాను. అయినా చక్కని థీం మాత్రం దొరకలేదు" అన్నాడు రజనీకాంత్ నిరాశగా.

"అది సరేకాని.....ఇవన్నీ ఎలా చెప్పావు?"

అని మళ్ళీ అడిగాడు ఆశ్చర్యంగా.

"ఏముంది.....విన్నదాన్ని వల్లించాను. పెద్ద పెద్ద సినీ రచయితలంతా అంతేనటగా. ప్రొడ్యూసర్స్ వాళ్ళని స్టార్ హోటల్స్‌లో కూర్చోబెట్టి "అన్ని" సౌకర్యాలూ కల్పించి కథలూ, డైలాగులూ రాయిస్తారటగా!" అన్నాడు గోపాల్.

"నిజమే. తన సొమ్ము కాదుగా ఊరి వారి పసుపూ ఊరివారి కుంకుమా ఊరేగవయ్యా" అని ఆ ఆముదం ఏదో ప్రొడ్యూసర్‌దే అవుతుంది కదా. అయినా ఆ భోగం కూడా అందరు రచయితలకీ ఉండదులే. నోట్లో వెండి చెంచా పెట్టుకుని పుట్టిన వాళ్ళకే ఉంటుంది." అన్నాడు రజనీకాంత్ నవ్వుతూ.

అలాగే చూపిస్తున్నారు. మనమూ అలాగే చూడడానికి అలవాటుపడ్డాం. దాంతో మనకి ఊహల్లో కూడా అటువంటి రూపాలే మెదులుతాయి. అలాగే కవులంటే వాళ్ళు ప్రత్యేక జాతి అని వాళ్ళు ఊహా లోకాల్లో విహరిస్తుంటారనీ, సిగరెట్ మీద సిగరెట్ ఊదేస్తుంటారనీ, లాల్చీ పైజమా వేసుకుంటారనీ, గోల్డ్ రిమ్డ్ కళ్ళజోడు పెట్టుకుని ఓరగా చూస్తుంటారనీ, జుట్టు రేపుకుని ఉంటారనీ, మధ్య మధ్య మద్యం సేవిస్తుంటారనీ -ఇలా విచిత్రమైన అభిప్రాయాలు ఉన్నాయి. అలా కొందరు ఉండే మాట నిజమేగాని అందరూ అలా ఉంటారనీ కాదు - ఉండాలనీ కాదు. అదేమీ వాళ్ళ యూనిఫాం కాదు. అటువంటి రూలూ లేదు. అయితే కొందరికి



"మరి ఐడియాలు రావాలంటే ఎవ్వరూ లేని చోట చెట్లూ గుట్లూ పట్టుకు తిరుగుతారట కదా రచయితలు!"-మళ్ళీ అడిగాడు గోపాల్.

"చూడు చాల మందికి ఒక్కొక్క వృత్తి వారిని గురించి రకరకాల అభిప్రాయాలూ ఊహారూపాలూ ఉన్నాయి చూడు. మన నాటకాలలో, సినిమాలలో రౌడీ అంటే గళ్ళలుంగీ, బుంగమీసాలూ, కలిసిన కనుబొమలూ బుగ్గ మీద కాయ ఉండితీరతాయి. అలాగే షావుకారు అంటే బొంగురు గొంతూ, ముఖాన చిన్న బొట్టూ వగైరా ఉండాలి. వాళ్ళు

ప్రశాంతంగా వుంటే ఆలోచనలు వస్తాయి. మరికొందరికి దట్టంగా దమ్ములాగందే రావు. ఇవన్నీ వాళ్ళ వీక్‌నెసెస్ కావచ్చు. సెంటిమెంట్స్ కావచ్చు"-చిన్న సైజు ఉపన్యాసం ఇచ్చాడు రజనీకాంత్.

"మరి నువ్వెందుకు తిరిగినట్లు?"

"నేను తిరిగింది ఏమీ ఐడియాల కోసం కాదు. మనసుని స్పందింపజేసి హృదయం మీద చెరగని ముద్రవేసే దృశ్యం ఏమైనా కనిపిస్తుందేమోనన్న ఆశతో తిరిగాను. నేను రాసే కథానిక అంతర్జాతీయ స్థాయిలో ఉండాలి కదా!"

శ్రీ కె.ఆర్.కె. మోహన్



శ్రీ కె.ఆర్.కె. మోహన్ 'అందని బహుమతి' కథానిక రచయిత. మచిలీపట్నంలో 1933న జన్మించారు. బి.ఏ. వరకు విద్యాభ్యాసం చేసి కాచిగూడా (హైదరాబాద్) హెడ్‌పోస్టు మాస్టరుగా ఉద్యోగం చేస్తున్నారు. గత 30 ఏళ్లుగా రచనా వ్యాసంగం చేస్తున్న వీరి కథలు, నాటికలు, వ్యాసాలు, కవితలు వంటివి మూడు వేలకు పైగా వివిధ పత్రికలలో ప్రచురితమయ్యాయి. వివిధ పత్రికలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్థల నుంచి 25 బహుమతులు లభించాయి. 1976లో ఇంటర్నేషనల్ పి.ఇ.ఎన్. (కొరియా) వారు 22 ఆసియా దేశాల నుంచి ఎన్నుకుని "ఏసియన్ లిటరేచర్" అన్న పేరిట ప్రచురించిన గ్రంథంలో ఇండియాకు చెందిన ఐదు కథలలో శ్రీ మోహన్ రచించిన "దిగాడ్ ఫర్ సేకన్" అన్న ఆంగ్ల కథానిక కూడా వుంది.

శ్రీ మోహన్ రచనలు కొన్ని డానిష్ భాషలోకి అనువదించబడ్డాయి. వీరి ఆంగ్ల రచనలు అనేక ఇంగ్లీషు పత్రికలలోను గ్రంథాలలోనూ ప్రచురితమయ్యాయి.

శ్రీ మోహన్ రచనలలో బహుమతి పొందిన మొదటి కథానిక ఆంధ్ర పత్రిక వీక్లీలోనే! వీరు రచించిన 'అనుబంధం' కథానికకు 1962లో ఆంధ్రపత్రిక వీక్లీలో దీపావళి పోటీలలో ద్వితీయ బహుమతి లభించింది.

అందనిబహుమతి

"మరి అటువంటిది ఏమైనా కనిపించిందా?"

"లేదు!"

"అయితే ఎలా? రేపే పంపించి తీరాలన్నావే!"

"నిజమే. కాని ఏంచేస్తాం? అదృష్టం బాగుంటే రేపు మధ్యాహ్నంలోగా మంచి ఇతివృత్తం దొరికితే వెంటనే కథానిక రాసి రాత్రికి పోస్టు చేయగలను. అది దొరక్కపోతే అంతే. బ్యాడ్‌లక్ అనుకోవాలి. ఆలస్యంగా ఐడియా వచ్చినా స్వయంగా వెళ్లి ఇచ్చిరావడానికి ఇదేమీ ఏ విజయవాడో కాదు. అమెరికా వెళ్లాలి" అన్నా.. రజనీకాంత్ నిరాశ నిండిన స్వరంతో.

"ఇంకా టైం ఉందిగా. లెటజ్ హోప్ ఫర్ ది బెస్ట్. విష్ యూ బెస్ట్ ఆఫ్ లక్" అన్నాడు గోపాల్.

"థాంక్యూ. నీ నోటి వాక్యాన అదే జరగాలి కాని అంతకన్నానా?" అంటూ బేరర్‌ని పిలిచాడు రజనీకాంత్.

బేరర్ వచ్చాక స్నాక్స్‌కీ, డ్రింక్స్‌కీ ఆర్డరిచ్చాడు.

అవి త్రాగడం పూర్తి అయ్యాక బేరర్‌కి పది రూపాయలు టిప్ ఇచ్చాడు.

గుళ్లో శఠగోపం పెట్టి ఆశీర్వదించే పేద పూజారికి పళ్లెంలో కొద్ది పైసలు మించి వెయ్యం. వీళ్లకి మాత్రం టిప్‌లు నోట్లలో ఉండాల్సిందే. ఎవరు ఎంత ఘనంగా టిప్ ఇస్తే వాళ్లు అంత గొప్ప కస్టమర్స్ అన్న మాట. వారికి జరిగే రాచమర్యాదలు ఇన్నీ అన్నీ కావు.

బొంబాయిలో ఒక ప్రముఖ పత్రికకి రిపోర్టర్‌గా పనిచేస్తున్నాడు గోపాల్. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజంలో అతనికి మంచి పేరుంది. ఆంధ్రప్రదేశ్‌లో అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్న లాకప్ మరణాలమీద సమాచారం సేకరించి ప్రత్యేక వ్యాసం రాయడానికి హైదరాబాద్‌కి వచ్చాడు గోపాల్.

బొంబాయిలోనే వుంటూ కొన్ని పత్రికలకు కాలమిస్టుగా పనిచేస్తూ ఎన్నో వాటికి ఫ్రీలాన్స్ రైటర్‌గా ఉంటున్నాడు రజనీకాంత్. అతనికీ హైదరాబాద్‌లో ఏదో పని వుంటే తానూ బయలుదేరాడు.

ఇద్దరూ మిత్రులు కావడం, ఇంచుమించు ఒకే వృత్తిలో ఉండడంవల్ల ఇద్దరూ కలిసే హైదరాబాద్ వచ్చి ఆ స్టార్ హోటల్లో డబుల్ రూం తీసుకున్నారు.

అమెరికానుంచి వెలువడే ఒక ప్రముఖ పత్రిక అంతర్జాతీయ స్థాయిలో కథానికల పోటీని ప్రకటించింది. మొదటి బహుమతి ఐదువేల డాలర్లు. అంటే సుమారు యాభై వేల రూపాయలు. ఆ పోటీ అంతర్జాతీయ స్థాయిలో ఉండడం, బహుమతులు మొత్తం ఎంతో ఆకర్షణీయంగా ఉండడంతో, యూనివర్సల్ అప్పీల్‌వున్న ఇతివృత్తాన్ని ఎన్నుకుని మంచి కథానిక రాసి పోటీకి పంపాలని సంకల్పించాడు రజనీకాంత్.

ఎన్నో రోజులు గడిచిపోయినా, మనసుకి తృప్తినిచ్చే ఇతివృత్తమేదీ అతనికి తట్టలేదు. ఏ సబ్జెక్టు తీసుకున్నా అవన్నీ దంచి దంచి వదిలేసిన సరుకే అనిపించింది. ఆ మర్నాడు అది పోస్టయి తీరాలి. సరియైన ఇతివృత్తం తట్టాలేకాని, రెండు మూడు గంటల్లో దానిని చక్కని కథగా మలచగలడు రజనీకాంత్.

మిత్రులిద్దరూ తమ రూంలోకి వెళ్లిపోయారు.

తన రిపోర్టింగ్ రాసుకుంటూ కూర్చుండిపోయాడు గోపాల్.

మంచంమీద పడుకుని అటూ ఇటూ దొర్లసాగాడు రజనీకాంత్.

ఎంతకీ ఆలోచన రాక అలాగే కలత నిద్రలోకి జారుకున్నాడు.

****

మర్నాడు ప్రొద్దున్నే మేటర్ సేకరించడానికి వెళ్లిపోయాడు గోపాల్. పది గంటలకి భోజనంచేసి బయటపడ్డాడు రజనీకాంత్. అప్పటికీ అతనికి ఏమీ ఆలోచన రాలేదు.

ఇంక కథరాసే ఆలోచనకి స్వస్తి చెప్పి పని చూసుకోడానికి బయలుదేరాడు.

ఆ స్టార్ హోటల్‌కి కొంచెం దూరంలోనేవున్న ఒక చిన్న వీధిలో ఒక ఉడిపి హోటలుంది. ఆ సందులోంచి వెళ్తే తాను వెళ్లవలసిన చోటుకి దగ్గర దారి అవుతుంది. అందువల్ల ఆ సందులోంచి నడవసాగాడు రజనీకాంత్.

ఇంతలో ఆ ఉడిపి హోటల్ దొడ్డి గుమ్మంలోనుంచి ఒక మేటెడు పుల్లిస్తరాకుల్ని బయటపడేశారు హోటల్ వాళ్లు. వెంటనే వాటిని పంచుకుని వాటిలో వదిలేసిన ఎంగిలి ఆహార పదార్థాలను ఏరుకోసాగారు యానాదివాళ్లు. సాధారణంగా హోటళ్లల్లో తినేది తక్కువ పారేసేది ఎక్కువ ఉంటుంది. అందువల్ల ఎంగిలి కూడైనా ఎక్కువగానే దొరుకుతుంది.

వాళ్లలో ఒక యానాది కుర్రవాడు పదేళ్లుంటాయి - తనకి దొరికిన పదార్థాలని ఒక గుడ్డలో మూట కట్టుకున్నాడు. అందులోంచి కొంతతీసి వాడివంకే ఆశగా చూస్తున్న ఓ చిడకుక్కకి కొంచెం పెట్టాడు.

ఎంగిలి కూడుకోసం కూడా కొట్లాడుకునే ఈ రోజుల్లో, ఆ చిన్నపిల్లవాడు తనకి

దొరికిన దానిలో కుక్కకి కూడా పెట్టడం విస్మయం కల్గించింది రజనీకాంత్ కి.

అంతలో ఆ కుర్రవాడు అన్నంమూటతో తాను వెళ్లాల్సిన వైపే ముందుకి నడిచాడు.

వాడు ఎక్కడికి వెళ్తాడో చూడాలన్నట్లు వెనకాలే ఆసక్తిగా నడవసాగాడు రజనీకాంత్.

ఆ స్టార్ హోటల్ వెనకభాగాన ఒక మురికివాడ వుంది. నిజానికి సాయంత్రం పూట ఆ హోటల్ నీడ ఆ మురికివాడమీద పడ్తుంది కూడా.

ఇటు చూస్తే ఆకాశ హర్మ్యం. అటు చూస్తే మురికికూపం. ఆ కుర్రవాడు తిన్నగా ఆ మురికివాడలోని ఒక గుడిసె దగరకు వెళ్లాడు. గుడిశ ముందు నులక మంచంమీద ఒక రోగిష్టి దగ్గుతూ పడుకుని ఉన్నాడు. అతను బహుశా వాడి తండ్రి కాబోలు.

వాడు రాగానే ఇంట్లోంచి ఇద్దరు చిన్న పిల్లలు మురికి బట్టలతో ముక్కు చీమిడితో బయటకి వచ్చి వాడిని చుట్టేశారు. వాళ్లు వస్తూ లోపల్నుంచి బొచ్చెలు తెచ్చారు.

ఆ కుర్రాడు అన్నం మూటవిప్పి ముందుగా మంచం మీదున్న రోగిష్టికి కొంత పెట్టి, మిగిలిన దాంట్లో చిన్న పిల్లలకి పెట్టి వాళ్లు తిన్నాక మిగిలినది తాను తీసుకున్నాడు.

అందరూ కలసి ఆ అన్నాన్ని పరమాన్నంగా భుజించసాగారు.

ఆ సమయంలో వారెవరి ముఖంలోనూ తాము గర్భదరిద్రులమని కాని ఎంగిలి కూడు తింటున్నామన్న బాధ కానిలేదు. అనిర్వచనీయమైన తృప్తి ఉంది. వాళ్లమ్మ లేదు కాబోలు. అన్నీ తానే అయినట్లుగా ప్రవర్తించాడు ఆ పసివాడు.

ఆ వయసు పిల్లలు మామూలుగా ముందు తాము తిని మిగిలింది తతిమా వాళ్లకి ఇస్తారు. కాని వీడు అన్నం దొరికిన చోటా తినలేదు. తెచ్చాక కూడా అందరికీ పెట్టి, మిగిలినదానిని అందరితోనూ పంచుకొని ఆనందంగా తింటున్నాడు.. ఎంతటి ఔన్నత్యం!

రజనీకాంత్ కొంచెం దూరంనుం ఇదంతా గమనిస్తున్నాడు.

ఇంతలో వాళ్లు అన్నం తినడం పూర్తి అయింది.

వాడు కాసిని నీళ్లు త్రాగి, చేతులు కడుక్కుని లోపలనుంచి ఒక చెక్కపెట్టె, బ్రష్, గుడ్డలు తెచ్చాడు.

వాటిని తీసుకుని ముందుకి సాగి రోడ్ మలుపులో బూట్ పాలిష్ దుకాణం తెరిచాడు పేవ్ మెంట్ మీద.

ఆ వయసులో వాడు ఎంతటి బాధ్యత పూనాడు!

రోగిష్టి తండ్రినీ, చిన్నారి చెల్లెళ్లనీ సాకుతున్నాడు.

నిజంగా వాడిని ఏమనాలి! ఏ చదువిచ్చింది వాడికా సంస్కారం!

ఇదంతా చూడగానే రజనీకాంత్ మనసులో చక్కని ఇతివృత్తం మెదిలింది. అతని అన్వేషణ ఫలించింది. వెంటనే తిరిగి హోటల్ కి వెళ్లి, ఆ బాలుడి పాత్రను హైలైట్ చేస్తూ చక్కని కథని చకచకా రాసి టైప్ చేసి అదే రోజున సమయం మించిపోకుండా పోస్టు చేశాడు.

****

ఎనిమిది నెలలు గడిచాయి.

న్యూయార్క్ పత్రిక పోటీ ఫలితాలను ప్రకటించింది.


రజనీకాంత్ కథానికకు మొదటి బహుమతి వచ్చింది.

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు - పైగా యాభై వేల రూపాయలు!

ఓహ్...ఒక్కసారిగా రజనీకాంత్ స్టార్ హోటల్ లాగా పైకెదిగిపోయాడు.

గోపాల్, రజనీకాంత్ ఆనందానికి అవధుల్లేవు.

ఆ వారంలోనే వాళ్లిద్దరికీ ఏదో పనుండి మళ్లీ హైద్రాబాద్ కి వచ్చారు. తిరిగి అదే స్టార్ హోటల్లో దిగారు. రూంలో విశ్రాంతి తీసుకుంటుండగా గోపాల్ సరదాగా అడిగాడు.



రికార్డు సృష్టించిన శునకరాజం!



ఒకే ఈతలో 13 పిల్లల్ని కన్న ఘనత మన రాష్ట్రంలోని శునకరాజం దక్కించుకుంది. జర్మన్ షెప్పర్డ్ జాతికి చెందిన ఈ శునకరాజం ముద్దు పేరు సోనియా. అనంతపురంలోని ఒక కుటుంబం అపురూపంగా పెంచుకుంటున్న ఈ సోనియా గర్భం ధరించిన అరవై మూడు రోజుల తర్వాత పదమూడు పిల్లలకు తల్లి అయి కూర్చుంది. పుట్టిన వాటిలో ఒక మగపిల్ల చనిపోగా 12 మిగిలాయట. వాటిలో మూడు మగవి, తొమ్మిది ఆడవి. ఇన్ని పిల్లల్ని కని ప్రపంచ రికార్డు కొట్టేసిన సోనియాను బెంగుళూరులోని ఒక పశువుల డాక్టర్ వద్ద నుంచి 30 రోజులప్పుడు తెచ్చుకొని ఆ కుటుంబం ఎంతో అపురూపంగా పెంచుకుని పెద్దదాన్ని చేశారు. ఇంతమంది పిల్లల్నికన్న నా ప్రతాపం చూడండంటూ ఎంత ఠీవిగా పడుకుందో సోనియా!

"వెల్ మై బాయ్. యాభై వేలు కొట్టేశావు. మరి ఇందులో అసలు వ్యక్తికి ఎంతిస్తావు?" అన్నాడు.

"అసలు వ్యక్తా! అసలు వ్యక్తెవరు? నాదేమైనా కాపీ కథ అనుకుంటున్నావా?"

"అవును. ముమ్మాటికీ కాపీ కథే."

"వాట్ డూ యు మీన్?" అన్నాడు రజనీకాంత్ ముఖం చిట్లించుకుంటూ.

"అవును చిట్టి తండ్రీ. ఆ యానాది కుర్రవాడేగా నీ కథలో హీరో. వాడి జీవితాన్ని నువ్వు కాపీ కొట్టలేదూ? వాడి వ్యక్తిత్వం అంత గొప్పగా వుండబట్టే నీ కథకి బహుమతి వచ్చింది. అఫ్‌కోర్స్ . నీ చిత్రణ కూడా గొప్పగా వుంది కనకనేననుకో!"

ఒక్క క్షణం మౌనంగా ఉండిపోయాడు రజనీకాంత్.

"నిజమే గోపాల్. నాకు ఈ ఆలోచన రానేలేదు. రియల్లీ ఐఫీల్ గిల్టీ ఆఫ్ మి. నిజం. ఇందులో వాడికీ వాటా వుంది." అన్నాడు.

"నీకు అనిపించకపోవడంలో ఆశ్చర్యం లేదు. మనం పుట్టిన ప్రపంచం తీరు అది. పెరిగిన వాతావరణం రీతి అది. నువ్వే కాదు. నేనూ అంతే. మనందరం అంతే. మన పత్రికలు చూడు. "ఇన్‌వెస్టిగేటివ్ జర్నలిజం",

అందని బహుమతి

"రిసెర్చి టాపిక్స్", "మిర్రర్ ఇమేజస్" - ఈవిధంగా రకరకాల పేర్లు పెట్టి సంఘంలో జరుగుతున్న అన్యాయాల్ని ఫోటోలతో సహా అతి పదునైన భాషలో ప్రచురిస్తాయి.

ఇందులోఏ అభాగ్యుల గురించి రాశామో వారికి చేయూత ఇస్తాయా? సినిమాలు చూడు. కార్మిక సమస్యలమీద, పేదల బ్రతుకు మీద ఆడపడుచుల అన్యాయాలమీద ఎన్నో చిత్రాలు తీసి దండిగా సొమ్ము పిండుకుంటారు నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు. మరి ఆ లాభాల్లో ఏ కొంచెమైనా ఆ కష్టజీవుల కన్నీళ్లు తుడవడానికి ఇస్తారా? ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయి. మనది నాగరిక ప్రపంచం. ఈ ప్రపంచంలో ఎవడిలోకం వాడిది. మనం ఇతరుల లోకంలో జొరబడాలని చూస్తాం కాని, ఇతరుల్ని మన లోకపు ఛాయలకు కూడా రానీయం. మనం చదువుకున్న వాళ్లం. విద్యాధికులం, కాని మనకున్న సంస్కారం ఇది. ప్రతి దాన్నీ ఎక్స్‌ప్లాయిట్ చేసి, కమర్షియలైజ్ చేసి డబ్బు సంపాదించే సంస్కృతిని అలవర్చుకున్నాం. మనం విద్యాధికులం కదూ?" అన్నాడు గోపాల్ ఆవేశంగా.

"నిజం గోపాల్, మన వీపు మనకి కనిపించనట్లు, మనలోట్లు మనకి కనిపించవు. నిజంగా ఆ యానాది కుర్రవాడి వ్యక్తిత్వంతో పోలిస్తే మనం ఎంత హీనంగా ఉన్నామో అర్థమవుతుంది. ఇంత గొప్ప బహుమతి వచ్చినప్పుడు కనీసం ఆ కుర్రవాడు నా మనసులోకి కూడా రాలేదంటే సిగ్గువేస్తోంది. వెంటనే వెళ్లి వాడిని కలుసుకుని వాడి కుటుంబానికి ఎంతో కొంత సహాయం చేయాలి." అంటూ లేచాడు రజనీకాంత్.

మౌనంగా అతన్ని అనుసరించాడు గోపాల్.

ఆ కుర్రవాడు బూట్‌పాలిష్ చేయడానికి కూర్చునే చోట వెళ్లి చూశారు. కాని వాడు అక్కడలేదు.

ఎవర్ని అడిగితే మాత్రం ఎవరు చెప్తారు?

వెంటనే అక్కడి నుంచి వాడు ఉండే మురికివాడకి వెళ్లారు. అక్కడ ఇప్పుడా మురికివాడ లేదు.

దాన్నికూలగొట్టి, మరో ఆకాశ హర్మ్యం నిర్మించడానికి పునాదులు వేశారు.

ఆ పేద జీవితాలు ఏ పునాదులలో పూడిపోయాయో!

○


'పోయిందే!'
'ఇట్స్ గాన్!'
'గాయబ్!'
పోయిందే!
AMRUTANJAN
Pain Balm
నొప్పులు, బాధలు త్రుటిలో సమసిపోగలవు!
పది ప్రకృతిసిద్ధమైన ధాతువులు ఉపశమనము చేకూర్చే లేపనముగా సమ్మిళితము చేయబడ్డాయి—అదే అమృతాంజన్. 90 సంవత్సరాలకు పైగా విశ్వసించబడినది.
తలనొప్పి, వొళ్ళునొప్పి, బెణుకు ఏదైనా అమృతాంజన్‌తో మృదువుగా మర్దనా చేయండి. మీరు తెలుసుకోగలిగేలోగానే నొప్పి··· పోయిందే !
అమృతాంజన్
మీ మోముపై చిరునగవులను శీఘ్రంగా- తిరిగి వికసింపజేయగలదు!
అమృతాంజన్ లిమిటెడ్
OBM-824 TG R

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

టి. నిరంజన్, పీలేరు

పొదుపు చేస్తే పిసినారి అంటారు. ఖర్చు చేస్తే దుబారా మనిషి అంటారు. మరేం చెయ్యమంటారు?

● అందుకే– అందరూ చెప్పే మాటలు వినాలి. మనకి మంచి అని తోచినది చెయ్యాలి.

ఒక సినిమాను సక్సెస్ చేయడం గొప్పా? ఒక పత్రికను సమర్థవంతంగా నడపడం గొప్పా?

● ఈ రోజుల్లో– రెండూ ఒకేలాగ తయారవడం చూడ్డం లేదా? ప్రేక్షకులను, పాఠకులను ఆకట్టుకొని – క్షణమైనా నిలబెట్టడానికి– దర్శకులు– ఎడిటర్లూ పడుతూన్న పాట్లు!!

ఎం. గణపతిరావు, అంబుసోలి

చాలా దాంపత్యాలు గులాబి మొగ్గలా వుదయించి కుక్క గొడుగులా వికసిస్తాయి. అలాంటప్పుడు హృదయాలు పరస్పరం మార్చుకోలేని వధూవరులు ఉంగరాలు మార్చుకోవడం దండగే. ఏమంటారు?

● వధూవరులు 'పెళ్లి'తో సాధించ దల్చుకున్న లక్ష్యాల మధ్య పొంతన లేకపోవడం వల్లే దాంపత్యాలు కోరుకున్న ఫలితాలివ్వడం లేదు. ఎంత తేడాలున్నా లక్ష్యం– గమ్యం ఒకటైన వాళ్ళు సుఖపడతారు. ఉంగరాలు, దండలు, ముళ్ళు ఇవేం మనిషి మనసుకి సంబంధించినవి కావే!

ఎస్. కె. హైదరాబాదు


శృంగారం శృతిమించితే జుగుప్స కల్గుతుంది. చూడ బుద్ధికాదు. అప్పుడప్పుడు క్రమ పద్ధతిలో ఆనందంగా వుంటుంది. అలాగే మీరు చాలా కాలంగా ఆంధ్రపత్రికకు రాస్తున్నారు. మీకు బోరు రావడం లేదా?

● ఇది శృంగారమూ కాదు. దీనికి వయస్సుతోనూ పనిలేదు... ఇందులో బోరుకి తావేది?! (అయినా బూతు అందంగానే వుంటుందీ నాటి పాతకలో కానికి...)

ఎం. ఎల్. కుమారి, ఛత్రపురం

నేను వంటరి దాన్ని. గవర్నమెంటు జాబ్ చేసి రిటైరైనాను. ఇంకా వృద్ధాప్యం ముంచుకు వస్తే చాలా కష్టం అనిపిస్తూంది. ముందుకు వచ్చి ఆదరించేవారు లేరు. కనుక 12-15 ఏళ్ల వయసుకల అబ్బాయిని పెంచుకోవాలని వుంది. నా డబ్బుకి వారసుడు, నన్ను ఆదరించేవాడు కావాలి. అనాధాశ్రమంలోంచి తెచ్చుకోవాలని. మీరు వివరాలు చెప్పకలరా?...

● మీ లేఖ మీ బాధ చెప్తూంది. మీరు రిటైరైనాక ఉద్యోగ కాలంలో మీరు చేయలేక పోయిన పనులు ప్రారంభించండి. దేశం చూడండి. పుస్తకాలు చదవండి... మీకేం లోటూ?



వయసొచ్చిన కుర్రాడిని చేరదీసి చదివించి పెంచి పెద్దవాడిని చేసే కోరికైతే మంచిదే. కాని అది సంభవమనే అనుకుంటున్నారా? మీ పిచ్చిగాని. రెక్కలు రాగానే ఎప్పుడెగిరి పోదామా అని వుంటారు పిల్లలు. వాళ్లనలా ఎగిరి పోనివ్వాలి– తల్లి తండ్రులు. మీ ఒంటరితనానికి విరుగుడు కొత్త బాధ్యత నెత్తిన వేసుకోవడం కాదు. కొత్త మార్గాల కాలక్షేపం వెతుక్కోడానికి ముందు ప్రయత్నించండి.... ఏ సేవా కార్యక్రమాలో, ప్రారంభించి నలుగురికి– మీ స్నేహం పంచండి. ఏ శరణాలయాల వారో, స్త్రీ సేవా సంఘాలో, రక్షణ కేంద్రాలో మీకు పని తప్పక కల్పిస్తాయి. అదే మీకు సుఖం. మీకు మీ ఆస్థికి వారసుడు దొరుకుతాడేమోగాని– మీకు ఆదరణ లభిస్తుందని నేను అనుకోను. తొందరపడి కొత్త వూబిలోకి దిగకండి. మీకీ రోజు లేఖ రాశా. చూసుకోండి. ధైర్యంగా వుండడం, సరదాగా వుండడం ముఖ్యం.

యు. యు.-ఉరుకుందు, ఎమ్మిగనూరు.

ఈనాటి స్నేహాలు ఎటువంటి వంటారు?

● స్నేహాలు ఎప్పటి వైనా – కొన్ని తేడాలుండక తప్పదు. మనుషులందరూ ఒకలా ఎప్పుడూ వుండరు కద. స్నేహం త్వరత్వరగా పాకే పిచ్చి తీగె కాకూడదు. అది మనని మనసుని అర్థం చేసుకుని ఆరోగ్యమైన మట్టిలో పెట్టిన చిన్న మొక్క – ఒకొటొకటిగా ఆకులు వేస్తూ ఎదగాలి. అంచేత అలాంటి స్నేహాలు ఎప్పుడూ అరుదుగా వుంటాయి.... 'నా కంతా స్నేహితులే' అంటారు కొందరు. అంటే ఎవరూ లేరని అర్థం చెప్పుకోవచ్చు!

కొన్ని సందర్భాలలో స్త్రీకి స్త్రీయే శత్రువు ఏమంటారు?

● ఆ సందర్భాలలో వెనక తప్పక ఓ పురుషుడు వుంది తీరతాడు– ఈ మాటు చూడండి.

నానాటికీ మానవునిలో నైతిక విలువలు దిగజారి పోతున్నాయి. కారణం?

● త్వరత్వరగా కోరుకుంటున్న గమ్యాలని – అందుకోవాలనీ, అతిక్రమించాలనీ ఆత్రంవల్ల.

జి. శేషగిరిరావు, హైద్రాబాదు.

విశ్వామిత్రుడు పుట్టకట్టి దాన్లోంచి బయటికి వచ్చినట్టు చూపెట్టారు– విశ్వామిత్ర సీరియల్‌లో. ఇది సరైనది కాదని నా నమ్మకం. మీరేమంటారు?

● విజువల్ ఇంపాక్టు అద్భుతంగా వుంటుందని అలా చేశారేమో? లేకుంటే కమలాకర వారి చేయి వున్నప్పుడి లాంటి అసందర్భం జరిగి వుండదు.

శ్రీ కొండ నవీన, గూడూరు.

పోస్టుమాన్‌లకే పరిమితమైన పోస్టు ఉమెన్ కైవస ము చేసుకున్నారు. లైన్‌మెన్ పోస్టు ఎప్పుడు కైవస ం చేసుకుంటారు? సాధ్యమా?

● ఎందుకు కాదు? టెలికమ్యూనికేషన్ శాఖలో చాలా మంది స్త్రీలు పనిచేస్తున్నారు. మీరన్నది స్థంభాలెక్కి రిపేరు చేయడం గురించి కాబోలు!? మీ వెటకారం అర్థం అయ్యింది.

సి. హెచ్. కృష్ణమోహన్, కపిలేశ్వరపురం.

ఏ రచయితకైనా తన ప్రథమ రచనకి బహుమతి వస్తే కలిగే ఆనందం అది తిప్పి పంపితే మనో వేదనల మధ్య తేడాను ఒక రచయిత్రిగా చెప్పండి–

● కొత్త రచయితలు – రచన తిప్పి పంపితే కుంగిపోతారు కాని ఒక్కక్షణం ఆగి – ప్రతీదీ అందరికీ నచ్చాలని రూల్ లేదు కదా అని ఆలోచిస్తే అంత బాధ కల్గదు. ఇక బహుమతి వస్తే సంతోషించని వారుండరుగా. ఈ రోజుల్లో బహుమతులకి అర్థం మారింది– అవి 'తెచ్చుకోవడ' మంటున్నారు!... రచనను వృత్తిగా స్వీకరించిన వారెవరూ – రెండింటికీ చెలించరు. నేనెప్పుడూ అడిగాక కథ రాసినా 'నచ్చకపోతే తిప్పి పంపించమని' సంపాదకునికి స్వేచ్ఛ యిస్తాను. ○

రాజ్ కపూర్ కళారాధన



దేవుడు అందమైన స్త్రీలను సృష్టిస్తే....రాజ్ కపూర్ వారిని మరింత అందంగా మలిచాడు.

ఒక స్త్రీ అందం మనిషి ఊహాశక్తిని దాటి వెళ్లిపోతున్నదంటే అది రాజ్ కపూర్ సృష్టే. ఎటువంటి దానినైనా అందంగా సృష్టించగలడు.

స్త్రీ ఆరాధ్యుడైన రాజ్ కపూర్ వివిధ కోణాల్లో వారి అందాల్ని నిర్వచించాడు. ఆయన దర్శకత్వం చేపట్టిన తొలి రోజుల్లో చిత్రీకరించిన చిత్రాలు మహిళల పట్ల ఒక విధమైన సదవగాహనను కల్పించాయి. ఆ తర్వాత తీసిన చిత్రాల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. కారణం బాక్సాఫీస్ విజయాల్ని దృష్టిలో పెట్టుకొని వాణిజ్య దృక్పథంతో ఆ చిత్రాల నిర్మాణాన్ని చేపట్టటమే.

'ఆగ్' చిత్రం నుంచి 'రామ్ తేరీ గంగా మెయిలీ' వరకు ఆ విధమైన దృష్టే కనిపించింది. ఆయన తీసిన అనేక చిత్రాలలో హీరోయిన్లే చివరకు బలైపోయారు. 'జిస్ దేశ్ మే గంగా బెహ్ తీ హై'లో పద్మినిని చూపించిన విధంగానే పాతిక సంవత్సరాల తర్వాత 'రామ్ తేరీ గంగా మెయిలీ'లో మందాకినిని రాజ్ కపూర్ చూపించారు. *1970*లో తీసిన 'మేరా నామ్ జోకర్' చిత్రంలో ముగ్గురు మహిళల్ని ఉపయోగించుకున్న తీరు చూస్తే అది ఒక్క రాజ్ కపూర్ కే సాధ్యమన్న విషయం అవగతమవుతుంది.

*1973*లో నిర్మించిన 'బాబీ' చిత్రం రాజ్ కపూర్ దృక్కోణంలో వచ్చిన మార్పును తెలియజేస్తుంది. యువకుల ఆలోచనలు, ఆవేశాలకు ప్రతిరూపంగా ఆ చిత్రాన్ని రాజ్ నిర్మించాడు. ఆ తర్వాత తొమ్మిదేళ్లకు పద్మినీ కొల్హాపురితో 'ప్రేమ్ రోగ్' చిత్రానికి రూపకల్పన చేశాడు. ఆ చిత్రంలో ప్రస్తుత సమాజంపై ప్రత్యక్ష దాడికి పూనుకునే ఒక వితంతువు కథను చిత్రీకరించాడు. వివిధ కోణాలలో స్త్రీ పాత్రలను చిత్రీకరించారే కాని ప్రతీకార వాంఛతో రగిలిపోయే స్త్రీ పాత్రలను రాజ్ కపూర్ సృష్టించలేదు ప్రస్తుతం వస్తున్న చిత్రాల కోవలో.

రాజ్ కపూర్ నిర్మించిన ఏ చిత్రంలోను స్త్రీ రివాల్వర్ పట్టగా ఎవ్వరూ చూసి వుండరు. అందానికి, త్యాగాలకు ప్రతీకలుగా మాత్రమే స్త్రీ పాత్రలను మలిచాడు. తర్వాత్తర్వాత కొత్త వారి పోకడలకు అనుగుణంగా తన చిత్రాల్లో మార్పులు చేశాడు. ప్రేమ, రొమాన్స్ వుంటేనే ఆయన చిత్రాలు విజయవంతం కాసాగాయి.

హీరోయిన్ల ఒంపుసొంపుల్ని బహిర్గతం చేస్తున్నాడన్న ఆరోపణలు కూడా చాలా వచ్చాయి. ఈ ఆరోపణలు చేసే ముందు వారు ఆయన దర్శకత్వ ప్రతిభను, కళాదృష్టిని పరిగణనలోకి తీసుకోలేదనే చెప్పాలి. ఇలా చేయటం వెనుక రాజ్ కపూర్ మనసులో వున్న ఆవేదన, ఆలోచనలు ఎంత మందికి అర్థం కాగలవంటారు?!!

ఆయన కళారాధకుడే కాని వంచకుడు, మోసగాడు కాదని ఆయన తీసిన చిత్రాలే రుజువు చేస్తాయి.





'ఆగ్'లో నర్గీస్ పాత్రను సృష్టించిన వైనం, సాంప్రదాయాల్ని వ్యతిరేకించే 'సంగం' చిత్రంలోని వైజయంతిమాల పాత్ర, లైంగిక పరమైన ఆవేశాలకు లోనయ్యే 'బాబీ'లోని డింపుల్ పాత్ర సృష్టి, 'ప్రేమ్ రోగ్'లో పద్మినీకొల్హాపురి పాత్ర, అమాయకత్వానికి ఆలంబనగా నిలిచే 'రామ్ తేరీగంగా మెయిలీ' చిత్రంలోని మందాకిని పాత్ర సృష్టి, 'సత్యం శివం సుందరం' చిత్రంలోని జీనత్ అమన్ పాత్రల సృష్టి రాజ్ కపూర్ మనసులోని భావాలకు ప్రతిరూపాలే. ఇలా చేసినందుకు ఆయనెప్పుడూ నిందకు గురికాలేదు.

తన కోసం సృష్టించబడిన అందమైన స్త్రీలు దేవుడి సృష్టేమో కాని, వారిని మరింత అందంగా తీర్చిదిద్ద గలిగిన కళా ప్రతిభ రాజ్ కపూర్ ఒక్కడికే తెలుసు! ఇది ముమ్మాటికీ వాస్తవమే!

–తిలక్



'బొబ్బిలి రాజా'లో వెంకటేష్

రాజస్థాన్‌లో రమా ఫిలిమ్స్ భారీ చిత్రం

"మార్చి 21 నుండి ఏప్రిల్ 2 వరకు రాజస్థాన్ ప్రాంతాల్లోని ఉదయ్‌పూర్, జోధ్‌పూర్, జైసల్మేర్‌లలో షూటింగ్ జరిపాం", అన్నారు కె. నాగేశ్వరరావు. ఈయన నిర్మాతగా కైకాల సత్యనారాయణ సినిమాస్కోప్‌లో సమర్పించే రమా ఫిలిమ్స్ కౌబాయ్ చిత్రంలో చిరంజీవి, రాధ, సోనమ్, సత్యనారాయణ, ప్రాణ్, మోహన్‌బాబు, రంగనాథ్, గొల్లపూడి మారుతీరావు, ప్రసాద్‌బాబు, కన్నడ ప్రభాకర్,



'నారి నారి నడుమ మురారి'లో

సుజాత, అన్నపూర్ణ వగైరా తారాగణం. సత్యానంద్ మాటలు, వేటూరి పాటలు, రాజ్‌కోటి సంగీతం, కె.ఎస్. హరి ఛాయ, భాస్కరరాజు శిల్పం, సుందరం, రాజు సాహసాలు, శ్రీనివాసరావు సంయుక్త దర్శకత్వం. పరుచూరి సోదరులు స్క్రీన్‌ప్లే, వి.

"రెండో షెడ్యూల్‌లోనే మొత్తం షూటింగ్ ముగించాం," అన్నారు కోడి రామకృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో ఆర్. వి. విజయకుమార్ నిర్మించే సాయిరాం ఫిలిమ్స్ "20వ శతాబ్దం" చిత్రంలో సుమన్, లిజీ, సుమారంగనాథ్, దేవరాజ్, బాబూమోహన్, కోకా రాఘవరావు, గోపి, డబ్బింగ్ జానకి, రాధాకృష్ణ, గాదిరాజు సుబ్బారావు, లక్ష్మణసెట్టి మాణిక్‌రావులు నటించారు. గణేష్‌పాత్రో సంభాషణలకర్త. సి. నారాయణరెడ్డి, జొన్నవిత్తుల గీతాలను జె. వి. రాఘవులు స్వరపరిచారు. కోడి లక్ష్మణరావు ఛాయ, సాయికుమార్ శిల్పం, విక్కీ సాహసాలు, రావుశ్రీ సంయుక్త దర్శకత్వం, డి. రామాచారి నిర్వహణ బాధ్యతలు వహిస్తున్నారు. ఏప్రిల్‌లో పాచ్‌వర్క్ పూర్తవుతుంది.

"పూర్తిగా మన రాష్ట్రంలో ఔట్‌డోర్‌లో జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నాలుగు షెడ్యూల్స్‌లో షూటింగ్ పూర్తి చేస్తాం", అన్నారు అక్కినేని వినయకుమార్. ఈయన దర్శకత్వం నెఱపే చిత్రధ్వని క్రియేషన్ చిత్రంలో సుమన్ హీరో. ఎన్. జెనర్జీ సమర్పణ.

రఘు నిర్వహణ. నాగేశ్వరరావు- సత్యం కూర్పుతో కె. లక్ష్మీనారాయణ. వి. రామారావు సహ నిర్మాతలు. కె. మురళీమోహనరావు దర్శకుడు.

విశాఖలో భార్గవ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ యూనిట్

"రెండో షెడ్యూల్ ఏప్రిల్ 1 నుండి 17 వరకు విశాఖపట్నంలో జరిగింది. అక్కడ బీచ్ వద్ద ప్రత్యేకంగా ఒక భారీ సెట్ నిర్మించాం. టాకీ పార్ట్ అంతా పూర్తయింది. పాటల చిత్రీకరణ మే నెలలో."

సినిమా... సినిమా...

-జి.వి.జి.



నిరోషా, శోభన

అన్నారు భార్గవ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ అధినేత ఎస్. గోపాలరెడ్డి. వీరి తాజా చిత్రంలో బాలకృష్ణ, విజయశాంతి, జయంతి, నాజర్, సంగీత, అంగు, అనిత, ప్రీతి, కుక్కపప్పు, కల్పనారాయ్, శ్రీలత, బాలాజీ, కె. కె. శర్మ, ధం, మాడా, బాబూమోహన్, ప్రసన్నకుమార్. నవ నటులు వసంత్, రాంగోపాల్ పాత్రధారులు. గణేష్‌పాత్రో సంభాషణలకర్త. సి. నారాయణరెడ్డి, వెన్నెలకంటి గీతాలను కె. వి. మహదేవన్ స్వరపరిచారు. కె. ఎస్. హరి ఛాయాగ్రహణ దర్శకుడు. రమణ ఆపరేటివ్ కెమెరామన్. శ్రీనివాసరాజు శిల్పం. శివసుబ్రహ్మణ్యం నృత్యాలు. సాహుల్ సాహసాలు. ఎం. రంగారెడ్డి – దొరై ప్రొడక్షన్. రావుశ్రీ సంయుక్త దర్శకత్వం, ముళ్ళకృష్ణప్రసాద్– కె. అమరేశ్వరరావు సహకార దర్శకత్వం, తిరునావుక్కరసు కూర్పుతో కోడి రామకృష్ణ దర్శకుడు. ●



'కర్తవ్యం'లో విజయశాంతి

ఫర్హా సిస్టర్స్ గొడవలు బంద్!



ఫర్హా చెల్లెలు టబ్బూ. ఇద్దరికీ గొడవలు రావటానికి కారణం 'ప్రేమ్' చిత్రం. బోనీకపూర్ టబ్బూని ఈ ఫిల్ముకి ముందు తీసుకున్నాడు - తర్వాత తీసేసాడు, మళ్లీ తీసుకున్నాడు. ఈ ఫిల్మ్‌లోనేకాదు - అసలే ఫిల్మ్‌లోనూ నటించొద్దు అని గొడవ చేసింది ఫర్హా. వినలేదు టబ్బూ. ఒకసారి తల్లిని తీసుకుని హైదరాబాద్‌కూడా వెళ్లిపోయింది. ఆ తర్వాత ఈ అక్కా చెల్లెళ్లమధ్య సామరస్యం కుదర్చటానికి మిథున్ చక్రవర్తి కృషి చేసాడు. ఇప్పుడు సిస్టర్స్ గొడవలు బంద్ అయ్యాయి. తనకొకటి, తన చెల్లెలికొకటి మారుతి-1000 మోడల్ కార్లు రెండు బుక్‌చేసింది ఫర్హా. మరి మిథున్, భార్య యోగితాని సంతోష పెట్టటానికి నెలకో మారుతి-1000 కొని ఇచ్చే ఆలోచన చేస్తున్నాడా అన్నది కొందరి సందేహం.

సువర్ణా పాట్లు!



'తేజాబ్'లో అనిల్‌కపూర్ చెల్లెలి పాత్ర వేసిన చిన్నది ఈ సువర్ణా ఆనంద్. ఆ రోజుల్లో, తనకి చిన్న పాత్ర ఇచ్చిన డైరెక్టర్ ఎన్. చంద్రాని దుమ్మెత్తిపోసింది. తనని మోసం చేసాడని ఆ డైరెక్టర్‌ని ఆ రోజుల్లో తిట్టి తిట్టి వదిలింది. కాని, ఇప్పుడు అదే సువర్ణా ఆ డైరెక్టర్ ఎన్. చంద్రా ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నది. ముందు వద్దనుకుని తిట్టిపోసిన డైరెక్టర్ ఇంటిచుట్టూ ఇప్పుడిలా ప్రదక్షిణలు చేస్తుందేమిటి అమ్మడు- అని మిగతా నిర్మాతలు డైరెక్టర్లు ఆశ్చర్య పోతున్నారు. ఎన్. చంద్రా తీయబోతున్న 'నరసింహా'లో వేషంకోసం పాపం సువర్ణా ఇన్నిపాట్లు పడుతోంది. ఇదంతా చూసిన నీలం- పహలాజ్ నిహలాని చిత్రంలో చిన్న రోల్ అయినా పర్వాలేదని, 'మిట్టీ ఔర్ సోనా'లోని చిన్న వేషానికి ఒప్పేసుకుంది. సువర్ణా ఆనంద్ పాట్లుచూసి, పాపం నీలం ఇలా చిన్న చిన్న పాత్రలు కూడా ఒప్పేసుకుంటూ ఉంది అని నీలం స్నేహితులు-సన్నిహితులు చెవులు కొరుక్కుంటున్నారు.

మార్చి సెంటిమెంట్!



మార్చి నెలలో రిలీజయ్యే సినిమాలు హిట్టవుతున్నాయని లెక్కలుకట్టి కనిపెట్టాడు నిర్మాత రాకేష్ రోషన్. అందుకే తను తీస్తున్న సినిమా 'కిషన్ కన్హైయ్యా'ని మార్చి రెండోవారంన రిలీజ్ చెయ్యాలని ముహూర్తం పెట్టుకున్నారు. ఈ లోపల చిత్రాన్ని పూర్తిచెయ్యాలని తెగ ప్రయత్నాలు చేస్తున్నాడాయన. ఈ చిత్రంలో అనిల్‌కపూర్‌ది డబుల్‌రోల్. మాధురీ దీక్షిత్, శిల్పాశిరోద్కర్ ఇద్దరు నాయికల పాత్రలు పోషిస్తున్నారు.

—రెభారకసుమం

మాట యివ్వాలి. మాకు మగ పిల్లలు కూడా లేరు. ఇక మీదట కొడుకైనా, అల్లుడివైనా నువ్వే. అందుకే నీనుండి నాకో మాట కావాలి" అంది.

"తప్పకుండా" అన్నాడు రవి.

"బాబూ! మీ మామగారు సొంతం పరాధీనపు మనిషి. ఒంటరిగా అసలుండలేరు. రేపెప్పుడైనా నా అదృష్టం బావుండి - పసుపు కుంకుమలతో ఆయనకంటే ముందు నేను వెళ్లిపోతే ఆయనను చేరదీసి కన్నకొడుకులా ఆదరిస్తానని మాటివ్వు. అదే మీనుండి నేను కోరేది" అంది.

పద్మ తలొంచుకొని కూర్చుంది.

రవి వెంటనే "తప్పకుండా. మీకేమీ దిగులక్కర్లేదు..."అన్న మాటలు విని తృప్తిగా ఊపిరి పీల్చుకొని వెనుదిరిగి కదలబోతున్న అమె బొమ్మలా నిలబడిపోయింది. వీధి గుమ్మంవైపు చూసి కాళ్లు కట్టేసినట్లుగా గుమ్మంలో నిలబడ్డ భర్తను గుడ్లప్పగించి చూస్తూ ఉండి పోయింది. వెంటనే తేరుకొని ముఖాన్న నవ్వు పులుముకొని,"వచ్చారా...రండి...మీ కోసమే ఎదురుచూస్తున్నాను." అంటూ ఎదురెళ్లిన హైమవతి భర్త కళ్లల్లో కన్నీరు చూసి మూగదైపోయింది.

గోపాలరావు ముందుకొచ్చాడు. భార్య భుజం తట్టి, "నీ దెంత స్వార్థం హైమా! నాకంటే ముందు వెళ్లిపోవాలని నీ ఆశ - అప్పుడే అప్పగించేస్తున్నావ్" అని రవి దగ్గరకు వెళ్లి, "బాబూ నీ అత్తగారు నన్ను అప్పగించింది. అలాగే నేను కూడా అప్పగించాలిగా...ఒకవేళ..." అని ఇంకా ఏదో అనబోతున్న తండ్రి నోటిపై చేయివుంచి భోరున ఏడ్చింది పద్మ. గోపాలరావు కూతురి వీపు తడుముతూ దగ్గరకు తీసుకున్నాడు.

పద్మ తేరుకుని "నన్ను నమ్మండి. నా కంఠంలో ప్రాణముండగా మీ కెటువంటి లోటు రానియ్యను. కొడుకుల్లేని లోటు నేను రానియ్యను." అంది.

ఆ దంపతుల కళ్లల్లో కోటికాంతులు.

భారంగావున్న ఆ వాతావరణాన్ని తేలికపరచాలని గోపాలరావు "చూడు హైమా! కొడుకునన్నాడుగదాని మర్యాదలు లోపించాయా - దశమ గ్రహమైపోతాడు జాగ్రత్త" అనగానే అందరి ముఖాలు విచ్చుకున్నాయి. ●



ఆల్ "ఫస్ట్" ఫేమిలీ!

ఒకే తేదీన జన్మించే వాళ్లు ప్రపంచంలో అనేక మంది వుండవచ్చు. కాని ఒకే తేదీన జన్మించిన యిద్దరికి అనుకోకుండా పరిచయమై అది ప్రణయానికి దారితీసి పెళ్ళి దాకా వెళ్లి ఆనక వాళ్లకు పుట్టిన బిడ్డలందరూ కూడా అదే తేదీన జన్మించటం...అందరూ ఒకే రోజు పుట్టిన రోజు వేడుక జరుపుకోవటం వింటుంటే అతిశయోక్తిగాను, ఆశ్చర్యంగాను వుంటుందేమో!


ఇది అతిశయోక్తి కాదని ఆశ్చర్యం అంతకంటే కాదని అక్షరాలా నిజమని లాస్ ఏంజెల్స్‌లోని దంపతులు నిరూపించారు.

అంతకుముందెన్నడూ పరిచయం లేని గ్లాన్-రాఖేల్ మాంజోన్ అనే యిరువురు నూతన సంవత్సర ఆగమనాన్ని పురస్కరించుకొని డిసెంబరు 31 అర్ధరాత్రి జరిగే ఒక విందులో పాల్గొనటం, అక్కడకు హాజరైన బంధువులు, స్నేహితులు యిరువురికి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు జన్మదిన శుభాకాంక్షలందజేయటం, అప్పుడే యిరువురికి పరిచయం కావటం తటస్థించిందట.

ఒకే తేదీన అంటే జనవరి 1న జన్మించిన వారిరువురికీ పరిచయం ఏర్పడి అది ప్రేమానుబంధంగా పెనవేసుకుపోయింది. ఫలితంగా ఐదుగురు బిడ్డలకి జన్మనిచ్చారట.

ఇంత వరకు బాగానే వుంది కాని వాళ్లకు పుట్టిన బిడ్డలందరూ కూడా జనవరి 1వ తేదీనే లోకాన్ని చూడటం జరిగింది. చివరి కాన్పు ఆరు నెల్లకే వచ్చినా కూడా అదీ జనవరి 1నే సంభవించటం అందర్నీ ఆశ్చర్యపరిచింది.

సంవత్సరానికి కొకసారి అందరూ ఎంచక్కా పుట్టిన రోజు పండుగ జరుపుకునే ఈ కుటుంబం కథ అందరికీ విచిత్రంగా అనిపించకుండా ఎలా వుంటుంది!



సీరియల్

వజ్రసంకల్పం

సాతవాహన

22

(గత సంచిక తరువాయి)

ఆ రాత్రి శక్తిధర్‌కి కూడా నిద్ర పట్టలేదు.

అతని గుండె ఖాళీగా వుంది. ఓ బ్రహ్మాండమైన రాతిబండ మీదపడు కుని ఆకాశంలో మిలమిలా మెరిసి పోతున్న తారల మధ్య ప్రకాశవం తంగా వెలుగుతున్న చందమామ వైపు పరధ్యానంగాచూస్తూఆలోచిస్తున్నాడు. అతని చెవుల్లో విశ్వధర వర్మ మాటలే పదే పదే మార్మోగుతున్నాయి.

పింకీ అపార్ట్‌మెంట్ ముందు జరిగిన సంఘటన అతని కళ్ళ ముందు మాటి మాటికీ మెదుల్తోంది.

తను పింకీని తనకార్లో ఆమెఅపార్ట్ మెంట్ దగ్గర డ్రాప్ చేయడం, ఆమె ప్రేమా వేశం ఆపుకోలేక తనిని గాఢంగా కౌగిలిం చుకోవడం, తన పెదవుల మీద ముద్దు పెట్టుకోవడం, ఆ తర్వాత కన్నీళ్ళతో తన అపార్ట్‌మెంట్‌లోకి పారిపోవడం అంతా..... అంతా కళ్ళముందు స్పష్టంగా కనిపిస్తోంది. ఆమె చేతులు ఇంకా తనని చుట్టేసి వున్నట్టే అనుభూతి. ఆమె పెదవులు తన పెద వుల మీద ఇంకా ముద్దుపెట్టుకుంటున్నట్టే భ్రాంతి. ఆ ముద్దు తర్వాత....ఆ ముద్దు తర్వాత ప్రళయం సంభవించింది. కాదు...., ప్రళయం సంభవించిందని తను అనుకున్నాడు. ఆమె తనను అపార్ట్‌మెంట్ బయటే వది లిపెట్టి లోపలికి పరిగెత్తాక తను నెమ్మదిగా వెనక్కి తిరిగాడు. వెనక్కి తిరుగుతూనే అదిరి పడ్డాడు. అప్పుడు...., ఆ క్షణంలో కలిగిందా భావం-ప్రళయం సంభవించిందనే భావం.

ఎదురుగా విశ్వధరవర్మ నిలబడి వున్నాడు ఆయన బారాటి గడ్డం గాలికి రెపరెపలాడు తోంది.ఆయన కళ్ళలోకి సూటిగా చూస్తూ స్థాణు వులా నిలబడిపోయాడు తను.

అయితే తను భావించినట్టుగా ప్రళయం సంభవించలేదు. విశ్వధరవర్మ ప్రశాంతంగా ముందుకు నడిచివచ్చి తన భుజం మీద చెయ్యి వేశాడు. తనింకా అలా స్థాణు వులా నిలబడే వున్నాడు.

"శక్తీ! నేనిక్కడికెలా వచ్చానా అని ఆశ్చర్యపోతున్నావు కదూ? నాకు వెయ్యి కళ్ళు. నేనెప్పుడూ వెయ్యిదిక్కుల వైపు నిర్వి రామంగా చూస్తూనే వుంటాను. నేను గడిపిన జీవితం అలా అప్రమత్తంగా వుండడం నాకు నేర్పింది. అనుక్షణమూ నువ్వు వేసే ప్రతి అడుగునూ నేను గమనిస్తూనే వుంటాను. పసితనంలో తప్పటడుగులు వేస్తున్న నిన్ను కిందపడకుండా నడిచేలా నేనే చేశాను. నేను తయారు చేసిన ఈ శక్తి జీవితంలో మరె న్నడూ తప్పటడుగు వెయ్యడనే భావించాను. కానీ, పొరపాటు చేశానని ఇప్పుడనిపిస్తోంది. మనిషి జీవితంలో రెండేసార్లు తప్పటడుగు వేసే అవకాశముంది. ఒకటి, నడకనేర్చుకునే పసితనంలో. రెండు, నవయవ్వనంలో. నువ్వు యవ్వనంలో వున్నావని గుర్తుంచుకోకపోవడమే నేను చేసిన పొరపాటు."

"బాబా......!"

ఆయన ఆగమన్నట్టు కుడి చెయ్యి పైకె త్తాడు.

"వద్దు నువ్వేమీ సంజాయిషీ చెప్పుకోన వసరం లేదు. ఈ తప్పటడుగు నీదికాదు, నీ వయసుది. ఆ అమ్మాయెవరని నేను నిన్నడగను. ఆమెతో నీకు పరిచయం ఎలా జరిగిందనీ ఆ పరిచయం ఎంతదూరం వెళ్ళిం దనీ ప్రశ్నించను. అయితే, ఒక్కమాట మాత్రం నీకు చెప్పకతప్పదు. నువ్వు అంద రిలాంటి యువకుడివి కావు. నువ్వు శక్తివి. నేను తయారు చేసిన శక్తివి. నిన్ను నేనెం దుకు శక్తిగా రూపొందించానో తెలుసా? నీతో నేనో మహాకార్యం సాధించవలసి వుంది. నిన్ను నేను తప్పటడుగు వెయ్యనివ్వను. నువ్వు కార్యసాధన కోసం జన్మించిన ప్రత్యేకమైన వ్యక్తివి. కార్యసాధకుడికి కర్తవ్యపాలన అతి ముఖ్యం. కర్తవ్యపాలనలో మనసుకు స్థానం లేదు. కర్తవ్యపాలనలో ముందుకు దూకవల సిన కార్యసాధకుడు మానసిక అనుభూతులకు విలువనిస్తే బలహీనుడైపోతాడు."

తను మౌనంగా వుండిపోయాడు. కొద్ది క్షణాలు నిశ్శబ్దం. ఆయన తన కుడిచెయ్యి ముందుకు చాచాడు.

"నాకు మాట ఇవ్వు శక్తీ! తప్పటడుగు వెయ్యనని మాట ఇవ్వు. కర్తవ్యపాలనలో మనసుకు ప్రాధాన్యత ఇవ్వనని మాట ఇవ్వు. సృష్టిలోని ఏ శక్తికీ ఈ శక్తి లొంగిపో దని మాట ఇవ్వు. నువ్వు మాట ఇచ్చేంత వరకూ నేనిక్కడ్నించి కదలను."

తను చాలా సేపు ఆయన కళ్ళలోకి చూస్తుండి పోయాడు. తర్వాత నెమ్మదిగా ఆయన చేతిలో చెయ్యి వేశాడు.

"మాట ఇస్తున్నాను బాబా! కర్తవ్యపా లనలో మనసు గొంతు నులిమేస్తానని మాట ఇస్తున్నాను." అలా అంటుండగా తన గొంతు వణకలేదు. స్థిరంగా గంభీరంగా పలికింది.

ఆయన కొద్ది క్షణాలు తన మొహం లోకి ఏదో వెతుకుతున్నవాడిలా చూస్తుండిపో యాడు. తర్వాత నెమ్మదిగా వెనక్కి తిరిగి చీకట్లో కలిసిపోయాడు.

ఆ దృశ్యం గుర్తుకు తెచ్చుకుంటున్న వాడల్లా శక్తిధర్ అకస్మాత్తుగా లేచి కూర్చు న్నాడు.

తను పొరపాటు పడలేదు. ఎవరిదో అడుగుల చప్పుడు. అతను చెవులు రిక్కిం చాడు. సందేహం లేదు. ఎవరి పాదాలకిందో


ఇంతవరకూ సాగినకథ - 31: విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగి లిన బీడు భూమిలో దొరికిన అపురూప వజ్రాన్ని అతని దాయాది అయిన వజ్రపాణి చేజిక్కించుకుంటాడు. మితిమీరిపోతున్న వజ్రపాణి ఆగడాలను అరికట్టేవరకు మన వడిని చూపించనని విశ్వధరవర్మ- కోడలు కౌసల్యకు తెలియజేస్తాడు. మణిపురం కొండల్లో వున్న వజ్రపాణి హవేలీలోకి యువరాణి జ్యోతిర్మయీ దేవిగా పింకీ ప్రవేశిస్తుంది ప్రభుతో కలిసి. వాళ్ళు సూర్యనేత్రం కోసం పథకం వేస్తుంటారు. వజ్రపాణి హవేలీని చిన్నోడు యిచ్చిన సమాచారం ద్వారా శక్తిధర్ కనిపెడతాడు.

అప్పగింతలు. ముసునూరి వేంకయ్యశాస్త్రి

కూతురి పెళ్లి కుదిరిందనగానే ఆ దంపతులిద్దరూ తృప్తిగా ఊపిరి పీల్చుకోలేక పోతున్నారు.

కాబోయే అల్లునివైపు చూశారు.

కుర్రాడు అందంగా, నెమ్మదస్థునిలాగే ఉన్నాడు. కూతురివైపు చూశారు. కుందనపుబొమ్మ. ఒకత్తే కూతురు. అడుగులకు మడుగులొత్తి మరీ పెంచారు. ఇరవై సంవత్సరాలుగా తమ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ నీడలా వెంటాడుతూ రేపు మర్లో యింటి పిల్లగా వెళ్లిపోతుందనికాదు వారి బాధ.



కాబోయే అల్లుడు తమ గారాలపట్టి నెలా చూస్తాడోనన్నది కాదు వారి దిగులు.

కట్నం సొమ్మెలా సంపాదించాలో - పెళ్లెలా చేయాలోనన్నది కాదు వారి బెంగ.

భార్య వైపు బేలగా చూశాడు గోపాలరావు. భర్త వైపు దిగులుగా చూసింది హైమవతి. ఇద్దరి చూపుల్లో ఎన్నో అనుమానాలు... ఎన్నో భావాలు.

ముందు హైమవతి తేరుకున్నది. కంగారుపడింది. నిశ్చిత తాంబూలాలు పుచ్చుకొంటున్న తరుణంలో ఏమిటి ఈ వైపరీత్యం?

"ఇదిగో, మీరు బజారుకెళ్లి సామాన్లు తీసుకురండి. వియ్యాల వారిక్కడే భోజనాలు చేసి వెడతారు" అంది హైమవతి.

గోపాలరావు ఉలిక్కిపడి అలాగే అని బయటకు వెళ్లాడు. పెళ్లికొడుకు రవి తల్లిదండ్రులు కాబోయే కోడలితో కబుర్లాడుతున్నారు. తర్వాత, 'వదినగారూ ఊళ్లో తెలిసిన వాళ్లున్నారు. ఒకసారి వెళ్లొస్తాం' అని వియ్యాలవారు వెళ్లారు.

రవి, పద్మ కబుర్లలో పడ్డారు. హైమవతి హడావిడిగా తిరుగుతోంది గానీ కాళ్లాడటం లేదు. పని మనిషికి పనులు పురమాయిస్తున్నదే గానీ ఆమెకు స్థిమితంగాలేదు. మామూలు మనిషిలా తిరుగుతున్నదే గానీ కాళ్లల్లో నిస్సత్తువ అవహిస్తోంది.

తను అనుకొంటున్నది కాబోయే అల్లుడితో చెప్పాలని - అతని దగ్గర మాట తీసుకోవాలని ఆమెకు ఆరాటంగా వుంది. అతనికెలా చెప్పాలో తెలియక అవస్థ పడుతోంది. ఆ ఒక్కమాటా తీసుకుంటేగానీ మనసు తేలిక పడేలా లేదు. ఆయనొస్తే అసలు కుదరదు.

అలా ఆలోచిస్తూ గదిలోకి వచ్చింది. కాబోయే జంట కబుర్లు చెప్పుకుంటున్నారు. వారి దగ్గరకు వెళ్లినిలబడింది. ఆమెకు కాళ్లు వణుకుతున్నాయి. గొంతు తడారిపోతున్నది.

"ఏమిటమ్మా" అడిగింది పద్మ.

హైమవతి రవివైపు చూసింది బెదురుగా. "మీరేదో చెప్పాలనుకొంటున్నారు. చెప్పండి, అన్న రవి అత్తగారి కళ్లల్లో కన్నీరు చూసి ఆశ్చర్యపోయాడు.

"ఏమిటమ్మా!" పద్మ బిక్కముఖం వేసింది.

హైమవతి ధైర్యం తెచ్చుకొని - కళ్లు తుడుచుకొని "బాబూ! నువ్వు నాకో



ఎండుటాకులు పడి నలిగిపోతున్న శబ్దం.

ఎవరు?

ఈ నిర్మానుష్య ప్రదేశంలో ఎవరు?

అతని ప్రశ్నకు కొద్దిక్షణాల్లోనే సమాధానం దొరికింది. దూరంగా చెట్లగుబురులో ఎవరిదో ఆకారం నడిచిపోతోంది. అతను చప్పున లేచి వేగంగా అటువరిగెత్తాడు.

తన కాళ్ళకింద ఎండుటాకులు పడి శబ్దం చేయకుండా జాగ్రత్తపడుతూ ఆ ఆకారాన్ని నిశ్శబ్దంగా అనుసరించసాగాడు. చెట్ల గుబురులోంచి సన్నగా పడుతున్న వెన్నెల వెలుగులో ఆ ఆకారం ఎవరిదో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ వెంబడిస్తున్నాడు. నడుముకు వేలాడుతున్న పిడిబాకు మీద ఒక చెయ్యి సిద్ధంగా వుంది. కొద్ది సేపట్లోనే ఆ ఆకారం ఎవరిదో అతనికి తెలిసిపోయింది.

మైలమ్మ!

నగ్నదేవత మైలమ్మ!

అతని ఆశ్చర్యాని కంతులేదు. వజ్రపాణి హవేలీదాటి బయటికి రాని మైలమ్మ ఆ హవేలీకి ఇంతదూరంలో ఈ నిర్మానుష్య ప్రదేశంలో ఎందుకు తిరుగుతున్నట్టు?

అంతవరకూ తన మనసును కలవరపెడుతున్న విషయాలన్నీ ఆక్షణంలో అతను పూర్తిగా మర్చిపోయాడు. అతని కళ్ళు స్థిరంగా వెనక్కి తిరిగి చూడకుండా సూటిగా ముందుకు నడిచిపోతున్న మైలమ్మనే చూస్తున్నాయి. ఆమె ఎవరో తెలిసిపోయాక పిడిబాకు మీదున్న అతని చెయ్యి నెమ్మదిగా పక్కకు జరిగిపోయింది.

అతనంతకు ముందు మైలమ్మ గురించి వినడమే తప్ప ఎన్నడూ చూడలేదు. అయితేనేం? ఎదురుగా నగ్నంగా నడిచిపోతున్న ఆ స్త్రీ మైలమ్మ కాకపోతే మరెవరు? అతను వడివడిగా అడుగులు వేస్తూ ఆమెకు బాగా సమీపంగా వచ్చేశాడు.

ఆమె అకస్మాత్తుగా ఆగిపోయి గిరుక్కున వెనక్కి తిరిగింది.

అతను ఆశ్చర్యంతో చటుక్కునాగిపోయాడు.

"నన్ను అనుసరించవద్దు....వెళ్ళిపో!"

తన కళ్ళలోకి గుచ్చినట్టుగా చూస్తున్న ఆమె కళ్ళు దివిటీల్లా వెలుగుతున్నాయి. అతను ఆశ్చర్యం నుంచి తేరుకుంటూ ఏదో అనబోయాడు.

"చిక్కుల్లో పడతావ్! నన్ననుసరించవద్దు....., వెళ్ళిపో!" ఆమె గొంతు పరమ

వికృతంగా వుంది.

"వెళ్ళిపో......!"

అతని సమాధానం కోసం ఎదురు చూడకుండా ఆమె మళ్ళీ అవతలికి తిరిగి వడివడిగా ముందుకు సాగిపోయింది.

చీకట్లో చీకటిలా కలిసిపోయి కనుమరుగై పోతున్న మైలమ్మ వైపే విచిత్రంగా చూస్తూ వున్న చోటే నిలబడిపోయాడతను.

23

"కమిన్," అంది పింకీ.

వజ్రపాణి హుందాగా ఆ గదిలో అడుగు పెట్టాడు. ఫుల్ సూట్లో వున్నాడతను. పింకీని చూస్తూనే అతని కళ్ళు జిగేలుమన్నాయి. పింకీ అప్పుడే ఫ్రెష్‌గా స్నానం చేసి నీట్‌గా ముస్తాబై కూచుంది. ఆమె సింపుల్‌గా అలంకరించుకున్న తీరు వజ్రపాణిని విపరీతంగా ఆకర్షించింది. ఆమెను మొట్టమొదటిసారిగా చూసినప్పట్నుంచి వజ్రపాణి తన వయసు మర్చిపోయాడు. సాధారణంగా అందమైన ఆడపిల్లను చూసినప్పుడల్లా వజ్రపాణి తన వయసు మర్చిపోతూ వుంటాడు. అయితే పింకీ సంగతి వేరు. ఆమె సామాన్యమైన అందగత్తెకాదు. ఆమెలో ఏదో ప్రత్యేకత వుంది.

"గుడ్ మార్నింగ్ యువరాణీ," ఆ గదిలోకి వస్తూనే అతను మృదువుగా ఆమె చెయ్యందుకుని లైట్‌గా చుంబించాడు. "ఇక్కడ అన్ని సౌకర్యాలూ అమరాయిగా యువరాణీ?" సగౌరవంగా ప్రశ్నించాడు.

పింకీ అత్యంత ఆకర్షణీయంగా నవ్వింది.

"అఫ్‌కోర్స్, మీ ఆతిథ్యం నేను మర్చిపోలేను. ఇక మన ప్రోగ్రాం ఏమిటో వివరిస్తారా?"

వజ్రపాణి ఆమెకు సమీపంగా జరిగాడు. అతని చెయ్యింకా ఆమె చేతిని పట్టుకునే వుంది.

"ముందు కాఫీ. ఆ తర్వాత బ్రేక్‌ఫాస్ట్. ఆ తర్వాత మిమ్మల్ని ఈ ప్రదేశమంతా తిప్పి ఇక్కడి విశేషాలన్నీ చూపిస్తాను. ఆ తర్వాత మన కాంట్రాక్ట్ గురించి మాట్లాడుకుందాం. ఎగ్రీడ్?"

పింకీ భుజాలెగరేసింది.

"ఎగ్రీడ్."

వజ్రపాణి ఆమెకు మరింత సమీపంగా జరగాడు.

"కాఫీ కొద్ది సేపట్లో వచ్చేస్తుంది. అంత వరకూ మనం సర్దాగా మాట్లాడుకుందాం."

పింకీకి అతని వుద్దేశం అర్థమైంది. అయినా నిబ్బరంగా తలూపింది. పెదవుల మీద మంచి చిరునవ్వు చెరిగిపోనివ్వలేదు. ఆమె హృదయం మాత్రం జుగుప్సతో నిండిపోయింది.

వజ్రపాణి ఈసారి ఆమెకు అనుకునేంత దగ్గరగా జరిగాడు. ఒక్క క్షణం ఆలస్యం జరిగి వుంటే పింకీ చిక్కుల్లో పడుండేదే. కానీ అదే సమయంలో ఎవరో తలుపుతట్టిన శబ్దం వినిపించింది.

"మే ఐ కమిన్?" ప్రభు గొంతు.

వజ్రపాణి చప్పున దూరంగా జరిగిపోయాడు. అతని చెయ్యి పింకీ చేతిని వదిలిపెట్టేసింది.

పింకీ తేలిగ్గా వూపిరి పీల్చుకుంటూ, "యస్, కమిన్," అంది.

తలుపు తోసుకుంటూ ప్రభు లోపలికొచ్చాడు.

"గుడ్మార్నింగ్ యువరాణీ! గుడ్మార్నింగ్ మిస్టర్ వజ్రపాణీ!"

"గుడ్మార్నింగ్," అన్నాడు వజ్రపాణి.

అతని మొహం చిటపటలాడుతుండడం గమనించి పింకీ తనలో తను నవ్వుకుంది.

*** *** *** ***

శక్తిధర్ ఆ లోయ అంచున నిలబడి లోయలోకి పరిశీలనగా చూశాడు. ఏ మాత్రం కాలుజారినా శవం కూడా దొరకదు. హైదరాబాదులోని క్యూబిక్ జిర్కోనియా ఆఫీసులో పింకీ చూసిన శక్తిధర్‌కీ ఈ శక్తిధర్‌కీ పోలికే లేదు. ఆ శక్తిధర్ ఫారిన్ కార్లల్లో తిరిగే అధునాతన యువకుడైతే ఈ శక్తిధర్ కేవలం అడివి మనిషి. ఆ చుట్టుపక్కల గూడేల ప్రజలు దేవుడిగా భావిస్తున్న పులిరాజు. అతని శరీరం మీద పులి చర్మం తప్ప మరో అచ్చాదన లేదు. బంగారు రంగులో వున్న అతని వజ్రకాయం సూర్యకిరణాలు పడి ధగ ధగా మెరిసిపోతోంది.

అక్కడికి కొంతదూరంలో వున్న వంతెన మీద అతని దృష్టి కేంద్రీకృతమై వుంది. ఆ వంతెన ప్రస్తుతానికి లోయపైకి రాకుండా విడిగా వుంది. అది లోయపైకి రావాలంటే వజ్రపాణి అక్కడికి రావాలి.

శక్తిధర్ కాచుకున్నాడు.

*** *** *** ***

"మీకు నేనో అద్భుతమైన వ్యక్తిని చూపించబోతున్నాను," అన్నాడు వజ్రపాణి.


"ఎవరా వ్యక్తి?" అడిగింది పింకీ.

వజ్రపాణి ఆమె ప్రశ్నకు సమాధానంగా ముందుకు దారి చూపించాడు. పింకీ ప్రభు వైపు ఓరగా చూసి ముందుకు నడిచింది. ప్రభు వాళ్ళిద్దర్నీ అనుసరించాడు.

కొద్ది సేపట్లోనే వాళ్ళు ఆ హవేలీ వెనక భాగం చేరుకున్నారు. హవేలీ వెనక విశాలమైన తోట వుంది. ఆ తోటలో ఓ వైపున ఓ ఎత్తైన మంచె నిర్మించబడి వుంది. ఆ మంచె మీద ఒక పూరిగుడిశ అరిపేదగా నిలబడి వుంది. మంచె మీదికి వివిధ రకాల లతలు విరగబూసి ఎగబాకాయి.

పింకీ ఆ మంచె మీదున్న పూరిగుడిశ వైపు ఆసక్తిగా చూసింది. చూస్తూనే ఆ పూరి గుడిశ ఎవరిదై వుంటుందో ఆమెకు అర్థమైపోయింది. నగ్నదేవత ఆశ్రమం అదే అయివుండాలి. ఆ ఆశ్రమం చూస్తుంటే ఆమెకు ఆదిమ యుగంలో మనిషి చెట్లపైన నివాసం ఏర్పాటు చేసుకుని జీవించడం గుర్తుకొచ్చింది. బహుశా మైలమ్మలాంటి భారతీయ సన్యాసుల అలవాట్లలో ఆదిమ యుగం నాటి విశేషాలు కొన్ని ట్రేస్ చెయ్యొచ్చునేమో అనిపించిందామెకు.

ఆ ఆశ్రమం సమీపిస్తూనే వజ్రపాణి ప్రవర్తన పూర్తిగా మారిపోయింది. అతని మొహంలో హుందాతనం పోయి దాని స్థానే వినయమూ భక్తీ చోటు చేసుకున్నాయి.



వజ్రపాణి లాంటి కోట్లకు పడగెత్తిన ధనవంతులూ, రాజకీయ నాయకులూ, సినిమా స్టార్లూ మైలమ్మ వంటి నగ్నదేవతలకూ, బాబాలకూ, సన్యాసులకూ లొంగిపోవడం పింకీకి చాలా తమాషాగా కనిపిస్తుంది. అలా లొంగిపోయే వాళ్లకు వాస్తవంగా భగవంతుడి మీద భక్తి విశ్వాసాలుంటాయంటె ఆమెకు నమ్మకం లేదు. అలాంటి వాళ్ళకు తమ ధనమూ, పదవులూ, గ్లామరూ ఎక్కడపోతాయోనని అంతరాంతరాల్లో భయం వుంటుంది. ఆ భయాన్ని అధిగమించడానికే వాళ్ళు మైలమ్మ వంటి వాళ్ళనాశ్రయిస్తారు. వాళ్ళేదో మహిమచేసి తమ స్థితిగతులు దిగజారిపోకుండా కాపాడతారని ఆశిస్తారు. అంతే తప్ప వాళ్ళు చేసే మహిమలన్నీ ఉత్త బూటకాలని ఒప్పుకోరు. వాళ్ళ భక్తి ఒక విధంగా వచ్చిస్వార్థం, మైలమ్మ లాంటి వాళ్ళ మీద పెట్టుకున్న నమ్మకంతోనే వాళ్ళు సెక్యూరిటీ ఫీలవుతారు. అలాంటి వాళ్ళను మార్చాలని ప్రయత్నించడం వృధా.

వజ్రపాణి ఆ మంచె ముందు నిలబడి రెండు చేతులూ జోడించి నమస్కరించాడు. ఆ మరుక్షణం మంచెమీదున్న ఆశ్రమం తలుపులు తెరుచుకున్నాయి.

"వత్సా! కల్యాణమస్తు," లోపల్నుంచి మైలమ్మ కంఠస్వరం వినిపించింది. ఆ కంఠస్వరం వింటూనే పింకీకి వళ్ళు జలదరించింది. పరమ వికృతంగా వుందా కంఠస్వరం. పింకీ పక్కనే వున్న ప్రభు కూడా అలాంటి జలదరింపుకే లోనయ్యాడు.

పింకీకి ఒక విషయం కొద్దిగా ఆశ్చర్యం కలిగించింది. వజ్రపాణి అక్కడికొచ్చినట్టు తనకు చేతులు జోడించి నమస్కరించినట్టు ఆశ్రమంలోపల తలుపులు బిడాయించి కూర్చున్న మైలమ్మకెలా తెలిసింది? తెలుసుకోవడానికి ఆశ్రమం లోపలేదో ఏర్పాటు వుండి వుండాలి. లేదా మైలమ్మ ఏ కంత లోంచో నిర్విరామంగా బయటికి చూస్తూ వుండాలి. అలా రెప్పవేయకుండా నిర్విరామంగా చూస్తూ వుండిపోగలగడం ఎంత కష్టం! ఎంత కష్టమైనా మైలమ్మ ఆ పని చేస్తూ వుండి వుండాలి. తమ భక్తులకు అదో మహిమ అనిపింపజేయడానికి మైలమ్మ లాంటి వాళ్ళు ఎంత కష్టమైనా వెనుదీయరు. పింకీకి ఒక విధంగా జాలి కూడా వేసింది.

"నగ్నదేవతా! నీ దర్శనం కోసం నావెంట భక్తులొచ్చారు. వాళ్ళకు నీ దర్శన భాగ్యం కలగజెయ్యి," అన్నాడు వజ్రపాణి.

"ఆ విషయం నాకు తెలుసురా! కానీ, వాళ్ళు నా భక్తులుకారు. పాపులు. వాళ్ళకు నా దర్శనం ఇవ్వలేను. వాళ్ళపాదాలతో ఈ స్థలం అపవిత్రం కాకముందే వాళ్ళనిక్కడ్నించి తీసుకెళ్ళిపోరా," ఆశ్రమంలోనుంచి అంది మైలమ్మ.

"పాపులు కానివారెవరు నగ్నదేవతా? ఒక్కసారి మాకు నీ దర్శనమివ్వు. మా పాపాలన్నీ హరించుకుపోతాయి," ప్రభుకేసి కన్నుగీటుతూ అంది పింకీ.

"వీల్లేదు. మీరు చేసిన పాపాలు నరకంలో కాలిపోతేనే తప్ప తీరేవి కావు. వెళ్లండి," గద్దింపు వినబడింది.

వజ్రపాణి పింకీ వైపు తిరిగాడు.

"నగ్నదేవత మీకు దర్శనం ఇవ్వనందుకు నేను చాలా చింతిస్తున్నాను. కానీ, నగ్నదేవతకు కోపం తెప్పించడం కూడా మంచిదికాదు. పదండి యువరాణీ!" అన్నాడు.

పింకీ భుజాలెగరేసి అక్కడ్నించి కదిలింది. వజ్రపాణి మరోసారి ఆశ్రమంకేసి నమస్కరించి ముందుకు దారి తీశాడు.

"ఆ నగ్నదేవత మనకెందుకు దర్శనం



ఇవ్వనట్టు?" రహస్యంగా అడిగాడు ప్రభు.

పింకీ పెదవి విరిచింది.

"ఏమో! ఏదో కారణం వుంది. మైలమ్మలాంటి వాళ్ళు సాధ్యమైనంత ఎక్కువ మంది భక్తుల్ని చేర్చుకోడానికి ప్రయత్నిస్తారే తప్ప ఇలా వచ్చిన వాళ్ళను తిరగ్గొట్టరు. ఆ నగ్నదేవత ఏదో నాటకం ఆడుతోంది. ఆమె గేమ్ ఏమిటో తెలుసుకోవాలి," అతనికి మాత్రమే వినిపించేంత నెమ్మదిగా అంది.

"ఏమో! ఆమె నిజంగా దేవతేనేమో!" సిన్సియర్‌గా అన్నాడు ప్రభు.

పింకీ అతనికేసి చిరాగ్గా చూసింది.

"నాన్సెన్స్! ఆమె నిన్న బొద్దింక తినడం చూసి నీకా వెర్రి నమ్మకం పుట్టినట్టుంది. ఆమె నిజంగా దేవతే అయితే వజ్రపాణిలాంటి దుర్మార్గుల్ని ఎందుకు ఆశ్రయిస్తుంది?"

"అదీ పాయింటే! పోనీ ఆమె దేవత కాదనుకుందాం. మనల్నెందుకు చూడలేదు?"

"అది అంత సులభంగా అర్థమయ్యే విషయం కాదు. నాకైతే ఈ నగ్నదేవత సంగతంతా ఏదో మాయలా అనిపిస్తోంది. ఈరోజు ఆమె మననెందుకు చూడలేదో అర్థమైతే ఈ నగ్నదేవత మర్మమేమిటో తెలిసిపోయినట్టే," అంది పింకీ.

ప్రభు అప్రయత్నంగా తలవెనక్కి తిప్పి ఆ మంచెకేసి కొద్దిక్షణాలు వింతగా చూస్తుండిపోయాడు.

*** *** *** ***

శక్తిధర్ చటుక్కున లేచి నిలబడ్డాడు. అతని కళ్ళు అకస్మాత్తుగా మెరవనారంభించాయి.

దూరం నుంచి కొన్ని గుర్రాలు అటు వైపు రావడం అతనికి కనిపించింది. ఆ మరుక్షణం అక్కడ్నించి రివ్వున పరిగెత్తుకుంటూ వెళ్ళి వాళ్ళకు తను కనిపించకుండా చెట్లగుబురులోకి వెళ్ళిపోయాడు. చకచకా ఎత్తుగా వున్న ఓ చెట్టు పైకెక్కేసి అక్కడ్నుంచ ఏం జరగబోతోందో పరిశీలిస్తూ ఆ వస్తున్న గుర్రాల్ని లెక్కపెట్టనారంభించాడు.

ఒకటి..., రెండు....., మూడు...., నాలుగు....., అయిదు- మొత్తం అయిదు గుర్రాలు నెమ్మదిగా ఆ వంతెన వైపు వస్తున్నాయి. ముందుగా వస్తున్న తెల్లని గుర్రం మీద హంటర్ దుస్తుల్లో వజ్రపాణి కూర్చున్నాడు. అతని వెనక తలా ఓ గుర్రం మీద కూర్చుని పింకీ, ప్రభూ వస్తున్నారు. వాళ్ళిద్దరూ వజ్రపాణికి కొంత వెనకబడి వస్తున్నారనే చెప్పాలి. ప్రభు అప్పుడప్పుడూ పింకీకేసి తిరిగి ఆమెకు మాత్రమే వినిపించేలా ఏదో చెబుతున్నాడు. అతని మాటలకు పింకీ చిరునవ్వుతో ఏవో సమాధానాలిస్తోంది. వాళ్ళిద్దరి వెనక మరికొంత దూరంలో ఓ గుర్రం మీద జూడా కూర్చొని వస్తున్నాడు. అతని ప్రక్కనే ఓ పొట్టి గుర్రం మీద డేవిడ్ కూర్చున్నాడు. తలకు మంకీ కేప్ పెట్టుకున్న అతను ఆ పొట్టి గుర్రం మీద కూచుని తమాషాగా కనిపిస్తున్నాడు. శక్తిధర్ కళ్ళు పింకీ మీదే కేంద్రీకృతమై వున్నాయి.

వజ్రపాణి ఆ వంతెనను సమీపిస్తూనే బూటుకాలితో గుర్రం డొక్కలో పొడిచాడు. వెంటనే అతని గుర్రం వెనక్కాళ్ళ మీద పైకి లేచి బిగ్గరగా సకిలించింది. ఆ మరుక్షణమే ఆ లోయను కలిపే వంతెన నెమ్మదిగా కదిలి పొజిషన్‌లోకొచ్చింది.

వజ్రపాణి పింకీవైపు తలతిప్పి చూశాడు.

"ఈ వంతెన మీద అందరం కలిసి ఒకే సారి ముందు కెళ్ళడం ప్రమాదకరం యువ

రాణీ! ఒక్కొక్కరే ఈ వంతెన మీద వెళ్ళాలి. ముందు నేను వెళ్తాను. నా వెనకే మీరు రండి," అంటూనే ఆమె సమాధానం కోసం ఆశించకుండా తన గుర్రాన్ని ముందు నడిపించాడు. అతని గుర్రం వంతెన మీద నెమ్మదిగా ముందుకు పోతుంటే ఆ వంతెన ప్రమాదకరంగా అటూ ఇటూ వూగిసలాడుతోంది.

"ఓ మైగాడ్! ఎంత ప్రమాదకరమైన వంతెన!" అన్నాడు ప్రభు.

వజ్రపాణి అక్కడున్నంత వరకూ వాళ్ళతో మాట్లాడ్డానికి కూడా సాహసించని జూడా తన గుర్రం మీద వాళ్ళ పక్కకొచ్చాడు.

"ఆ వజ్రాల గనుల్లోంచి ఎవరూ వజ్రాలు దొంగిలించి పారిపోకుండా వజ్రపాణి ఈ ఏర్పాటు చేశాడు. వజ్రపాణి కాక మరెవరు ఈ వంతెన మీదుగా అవతలికెళ్ళాలన్నా లేదా ఇవతలికి రావాలన్నా ముందుగా అనుమతి వుండాలి. అనుమతి లేనిదే ఈ వంతెన లోయ మీదికొచ్చే ప్రసక్తే లేదు. అది కూడా ఒకసారికి ఒక్కరు మాత్రమే ఈ వంతెన దాటి ముందుకెళ్ళగలరు," అన్నాడతను.

అతనా మాట పూర్తి చేసిన కొద్ది సేపట్లోనే వజ్రపాణి వంతెన మీదుగా అవతలికెళ్ళిపోయి వాళ్ళకేసి చెయ్యి వూపాడు.

పింకీ తన గుర్రాన్ని ముందుకు నడిపించింది. వంతెన మీద ఆమె గుర్రం ముందుకెళ్తుంటే ప్రభు టెన్షన్ ఫీలవుతూ ఆమెవైపే కళ్ళప్పగించి చూస్తున్నాడు. పింకీ స్థానంలో మరో ఆడపిల్ల వుంటే గుర్రం మీద ఆ వంతెన దాటడానికి భయపడేదేమో. కానీ, పింకీ సంగతి వేరు. వజ్రపాణి స్టేబుల్స్‌లో పింకీ ఆ గుర్రం కళ్ళెం పట్టుకుని చలాకీగా పైకెగిరి కూర్చుని దాన్ని ముందుకు దూకించేంత వరకూ అతనికే తెలీదు ఆమెకు హార్స్‌రైడింగ్ వచ్చునని.

"పింకీ! నువ్వెప్పటికప్పుడు నన్నాశ్చర్యపరుస్తూ వుంటావు," తన గుర్రాన్ని ఆమె పక్క నుంచి పోనిస్తూ అన్నాడు కూడా.

అయితే గుర్రం మీద మామూలుగా స్వారీ చేయడం వేరు, ఆ ప్రమాదకరమైన వంతెన మీద గుర్రాన్ని నడిపించడం వేరు.

పింకీ ఆ వంతెన నడి మధ్యకు వెళ్తూనే ఆమె గుర్రం అకస్మాత్తుగా ఆగిపోయింది. అదలా ఎందుకాగిపోయిందో ఆమె కర్థం కాలేదు. రికాబుల్లో వున్న కాళ్ళతో దాన్ని అదిలించింది.

అంతే!

ఆమె అలా చేసిన మరుక్షణం ఆ గుర్రం వెనక్కాళ్ళ మీద లేచి బిగ్గరగా సకిలించింది. వంతెన మరింత ప్రమాదకరంగా వూగిపోయింది.

ఆ దృశ్యం చూస్తున్న ప్రభు వెన్నులోంచి చలిపుట్టుకొచ్చింది.

"ఓ మైగాడ్," అప్రయత్నంగా అన్నాడు. టెన్షన్‌తో అతని చేతులు కళ్ళేల మీద బిగుసుకున్నాయి.

చెట్టుపై నుంచి అక్కడ జరుగుతున్నదంతా పరిశీలనగా చూస్తున్న శక్తిధర్ కూడా ఆ దృశ్యం చూసి ఒక్కక్షణం కలవరపడ్డాడు.

అయితే వాళ్ళు భయపడినట్టుగా ఎలాంటి ప్రమాదమూ సంభవించలేదు.

పింకీ చాలా చాకచక్యంతో గుర్రాన్ని అదుపులోకి తెచ్చింది. గుర్రం చాలా స్మూత్‌గా ముందరికాళ్ళు కిందికి దించి మళ్ళీ నెమ్మదిగా ముందుకు నడవనారంభించింది.

ప్రభు తేలిగ్గా వూపిరి పీల్చుకున్నాడు.

ఆ తర్వాత మళ్ళీ ఎలాంటి అవాంఛనీయ సంఘటనా జరక్కుండా ఒకరి తర్వాత ఒకరు ఆ వంతెన మీదుగా అవతలికెళ్ళి పోయారు.

"మైగాడ్! ఒక్కసారిగా ఈ గుర్రం అలా చెయ్యడంతో నా ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి. ఎందుకలా జరిగింది?" అడిగాడు ప్రభు.

"ఆ వంతెన అలా వూగిపోతుండడంతో బహుశా ఇది బెదిరిపోయినట్టుంది," స్మూత్‌గా ఆ గుర్రం మెడనిమురుతూ అంది పింకీ. ఏమీ జరగనట్టే వుందామె ధోరణి.

ప్రభు రివిక్యూలస్‌గా చూస్తూ తల విదిలించాడు.

'పింకీ! యువార్ డేర్ డెవిల్' అనుకున్నాడు మనసులోనే.

వాళ్ళందరూ వంతెన దాటి అవతలికెళ్ళిపోగానే ఆ వంతెన మళ్ళీ నెమ్మదిగా కదిలి లోయ మీది నుంచి జరిగిపోయింది.

అంతవరకూ అక్కడ జరుగుతున్నదంతా చూస్తున్న శక్తిధర్ నెమ్మదిగా చెట్టు దిగివచ్చాడు. క్షణం ఆలస్యం చెయ్యకుండా అక్కడ్నించి పరిగెత్తుకుంటూ వెళ్ళి ఒక బ్రహ్మాండమైన మర్రి చెట్టు దగ్గరాగాడు. లోయ అంచున పెరిగిందా మర్రి చెట్టు. దాని బలమైన వూడలు కొన్ని లోయలోకి కూడా దిగాయి. ఆ మర్రి చెట్టు కొమ్మకు కట్టి వున్న బలమైన మోకు ఒకటి లోయలోకి జారిపోతోంది.

శక్తిధర్ ఆ మోకు బలంగా కట్టి వుందో లేదో చూడ్డానికోసారి దాన్ని పట్టుకుని గట్టిగా లాగి చూశాడు.

ఆరితేరిన పర్వతారోహకులు కూడా ఆ లోయలోకి దిగడానికి సాహసించరు.

శక్తిధర్ మోకు పట్టుకుని ఆ లోయలోకి జర్రున జారిపోనారంభించాడు.

(ఇంకా వుంది)

జయప్రద స్టంట్!

షెర్నీ చిత్రంలో శ్రీదేవి నటించిన పాత్రకు తీసిపోని విధంగా జక్మీ జమీన్ చిత్రంలో జయప్రద నటించేందుకు అంగీకరించింది. అంతవరకు బాగానే వుంది కాని స్టంట్ కూడా తనుంటా చేస్తానని పట్టుబట్టిందట. శ్రీదేవిని మించిపోవాలనేమో! నిర్మాత, దర్శకుడు యిందుకు అంగీకరించలేక పోయారు. ఏదో విధంగా వాళ్ళచేత సరేననిపించుకొని స్టంట్‌లోకి దిగింది. కాలుకి దెబ్బ తగిలించుకుంది. ఫలితం అమితాబ్‌తో నటించనున్న 'అక్రా అర్జున్' షూటింగ్ రద్దయిందట. అనుకోని ఈ అవాంతరానికి నిర్మాత నష్టపోవాల్సి వచ్చింది.




పాఠకులే సెక్స్ కథలు కావాలంటున్నారా?

కొందరే

"పాఠకులు 'సెక్సు' కథలు తప్ప యికేమీ చదవరు" అనే ఆరోపణ పూర్తిగా సరైంది కాదు. పాఠకుల్లో రకరకాల అభిరుచులూ, అభిప్రాయాలూ గలవాళ్ళు వుంటారన్న మౌలికమైన విషయం విస్మరించినప్పుడే యిలాంటి ఆరోపణలు పుడతాయి. పాఠకులంతా కేవలం 'సెక్సు'నే చదివేటట్టయితే, కొన్ని సెక్సేతర ప్రచురణల పాపులారిటీకి కారణమేమిటి? పురాణాల పాపులారిటీకి వాటిలో వుండే 'సెక్సు' సీన్లే కారణమా? సెక్సు పత్రికలే ఏకఛత్రాధిపత్యం చేస్తున్నాయా? అనే ప్రశ్నలు వెనువెంటనే పుట్టుకొస్తాయి.



'సెక్సు'ని సొమ్ము చేసుకునే- ధోరణి సాహిత్య రంగానికి కూడా సోకడం వల్లే 'సెక్సు' 'కథలు' ఆవిర్భవించాయి. రకరకాల శీర్షికలు పెట్టి హెడ్డింగులు పెట్టి 'సెక్సు' కథలని పత్రికల్లో నింపేస్తున్నారు. సామాజిక, ప్రాకృతిక కారణాల వల్ల కొందరు పాఠకులకు అలాంటి అధోః సాహిత్యం పట్ల ఆకర్షణ వుంటే వుండొచ్చు. అంతమాత్రాన "పాఠకులంతా 'సెక్సు' కథలే చదువుతారహో!" అనే సూత్రీకరణలు చెయ్యలేము.



అందుకని ఈ ఆరోపణని "కొందరు పాఠకులు 'సెక్సు' కథలని యిష్టపడతారు" అని మార్చుకోవడం మంచిది.

- బాలాజీ (గయ)

సెక్సే జీవిత సర్వస్వమా?

పాఠకులు ఒక్క సెక్సు కథలకే పరిమితమై ఉంటే నేడు యిన్ని తెలుగు వీక్లీలు, నవలలు వెలుగులో ఉండేవికావు. మరియు వాటికింత ప్రోత్సాహము,



ఆదరణ లభించి ఉండేదికాదు. ఒకవేళ పాఠకులు సెక్సు కథలే చదువుతుంటే, చౌకబారు సెక్సు నవలలకు తెలుగు పత్రికల కంటే ఎక్కువ ఆదరణ లభించి ఉండాలి కదా, కాని అలా జరగటంలేదు. మనిషి జీవితంలో సెక్సు "ఒక భాగం" మాత్రమే కాని జీవిత సర్వస్వం మాత్రం కాదు. అంచేత సెక్సు గురించి పాఠకులు తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తారే తప్ప సెక్సు కథలు చదువుతూ కూర్చోరని నా ఉద్దేశ్యము.

- గుబ్బల శ్రీనుబాబు (పూనా)

ద్వేషించేవాళ్ళూ వున్నారు



ఇలా అనుకోవడం చాలా తప్పని నా ఉద్దేశ్యం. పాఠకులు సెక్స్ కథలు తప్ప మరేం... చదవకపోతే.... ఇన్ని వేల పత్రికలు ఎలా అమ్ముడుపోగలవు? సెక్స్ కథలు లేని సచిత్ర వారపత్రికలు రెండూ ఎనభై ఏళ్ల వయసు వచ్చినా... ఇంకా ఆరోగ్యంగా, యవ్వన దశలోనే వున్నాయంటే... ఎవరు కారణం? చంటిపిల్లలకు పెద్దవాళ్ళు తీపి అలవాటు చేస్తూ... ఆ తీపి ఆరోగ్యానికి చేటురా... అని చెప్పినట్టు; పత్రికవారు సెక్స్‌ని ప్రోత్సహిస్తూ... పాఠకులు సెక్స్‌ని మాత్రమే చదివితే... పాడయిపోతారని... వాపోతున్నట్టుంది. 'సెక్స్'ని ఆస్వాదించే పాఠకులు కొందరయితే... 'సెక్స్'ని ద్వేషించే పాఠకులు కొందరున్నారు. పాఠకులు 'సెక్స్' కథలు తప్ప మరేం చదవరన్నది చాలా తప్పని నా అభిప్రాయం.


- పచ్చిగోళ్ళ సుధ (అమలాపురం)

హాస్య రసానికి కూడా ప్రాధాన్యం

పాఠకులు సెక్స్ కథలు తప్పకుండా చదువుతారు. అందులో సందేహంలేదు. అయితే సెక్స్ కథలు తప్ప ఇంకేమీ చదవరు అనడం మాత్రం సమంజసం



కాదు. ఏ దిన, వార, మాస పత్రికలైనా, నవలలైనా కేవలం సెక్సుకు సంబంధించిన అంశాలను మాత్రమే అలంకరించుకొని వెలువడటంలేదు. కడుపుబ్బ నవ్వించే రచనలే గాక ప్రస్తుతం మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితులు రేపటి సమాజంపై



వాటి ప్రభావాన్ని తెలిపే మేధావుల రచనలు మొదలుకొని సంకుచిత స్వార్థపు సాంప్రదాయాల చితిలో కాలి బూడిదైపోయి చరిత్ర పుటలలో కనుమరుగైపోయిన వాస్తవ సంఘటనలను... తెలిపే ప్రతి రచనతో పాటు... అసలు మనిషికి ఆనందాన్ని... మనసుకు ఆలోచనలు కలిగించే ఏ రచనలనైనా పాఠకులు తప్పకుండా చదువుతారు.

- పలుకూరు మద్దులేటి (అనంతపురం)

దారితప్పిన మనుష్యులు

జీపు చాలా నెమ్మదిగా వెడుతోంది.

ప్రత్యేకంగా రోడ్డంటూ ఏం లేదు. హెడ్‌లైట్ల వెలుగులో ఓ కాలి బాట మాత్రం దృశ్యాదృశ్యంగా కనిపిస్తోంది. దాన్ని ఆధారం చేసుకుని జీపు ముందుకే సాగిపోతోంది. కాని దారి అంతా ఎగుడు దిగుళ్ళుగా వెహికిల్సు వెళ్ళడానికి ఏమాత్రం అనుకూలంగా లేదు. ఆ ఎత్తువల్లాల్లో నడుస్తున్న జీపు మధ్య మధ్య ఇంతెత్తున ఎగిరిపడుతోంది. జీపులో ప్రయాణిస్తున్న ముగ్గురికీ ఏదో ఓ క్షణంలో జీపు తిరగబడిపోతుందేమో అన్న అనుమానం కూడా కలుగుతోంది అప్పుడప్పుడు. అంతే గాదు. అనుకున్న చోటికి చేరుకునే సమయానికి ఒళ్ళు వెనకటి ఆకారంతో ఉండదేమో అన్న భయం కూడా వాళ్ళ మనస్సుల్లో మెదుల్తోంది. అలాని ప్రయాణం ఆపడానికెంత మాత్రం వీల్లేదు.

డ్రైవ్ చేస్తున్న మైకేల్ చూపంతా కనిపిస్తున్న కాలిబాటమీదే కేంద్రీకృతమై వుంది. ఫ్రంట్ సీట్లో అతని పక్కన కూచున్న శ్రీధర్ సిగరెట్టు ముట్టించేడు. అగ్గిపుల్ల వెలుగులో వాచి చూసుకున్నాడు. రాత్రి పది గంటలు దాటిపోతోంది. అగ్గిపుల్ల బైటికి విసిరేసి, సిగరెట్టు పొగ గట్టిగా రెండు దమ్ములాగి గాలిలోకి వదిలేడు.

వెనకాల సీట్లో కూచుని వున్న మాధవ్ చేతుల్లో వున్న టేప్ రికార్డర్‌లోంచి ఆశా భోస్లే పాడిన గజల్ ఏదో వినవస్తోంది సన్నగా.

"మైకేల్! మనం వెళ్లాల్సిన మార్గం కరక్టుగా యిదేనా?" అని ప్రశ్నించేడు శ్రీధర్.

"ఆ అనుమానం దేనికొచ్చింది బ్రదర్?" అన్నాడు మైకేల్ తల తిప్పకుండానే. శ్రీధర్ సమాధానం చెప్పలేదు. చుట్టూ చూస్తున్నాడు బైటికి. అంతటా అడివే! పైగా కటిక చీకటి. ఆ చీకట్లో చెట్లన్నీ ఆ గాడాంధకారంలో తలలు విరబోసుకున్న దయ్యాల్లా నిలబడివున్నాయి. పైగా రకరకాల వింత వింత శబ్దాలు. అప్పుడప్పుడు ఏవో కంటికి కనిపించని పక్షుల రెక్కల టప టప ధ్వనులు, కూతలు. గాలిలో తేలే మిణుగురు పురుగుల క్షణకాలపు మెరుపులు. దూరంనుంచి నక్కల ఊళలు. ఇంకేవేవో జంతువుల అరుపులు. అంతా భయం భయంగా వుంది.

"అంతకంతకీ అడివి చిక్కబడిపోతోంది. కొంపదీసి మనం దారితప్పిపోయి నట్టడవిలోకి వచ్చేస్తున్నామేమో!" అన్నాడు శ్రీధర్ అనుమానంగా.

"శ్రీధర్ గాడొక పిరికి గొడ్డురా మైకేల్! ఇదే దారి. నీకెందుకు నువ్వు లాగించు!" అన్నాడు వెనకనుంచి మాధవ్

"నోర్ముయ్‌రా రాస్కెల్! మరోమాట మాట్లాడేవంటే జీపులోంచి బైటికి తోసేస్తాను. అప్పుడే రాత్రి పది దాటిపోయింది. మూడు గంటల నుంచి ప్రయాణం చేస్తున్నా ఇంకా దూరం తరగలేదు. నేను అనుమానించడంలో తప్పేముంది?" అన్నాడు శ్రీధర్ కోపంగా.

"అది సరేరా! రోడ్డు సరిలేదు. జీపు యాభైలో అరవైలో వెళ్ళడం లేదు. టైం పట్టదా! అయినా నీకెందుకివన్నీ? నువ్వు కాస్సేపు నోర్మూసుక్కూచో!" అని కసిరేడు మాధవ్.

మైకేల్ గట్టగా నవ్వేడు.

ఉన్నట్టుండి జీపు సడెన్ బ్రేక్‌తో ఆగింది.

"ఏమైందిరా మైకేల్?" కంగారుగా ప్రశ్నించేడు శ్రీధర్. టక్కున టేప్‌రికార్డర్ కట్టేసి మాధవ్ ఫ్రంట్ వ్యూ మిర్రర్‌లోంచి బైటికి చూసేడు.

"గట్టిగా మాట్లాడకండి!" అన్నాడు మైకేల్ ఇంజన్ ఆపకుండానే.

జీపుకెదురుగా పదిహేను యిరవై అడుగుల దూరంలో దారికడ్డంగా నిలబడివున్నయ్ రెండు ఎలుగుబంట్లు.

శ్రీధర్‌కి నిలువెల్లా చెమటలు పట్టేస్తున్నాయి. మాధవ్‌కి నోట మాట రావడం లేదు.

మైకేల్‌కి ఏం చెయ్యాలో తోచడంలేదు. జీపుని టర్న్‌చేసి మరోపక్కనుంచి వాటిని దాటి వెళ్ళిపోదామంటే... పక్కన దట్టంగా చెట్లు. దారి లేదు. ఏం చెయ్యాలి? ఇదే ప్రశ్న పదే పదే మైకేల్ మెదడుని తొలిచేస్తోంది.

"మాధవ్! ఇప్పుడు ఒకటే దారి!" అన్నాడు.

"ఏవిటి?" అన్నాడు మాధవ్ ఆత్రంగా.

"ఓ పాత గుడ్డ తీసి, ఓ పెట్రోల్ టిన్ను మూతవిప్పి బాగా తడుపు. అగ్గిపుల్లతో వెలిగించి వాటివైపు విసురు! మన అదృష్టం బావుంటే అవి పారిపోవచ్చు. మంటలంటే వాటికి చచ్చేటంత భయం అని విన్నాను!" అన్నాడు మైకేల్.

మాధవ్ నిశ్శబ్దంగా చెప్పినట్లు చేసేడు. ట్రిక్ బాగానే పని చేసింది. ఎలుగుబంట్లు క్షణాల్లో పారిపోయినై. లైన్ క్లియరైపోయింది. జీపు కదిలింది. ముగ్గురూ తేలిగ్గా నిశ్వసించేరు.

"నన్నడిగితే ఈ ప్రయాణం ఒట్టి దండగంటాను! లేనిపోని ప్రమాదాల్లో చిక్కుకోవడం తప్ప మరో ప్రయోజనం కనిపించడం లేదు!" అన్నాడు మైకేల్‌మీంచి దృష్టిని మరల్చకండానే శ్రీధర్.

"షటప్ యూ ఫూల్! అసలు నిన్నా మాటే అనొద్దన్నాను! రాజేష్ కనిపించేదాకా మనకి సేఫ్టీ లేదని మీ యిద్దరికీ బాగా తెలుసు! తెలిసీ ఎందుకలా మాట్లాడతారు?" అన్నాడు వెనకసీట్లోంచి మాధవ్!

మైకేల్, శ్రీధర్ మౌనంగా వుండిపోయేరు. ఇద్దరి మనస్సులూ బాగా బరువెక్కినై. గత స్మృతుల భారం అది. అంతే

క్రోవి రామమోహన శాస్త్రి

గాదు ! దాని వెనకేదో భయం. అది ప్రాణ భయమో లేక, మరే భయమో తేల్చుకోలేని అయోమయావస్థలో పడున్నారు.

మైకేల్, శ్రీధర్, మాధవ్, రాజేష్, నలుగురూ కాలేజీలో క్లాస్‌మేట్స్! ఇంటర్ నుంచి డిగ్రీ దాకా కలిసే చదివేరు. కొన్ని కొన్ని విషయాల్లో అభిప్రాయాల్లో భేదాలున్నా స్నేహానికే అధిక ప్రాముఖ్యాన్నిచ్చి రాజీపడుతూ అనుబంధాన్ని భద్రంగా కాపాడుకుంటూ వచ్చేరు ఇన్నాళ్ళూ. పైగా నలుగురూ సాహిత్యప్రియులు. కాస్తో కూస్తో పేరు తెచ్చుకున్నారు రచయితలుగా. ఒకే ఊళ్ళో ఉద్యోగాలు చేస్తున్నారు.

ఓ ఆర్నెల్ల కిందట రాజేష్‌కి పెళ్లి సంబంధం .కుదిరింది. అయితే పెళ్ళికూతురి తండ్రి కొన్ని ఆర్థిక యిబ్బందుల్లో చిక్కుకోవడంతో పెళ్ళిమాత్రం వచ్చేయేటికి వాయిదా పడింది. మిత్రులందరికీ ఆనందం కలిగించిన విషయమేమిటంటే రాజేష్ కాబోయే భార్య సావిత్రి కూడా కథలు రాస్తుందన్నదే! ఇదంతా ఒక యెత్తు. ఆమె స్వభావం ఒక యెత్తు. సావిత్రి చాలా మోడరన్ లేడీ! అందరితోనూ ఇట్టే కలిసిపోతుంది. అందుకే రాజేష్‌తోపాటు మిగతా మిత్రులకి ఆమె చాలా నచ్చింది.

ఒకే ఊరు, పైగా రచయితలు కావడం, మంచి స్నేహసంబంధాలుండటంతో దాదాపుగా ఆ అయిదుగురూ రోజూ కలుస్తూనే వుండేవారు. విసుగూ విరామం లేకుండా సాహిత్య చర్చలు చేస్తూ ఉండేవారు.

అలాంటి ఓ సందర్భంలో వారికొక మెరుపులాంటి ఆలోచన వచ్చింది. అయిదుగురూ కలిసి ఓ గొలుసు నవల రాయాలని. కథావస్తువు కూడా, ట్రైబల్ లైఫ్ గురించి అయి వుండాలని. స్వాతంత్ర్యం వచ్చిననాటినుంచి ప్రస్తుత కాలం వరకూ ఆ ప్రజల ఆలోచనా విధానంలో, జీవన విధానంలో, ఆర్థిక, సామాజికపరమైన విషయాల్లో క్రమానుగతంగా వచ్చిన మార్పుల్ని యధాతథంగా చిత్రించాలని. ఈ ఆలోచన సావిత్రిదే! ఆ ఆలోచనకి ప్రేరణ బలివాడ కాంతారావుగారి 'వంశధార' నవల.

చాలా రోజులు చర్చించిం తరువాత మైకేల్, మాధవ్‌లు ఓ సూచన చేసేరు. కొన్నేళ్ళకిందట వాళ్లు ఇద్దరూ ఎలక్షన్ డ్యూటీ మీద అరకు వెళ్ళేదారిలో ఉన్న అనంతగిరి వెళ్ళడం జరిగింది. అనంతగిరి నుంచి సుమారు పదిమైళ్ళు జీపులో అడవిలో ప్రయాణం చేసి, అక్కణ్ణుంచి సుమారు రెండుమూడు మైళ్ళు నడిచి, ఓ కొండజాతి వాళ్ళ గ్రామంలో ఎన్నిక నిర్వహించి వచ్చేరు. ఆనాడే ఆ గ్రామంలోని ప్రజల వెనకబడినతనాన్ని చూసి చాలా ఆశ్చర్యపడ్డారు.

అదంతా వివరించి మైకేల్, మాధవ్‌లు చెప్పగానే ఆ గ్రామాన్నే బేస్‌గా చేసుకోవాలన్న నిర్ణయానికి వచ్చేరందరూ. కనీసం పదిరోజుల క్యాంపుకి కావలసిన సరంజామా అంతా సిద్ధం చేసుకుని అయిదుగురూ బైలుదేరి వచ్చేరు.

నానా తంటాలుపడి గ్రామం చేరుకున్నారు.

గూడెం పెద్దని కన్విన్స్ చెయ్యటానికి చాలా ఇబ్బంది పడాల్సి వచ్చింది. మొత్తం మీద ఓ పాకలో వుండే ఏర్పాటు చేయించుకోగలిగేరు. ఒకటి రెండు రోజులు అక్కడి జనం దూర దూరంగా తప్పుకు తిరిగినా తరవాత అలవాటైపోయి కలిసిపోయేరు.

బాగా వయోవృద్ధులైన స్త్రీ పురుషుల నించి ఎన్నెన్నో వివరాలు సేకరించి రికార్డు చేసుకోగలిగేరు.

నాలుగో రోజున రాజేష్‌కి విపరీతమైన



జ్వరం వచ్చేసింది. తాము వెంట తెచ్చుకున్న మందులు పని చెయ్యలేదు. గ్రామంలోని నేటివ్ వైద్యుడేవేవో పసర్లూ గట్రా వాడేడు. కషాయాలేవో యిచ్చేడు. కాని అవేవీ పని చెయ్యలేదు. చివరికి మైకేల్ మిగతా వాళ్లని ఒప్పించి, రాజేష్‌ని జీపులో అనంతగిరి తీసుకువెళ్లి ప్రైమరీ హెల్త్ సెంటర్లో జాయిన్ చేసేడు. అదృష్టవశాత్తూ డాక్టర్ ఊళ్లోనే వున్నాడు. వెంటనే ఎటెండై పరీక్ష చేసి, ప్రమాదం లేదనీ, రెండు మూడు రోజులు ట్రీట్‌మెంట్, తగిన రెస్టిస్తే చాలని చెప్పాడు.

ఆ రోజంతా రాజేష్‌తో గడిపి, మర్నాడు రాజేష్, అతనికి ట్రీట్ మెంటిస్తున్న డాక్టరూ ఇచ్చిన ధైర్యంతో మళ్లీ ట్రైబల్ గూడేనికి బైలుదేరేడు.

మైకేల్ అక్కడికి చేరేసరికి పరిస్థితి చాలా దారుణంగా తయారైంది.

సావిత్రి అంతర్ధానమైందని శ్రీధర్, మాధవ్‌ల నోటి వెంట విని నిర్ఘాంతపోయేడు మైకేల్.

"ఏవిట్రా మీరనేది? గూడెం జనం యింతమంది వుండగా, మీరిద్దరూ ఆమెకి తోడుండగా సావిత్రి మాయమైపోవడం ఏమిటి? ఇప్పుడామె కనిపించకపోతే రాజేష్ ఏమైపోతాడు?" అన్నాడు కంగారుగా.

"అదేరా మాకూ అర్థం కావడంలేదు. అందరం ఏకమై, ఈ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ గాలించేస్తున్నాం. ఎక్కడా ఆమె జాడ లేదు యిప్పటి దాకా!" అన్నాడు మాధవ్.

"అసలెప్పుడు తెలుసుకున్నార్రా, ఆమె కనిపించలేదని?" అడిగేడు మైకేల్, చాలా ఆదుర్దాగా.

దారితప్పిన మనుషులు

"నిన్నా, రాజేష్‌ని జీపు దగ్గరికి చేర్చి, మీ జీపు కదలగానే వెనక్కి తిరిగేం. మేం గూడెం చేరుకునేసరికి ఆమె పాకలో లేదు. చుట్టుప్రక్కల స్త్రీలు చెప్పేరు. అలా తిరిగి వస్తానని కొండ దిగువకు వెళ్లిందని, రెండు గంటలు దాటినా ఆమె రాకపోయేసరికి నేనూ, మాధవ్ ఆమెని వెతుక్కుంటూ బైలుదేరేం! కాని ప్రయోజనం లేకపోయింది. నిన్నటి నుంచీ ప్రయత్నించినా ఆమె కనిపించలేదురా!" అన్నాడు శ్రీధర్ బాధగా.

మైకేల్‌తో మళ్లీ అన్వేషణ రెండ్రోజుల పాటు సాగింది. కాని ఫలితం లేకపోయింది. సావిత్రి కనిపించకపోవడం ఒక సమస్య! దానికి తోడు రాజేష్ ఆరోగ్యం మరో సమస్య!

మిత్రులు ముగ్గురూ అనంతగిరి తిరిగి వెళ్లారు.

ఆశ్చర్యం ! ప్రైమరీ హెల్త్ సెంటర్లో రాజేష్ లేడు. గతం రోజు సాయంకాలం 'సావిత్రి' గారనే యువతి వచ్చిందనీ, ఆరోగ్యం కుదుటబడ్డ రాజేష్ ఆమెతో కలిసి వాళ్లుంటున్న గూడెంకే బైలుదేరేరని ఇన్‌ఫర్మేషన్ యిచ్చేరు హాస్పిటల్ స్టాఫ్!

రాత్రే బయలుదేరిన ఆ ఇద్దరూ తాము అక్కణ్ణుంచి బయలుదేరే వరకూ చేరకపోవడం ఏమిటి? అసలు సావిత్రి అకస్మాత్తుగా ఎవరికీ చెప్పకుండా గూడెం నుంచి అనంతగిరి ఎలా వచ్చింది? ఎందుకొచ్చింది? మైకేల్ మనస్సులో సమాధానం లేని ప్రశ్నలు. ఇలా ఆలోచిస్తున్న మైకేల్‌లో అన్నింటికన్న పెద్ద సందేహం ఒకటి రేగింది.



సావిత్రి గూడెంలోంచి బైలుదేరింది నాల్గురోజుల క్రితం. అనంతగిరి చేరడానికి గత రాత్రి వరకూ ఎందుకు పట్టింది? సుమారుగా మూడు రోజులు ప్రయాణం చేసిందా?

"మాధవ్! నాకు చాలా అయోమయంగా వుందిరా! సావిత్రి కనిపించకపోవడం, మాయమైన మూడురోజుల కిక్కడికి చేరడం, ఇక్కడ నుంచీ రాజేష్‌ని తీసుకుని బయల్దేరడం, ఈ రోజు మధ్యాహ్నం దాకా అక్కడికి రాకపోవడం, ఏమిటిదంతా? నమ్మశక్యం గాని మిస్టరీలా ఉంది!" అన్నాడు మైకేల్.

శ్రీధర్, మాధవ్ గతుక్కుమన్నారు.

"ఏం చేద్దాంరా యిప్పుడు?" అడిగేడు శ్రీధర్ గాబరాగా. మైకేల్, శ్రీధర్ మొహంలోకి చూస్తూ ఉండిపోయేడు కొన్ని క్షణాలు. మాధవ్ వణుకుతున్న చేతుల్తో సిగరెట్టు వెలిగించుకున్నాడు.

"దారిలో వెతుకుతూ గూడెం వెళ్లడం తప్ప మరో మార్గాంతరం లేదురా!" అన్నాడు

"అప్పుడే ఏడు గంటలు కావస్తోంది. ఈ చీకట్లో ఎలా వెతుకుతాం?" అన్నాడు శ్రీధర్.

"తప్పదు! వాళ్లిద్దర్నీ వెంట తీసుకుని గాని ఇక్కణ్ణుంచి తిరుగుప్రయాణం సాగించేది లేదు!" అన్నాడు మైకేల్ దృఢంగా.

మాధవ్, శ్రీధర్ తలవూపేరు.

జీపులో టాంక్ నిండా పెట్రోల్ నింపేరు టిన్నుల్లోంచి. వెంటనే అడవి దారి పట్టింది జీపు. మూడు గంటలు పైగా ప్రయాణం చేసినా గమ్యం రావడంలేదు. దారి తప్పినట్లు అనుమానంగా వుంది. ఎలుగుబంట్ల బారినుండి బైటపడి ప్రయాణం సాగిస్తున్నారు ముందుకి.....!

డ్రైవ్ చేస్తున్న మైకేల్ మనసులో గతమంతా ఒక్కసారిగా కదలాడింది. జరిగిన సంఘటనల్లో మిస్సింగ్ లింక్స్ చాలా ఉన్నాయి - అని అతనికి అనిపిస్తోంది. కాని అవేవిటో అతని ఊహకి అందటం లేదు.

మాధవ్ మాటలు విన్న తరవాత మైకేల్ మనసులో మళ్లా ఓ సందేహం! రాజేష్ కనిపించేదాకా సేఫ్టీ లేదన్నాడు! కాని సావిత్రిని గురించి మాట్లాడ్డేం?

"మాధవ్! సావిత్రి కనిపించకపోయినా సేఫ్టీ లేదుగా! ఆ మాటెత్తవేం?" అడిగేడు మైకేల్.

"అదేం ప్రశ్నరా? రాజేష్ సావిత్రితో కలిసే బైల్దేరేడు. వాడు కనిపిస్తే సావిత్రి కనిపించినట్లే! ఓ పేరు చెప్పి, మరో పేరు చెప్పకపోతే....పొరపాటని సరిపెట్టుకోక....ఆ పోలీసు ప్రశ్నలేవిటి? అవన్నీ వదిలేసి మనం నిజంగానే దారి తప్పాం! దాని సంగతాలో

చించు." అన్నాడు శ్రీధర్ విసుక్కుంటూ.

అప్పటికి మాధవ్‌కూడా గ్రహించేడు దారి తప్పినట్లు.

"నిజమేరా! దారి తప్పిన మాట ఖాయం! ఇప్పుడెలా?" అన్నాడు మాధవ్. అతని గొంతులో వణుకు.

మైకేల్ జీపు ఆపేడు. హెడ్‌లైట్స్ ఆన్ చేసే వుంచేడు. ఆ వెలుగులో ముందుకు చూస్తున్నాడు.

అంతలో దూరం నుంచీ పడుతూ లేస్తూ వస్తున్న ఓ ఆకారం వాళ్ల దృష్టిలో పడింది. ఫోకస్ ఆ ఆకారం మీద స్పష్టంగా పడేసరికి ముగ్గురూ ఒకేసారి "రాజేష్!" అన్నారు.

కొద్దిసేపు ముగ్గురూ ఊపిరి బిగబట్టి చూస్తున్నారు జీపువైపొస్తున్న రాజేష్‌ని.

"హల్లో ఫ్రెండ్స్! దేవుళ్లల్లే కనిపించేర్రా! నిన్న రాత్రి నుంచి పిచ్చెక్కినట్లు అడివంతా తిరిగేస్తున్నాంరా సావిత్రీ, నేనూ ! గూడెం దారి దొరకలేదు. ఆ కనిపించే గుట్టమీంచి, లైట్ల వెలుగు చూసి పరిగెత్తుకొస్తున్నాను." అన్నాడు రాజేష్ బాగా ఆయాసపడిపోతూ.

"సావిత్రి క్షేమంగా వుందా?" అడిగేడు మైకేల్.

శ్రీధర్, మాధవ్ రాజేష్‌వైపు గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయేరు.

"క్షేమంగా వుంది! కాని ఆమె మనస్సే బాగాలేదురా! గూడెం పరిసరాలు చూడ్డానికి బైలుదేరే వరకే ఆమెకి గుర్తుంది. ఆ తరవాతేం జరిగిందో తను నాకోసం అనంతగిరి ఎలా వచ్చిందో, ఎందుకొచ్చిందో చెప్పలేకపోతోంది! బిహేవియర్స్ అన్నీ బావున్నాయి. మీ ముగ్గురూ ఏమయ్యారని అడుగుతోంది. నాకు సుస్తీ చేసి అనంతగిరి పి.హెచ్.సి.లో వున్నట్లు గుర్తుండటం ఆశ్చర్యమే! ఆమెకేమైందో అర్థంగావడం లేదు. బెంగపడిపోతున్నాను. అసలీ అడివిలోంచి మీరు కనిపించకపోతే బైటపడే అవకాశం కూడా కలగకపోను!" అన్నాడు రాజేష్, పెద్ద భారం దిగిపోయినట్లు ఫీలవుతూ.

"ఇంతకీ సావిత్రి ఎక్కడుందిప్పుడు?" అడిగేడు మాధవ్.

"ఇక్కడికి సుమారు అరమైలు దూరం దక్షిణంగా వెడితే ఓ చిన్న కొండ వుంది. దానిమీద నాలుగైదు గుడిసెలున్నాయి. అందులో ఉండేవాళ్లు ఖాళీచేసి పోయినట్లున్నారు. ఖాళీగా వున్నాయి. కాస్త బాగా వున్నదాంట్లో వున్నాం. మూడు, నాలుగు రోజులదాకా సరిపడే బియ్యం, వగైరాలు పప్పులు ఉప్పులు వగైరాలు కనిపించేయి. రాత్రినుంచి అక్కడే ఉడకేసుకు తింటున్నాం. పదండి వెడదాం!" అంటూ రాజేష్ జీపులో కూర్చున్నాడు.

జీపు రాళ్లదారి మీద ఓ పావుగంట నడిచి కొండ దిగువకి చేరుకుంది. జీపు దిగి కొండమీదికి చూసేరు నలుగురూ.

గుడ్డి వెన్నెల్లో పైన నాలుగైదు గుడిసెలు కనిపిస్తున్నాయి సిల్హౌటీల్లా.

" ఆ గుడిసెల్లో కుడినుంచీ రెండోదేరా. ప్రస్తుతం మా ప్రేమనగర్!" అని గట్టిగా, చిత్రంగా నవ్వేడు రాజేష్.

ఎలా నవ్వగలుగుతున్నాడో మిగతా ముగ్గురికీ అర్థం గాలేదు.

"నవ్వకురా బాబూ! భయమేస్తోంది." అన్నాడు శ్రీధర్. రాజేష్ అతని భుజం మీద గట్టిగా చరిచేడు.

"జీవితంలో ఒక్కొక్కప్పుడు ఇంతకన్న భయంకరమైన సంఘటన లెదురైతే ఏమయిపోతావురా శ్రీధర్?" అన్నాడు.



"వద్దులేరా తండ్రీ! మాకీ ప్రస్తుత అనుభవాలు చాలు!" అన్నాడు మైకేల్. నడక మొదలెట్టేరు కొండపైకి. పెద్ద ఎత్తైనది కాక పోవడంతో అయిదు నిమిషాల్లో గుడిసె దగ్గరికి చేరుకున్నారు.

రాజేష్ సన్నని గొంతుతో, "సావిత్రీ!" అని పిల్చేడు.

తడికె తలుపు తెరుచుకుంది.

"లోపలికి రండి!" అని పలికింది సావిత్రి గొంతు.

ముందు రాజేష్, ఆ వెనుక మిగిలిన ముగ్గురూ లోపలికి నడిచేరు.

"కూర్చోండ్రా ఫ్రెండ్స్! అంటూ రాజేష్ ఓ తాటాకుల చాప పరిచేడు. అదో పక్క గోనె పట్టామీద కూర్చుంటూ."

ముగ్గురూ కూర్చుని సావిత్రివైపు పరిశీలనగా చూసేరు. తెల్లని ఉత్తరాలాంటి చీర, జాకెట్టు ధరించింది. తల విరబోసుకుని వుంది. అలసటగాని, అనారోగ్యం గానీ, అక్కడ కలిగే అసౌకర్యాలు గానీ ఆమె ముఖంలో ఎక్కడా లేవు. ఆమె పెదవుల మీద జగన్మోహనమైన చిరునవ్వు మెరిసిపోతోంది.

"నిన్నిలా చూస్తాం అనుకోలేదు సావిత్రీ! ఏ పులివాత పడిపోయావో అని బెంగపడిపోయేం." అన్నాడు మైకేల్.

"మనుషుల కన్న మించిన పులులెక్కడివి మైకేల్? నన్ను పులులేం చేస్తాయి? పూర్ క్రీచర్స్! వంట పూర్తయింది! ఎప్పుడు తిన్నారో ఏమో! వడ్డించేస్తాను! బైట గోలెంలో నీళ్లున్నాయి. కాళ్లూ, చేతులూ కడుక్కురండి!" అన్నది సావిత్రి గల-గల నవ్వుతూ.

"ఆరోజు నువ్వెలా మాయమయ్యావు సావిత్రీ?" అని వణుకుతున్న గొంతుతో అడిగేడు మాధవ్.

"కొండ సగం దిగేవరకూ గుర్తుంది! ఆ తరవాత ఏం జరిగిందో గుర్తు లేదు!" అన్నది సావిత్రి, ఎటో చూస్తూ.

"అవన్నీ తరవాత చర్చించుకోవచ్చు! ముందు కాళ్లు కడుక్కురండ్రా!" అన్నాడు రాజేష్.

ముందు మైకేల్ వెళ్లి కాళ్లు కడుక్కొచ్చేసేడు. వెనకే వెళ్లిన శ్రీధర్, మాధవ్‌లు. గోలెం దగ్గరికి వెళ్లి మట్టి ముంతలతో నీళ్లు తీస్తూనే పెద్దగా కేక పెట్టేరు.

మైకేల్, రాజేష్ కంగారుగా పరిగెత్తేరు.

"ఏమైందిరా?" అనడిగేడు మైకేల్.

"మైకేల్! ఇవి నీళ్లు కావురా! రక్తం! మాంసం! వేట వాసన కొడుతూ ఎంత చిక్కగా వున్నయ్యో!" అన్నాడు మాధవ్ వణికిపోతూ.

మైకేల్ చూసి, "రాస్కెల్స్! మీకు మతి చలిస్తోంది. ఏవేవో వూహించుకుని పిచ్చివెధవల్లా మాట్లాడుతున్నారు. ఈ లోకంలోకి రండి!" అనరిచేడు గట్టిగా.

ఈలోగా సావిత్రి కాగడాతో వచ్చింది. ఆ వెలుగులో మళ్లీ గోలెంలోకి చూసి, "అవును! నీళ్లే! ఇంత భ్రమ పడిపోయామేమిట్రా!" అంటూ గబ-గబ కాళ్లూ చేతులూ కడుక్కుని లోపలికొచ్చేరంతా!

అయిదు నిముషాల్లో అడ్డాకుల్లో వడ్డన పూర్తి చేసింది సావిత్రి.

"మీరొస్తారని నాకు ముందే తెలుసు!" అన్నది.

"ఎలా తెలుసు?" ఆశ్చర్యపోతూ అడిగేడు శ్రీధర్.

"సిక్స్త్ సెన్స్ చెప్పింది!" అని నవ్వింది సావిత్రి.

ఏ జంతువు మాంసం వండిందో తెలీదుగాని ఘుమఘుమగా వుందని సావిత్రి వంటని

మెచ్చుకున్నాడు మాధవ్.

"నరమాంసం!" అంది సావిత్రి.

శిలా ప్రతిమల్లా అయిపోయేరు మైకేల్. శ్రీధర్, మాధవ్. ఎదురుగా నిలబడి గట్టిగా నవ్వుతున్నారు రాజేష్, సావిత్రి!

కొద్ది క్షణాలకి తేరుకుని, "సావిత్రీ! ఏవిటీ దారుణమైన జోకు? ఎదురుగా తినమని భోజనం వడ్డించి అలాంటి మాటలా మాట్లాడతావ్? నువ్వు ఆడదానివేనా?" అన్నాడు మైకేల్ గట్టిగా!

"ఓరి అమాయకుడా! ఇక్కడ నరమాంసం రుచి మరిగిన రెండు పెద్ద పులులున్నాయిరా వాటి నోట్లోంచి కొన ప్రాణంతో బైటపడ్డ నేను, నా శరీరాన్నే కోసి మీకు వండి పెట్టాన్రా! నీకు రుచించకపోయినా, శ్రీధర్‌గాడూ, మాధవ్‌గాడూ లొట్టలేసుకుంటూ తింటారు! ఏరా? తినరూ?" అన్నది సావిత్రి. మామూలుగా కాదు, ప్రళయగర్జన చేసింది.

ఇప్పుడు సావిత్రి, ఇంతకు ముందు జగన్మోహనంగా నవ్విన ఆ సావిత్రి కాదు. బట్టలు చిరిగిపోయి, ఒళ్లంతా రక్తసిక్తమై, ప్రాణాలు కళ్లల్లో పెట్టుకున్న సావిత్రి కనిపిస్తోంది.

"మైకేల్! చూడ్రా ఆమెని? ఈ నీచులిద్దరి చేతుల్లో శీలాన్నిపోగొట్టుకున్న నా సావిత్రిరా! నా ప్రాణం!" అన్నాడు రాజేష్.

ఇప్పుడా ముగ్గురి కళ్లకీ, రాజేష్, సావిత్రి పర్వతాకారాల్లో భీకరంగా కనిపిస్తున్నారు.

శ్రీధర్, మాధవ్ గజ-గజ వణికిపోతున్నారు.

"ఏరా! నిజం ఒప్పుకోండి! నన్నెంత దారుణంగా చెరిచారో, చంపెయ్యాలని ప్రయ

దారితప్పిన మనుషులు

త్నించిన మీ నుంచి తప్పించుకుని ఎలా పారిపోయి ఆ భయంకర లోయలో పడిపోయేనో చెప్పండి!" అని గర్జించింది సావిత్రి.

ఇద్దరూ సమాధానం చెప్పలేదు. ఒక్క ఉదుటున లేచి పాకలోంచి బైటికి పరిగెత్తేరు, వారి వెనకే మైకేల్ "ఆగండి" అని అరుస్తూ.

కాని పారిపోలేకపోయేరు. రెండు పర్వతాల్లో, ఎన్నడూ కనీవినీ ఎరగని రెండు క్రూరమృగాల్లా, మృత్యగహ్వరాల్లాంటి నోళ్లు తెరుచుకుని నిలబడ్డారు రాజేష్, సావిత్రి.

ప్రాణ భయంతో మైకేల్, శ్రీధర్, మాధవ్ వెనక్కి వెనక్కి నడుస్తున్నారు. వెనక్కి, ఇంకా వెనక్కి, మరెంతో వెనక్కి.... కొండ అంచుకి..... చేరిపోయేరు.

అది వాళ్లు పైకి వచ్చిన వైపు కాదు. మరోవైపు. వెనక పెద్ద అగాధం. చీకట్లో దాని తుది ఎక్కడో కనిపించడంలేదు.

"సావిత్రీ! మమ్మల్ని క్షమించు! రాజేష్! నువ్వైనా సావిత్రికి చెప్పు! ప్లీజ్! మమ్మల్ని చంపకండి!" అని ఆర్తనాదాలు చేస్తున్నారు శ్రీధర్, మాధవ్.

వికృతంగా నవ్వుతున్నారు రాజేష్, సావిత్రి.

ఇద్దరి నోళ్లల్లోంచి భయంకరంగా పైకి పొడుచుకుని వచ్చిన కోరలు. రక్తాన్ని గడ్డ కట్టించేలా వినిపిస్తున్న పాము బుసలు!

"సావిత్రికి నేనేం చెప్పేదిరా! హాస్పిటల్లో రెస్ట్ తీసుకుంటున్న నా దగ్గరికొచ్చి జరిగింది చెప్పింది సావిత్రి. మిమ్మల్ని సజీవ దహనం చేద్దామన్న కసితో బైల్దేరేను. కాని ఆమె నా పక్కన లేదురా! ఆకాశంలో మేఘ శకలంలా తేలుతూ వెడుతోంది. ఆమెనే చూస్తూ అనుసరించడంలో ఓ అగాధంలో పడిపోయేను. ఆ తరవాత కొద్ది క్షణాలకి నేనూ ఆమెలాగే మారిపోయేను. ఇప్పుడు ఇద్దరం ఒకటేరా! మీ కోసమే ఇక్కడున్నాం! మిమ్మల్ని సర్వనాశనం చెయ్యాలనే వుండిపోయేం! ఆ ద్వేషమే మాలో లేకపోతే ఎప్పుడో మా విచిత్ర లోకంలో విహారయాత్ర చేస్తూ వుండేవాళ్లం!" అంటూ సావిత్రితో కలిసి, రాజేష్ వాళ్లమీదికొచ్చేడు.

శ్రీధర్, మాధవ్‌లు భీకరమైన ఆర్తనాదాలు చేస్తూ కిందనున్న అగాధంలో పడిపోయేరు. కొద్ది క్షణాలు పర్వతాలలో, అడవిలో ప్రతిధ్వనించిన ఆర్తనాదాలు సద్దు మణిగేయి.

చిత్రం ఏవిటంటే, వాళ్లతోపాటే పడిపోవలసిన మైకేల్ మాత్రం ఎవరో చెయ్యి పట్టి లాగినట్లు ముందుకి పడ్డాడు.

లేచి నిలబడి వాళ్లిద్దరివైపు చూసేడు.


"మైకేల్! మా కోసం నువ్వు చాలా చేశావ్! కృతజ్ఞతలు. మా కథలకి సాక్ష్యంగా నువ్వు బతికే వుండాలి. శలవు." రాజేష్, సావిత్రి కదిలిపోయేరు. అతని కళ్లముందే ఇద్దరూ ఆకారాలు కోల్పోయి, పొగ మేఘాల్లో అనంత రోదసిలో కలిసిపోయేరు.

మైకేల్ కలలో నడుస్తున్నట్లు కొండ దిగసాగేడు.

దిగుతూ ఓసారి వెనక్కి చూసేడు.

అక్కడ గుడిసెలు లేవు. తలలు విరబోసుకున్న చెట్లు మాత్రం కనిపిస్తున్నాయి.

వేగంగా కొండదిగేడు. జీపు కదిలింది. ●



స్కూల్ ఆఫ్ కరెస్పాండెన్స్ కోర్సెస్
ఆంధ్ర విశ్వకళాపరిషత్ – వాల్తేరు
ప్రవేశ పరీక్ష కొరకు ప్రకటన
జూలై, 1990.

ఏ విధమైన స్కూలు చదువు లేకుండగనే బి.ఎ /బి.కాం కోర్సుల్లో మోడిఫైడ్ స్కీమ్‌లో లిబరలైజ్డ్ ప్రవేశ పథకం క్రింద "ప్రవేశపరీక్ష".

భారతదేశంలో నివసించుచున్న అభ్యర్థుల నుండి 1990–91వ విద్యా సంవత్సరంనకు మొదటి సంవత్సరం బి.ఎ. /బి.కాం కోర్సుల్లో స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సుల ద్వారా నిర్వహించబడు "ప్రవేశ పరీక్ష" కొరకు దరఖాస్తులు కోరబడుచున్నాయి.

ప్రవేశ పరీక్షలో పాల్గొనుటకు కనీస విద్యార్హత ఏమీ లేదు, కాని 1–7–90వ తేదీ నాటికి అభ్యర్థికి 20 సంవత్సరాలు నిండియుండవలెను. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు మాత్రమే స్కూల్ ఆఫ్ కరెస్పాండెన్స్ కోర్సెస్ యొక్క బి.ఎ మరియు బి.కాం మొదటి సంవత్సరంలో ప్రవేశంనకు అర్హత కలిగి ఉంటారు.

దరఖాస్తులు 12–4–90వ తేదీ నుంచి జారీ చేయబడును. సక్రమంగా నింపిన దరఖాస్తులు 15–5–90వ తేదీ లేక ఆ లోపున ఈ కార్యాలయంనకు చేరవలసియున్నవి. 15–5–90వ తేదీ దాటిన తర్వాత అపరాధపు రుసుం చెల్లించిన దరఖాస్తుల్ని ఈ క్రింది తెలిపిన నిబంధనలకు లోబడి స్వీకరించబడును.

17–5–90 వరకు (మొదటి రెండు రోజుల్లో)	రూ.2/-
25–5–90 వరకు (మూడవ రోజు నుంచి పదియవ రోజు వరకు)	రూ.10/-
4–6–90 వరకు (పదకొండవ రోజు నుంచి ఇరువదియవ రోజు వరకు)	రూ.50/-

4–6–90వ తేదీ దాటిన తర్వాత అత్యధిక అపరాధపు రుసుం చెల్లించినా దరఖాస్తులు స్వీకరించబడవు.

బి.ఎ/బి.కాం ప్రవేశ పరీక్ష జరుగు తేదీ: 1–7–1990

మోడిఫైడ్ స్కీం క్రింద ప్రవేశ పరీక్ష 1–7–90వ తేదీ ఆదివారం నాడు రెండు భాగాలుగా, అనగా ఉదయం 9–00 గంటల నుంచి 11–00 గంటల వరకు ఒక భాగంగా మరియు సాయంత్రం 2–00 గంటల నుంచి 4–00 గంటల వరకు రెండవ భాగంగా నిర్వహించబడును. అభ్యర్థి మొత్తం 4 సమాధాన పత్రాలు ఒక్కొక్కటి ఒక గంట వ్యవధిలో వ్రాయవలసియుండును. ఆంధ్రా మరియు నాగార్జున యూనివర్సిటీల పరిధిలో ఇప్పటికే ఉన్న కేంద్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్ లోగల జిల్లాల్లో ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క కేంద్రం చొప్పున ఈ ప్రవేశ పరీక్షలు నిర్వహించబడును.

ప్రవేశ పరీక్ష వ్రాయదలచిన అభ్యర్థులు దరఖాస్తు ఫారం, సిలబస్ మరియు మోడలు ప్రశ్నపత్రాల కొరకు రూ.10/–లు డైరెక్టర్, స్కూల్ ఆఫ్ కరెస్పాండెన్స్ కోర్సెస్, ఆంధ్ర విశ్వకళాపరిషత్, వాల్తేరు పేరున చెల్లునట్లుగా, డిమాండ్ డ్రాఫ్టును తీసి 9" X 4" సైజు కవరుపై సొంత చిరునామా వ్రాసి (స్టాంపులు అతికించనవసరం లేదు) ఈ క్రింది సంతకందారుని హోదా పేరున పంపవలెను. అభ్యర్థులు స్కూల్ ఆఫ్ కరెస్పాండెన్స్ కోర్సుల కార్యాలయంలోగల నగదు కౌంటర్ నందు కూడా దరఖాస్తుల కొరకు నగదు చెల్లించవచ్చును. పోస్టల్ ఆర్డర్లు, చెక్కులు అంగీకరించబడవు.

కరెస్పాండెన్స్ కోర్స్ స్కూలు యొక్క ఇంట్రొడక్టరీ కోర్స్ విద్యార్థులు దరఖాస్తు, సిలబస్ మొదలైన వాటి కొరకు రూ.10/–లు పంపనవసరం లేదు. మరియు ప్రవేశ పరీక్షకు కావలసిన దరఖాస్తు ఫారంనకు అభ్యర్థన కూడా చేయవలసిన అవసరము లేదు. వారికి స్కూలు కావలసిన దరఖాస్తు ఫారాలను పంపించును. వారు కూడా 15–5–90వ తేదీ లోపుననే సక్రమంగా నింపిన దరఖాస్తు ఫారాలను స్కూలునకు త్రిప్పిపంపవలెను.

నిర్దేశించిన దరఖాస్తు ఫారాలు, సిలబస్, మోడలు ప్రశ్నపత్రాలు న్యూఢిల్లీలో ఈ క్రింది తెలిపిన రెండు చోట్ల మరియు 19 విద్యా కేంద్రాల్లో రూ.10/–లు డైరెక్టర్, స్కూల్ ఆఫ్ కరెస్పాండెన్స్ కోర్సెస్, ఆంధ్ర విశ్వకళాపరిషత్, వాల్తేరు–530 003 వారి పేరున చెల్లునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్టును దాఖలు పరచి పొందవచ్చును.

(ఎ) న్యూఢిల్లీలో:– 1. సేల్స్ కౌంటర్, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్, ఎ.ఐ.యు. హౌస్, 16, కోట్లమర్గ్.
2. సేల్స్ కౌంటర్, ఆంధ్రప్రదేశ్ భవన్, 1 అశోక్ రోడ్.


(బి) స్టడీ సెంటర్స్:– 1. గవర్నమెంట్ కాలేజి, శ్రీకాకుళం; 2. ఎమ్.ఆర్.కాలేజి, విజయనగరం; 3. మిసెస్ ఎ.వి.ఎన్. కాలేజి, విశాఖపట్నం; 4. గవర్నమెంట్ కాలేజి, రాజమండ్రి; 5. పి.ఆర్.గవర్నమెంట్ కాలేజి, కాకినాడ; 6. సర్ సి.ఆర్.రెడ్డి కాలేజి, ఏలూరు; 7. ఎస్.ఆర్.ఆర్ అండ్ సి.వి.ఆర్. కాలేజి, విజయవాడ; 8. ఎ.సి.కాలేజి, గుంటూరు; 9. డి.ఎన్.ఆర్.కాలేజి, భీమవరం; 10. ఎ.బి.ఎమ్.కాలేజి, ఒంగోలు; 11. సిల్వర్ జూబ్లీ కాలేజి, కర్నూలు; 12. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంట్ అండ్ కామర్స్, హైదరాబాద్; 13. ఎ.ఎమ్.ఎ.ఎల్.కాలేజి, అనకాపల్లి; 14. ఆర్.ఎస్.ఆర్.కె.ఆర్.ఆర్. కాలేజి, బొబ్బిలి; 15. నోబుల్ కాలేజి, మచిలీపట్నం; 16. వి.ఎస్.ఆర్. అండ్ ఎన్.వి.ఆర్. కాలేజి, తెనాలి; 17. గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, నరసన్నపేట; 18. ఎస్.జి.ఎస్.కాలేజి, జగ్గయ్యపేట, 19. ఎస్.ఎస్. అండ్ ఎన్.కాలేజి, నరసరావుపేట.

కరస్పాండెన్స్ కోర్సెస్ స్కూలునకు ఏజెంట్లు ఎవ్వరూ లేరు. కనుక ఏ సంస్థయైననూ జారీ చేయు వివరముల పత్రాలకు **(Prospectus)** లేక వారు చేయు ఇతర వాగ్దానాలకు కరెస్పాండెన్స్ స్కూలు ఏ విధమైన బాధ్యత వహించదు.

వాల్తేరు
తేదీ: 5–4–90

ప్రొఫెసర్ వి.అబ్రహామ్
డైరెక్టర్

సూచన:– 1. జూలై, 1990న జరుగు ప్రవేశపరీక్ష నుండి వయోపరిమితి 21 సంవత్సరముల నుంచి 20 సంవత్సరములకు తగ్గించబడింది. 2. అభ్యర్థులు వారికి కావలసిన దరఖాస్తు ఫారము బి.ఎ. కోసమా లేక బి.కాం కోసమా అన్న విషయాన్ని వివరంగా తెలుపవలెను. 3. ప్రవేశ పరీక్ష రుసుం రూ. 75లు.



లవ్ గేమ్



చల్లా సుబ్రహ్మణ్యం

(గత సంచిక తరువాయి)

తన భుజం మీద బిగుసు కుంటున్న అతని చేతులు విడి పించుకునే ప్రయత్నం కూడా చేయలేదు నవ్య.

మనస్సు మొద్దుబారి ఆలోచించే శక్తి కూడా కోల్పోయి అలాగే చూస్తోందతన్ని. అతనితో కలిసి ఒకే ఇంట్లో ఉండబట్టి అతని దుర్మార్గాన్ని-కుటిలత్వాన్నీ తాత్కాలి కంగా మర్చిపోయి ఇంత ప్రమాదాన్ని తాను ఊహించలేదు.

ఇంట్లో అలవాటైన పులిపిల్ల ఒక్కసారి రక్తం రుచిమరిగి ఎటాక్‌కు సిద్ధపడినట్టు-

తాను ఇతనో మృగమనే విషయం మర్చి పోయి-చాలా ఈజీగా తీసుకుని -ఇంతటి దారు ణమైన స్థితిని కల్పించుకుంది.

శ్రీమతి హెచ్చరికను కూడా తాను సీరియస్‌గా తీసుకోలేదు. తనలోని ఉదాసీన తను గ్రహించి-అవకాశం కోసం ఎదురుచూసి- సరిగ్గా సమయానికి తన పంతం -నెరవేర్చు కోబోతున్నాడు.

ఆమెలో రెసిస్టెన్స్ లేకపోవడం గమనిం చాడు స్వాగత్-అంటే తానీ విధంగా ప్రవ ర్తిస్తాడని ఆమె ఊహించలేదన్నమాట. ఎప్ప టిలా ఏవో డైలాగులు చెప్పి ముసుగుతన్ని పడుకుంటాడనుకుంది. అందుకే ఏ మాత్రం జాగ్రత్త పడకుండా గదిలోకి అడుగుపెట్టింది. ఉత్సాహంగా ఆమె ముందుకు వంగాడు.

అతని ఊపిరి ఆమెకు వెచ్చగా తగులు తోంది.

శరీరంలోని శక్తినంతా కోల్పోయినదా నిలా భయంగా కళ్లుమూసుకుంది. క్షణాలు లెక్కవేస్తోంది.

అయిపోయింది. తనపందెం-తన జీవితం- తన వ్యక్తిత్వం- ఈ రాత్రితో ఈ రాక్షసుడి చేతిలో శాశ్వతంగా సమాధి కాబో తున్నాయి. తన నిర్లక్ష్యం తననీ స్థితికి తీసుకొచ్చింది.

అతని చేతులు ఆమె భుజాలు వదిలి- ఆమె రెండు చెంపల్నీ పట్టుకుని ఆమె తలను కొంచెం వెనక్కి వాల్చి-

ఆమెను ముద్దాడబోయే సమయంలో-

సరిగ్గా అప్పుడు మోగింది ఫోన్.

ఆమె కళ్లు తెరిచింది.

అతనోక్షణం ఆగాడు. ఆలోచించాడు.

ఫోన్ రింగవుతూనే ఉంది. ఆమె గుండె వేగంగా కొట్టుకుంటోంది. ఆ సమయంలో ఆ ఫోన్ తన పాలిటి మంగళవాయిద్యంలా వినిపిస్తోంది.

చప్పున ఆమెను వదిలి- విసురుగా వెళ్లి ఫోనందుకున్నాడు స్వాగత్.

"యస్-నేనే శైలజా-వాట్సద మేటర్- అలాగా ఎక్కడ-హోటల్ బంజారా- రూంనెం బర్ 216 ఓకే....అలాగే... ఐసీ-ఇప్పుడే వస్తున్నాను. అలాగే- తప్పకుండా- ఎలా మర్చిపోతాను- ఇదిగో ఇప్పుడే బయల్దేరుతు న్నాను-"

ఫోన్ పెట్టి-

ఆమెనో క్షణం చూసి- విసురుగా వెళ్ళి పోయాడు స్వాగత్.

హాయిగా ఊపిరి పీల్చుకుంది నవ్య.

ఆనందంగా నిట్టూర్చింది.

ఆ భగవంతుడే శైలజ రూపంలో ఫోన్ చేసి తననీ రాక్షసుడి బారినుంచి కాపాడాడు. ఎంత గండం గడిచింది. ఎంతటి ప్రమాదం తృటిలో తప్పిపోయింది. జీవితాంతం తనను వెంటాడే కళంకం వెంట్రుకవాసిలో ఎలా తప్పిపోయింది.

సంతోషంతో నవ్వుకోబోతున్న ఆమె-

ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

అవును-అంటే ఇప్పుడతను శైలజను కలు సుకోవడానికి వెళ్లాడు. అదీ బంజారాహోటల్ రూం నెంబర్ 216.

ఆమె అణువణువు ఆవేశంతో నిండిపో యింది.

అతనెప్పట్నుంచో ఎదురుచూస్తున్న అవ కాశం ఈ రాత్రి ఎదురైనప్పుడు- తనకేం జరుగుతుందో కూడా తెలీని అయోమయంలో ఉన్నప్పుడు- ఆ అవకాశాన్ని కూడా ఉపయో గించుకోకుండా అంత హడావుడిగా ఆదుర్దాగా శైలజ దగ్గరకు వెళ్లాడంటే- ఆమె ఆలోచి స్తోంది.

నిజంగా తన మీద ప్రేమ-ఆకర్షణ ఉన్న వాడైతే-ఒక్కరాత్రి- కనీసం ఈ ఒక్క రాత్రి ఆ శైలజను విడిచి ఉండలేడా? అది మాత్రం ఆడది కాదూ?

ఎంత ధైర్యం ఈ సమయంలో ఫోన్ చేసి హోటల్ గదికి రప్పించింది? ఆమె తీవ్రంగా ఆలోచిస్తోంది.

అంటే ఇప్పుడు వాళ్లిద్దరూ ఆ హోటల్ గదిలో ఒకరి కౌగిట్లో ఒకరు సోలిపోతూ- ఆనందపు అంచులు చూసే ప్రయత్నంలో ఉంటారన్న మాట. అవును ఆ సమ యంలో తానెళ్లి వాళ్లిద్దర్నీ రెడ్‌హేండెడ్‌గా చూసి పట్టుకుంటే అప్పుడు ఏ డిటెక్టివ్‌తో పనిలేకుండా- తానే స్వయంగా అతని నిజస్వ రూపాన్ని కళ్లారా చూసి ప్రపంచానికి చాటి చెప్పి విడాకులు తీసుకోవచ్చు.

ఆ తర్వాత-

క్షణం కూడా ఆలోచించలేదామె.

హాల్లోంచి మెయిన్‌డోర్ ద్వారా వెళ్తే

<u>ఇంతవరకూ సాగినకథ - **12:**</u> క్రొత్తగా పెళ్లయిన స్వాగత్‌కు భార్య నవ్య నుంచి ఊహించని వ్యతిరేకత ఎదురౌతుంది. తన స్నేహితురాలు శ్రీమతి సహాయంతో స్వాగత్‌ను ఏడిపించాలనుకుంటుంది నవ్య. శైలజతో స్వాగత్‌కు సంబంధం లేదని నవ్య తెలుసుకుంటుంది. ఇంటికి పార్టీకి వచ్చిన ఆఫీస్ స్టాఫ్ ముందు భర్తను అవమానించేందుకు నవ్య విఫలయత్నం చేస్తుంది. నవ్యను తన దారికి తెచ్చుకునే విషయంలో మేనమామ భాగ్యరాజ్ స్వాగత్‌కు సహకరిస్తాడు.

ఆ పెద్ద వాళ్లకి కనిపించే ప్రమాదముంది. ఆమె మెల్లగా తలుపు తీసింది. హాల్లో ఎవరూ లేరు. ప్రతి అడుగూ పట్టి పట్టి వేస్తూ పిల్లిలా నెమ్మదిగా ఊపిరి బిగబట్టి ఇంటి వెనకకి నడ వసాగింది.

డ్రాయింగ్ రూంలో లైట్ వెలుగుతోంది.

అంటే భాగ్యరాజ్ దంపతులు ఇంకా మేలుకునే ఉన్నారన్నమాట. తనిలా వెళ్తే-కిటికీ అద్దాల్లోంచి తాను కనిపించే ప్రమాదముంది. కిటికీ దాకా వచ్చి తటాలున నేల మీద పాకుతూ-కిటికీ దాటింది. ఆ గదిలోంచి భాగ్యరాజ్ గొంతు పెద్దగా వినిపిస్తోంది.

లేచి నిల్చుని-చీకట్లో ఇంటి వెనకున్న గుమ్మం ద్వారా బయటకు వెళ్లాలనుకుంది. అటువేపుగా వెళ్లబోతుండగా-

సరిగ్గా అప్పుడే - ఓ ఆకారం చీకట్లో ఇంటివేపుగా రావడం చూసి చటుక్కున స్తంభం చాటుకెళ్లి ఊపిరి బిగబట్టి చూడసాగింది. ఆ ఆకారం నెమ్మదిగా తనవేపే రావడం చూసి, ఆమె భయంతో వణికిపోసాగింది. గొంతు తడారి పోతుండగా- అలాగే చూస్తోంది.

ఆ ఆకారం హఠాత్తుగా పక్కకి తిరిగి-డ్రాయింగ్ రూం మీదుగా హాల్లోకి వెళ్తోంది.

అప్పుడు చూసింది నవ్య-

ఆమె దుర్గ!!

హాయిగా నిట్టూర్చి- వేగంగా ఒక్క పరుగులో బయటరోడ్ మీదకొచ్చి వేగంగా నడవసాగింది.

అప్పుడప్పుడొస్తున్న కార్లు-బస్‌లు- స్కూటర్లు తప్ప రోడ్డంతా నిర్మానుష్యంగా ఉంది. ఆమె అలాగే వేగంగా నడుస్తోంది. రోడ్డు మీద వీధి దీపాలు లేవు. అంతా చీకటి -చలి-

ఎక్కడో దూరంగా కుక్కల అరుపులు వినిపిస్తున్నాయి.

ఆమె ఇవన్నీ పట్టించుకోవడంలేదు. ఆమె మనస్సులో శైలజ- స్వాగత్‌ల ప్రేమ ఘట్టాలు-రసవత్తర సన్నివేశాలు మెరుస్తున్నాయి. తాను తొందరగా వెళ్లి- వాళ్లను రెడ్ హేండెడ్‌గా పట్టుకోవాలన్న తపనతో నడుస్తోంది.

పక్కగా వచ్చి సడన్‌బ్రేక్ వేసి అడిగాడు ఆటోవాలా.

"ఎక్కడికెళ్లాలి మేడమ్"

ఆమె ఆటోలో కూర్చుని చెప్పింది- శరవేగంతో ఆటో బయల్దేరింది. పది నిముషాల్లో ఆటో హోటల్ ముందాగింది. వేగంగా దిగిన నవ్యకు అప్పుడు గుర్తొచ్చింది.

తాను పర్స్ తీసుకురాలేదనీ-ప్రస్తుతం తన దగ్గర పైసా కూడా లేదనీ. ఓ క్షణం ఆలోచించి అంది ఆటో డ్రైవర్‌తో.


"ఇక్కడే వుండు ఐదు నిముషాల్లో వచ్చేస్తాను-"

ఆటో డ్రైవర్స్‌లో కూడా అక్కడక్కడా మంచివాళ్లుంటారు- అన్నదానికి నిదర్శనంగా అతను మౌనంగా తలూపాడు.

దాదాపు పరుగెత్తుతున్నట్టు నడుస్తూ-రిసెప్షన్ దగ్గరకొచ్చి- ఆయాసపడుతూ అడిగింది.

"రూం నెంబర్ 216 ఎక్కడ?"

ఆ రాత్రి సమయంలో-





శోభనపు పెళ్లికూతుర్లా అలంకరించుకుని- అలా రూంనెంబర్లు అడిగేవాళ్లు ఎలాంటివారో ఆ రిసెప్షనిస్ట్‌కి తెలుసు. అందుకే ఆమెను చూపుల్తో కాల్చేస్తూ నిర్లక్ష్యంగా చెప్పిందా యువతి.

ఆమె చూపుల్లోని నిర్లక్ష్యాన్ని పట్టించుకోకుండా ఆమె చూపించిన వేపుగా వేగంగా వెళ్లి లిఫ్ట్ కూడా ఎక్కకుండా మెట్లెక్కి సెకెండ్ ఫ్లోర్ చేరుకుంది.

216కోసం ఆమె కళ్లు ఆత్రుతగా వెదుకుతున్నాయి.

భరించలేని ఉద్విగ్నత ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. తన నంతగా హ్యూమిలేషన్‌కి గురిచేసిన ఆ వంచకుడి నిజస్వరూపాన్ని ఈ రోజు తను ప్రపంచానికి చెప్పే అవకాశం వచ్చింది.

కంగారుగా వెదుకుతున్న ఆమె-

కారిడార్ చివరి నుంచి వస్తున్న ఆ ఇద్దర్నీ చూసి అలాగే నిలబడింది.

స్వాగత్-వెంట మరో అందమైన అమ్మాయి -అతని భుజంమీద చెయ్యేసి- ప్రేమగా- ఆత్మీయంగా ఎంతో చనువుగా మాట్లాడుతూ వస్తోంది.

నవ్య దిగ్భ్రాంతితో చూస్తోంది.

మనిషి ఊహించుకునే సన్నివేశం ఊహల్లో పాతబడి-చాలా సహజంగా సాధారణంగా అనిపిస్తుంది. కానీ అదే సన్నివేశం వాస్తవంలో ఎదురైనప్పుడు దాన్ని మనస్సు అంత తొందరగా అంగీకరించదు.

వాళ్లిద్దరూ ఆమె వేపే నడుచుకుంటూ వస్తున్నారు.

నవ్య అలాగే నిలబడి చూస్తోంది.

దగ్గరగా వచ్చిన తర్వాత-అతనోక్షణం నవ్యను చూసి-చాలా కాజువల్‌గా తలతిప్పి- పక్కనున్న ఆ యువతితో అంటున్నాడు.

"యూనాటీ-ఇంత చిన్న విషయానికి నన్నెంత కంగారు పెట్టావ్?"

ఆమె కిలకిలా నవ్వుతూ అతని భుజం మీద తలవాల్చింది.

తన ఉనికిని పట్టించుకోకుండా తనను దాటి లిఫ్ట్ వేపు వెళ్తున్న వారిని ఆమె అలాగే చూస్తుండిపోయింది.

ఆమె కళ్లముందే వాళ్లిద్దరూ లిఫ్ట్‌లో కిందకి దిగిపోయారు.

కొన్ని క్షణాలు షాక్‌తో అలాగే నిలబడి-ఆ తర్వాత కిందికొచ్చి చూసింది నవ్య.

అక్కడ వాళ్లు కనిపించలేదు.

విసురుగా ఆటో ఎక్కి అడ్రెస్ చెప్పింది.

ఏదైతే తాను కావాలని కోరుకుందో-ఏ సన్నివేశాన్ని చూసి తాను అతన్నుంచి విడాకులు తీసుకోవాలనుకుందో-అదే సన్నివేశం ఎదురైనప్పుడు తను ఏమీ చెయ్యలేకపో



విభిన్న పాత్రల్లో అనుపమ్‌ఖేర్

విలన్ నుంచి కామెడీ వరకు అన్ని రకాల పాత్రలను పోషించిన అనుపమ్‌ఖేర్‌ను పైకి రాకుండా చేయాలనుకున్న నిర్మాతల ప్రయత్నాలు విఫలమయ్యాయి. 'సారాంశ్'లోను 'రామ్ లఖన్'లోను విభిన్న పాత్రలను అద్భుతంగా నటించిన అనుపమ్ యిప్పుడు 'దిల్' అనే చిత్రంలో ఛార్లీ ఛాప్లిన్‌వంటి పాత్రను పోషిస్తున్నాడట.

'డాడీ' చిత్రంలో కూడా మరో విభిన్నమైన పాత్ర పోషిస్తున్నాడు. తన హాస్యరస ధోరణితో సంతృప్తి చెందాలని ఆకాంక్షిస్తున్నాడు. అందుకు ప్రయత్నిస్తాడు కూడా. మరి విలన్‌లు శక్తికపూర్, గుల్షన్‌గ్రోవర్‌లు అనుపమ్ విజయాల్ని చూసి పెదవి విరుచుకోరంటారా? విరుచుకుంటే మాత్రం అనుపమ్‌కి నష్టమేం లేదుగా!

యింది! ఏదో తెలియని బాధ ఆమెను నిలువునా దహించివేస్తోంది. తనకేదో జరగరాని అన్యాయం జరిగినట్టు వణికిపోతోంది.

నిజానికి-

ఆ సన్నివేశంలో ఆమె విపరీతంగా ఆనందించాలి.

అతన్నుంచి విడిపోవడానికి ఆమెకు పకడ్బందీ అయిన సాక్ష్యం దొరికింది. కానీ-ఆమె సంతోషించలేదు.

బాధపడుతోంది.

అది ఏడడుగుల సాంప్రదాయం గొప్పతనమో-

స్త్రీగా ఆమెకున్న సహజ బలహీనతో ఆమెకే తెలీదు.

ఆటో ఇంటిముందు ఆగింది. ఆమె లోపలికి నడిచింది. ఇల్లంతా లైట్లు వెలుగుతున్నాయి. భాగ్యరాజ్ భార్గవిలు హడావిడి పడుతున్నారు.

అదికాదు ఆమెని షాక్ చేసింది.

హాల్లో ఫోన్లో- తన గురించి కంగారుగా అడుగుతున్నాడు స్వాగత్. భార్గవి నవ్యని చూసి-

"అదుగో వచ్చేసింది"- అంటూ అరిచింది.

అంతా గుమ్మం వేపు చూశారు.

అలసిపోయినట్టు చెమటతో తడిసి నిలబడ్డ ఆమెను చూసి- ఫోన్ పెట్టి- కంగారుగా ఆమె దగ్గరకొచ్చి- ఆమె రెండు చేతులూ పట్టుకుని ఆత్రుతగా అడిగాడు స్వాగత్.

"మైగాడ్ ఎక్కడికి-ఇంత రాత్రివేళ ఎక్కడికెళ్లావ్ నవ్యా"

ఆమె అతని కళ్లలోకి చూసింది.

భయం-టెన్షన్-కంగారు తప్ప ఏమీ కనిపించలేదామెకు. విపరీతమైన ఉత్కంఠతకు గురైన వాడిలా అతని ముఖం చిరుచెమటలతో ఎర్రగా కందిపోయి ఉంది.

ఎంత అద్భుతమైన నటన!

ఆమె అసహ్యంతో చేతుల్ని విసురుగా విదిలించి- తనగదిలోకి వెళ్లి డబ్బు తీసుకొని ఆటోని పంపించి లోపలి కొస్తుంటే ఆమెకు భార్గవి ఎదురువెళ్లి- భుజం మీద చేయి వేసి నడిపించుకుంటూ తీసుకొచ్చి సోఫాలో కూర్చోబెట్టింది.

ఆమె ముఖాన్ని తన పైట కొంగుతో తుడుస్తూ అంది భార్గవి.

"ఎంత గండం తప్పింది? నిజంగా నువ్వు అదృష్టవంతురాలివి నవ్యా!" స్వాగత్ ఆమెనే చూస్తున్నాడు.

"చెప్పమ్మా-ఎక్కడికెళ్ళావ్?" భార్గవి అడిగింది.

"నేనెక్కడికి వెళ్లిందీ అతనికి తెలుసు-"

సూటిగా స్వాగత్‌ని చూస్తూ అంది నవ్య.

స్వాగత్ ఉలిక్కిపడ్డాడు.

"నాకా-నాకేం తెలుసు?" ఆశ్చర్యంగా అన్నాడు.

నవ్వింది నవ్య. ఆ నవ్వులోని అవహేళనను-అసహ్యాన్నీ చూసి క్షణం భయపడ్డాడు స్వాగత్. నవ్య మనసు గెలుచుకోవడం ఈ జన్మకి సాధ్యం కాదేమోనని పించిందతనికి.

"ఎందుకు తెలీదు? హోటల్ బంజారాలో నన్ను చూడలేదూ నువ్వు" ఆమె కంఠంలోని తీవ్రతతో పాటు రవ్వంత బాధ కూడా అతను గమనించాడు.

"హోటల్ బంజారా-అసలా హోటల్‌కు నేను వెళ్లనే లేదు?"

అమితాశ్చర్యంతో అన్నాడతను.

"ఛీ! ఇంత పచ్చిగా-అన్యాయంగా అబద్ధాలాడగలవని ఇప్పుడు తెలుసుకున్నాను. నువ్వు నన్ను చూశావ్. చూసి కూడా ఓ అపరిచితురాల్ని చూసినట్టుగా వెళ్లిపోయావ్-ఇది జరిగి పది నిమిషాలు కూడా కాలేదు-" ఆవేశంతో అంది నవ్య.

భాగ్యరాజ్ ఆశ్చర్యంతో చూస్తున్నాడు వాళ్లిద్దర్నీ.

"అదేమిటమ్మా-వాడింటికొచ్చి అరగంట

యింది. నువ్వు పది నిముషాల క్రితం ఎలా చూశావ్?" ఆశ్చర్యంగా అన్నాడు భాగ్యరాజ్.

షాక్ తిన్నట్టు చూసింది నవ్య.

"అరగంటా...." ఆశ్చర్యంగా అంది.

అవునమ్మా సరిగ్గా ముప్పై నిముషాల క్రితం ఇంటి కొచ్చాడు వాడెళ్లిన సంగతి కూడా మాకు తెలీదు. గదిలోంచి బయటికొచ్చి కంగారుగా నీ విషయం అడిగాడు. మాకు మతిపోయింది అంది భార్గవి. నవ్య ఆలోచిస్తోంది. తాను తనకళ్లతో ప్రత్యక్షంగా చూసిందతన్ని. ఇవే బట్టలు - ఇదే మనిషి- అలాంటప్పుడు అరగంట క్రితం ఇంటికెలా వస్తాడు- తాను అతన్ని చూసిన వెంటనే ఆటోలో ఇంటికొచ్చింది. కేవలం పది నిముషాల్లో-తాను హోటల్ నుంచి ఇంటికి చేరుకుంది.

"అసలేం జరిగిందమ్మా!" భార్గవి అడిగింది.

నవ్య-శైలజ ఫోన్ చేసిన దగ్గర్నుంచి-జరిగిందంతా చెప్పింది.

పకాలున నవ్వాడు స్వాగత్.

"అదా విషయం-శైలజ ఫోన్ చేసిన మాట వాస్తవమే. అయితే ఢిల్లీ నుంచి మన ఇండస్ట్రీని విజిట్ చేయడానికి డెలిగేట్స్ వచ్చి బంజారాలో దిగారు. రేపు వెళ్లి వాళ్లను కలుసుకోమని చెప్పింది శైలజ. అయితే ఇంటీరియర్ డెకరేటర్స్ పర్సనల్ మేనేజర్ ఏదో ప్రాబ్లం వచ్చింది అని శైలజతో చెబితే-ఆమె నాకు ఫోన్ చేసింది- అదేదో చూద్దామని గ్రీన్‌లాండ్స్ కెళ్ళొచ్చాను-" అన్నాడు స్వాగత్.

నవ్యకు మతిపోయింది-

తన కళ్లు తనను మోసం చేయలేదు.

అయితే-స్వాగత్- భార్గవి- భాగ్యరాజ్- వీళ్లలో ఎవరో తనకు అబద్ధం చెప్తుండాలి. లేదా ముగ్గురూ కలిసి తనకు కథ వినిపించి వుండాలి. ఆమె మనస్సు అందుకు అంగీకరించలేదు.

భాగ్యరాజ్-భార్గవిలను అనుమానించడం

లవ్ గేమ్

దారుణమైన విషయంగా అనిపించిందామెకు. తమ ఇద్దర్నీ కలపాలని ఎంతో ఆప్యాయంగా ప్రయత్నిస్తున్న ఆ దంపతుల్ని గూర్చి ఆ విధంగా ఆలోచించినందుకు సిగ్గుపడిందామె.

"సరే-జరిగిందేదో జరిగిపోయింది వెళ్లండి అన్నాడు భాగ్యరాజ్ సోఫాలోంచి లేస్తూ -అతన్ననుసరిస్తూ భార్గవి వెళ్లిపోయింది.

ఆ హాల్లో నవ్య-స్వాగత్ మాత్రమే మిగిలారు.

అతనామె దగ్గరకొచ్చి అన్నాడు.

"ఇంకెప్పుడూ ఇలాంటి అడ్వెంచర్స్ చేయకు నవ్యా. అదృష్టవంతురాలివి గనుక క్షేమంగా తిరిగి రాగలిగావ్"

"ఎందుకంత దారుణమైన అబద్ధం చెప్పావ్?" కోపంగా అడిగింది. అతను బాధగా నుదుటి మీద కొట్టుకుని-

"నీకెలా చెబితే నమ్ముతావో నాకర్థం కావడం లేదు. పోనీ శైలజకు ఫోన్ చేసి కనుక్కుంటావా?" అన్నాడు.

"అక్కర్లేదు. నువ్వు చూపించే ఏ సాక్ష్యాల్నీ నమ్మను నేను. నా కళ్లు నన్ను మోసపుచ్చలేవు మిస్టర్ స్వాగత్. ఈరోజు నీ నిజ స్వరూపాన్ని కళ్లారా చూశాను. నేను చూశానని తెలిసి అందమైన నాటకమాడావ్. నన్ను నమ్మించాలని వ్యర్థప్రయత్నం చేస్తున్నావ్. ఛీ! ఇన్ని మోసాలతో అబద్ధాలతో బ్రతికే బ్రతుకు కన్నా చావు నయం కదూ-"

ఆవేశంతో నిలువునా వణికి పోతూ అంది.

స్వాగత్ మాట్లాడలేదు.

నిర్భ్రాంతితో చూస్తున్నాడామెను.

ఇప్పుడు తనేం చెప్పినా వినేస్థితిలో ఆమె లేదు. మౌనంగా తన గదిలోకి వెళ్లిపోయాడు తలదించుకుని.

నవ్య తన గదిలోకి వెళ్లి తలుపు మూసి బెడ్ మీద వాలిపోయింది. విపరీతంగా అలసిపోయిందామె.

శరీరంకన్నా-ఆమె మనసు ఎక్కువగా అలసిపోయింది. ఒకదాని వెంట మరొకటి వేగంగా జరిగిన సన్నివేశాలు ఆమెను మానసికంగా విపరీతమైన వత్తిడికి గురి చేశాయి. తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్‌ను చూస్తూ ఆలోచిస్తోందామె. తాను పది నిముషాల క్రితం హోటల్లో చూసిన మనిషి -అరగంట క్రితం ఇంట్లో ఎలా కనిపిస్తాడు?

తాను బయల్దేరే సరికి పదకొండు గంటలయింది. పదకొండు-పదిహేనుకి హోటల్‌కెళ్లి పదకొండూ ఇరవైకి అతన్ని చూసింది. తిరిగి పదకొండున్నరకి ఆటో ఎక్కి -పది నిముషాల్లో- అంటే పదకొండు నలభైకి ఇంటికొచ్చింది.

అప్పటికి అరగంట క్రితమే అతనొచ్చాడంటున్నారు ఇంట్లో- తాను హోటల్‌కి వెళ్లి రావడానికి నలభై నిముషాలు పడితే అతను అరగంట క్రితమే అంటే పదకొండూ పదికే ఇంట్లో ఉంటే-మరి హోటల్లో అతన్ని తాను పదకొండూ ఇరవైకి ఎలా చూడగలిగింది? ఎలా సాధ్యం?

ఆలోచనలతో ఆమె తలపగిలిపోతోంది.

ఇదంతా ఏదో అంతుపట్టని మిస్టరీలా అనిపించిందామెకు.

హఠాత్తుగా-ఆ గది-ఆ ఇల్లు అంతా ఎంతో అపరిచితంగా ఏదో రహస్యాన్ని తనలో ఇముడ్చుకుని తనను తదేకంగా చూస్తున్నట్టనిపించింది. చిరాగ్గా లేచి గదంతా పచార్లు చేయసాగింది.

అప్పుడు గుర్తొచ్చింది ఆమెకు శ్రీమతి!

అవును... శ్రీమతికి విషయం చెబితే -ఏమంటుందో... అయినా, ఈ పజిల్‌ను సాల్వ్ చేస్తుందేమో చూడాలి.

ఫోన్ దగ్గరకెళ్లి నెంబర్ డయల్ చేసింది.

"హలో...." మధురంగా వినిపించింది శ్రీమతి కంఠం.

"హలో... శ్రీమతీ..."

"యస్...మీరెవరు?" చిరాగ్గా అడిగింది.

"నేనే నవ్యని! శ్రీమతీ నేను గొప్ప ప్రమాదంలో చిక్కుకున్నాను-"

"ఏవిటది. శోభనం సీనేనా?" నిద్ర మత్తు వదిలి ఆదుర్దాగా అడిగింది.

"కాదు-"

"మరేవిటి?"

నవ్య జరిగిందంతా వివరంగా చెప్పింది.

కొన్ని క్షణాలు నిశబ్దం తర్వాత అంది శ్రీమతి.

"చాలా గొప్ప ప్లాన్ చేశాడే అతను-"

"ఏవిటది? ప్లీజ్ త్వరగా చెప్పు-"

"ఆ శైలజతో కులకడానికి వెళ్లిన మాట వాస్తవం-"

"కానీ అక్కడ శైలజ లేదు- ఇంకెవరో-"

"జలజో-బాలమ్మో-ఎవతో ఉంది. అంతేనా..."

"అవునవును...."

"దాందేముంది. శైలజే ఆ జలజని ఆరేంజ్ చేసుండొచ్చు. ఆమె అతని సెక్రటరీ గనుక బాస్‌కు ఒక్కో హోటల్లో ఒక్కో రోజు -ఒక్కో అమ్మాయిని అరేంజ్ చేయడం కూడా ఆమె డ్యూటీనేమో"-

"నిజమే సుమా- దాని వాలకం చూస్తే అలాగే వుంది." ఆశ్చర్యంగా అంది నవ్య.

"సో-నువ్వక్కడకొస్తావని ఊహించని నీ మొగుడు..."

లవ్ గేమ్

"ప్లీజ్ అలా అనకు"-

"సారీ-ఏవిటో అలా అలవాటైపోయిందే."

"ఊ-సర్లెర్లే చెప్పు..."

"ఊహించని అతను నిన్ను చూసి షాక్ తిని-ఆ షాక్ తెలియకుండా ఉండటానికి నిన్ను ఓ అపరిచితురాల్ని చూసినట్టు చూసి వెళ్లిపోయాడు."

"అద్సరే-అరగంట క్రితమే ఇంట్లో ఉండడం ఎలా సంభవం?" నవ్వింది శ్రీమతి.

"మగాడే బాబు-మగాడు! వాడు తలుచుకుంటే ఇలాంటివెన్నైనా సృష్టించగలడు. హోటల్ ముందు నువ్వు ఆటోదిగడం చూసి 'ఎలిబీ' కోసం వెంటనే కార్లో శరవేగంతో ఇంటికెళ్లి-ఆ పెద్దవాళ్లకి కనిపించి-తిరిగి వెంటనే వాళ్లకి తెలీకుండా అక్కడికొచ్చి ఉండొచ్చుగదా-"

నవ్య ఆలోచిస్తోంది. అదే నిజమైతే-తాను ఆటోదిగటం చూసిన వెంటనే తాను రిసెప్షన్‌లో అడిగి మెట్లెక్కి సెకండ్ ఫ్లోర్ కొచ్చి -అక్కడ రూమ్స్ వెదికేలోపు అతను లిఫ్ట్‌లో కిందికిదిగి- కార్లో ఐదు నిముషాల్లో ఇంటికెళ్లి 'ఎలిబీ' సృష్టించుకుని తిరిగి ఐదు నిముషాల్లో హోటల్ కొచ్చి ఉండాలి.

"అయితే-హోటల్లో నాకు కనిపించేలా ఎందుకొస్తాడు?"

అడిగింది నవ్య.

"నిన్ను ఏడిపించడానికేమో-"

"షిట్-వాడెలా తిరిగితే నాకెందుకు?" రోషంగా అంది నవ్య.

"మరెందుకంత బాధపడటావ్? చూడు నవ్యా-అతన్నుంచి విడాకులు తీసుకుని శాశ్వతంగా దూరమవాలనుకుంటున్న నువ్వు అతను దేనితో తిరిగినా బాధపడకూడదు. అలా బాధపడుతున్నా వంటే నీకతని మీద..."

"నాన్సెన్స్....ఇంకోసారిలా మాట్లాడితే చంపేస్తాను-" కోపంగా అంది నవ్య.

"ఆల్‌రైట్ ! ఇంకేమిటి విశేషాలు?"

"రేపు వెళ్లి డిటెక్టివ్‌ని చూద్దాం..."

"ఓకే..."

"మరి ఉంటాను? గుడ్‌నైట్!"

ఫోన్ పెట్టి బెడ్‌మీద వాలింది నవ్య.

'ఠంగ్'మని వాల్‌క్లాక్ మోగింది.

పన్నెండున్నర!

అలసటగా కళ్లు మూసుకుంది.

రెండు క్షణాల్లో గాఢ సుషుప్తిలోకి జారిపోయింది నవ్య.

(ఇంకా వుంది)

న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు



అడ్వొకేట్: **బి.భాస్కరరావు** ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

జి. మహిపాల్, రామంతపూర్, హైదరాబాద్-13

ప్రశ్న: నేను పదవ తరగతి ప్యాసయి ఒక సంవత్సరం అవుతుంది. పాలిటెక్నిక్ చదువుతున్నాను. సర్టిఫికెట్‌పై నా పుట్టిన తేదీ రెండు సంవత్సరములు ఎక్కువగా ఉన్నది. నా పుట్టిన తేది 8-12-1974 అని వున్నది. మా అన్నయ్య పుట్టిన తేదీ కూడా 1972 అని వున్నది. మా ఇద్దరికి రెండు సంవత్సరములు తేడా వున్నది. గ్రామ పంచాయితీ రికార్డులో 1974 అని కరక్టుగా వున్నది. పుట్టిన తేదీ మార్చుకొనుటకు మీ సలహా కోరుచున్నాను.

జవాబు: మీ యొక్క పుట్టిన తేదీ కాకుండా. మీ అన్నయ్య పుట్టిన తేదీ కూడా గ్రామ పంచాయితీ రికార్డులో వ్రాసి వున్నట్లయితే పుట్టిన తేదీ మార్చమని కోర్టులో దావా వేయండి. పుట్టిన తేదీ గురించి ఉమేశ్‌చంద్ర కేసులో 1982 సంవత్సరంలో ముగ్గురు జడ్జిలు గల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు చెప్పారు. ఆ తీర్పు వివరాలు యివి:

రాజస్థాన్‌లోని టోంక్ సెషన్స్ జడ్జి కోర్టులో ఉమేశ్‌చంద్ర మీద భారతీయ శిక్షాస్మృతిలో 302, 304 సెక్షన్ల క్రింద కేసు పెట్టారు. రాజస్థాన్ చిల్డ్రన్ చట్టం (1970) క్రింద సెషన్స్ జడ్జి కోర్టులో విచారించడానికి వీలులేదని ఉమేశ్‌చంద్ర తరపున లాయరు వాదించారు. సెషన్స్ జడ్జి ఈ వాదనను ఓవర్ రూల్డు చేశారు. ఉమేశ్‌చంద్ర రాజస్థాన్ హైకోర్టులో రివిజన్ పిటిషన్ పెట్టుకున్నాడు. రాజస్థాన్ హైకోర్టు కూడా ఈ రివిజన్ పిటిషన్‌ను కొట్టివేశారు. రాజస్థాన్ చిల్డ్రన్ చట్టం ప్రకారం 16 సంవత్సరముల లోపల వున్న వ్యక్తి "చైల్డ్" క్రింద పరిగణించబడాలని ఉమేశ్‌చంద్రకు వర్తించదని రాజస్థాన్ హైకోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పు మీద ఉమేశ్‌చంద్ర సుప్రీంకోర్టుకు అప్పీలు పెట్టుకున్నాడు. సుప్రీంకోర్టు ఉమేశ్‌చంద్ర పెట్టుకున్న అప్పీలు అనుమతించారు. ఈ కేసులో జన్మ తేది ముఖ్యాంశమని సుప్రీంకోర్టు పేర్కొన్నారు. ఉమేశ్‌చంద్ర పెట్టుకున్న పత్రముల సాక్ష్యము హైకోర్టు పరిగణనకు తీసుకొనలేదు. జాతకమును, మౌఖిక సాక్ష్యము కూడా హైకోర్టు తిరస్కరించారు అంటూ ఇటువంటి కేసులలో మౌఖిక సాక్ష్యములు, జాతకములు పనికిరావని హైకోర్టుతో సుప్రీంకోర్టు ఏకీభవించారు. ఉమేశ్ చంద్ర 22-6-1957 తేదీన పుట్టినందు వలన నేరము 12-3-1973 తేదీన జరిగినది కనుక ఆ తేదీకి ఉమేశ్‌చంద్ర వయస్సు 15 సంవత్సరాల 9 మాసములు అని ఉమేశ్‌చంద్ర తండ్రి సాక్ష్యం చెప్పాడు. కాబట్టి ఉమేశ్‌చంద్రను చిల్డ్రన్ ఏక్ట్ క్రింద విచారించాలి అన్నారు. సుప్రీంకోర్టు ఉమేశ్‌చంద్ర పుట్టినప్పుడు అతని తండ్రి దౌసా అనే గ్రామంలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆ గ్రామం రికార్డులలో ఉమేశ్‌చంద్ర జన్మ వివరాలు వ్రాయబడలేదు. ఉమేశ్‌చంద్రను అజ్మీర్ సెయింట్ థెరిస్సాలోని ప్రైమరీ స్కూలులో మూడవ తరగతిలో చదివించినప్పుడు స్కూలు రికార్డులో పుట్టిన తేదీ 22-6-1957 అని వ్రాయబడి వుంది. ఆ స్కూలు హెడ్ మిస్ట్రెస్ ఆ విధంగా సాక్ష్యం ఈ డాక్యుమెంటునే భారతీయ సాక్ష్య చట్టం (1872) లోని 35 సెక్షన్ ప్రకారం అనుమతించాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడ్డారు. ఉమేశ్‌చంద్ర తండ్రికి అజ్మీర్ నుండి జైపూర్‌కు బదిలీ అయినది. 1-6-1965 తేదీన జైపూర్‌లోని సెయింట్‌ఫాల్స్ స్కూలులో 5వ తరగతిలో చేర్పించారు అక్కడ కూడా స్కూలు రికార్డులలో జన్మ తారీఖు 22-6-1957 అని వ్రాయబడినది. గనుక ఈ రికార్డులు నిజమైనవని, నమ్మతగినవిగా ఉన్నవని సుప్రీంకోర్టు అభిప్రాయపడ్డారు. ఈ రికార్డులు తిరస్కరించి హైకోర్టు తప్పు చేసిందన్నారు. 1966 లో ఉమేశ్‌చంద్ర తండ్రికి మళ్ళీ దౌసా బదిలీ అయినది. అక్కడ సంస్కృత పాఠశాలలో ఉమేశ్‌చంద్రను చేర్పించారు. 15 సంవత్సరాలు లేనిదే హయ్యర్ సెకెండరీ పరీక్ష వ్రాయడానికి లేదు. అందుచేత ఉమేశ్‌చంద్ర వయస్సు 22-9-1956 అని అఫిడవిట్ వ్రాసి యిచ్చి పుట్టిన తేదీ మార్పించారు. స్కూలు రికార్డుల సాక్ష్యం తిరుగులేనివి గనుక ఉమేశ్‌చంద్ర పుట్టిన తేదీ 22-6-1956 అంటూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పారు. ఉమేశ్‌చంద్ర వయస్సు నేరము జరిగినప్పటికీ 16 సంవత్సరముల లోపల వున్నది. గనుక "చైల్డ్" క్రింద పరిగణించి చిల్డ్రన్ **కోర్టులో** విచారణ జరిపించాలని **1982లో** సుప్రీంకోర్టు తీర్పు చెప్పారు.

కాబట్టి గ్రామ పంచాయితీలోని రికార్డుల ఆధారంగా మీరు పుట్టిన తేదీ మార్చమని కోర్టులో దావా వెయ్యవచ్చును. ○

సీరియల్

హాట్‌లిప్స్

జి.వి. అమరేశ్వరరావు



(గత సంచిక తరువాయి)

పబ్లిక్ గార్డెన్స్-

ఓ మారుమూల పొదల చాటున కూర్చుని ఉన్నారు శివాజీ, రజని. రజని చర్మం రేగిన తన మోచేతుల వంక చూపుతూ కోపంగా అన్నది.

"చూడు! ఎలా దోక్కుపోయిందో!..... పోలీసులు పట్టుకుంటే మన పని ఏమయి ఉండేది."

"నేను ఒక ప్లాన్ వేస్తే.... పోలీసుల దాకా వెళ్ళే క్వశ్చనేలేదు. అదిసరే ఇంకా నీకు ఎక్కడ దెబ్బతగిలిందో చూడు."

"ఇదిగో ఈ మోకాలు మీద గీరుకుపోయింది."

శివాజీ మోకాళ్ళ పై దాకా ఆమె చీర తొలగించి చూశాడు. తెల్లగా నిగనిగలాడుతున్న నున్నటి పిక్కలు, లావుపాటి తొడలు అతడి కళ్లలో పడ్డాయి. వెంటనే అతడిలోని మన్మధుడు ఒళ్ళు విరుచుకున్నాడు. శివాజీ చీరను మరింత పైకి జరిపాడు. అతడి చేయి మోకాలిమీదుగా ఆమె తొడల దాకా ప్రయాణించింది.

కొద్ది క్షణాలసేపు రజని తమకంగా కళ్ళు మూసుకుంది.

అతడిచేయి మరింత ముందుకు వెళ్లే లోగా ఉలిక్కిపడి కళ్ళు తెరిచిన రజని చిరుకోపంతో అతడి చెయ్యి విసురుగా అవతలికి తోసేసింది.

"ఏం బాలేదా" శివాజీ ఆమె నుదిటి మీద ముద్దుపెట్టుకుంటూ అడిగాడు.

"అలాంటి పిచ్చిపనులు చేస్తే నేను ఇక్కడ ఉండను జాగ్రత్త"

రజని హెచ్చరించింది.

"సరే! ముందు మనం ఈ గొలుసు అమ్మేసేయాలి. ఏదన్నా మార్వాడీ దుకాణానికి వెళ్ళి దీన్ని అమ్మే ప్రయత్నం చేద్దాం."

రజని తల ఊపింది.

ఇద్దరూ ఆబిడ్స్‌లో ఉన్న ఒక మార్వాడీ దుకాణానికి నడిచారు. ఖరీదయిన వాళ్ళ దుస్తులు వాళ్ళు ఉన్నత కుటుంబానికి చెందిన వాళ్ళుగా భ్రమింపచేస్తున్నాయి. ఆ డైమండ్ నెక్లెస్ కొట్టుకొచ్చిన బాపతని మార్వాడీకి ఏ మాత్రం అనుమానం రాలేదు.

"నలభై వేలకంటే విలువచేయదు...." మార్వాడీవాడు నెక్లెస్ శివాజీ వైపు తోస్తూ అన్నాడు.

వెంటనే శివాజీ నెక్లెస్ జేబులో వేసుకుని రజని చేయి పట్టుకుని గుమ్మం వైపు నడిచాడు.

కౌంటర్‌లో కూర్చుని ఉన్న మార్వాడీ శివాజీ దగ్గరికి పరిగెత్తుకుంటూ వచ్చి అడిగాడు.

"ఏంటి అలా వెళ్లిపోతున్నారు?"

"నేను దీన్ని మీకు అమ్మడంకంటే.... ఎవరికన్నా ఉచితంగా దానం చేయడం మంచిది."

"ఏం. నేను చెప్పిన రేటు నచ్చలేదా?"

"అరవై వేలకు ఒక్క పైసా తగ్గినా గిట్టుబాటుకాదు.... మేం వేరే షాపు చూసుకుంటాం.' '

మార్వాడీ కొద్ది క్షణాలు ఆలోచించాడు.

అది చాలా ఖరీదయిన నెక్లెస్. కనీసం డెబ్బై అయిదు వేల రూపాయల విలువచేస్తుంది. వీళ్ళు గొప్పింటి పిల్లల్లాగే ఉన్నారు. కాని వాళ్ళ ముఖంలోని అమాయకత్వం చూసి తను చాలా తక్కువ రేటు చెప్పాడు.

"ఏం ఆలోచిస్తున్నారు?".... శివాజీ అడిగాడు.

"ఏం లేదు..... నలభై వేలు నేను ఇస్తా అంటున్నాను మీరేమో అరవై వేలు అడుగుతున్నారు. మధ్యస్థంగా యాభై వేల రూపాయల దగ్గిర ఫిక్స్ చేసుకుందాం. ఏమంటారు?"

శివాజీకి కావలసింది కూడా అదే. తను అరవై వేలకు డిమాండ్ చేస్తే మార్వాడీ యాభై వేల దగ్గిర ఆగుతాడు.

శివాజీ సరేనన్నట్టు తల ఆడించాడు. వెంటనే మార్వాడీ లోపలికి వెళ్ళి పదినిమిషాల తర్వాత ఒక పాలిథిన్ బ్యాగ్‌తో తిరిగి వచ్చాడు. దాన్ని శివాజీకి ఇస్తూ చెప్పాడు

"మొత్తం యాభై వేలు.... కావాలంటే చూసుకోండి."

శివాజీ పాలిథిన్ సంచీ తెరిచి చూశాడు.

అయిదు వంద రూపాయల కట్టలు. అన్నీ సరికొత్త నోట్లు.

శివాజీ తల ఆడించి శేఠ్‌జీకి షేక్‌హాండ్ ఇచ్చి రజని తనను అనుసరిస్తుండగా బయటకు నడిచాడు.

తిరిగి ఇద్దరూ పబ్లిక్ గార్డెన్స్‌కి వెళ్ళారు. అంతకు ముందు కూర్చున్న పొదచాటునే కూర్చుని చెరిపాతికవేలు చొప్పున డబ్బు పంచుకున్నారు.

"మొన్న కాశీప్రసాద్ భార్య మెడలో కొట్టేసిన గొలుసు అమ్మినపుడు వచ్చిన నలభై వేల రూపాయల్లోనూ ఇరవై వేలు నువ్వు తీసుకున్నావ్.... ఇప్పుడు మరో పాతికవేలు... మొత్తం నలభై అయిదు వేలు.... ఈ డబ్బంతా ఏం చేద్దాం అనుకుంటున్నావ్?"

ఇంతవరకూ సాగినకథ -: 4: మారుపేర్లతో మోసాలకు అలవాటుపడి వచ్చినదాంట్లో సమానంగా పంచుకుంటూ కాలం గడుపుతుంటారు శివాజీ- రజని. అసలు భార్యపార్వతిని స్వర్గానికి పంపి తనను భార్యగా స్వీకరిస్తానని ఉంపుడుకత్తె మోహినికి మాట యిచ్చిన బిజినెస్ మాగ్నెట్ కాశీప్రసాద్ పథకం విఫలమవుతుంది. ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం వజ్రాల నెక్లెస్ పెట్టుకొని ఫ్యాషన్ షోలో పాల్గొన్న రజని శివాజీతో కలిసి పరారీ అవుతుంది. పార్వతిని చంపాలని కాశీప్రసాద్ చేసిన రెండవ ప్రయత్నం కూడా సఫలం కాదు.

రజని అడిగింది.

"నేను ఇంకా పంతొమ్మిది లక్షల యాభై అయిదువేలు సంపాదించాలి.... మా తాతయ్యకు నేను మాటిచ్చాను. మేం పోగొట్టుకున్న ఆస్తి తిరిగి సంపాదిస్తానని. మేం పోగొట్టుకున్న ఆస్తి ఇరవై లక్షలు అవుతుంది. తెల్సా?..... మరి నీ దగ్గరున్న నలభై అయిదు వేలూ ఏం చేస్తావ్?"

"ఆ డబ్బులు నన్ను పెళ్ళి చేసుకున్న వాడికి కట్నంగా ఇస్తాను."

"అయితే కొద్ది రోజుల్లోనే ఆ డబ్బులు మళ్ళీ నా దగ్గరకే చేరతాయన్నమాట."

"ఆశ, దోశ, అప్పడం, వడ......"రజని వెక్కిరిస్తూ అన్నది.

* * *

కాళీప్రసాద్ అరగంటసేపు కురియన్, ఎర్రతేలు, నల్లముత్తుల్ని తిట్టిన తిట్టు తిట్ట కుండా తిట్టాడు.

"మీరు తిట్టడం అయిపోయిందా బాస్" నల్లముత్తు అడిగాడు.

"అయిపోయింది..... అసలు విషయం ఏంటో అఘోరించు."

"అది కాదు బాస్. ఇప్పటికి కురియన్, ఎర్రతేలు చెరోసారి ప్రయత్నం చేశారు బాస్... నేనోసారి ప్రయత్నిస్తాను బాస్. నేను వేసిన పథకానికి మీ ఆవిడ ఫినిష్ అవ్వడం ఖాయం బాస్!"

"ఏంటి నీ ఐడియా... తొందరగా అఘోరించు."

"అసలు పాయింట్‌కి వస్తున్నా బాస్. రేపు రాత్రి ఏ పదింటికో మీ భార్యను చాయ్ తయారుచేయమని అడగండి బాస్. ఆ పాటికే వంటమనిషి ఇంటికి వెళ్ళిపోతుంది బాస్. అందుకని మీ మిసెస్సే స్వయంగా కాఫీ తయారు చేస్తుంది బాస్."

"కాఫీ కాదు.... చాయ్"ఎర్రతేలు సరి దిద్దాడు.

"అదే....! చాయ్ తయారుచేస్తుంది బాస్. అంటే చాయ్ తయారు చేయడానికి ప్రయత్నిస్తుంది బాస్. అప్పుడు గ్యాస్ సిలెండర్ పేలుతుంది బాస్.... అప్పుడు మీ ఆవిడ ఒక్క దెబ్బతో ఫినిష్ అయిపోతుంది బాస్."


నల్లముత్తు చెప్పింది చాల పాత ఉపాయం. అయినా ఈ మధ్య కాపురానికి వచ్చిన కొత్త కోడళ్ళను చంపిపారేయడానికి అత్తమామలు, భర్త, మరుదులు ఇలాంటి పథకాలే ఎన్నుకుంటున్నారు. గ్యాస్ సిలెండర్ లేని వాళ్ళు కిరోసిన్‌పోసి తగలపెట్టేస్తున్నారు. పైగా పోలీస్ కేసుల్లోంచి చాలా తేలిగ్గా తప్పుకుంటున్నారు.

"ఒకే! ఈసారి నీ పథకం ఎలా పారుతుందో చూద్దాం"

"బహుత్ షుక్రియా బాస్, థాంక్స్ బాస్, నా పథకం నచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉంది బాస్.... మీ ఆవిడ స్వర్గస్తురాలయిన మరుక్షణం మీరు ప్రామిస్ చేసిన యాభై వేలూ ఇస్తారా బాస్!"

"అలాగే బాస్" అంటూ సమాధానం చెప్పిన కాళీప్రసాద్ వెంటనే నాలిక కరుచుకున్నాడు. నల్లముత్తు వంక కోపంగా చూసి అరిచాడు-

"ఒక్కసారి బాస్ అంటే చాలు. అలా ప్రతిమాటకూ బాస్... బాస్... అంటూ సుత్తికొట్టనక్కర్లేదు. తెలిసిందా?"



"సారీ బాస్, ఎక్స్‌ట్రీమ్లీసారీబాస్. ఇంకె ప్పుడూ అనను బాస్."

అంటూ నల్లముత్తు బయటకు నడిచాడు.

* * * * * *

రాత్రి చాలా ఆలస్యంగా ఇంటికి చేరాడు శివాజీ. భోజనం చేయడం పూర్తి అయ్యాక అతడి తండ్రి సాంబయ్య చెప్పాడు.

"చూడు శివా! వచ్చేవారం గంగానమ్మ జాతర జరగబోతోంది.... ఆ రోజు నేనూ, మీ అమ్మ, చంద్రమ్మా జాతరకు వెళ్తున్నాం."

శివాజీకి తండ్రి ఉద్దేశ్యం అర్థం అయ్యింది. వెంటనే జేబులో చేయి పెట్టి కొన్ని నోట్లు సాంబయ్యకి ఇచ్చి అడిగాడు-

"మీరు ఎప్పుడు వెళ్తున్నారు."

సాంబయ్య మనస్సులోనే ఏదో గుణించుకుని చెప్పాడు-

"వారం. అంటే మరీ వారం రోజుల్లో కాదనుకో!... ఒకటో తారీకున జాతర జరుగుతుంది. అంటే ఈ రోజు నుంచి ఖచ్చితంగా నాలుగో రోజన్నమాట."

శివాజీ అలాగా అన్నట్టు తల ఊపాడు....!

ఆదమరిచి నిద్రపోతున్న తన చిన్నారి చెల్లెలు చంద్రిక బుగ్గమీద ముద్దుపెట్టుకున్నాడు. తర్వాత ఆరు బయట వేసి ఉన్న మంచం వైపు నడిచాడు.

* * * * * *

ఆ మర్నాడు ఉదయం రజని శివాజీ ఇంటికి వచ్చింది. వాళ్లిద్దరూ తోడుదొంగలని సాంబయ్యకు తెలుసు. తను చెప్పి ప్రయోజనం ఉండదని కూడా సాంబయ్యకు తెలుసు.

ఇద్దరూ బిజీగా ఉండే సెంటర్లన్నీ తిరిగారు. ఆ రోజు సాయంత్రం వరకూ ఒక్క పర్సుకూడా దొరకలేదు.

హిట్ లిస్ట్

"నువ్వు ఇక్కడే ఉండు నేను అలా మహేశ్వరిథియేటర్ దాకా వెళ్లివస్తా."

రజని మాటకు శివాజీ తల ఊపాడు. రజని అటువైపు వెళ్ళిన అయిదు నిమిషాలకు శివాజీ కళ్లు మెరిసాయి.

ఎదురుగ్గా ఉన్న రెడీమేడ్ షాపులోకి ఓ అందమైన యువతి బరువయిన హ్యాండ్‌బ్యాగ్ ఊపుతూ వెళ్ళడం కనిపించింది.

శివాజీ అటువైపు నడిచాడు.

ఆ యువతి ముప్పై ఎనిమిదో నెంబర్ బ్రాకొనడం శివాజీ చూశాడు. ఆమె కొలతలు ఊహించుకుంటూ నిలబడ్డ శివాజీ ఆమె రోడ్డు మీదికి వెళ్ళగానే అనుసరించసాగాడు.

ఆమె రెండు సార్లు వెనక్కు తిరిగి చూసింది. అయినా శివాజీ మాత్రం కంగారు పడకుండా నింపాదిగా నడవసాగాడు. ఆమె రెండు మలుపులు తిరిగి జె.కె. కమర్షియల్ కాంప్లెక్స్ వైపు వెళ్ళింది. లిఫ్ట్ మీదుగా చిట్టచివరి పదో అంతస్తు చేరుకుంది.

రెండు నిమిషాల తర్వాత శివాజీ కూడా పదోఅంతస్తు చేరుకున్నాడు. అక్కడ బిల్డింగ్ కట్టడానికి ఉపయోగించే చెక్క సామాను, ఇనుపరాడ్‌లు, గోనెసంచులు, రేకు గమేళాలు మొదలైనవి గుట్టలు గుట్టలుగా పడి ఉన్నాయి.

కాని అతడికి ఆ యువతి మాత్రం కనపడలేదు.

అతడు గట్టిగా పేర్చిన జాజి చెక్కల పెట్టెలను తప్పించుకుంటూ ముందుకు కదిలాడు. పది గజాల దూరం వెళ్ళిన తర్వాత ఏదో అలికిడి. అతడు ఛటుక్కున ఆగిపోయాడు.

ఈసారి అతని వెనగ్గా అలికిడి అయ్యింది.

అతడు వెనక్కి తిరిగి చూసే లోపే తామర తూండ్లు వంటి చేతులు అతడి మెడచుట్టూ పెనవేసుకున్నాయి. అంతవరకూ ఫాలో అవుతున్న అమ్మాయి అతడి షర్ట్ బటన్స్ మీద చేయివేస్తూ తనవైపు తిప్పుకుంది.

"ఏంటి?..... ఏంటి..... ఏంటి మీరు చేస్తోంది?"

శివాజీ కంగారుగా అన్నాడు.

ఆ యువతి అతడిని మాట్లాడనీయకుండా పెదవులపై గాఢంగా చుంబించింది. అతడి ఛాతీని బరువయిన తన గుండెలకి అదుముకుంది. షర్టు లోపల్నించి చేయిదూర్చి వెన్నుమీదుగా నిమిరింది.

శివాజీ ఒక్కసారిగా రియాక్టయ్యాడు. ఆమెను రెండు చేతుల్తోనూ ఎత్తి అక్కడే పడి వున్న గోనె సంచుల మీదికి చేర్చాడు.

"నువ్వు నా కోసం ఫాలో అవ్వడం కనిపెట్టాను. ఓ మునలి నక్కకు మూడో పెళ్ళాంగా ఉంటున్న నేను ఇలాంటి సుఖం కోసమే ఎదురు చూస్తున్నాను మైడియర్."

ఆ యువతి శివాజీ షర్టు విప్పి ఉండగా చుట్టి ఓ మూలకు విసిరింది. తొడలపైకి లేచిన ఆమె స్కర్టు లోపల్నించి తెల్లటి లాగు కనపడుతోంది! శివాజీ కన్ను ముందే ఆ పాటికే ఆమె అతిలాఘవంగా అతడి జీన్ ప్యాంటును ఊడదీసింది. శివాజీ చేతులు ఆమె టీషర్టు గుండీల మీద పడ్డాయి. రెండో గుండీ విప్పుతుండగా జరిగిందో సంఘటన!!


అతడి ఎడమ కాలుకు ఓ ఇనపరాడ్ తగలడం అది పెద్ద శబ్దం చేస్తూ దొర్లుకుంటూ వెళ్ళి ప్రక్కనే ఒక దానిమీద ఒకటి పేర్చి ఉన్న రేకు డబ్బాలకు తగలడం, అవి ఢబేల్‌మని శబ్దం చేస్తూ కుప్పగ పడిపోవడం ఒకేసారి జరిగిపోయాయి!!

దాంతో శివాజీ ఉద్రేకం ఒక్కసారిగా చల్లారిపోయింది. అంతే కాదు గుట్టగా పడిన రేకు డబ్బాల నుండి ఒక బట్టతల పైకి లేచింది. ఆ తర్వాత భుజాలు, చేతులు పైకి వచ్చాయి. బట్టతల తాలూకు చేతుల్లో ఉన్న వీడియో కెమేరాను చూస్తూనే శివాజీ ఎలర్ట్ అయ్యాడు. వాళ్ళు బ్లూ ఫిల్మ్ తీస్తున్న మాఫియా గ్యాంగ్ సభ్యులు అని గ్రహించాడు. ఆ గ్యాంగ్‌తో తలపడి ఎదుర్కోవడం కష్టం.

శివాజీ ఆలోచిస్తూనే కాలుపైకి లేపి వీడియో కెమేరా వైపు ఒక ఫ్లయింగ్ కిక్ ఇచ్చాడు. బట్టతలవాడి చేతిలోని కెమేరా ఓ మూలకు వెళ్ళి పడింది.

మరుక్షణం పాతసామాను గుట్టల చాటునుంచి పాతికమంది మనుషులు ఇవతలకు వచ్చారు. వాళ్ళ చేతుల్లో రకరకాల మారణాయుధాలు మెరుస్తున్నాయి.

శివాజీ బుర్ర చాలా వేగంగా పనిచేసింది.



చేతికి అందిన ఇనుపరాడ్ బలంగా గురిచూసి విసిరాడు. అది నేరుగా వెళ్ళి సైకిల్ చెయిన్ గిరిగిర తిప్పుతున్న వాడి నుదిటికి తగిలింది. శివాజీ ఇక క్షణం కూడా ఆలస్యం చేయ లేదు. తన చేతికి అందిన వస్తువును తీసుకుని బలంగా వాళ్ళవైపు విసిరాడు. వాళ్ళు తేరుకునే లోపే ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఓ మూలపడి ఉన్న ప్యాంటు షర్ట్, అండర్ వేర్, బూట్లు అందుకుని మెట్లవైపు పరుగుతీశాడు.

ఆ బిల్డింగ్‌లో తొమ్మిదో అంతస్థు వరకు లిఫ్ట్ సౌకర్యం ఉంది. అప్పుడే మూసుకుంటున్న లిఫ్ట్ తలుపులు శివాజీని ఆకర్షించాయి. అతడు ఏ మాత్రం ఆలోచించకుండా లిఫ్ట్ వైపు పరుగుతీశాడు. అతడు లోపలికి దూకడం అక్కడ ప్రౌఢ వయసులో ఉన్న ఓ వన్నెల విసనకర్ర కెవ్వుమని కేకవేయడం ఒక్కసారిగా జరిగిపోయాయి.

ఆమె అరిచేవరకూ తను లాగు తప్ప అంతా నగ్నంగా ఉన్న విషయం శివాజీకి స్ఫురించలేదు.

"సారీ మేడం" కాస్త అటువైపు తిరిగి నిలబడతారా?

అంటూ శివాజీ ముందుగా ప్యాంటు అందుకుని తొడుక్కున్నాడు.

లిఫ్ట్ ఏడో అంతస్థులో ఆగింది. దాని తలుపులు తెరుచుకున్నాయి. ఎదురుగ్గా క్యూలో నిలబడిన జనం శివాజీని, అతడితో ఉన్న ప్రౌఢ వయస్సు యువతిని చూసి ఆశ్చర్యంతో ఒక్క అడుగు వెనక్కు వేశారు. శివాజీ గ్రౌండ్ ఫ్లోర్ బటన్ నొక్కాడు.

లిఫ్ట్ తలుపులు మూసుకున్నాయి.

ఈసారి శివాజీ షర్టు తీసుకుని చకచకా తొడుక్కున్నాడు. బూట్లువేసేసుకున్నాడు.... తన దుస్తులు ధరించడం పూర్తి అయిన తర్వాత ఆ లిఫ్ట్‌లో నిలబడి ఉన్న యువతి వైపు చూశాడు. ఇప్పుడు ఆమె ఏ మాత్రం సిగ్గుపడడంలేదు. తదేకంగా శివాజీ వంక చూస్తోంది.

"హిహిహి....సారీ...." ఆమె వంక మొహమాటంగా చూసి నవ్వుతూ అన్నాడు.

"నిజంగా మీది చాలా అందమైన పర్సనాలిటీ మిస్టర్"

ఆ యువతి చటుక్కున అతడి పెదవుల మీద, బుగ్గలమీదా, నుదిటిమీదా ముద్దుపెట్టుకుంది. సరిగ్గా ఆ సమయంలో లిఫ్ట్ తలుపు తెరుచుకుంది.

లిఫ్ట్ ముందు దాదాపు రెండు వందల మంది జనం గుమిగూడి ఉన్నారు. వాళ్ళంతా జె.కె. కమర్షియల్ కాంప్లెక్స్‌లో షాపింగ్ కోసం వచ్చినవాళ్ళు. వాళ్ళకు ఆ పాటికే లిఫ్ట్‌లో ప్రేమాయణం జరుగుతోందన్న సంగతి తెలిసిపోయింది.

మాధురి ద్విపాత్రాభినయం



మెహల్‌కుమార్ నిర్మించే 'అన్‌సూ బనే అంగారే' చిత్రంలో మాధురీ దీక్షిత్ రెండు పాత్రలు పోషిస్తోంచట. తల్లీ కూతుళ్ళుగా నటిస్తున్న ఈ చిత్రంలో తల్లిగా జితేంద్ర సరసన, కూతురిగా ఆదిత్య పాంచోలి సరసన నటిస్తోంది. జితేంద్ర తల్లిగా బిందు ఒక ముఖ్య పాత్రను పోషిస్తోంది. ఈ చిత్ర జయాపజయాలు బిందు మీద అంత ప్రభావం చూపవేమో గాని, మాధురి విషయం ఆలోచించాలంటున్నారు.

"హాయ్ బ్రదర్" ఎవరో జనంలోంచి షేక్‌హాండ్ ఇచ్చారు.

"హాయ్ స్వీటీ....!!" ఎవరో ఆ అమ్మాయిని పలకరించారు.

ఆ జనం నుంచి బయటపడేసరికి శివాజీకి అరగంట పైగా పట్టింది. అతడు అక్కణ్ణించి నేరుగా అంతకు ముందు తనూ రజనీ కలుసుకున్న చోటికి నడిచాడు. దారిలో అతడి వంక జనం వింతగా చూశారు. మరి కొందరు ముసిముసినవ్వులు నవ్వుకున్నారు.

లిఫ్ట్ సంఘటన ఇంతదూరం వచ్చే అవకాశంలేదు. మరి ఏంటి జనం తనను చూసి ఇలా నవ్వుకుంటున్నారు.

శివాజీకి కోపం వచ్చింది.

దారిన పోతున్న ఆటో ఆపాడు.

అతడు శివాజీని చూస్తూనే అన్నాడు

"హి...హి...హి ఎక్కడికి పోవాలి సార్?"

శివాజీ తను వెళ్ళవలసిన ప్రదేశం చెప్పాడు.

"హిహిహి... మీటరు మీద రెండ్రూపాయలు ఎక్స్‌ట్రా అవుతుంది సార్."

శివాజీ తల ఊపాడు.

"హి...హి....హి... ఎక్కండి సార్ హి....హి....హి..."

ఆటోవాడు మీటర్ వేశాడు. శివాజీ ఎక్కి కూర్చోగానే ఆటో కదిలింది.

"హిహిహి....హిహిహి....హిహిహి....." అంటూ వాడు వెళ్ళినంతమేరా నవ్వుతూనే ఉన్నాడు.

శివాజీకి ఒళ్ళు మండిపోయింది.

"ఏయ్ ఆటో ఆపు...."

"హిహిహి... అలాగే సార్!"

డ్రయివర్ ఆటో ఆపాడు.

"ఇక నేను నడిచి వెళ్తాగానీ... డబ్బులు తీసుకుని చిల్లర ఇయ్యి."

శివాజీ ఓ ఇరవైనోటు ఆటో డ్రయివర్‌కు అందించాడు.

"హిహి.... అలాగేసార్.....హిహిహి"

"ఏయ్ ఎందుకు నవ్వుతున్నావ్?"

"హిహిహి.... మరేం లేదుసార్.... ఇదిగో మిగిలిన చిల్లర. హిహిహి తీసుకోండి సార్.... హిహిహి ఇక వస్తాసార్!"

ఆటోవాడు వెళ్ళిపోయాడు. శివాజీ కోపంగా బూటుకాలు నేలకేసి ఒక్కసారి బలంగా బాది నడకసాగించాడు.

దారిపొడుగుతా తన వంక వింతగా చూస్తున్న జనాన్ని శివాజీ లెక్కచేయలేదు.

అతడు నేరుగా వెళ్ళి రజనిని కలిశాడు.

"మహేశ్వరి దగ్గిర కనీసంఒక్క పర్సన్నా దొరికిందా?"

రజని జవాబు చెప్పలేదు. పైగా శివాజీ వంక తదేకంగా చూడసాగింది ఆమె ముఖం కోపంతో ఎర్రబడింది.

తను వచ్చినంత మేరా దారిలో జనం తనవంక వింతగా చూడడం మొదలుపెట్టారు. ఇక ఆటో డ్రయివరయితే ఒకటే నవ్వడం, ఇప్పుడు రజని గుడ్లగూబలా కళ్లు పెద్దవి చేసి చూస్తోంది. కోపం నసాలానికి అంటిన గుర్తుగా ఆమె ఊపిరి బలంగా విడుస్తోంది. ముక్కుపుటాలు పెద్దవయ్యాయి. పెదవులు అదరసాగాయి.

"అసలు వీళ్ళందరికీ ఏమయ్యింది?"

శివాజీ అయోమయంగా నుదిటిమీద కొట్టుకున్నాడు.

రజని హ్యాండ్ బ్యాగ్ తెరచి ఓ అద్దం బయటకు తీసి దాన్ని శివాజీ ముఖం ముందు ఉంచింది.

మరుక్షణం శివాజీ ఆశ్చర్యంగా నోరు తెరిచాడు. అసలు సంగతి ఏంటో అతడికి అర్థం అయ్యింది.

అతడి ముఖం నిండా లిప్‌స్టిక్ ముద్రలు!!

"ఇదిగో ఈ ముదురు ఎరుపురంగు లిప్‌స్టిక్ ముద్రలు టెర్రస్‌మీది అమ్మాయివి. ఈ గులాబిరంగు లిప్‌స్టిక్ మాత్రమేమో లిఫ్ట్‌లో

కలిసిన పూబోణివి..." చెప్పడం పూర్తి అయిన తర్వాత... శివాజీ తన ముఖం ముందు ఉన్న అద్దం తీసి చూశాడు.

అక్కడ అతడికి రజని కనిపించలేదు.

దూరంగా ఇందిరాపార్క్ వైపు నడుస్తున్న రజనికి అడ్డుగా వెళ్ళి నిలబడ్డాడు శివాజీ. రజని మరొక వైపుకు తిరిగి నడవసాగింది.

"రజని ప్లీజ్... నామాట విను.... అసలు జరిగిందేంటంటే"

రజని విసురుగా తలవిదిల్చి నడకవేగం హెచ్చించింది.

ఆ విసురుకు ఎలనాగులాంటి ఆమె జడ శివాజీ చెంపను ఛెళ్ళుమనిపించింది. జడ దెబ్బ తగిలిన చోట శివాజీ తడుముకుంటూ ఆమెను బ్రతిమలాడుతూ రాగం తీశాడు.

"మండోదరి, చండోదరి, నీలాంబరి, కాదంబరి, దిగంబరి ఈ దాసుని కరుణించవే."

దిగంబరి అనే మాట వినగానే రజనికి కోపం మరింత పెరిగింది. దాన్ని అనుసరిస్తూ నవ్వుకూడా దూసుకు వచ్చింది.

రౌద్రమూ, దరహాసమూ నింపుకున్న ఆమె ముఖం కలువపువ్వులా ఉంది.

రజని ముఖంలో చిరునవ్వు తొంగి చూడగానే శివాజీకి కాస్తంత ధైర్యం వచ్చింది. అతడు అపాటికే తాము దట్టంగా పెరిగిన మొగలిపొద చాటుకు చేరుకున్న సంగతి గ్రహించాడు.

వెంటనే ఆమె నడుము ఒంపులో చేయి వేశాడు. రజని కోపం ఎలా పోగొట్టాలో ఆమెను ఎలా వశం చేసుకోవాలో ఆమె మేని ఒంపుల్లో ఎక్కడ మీటితే ఏనాదం పలుకుతుందో శివాజీకి తెలుసు.

శివాజీ ఆమెను తనవైపు హత్తుకుని గాఢంగా చుంబించాడు.

"అసలు నన్ను తాకవద్దు... నువ్వుత్త మోసగాడివి."

శివాజీ ఆమె మాటవినే ప్రయత్నం చేయలేదు... పైగా ఈసారి కుడిచేతిని ఆమె గుండెల మీదికి పోనిస్తూ, బుగ్గలమీదా నుదిటిమీదా........

"నన్ను తాకవద్దని చెప్పానా?"

శివాజీ చేతులు యింకా క్రిందికి జారాయి.

ఈసారి ఆమె శివాజీని వదిలించుకునే ప్రయత్నం ఏమాత్రం చేయలేదు. అంతేకాదు ఆమె చేతులు అతన్ని లతలా పెనవేసుకున్నాయి..... శివాజీ తేరుకునేలోపే అతడి చెంపలమీదా, పెదవులమీదా ముద్దుల వర్షం కురిపించింది. శివాజీ చెంపలమీద లిప్‌స్టిక్ ముద్రలు ఆమె పెదాలకు అంటుకున్నాయి.

వెంటనే శివాజీ ఆమె హ్యాండ్ బ్యాగ్ తెరిచి అద్దం బయటకు తీసి ఆమె ముఖం వంక చూసి చెప్పాడు.

"ఇప్పటికయినా అర్థం అయిందా? నా బుగ్గలమీది లిప్‌స్టిక్ ముద్రలు ఎక్కడ్నించి వచ్చాయో?"

"నీపై పెదవి కుడివైపునున్న ఎర్రరంగు నా ఎడమ చెంప దిగువనా, నీ క్రింది పెదవి ఎడమవైపునున్న గులాబిరంగు నా కుడి చెంప ఎగువనా.... నీ పై పెదవి ఎడమవైపు నున్న ముదురు ఎర్రరంగు నా ఎడమ చెంప ఎగువనా ఇక....."

రజని అతడి నోరు మూస్తూ అడిగింది "అసలు ఇంతకూ ఏం జరిగిందో చెప్పు."

శివాజీ తను ఒక అమ్మాయిని ఫాలో అవుతూ జె.కె. టవర్స్ పదో అంతస్తులోకి వెళ్ళడం అక్కడ ఎవరో బ్లూఫిలిం తీయబోవడం తను పరిగెడుతూ లిఫ్ట్‌లోకి చేరుకుని అక్కడ్నించి పారిపోయిరావడం.... ప్రతి విషయమూ వివరంగా పూసగుచ్చినట్టు చెప్పాడు.

అంతా విన్న తర్వాత రజని గుక్క తిప్పుకోకుండా నవ్వసాగింది.

"ఏంటి నా మాటలు నీకు అంతనవ్వొస్తున్నాయా?"

కోపంగా మాట్లాడడానికి ప్రయత్నించాడు శివాజీ.

పూర్తిగా నవ్విన తర్వాత చెప్పింది రజని.

"ఒంటిమీద గుడ్డలు లేకుండా నువ్వు పరుగుతీస్తున్న దృశ్యం గుర్తుకు వచ్చింది. మొత్తానికి నువ్వు ఇద్దరు అమ్మాయిల బారి నుంచి తప్పించుకున్నావన్న మాట గుడ్.' '

శివాజీ అవునన్నట్టు తల ఊపి ఆమెను చేతుల్లోకి తీసుకున్నాడు. అసలే అంతకు ముందు సగం కోర్కెతో వేడెక్కిపోయి ఉన్న అతడి శరీరం రజనిని తాకగానే మరింత వేడెక్కింది.

రజని కూడా అతనికి ఎలాంటి అభ్యంతారన్నీ చెప్పలేదు. ఆమె అతడి కౌగిలిలో వెన్నముద్దలా కరిగిపోసాగింది.

గంట క్షణంలో అయిపోయింది.

తమను ఎవరూ గమనించలేదని నిశ్చయించుకున్న తర్వాత ఇద్దరూ బయటికి నడిచారు.

* * * * * *

పార్వతికి ముఖంమీదా, కాళ్ళు చేతుల మీదా కాస్తంత గీరుకుపోయింది. ఇసుకలో పడ్డం వల్ల ఏమంత పెద్ద దెబ్బలు తగలలేదు. ఆమె కాశీప్రసాద్ భార్య అని తెలిసిన తర్వాత, యాక్సిడెంట్ అవ్వడంతో అక్కడికి చేరుకున్న ఒక ట్రాఫిక్ పోలీస్ సబ్ ఇన్స్‌పెక్టర్ స్వయంగా పార్వతిని తన జీప్‌లో ఎక్కించుకుని ఇంటి దగ్గర దింపాడు.

ఆఫీస్‌కు ఫోన్‌చేసి పార్వతి జరిగిన విషయం చెప్పింది. మరుక్షణం కాశీప్రసాద్ ఆమె ముందు ప్రత్యక్షం అయ్యాడు.

"అసలేం జరిగింది? ఏంటి ఈ దెబ్బలు... పొద్దున్నలేచి ఎవరి ముఖం చూశావో కదా?"

కాశీప్రసాద్ బాధగా ముఖంపెట్టి ప్రేమ ఉట్టిపడేట్టు మాట్లాడాడు. స్వయంగా దూది మీద డెట్టాల్‌వేసి చర్మం రేగిన చోట అద్దాడు.

"విక్షేపం లాంటి కారు నా వల్ల నాశనం అయిపోయింది."

"వెధవ కారు పోతే పోయింది. నాకు నువ్వు దక్కావు అదే చాలు. కారు కాదు కదా! నీ కోసం ఈ ఆస్తి మొత్తం వదులుకోవడానికి కూడా సిద్ధం... నీవు లేని జీవితం లేదు... నువ్వు లేకపోతే బ్రతకడం వ్యర్థం...."

కాశీప్రసాద్ పార్వతి నుదుటిమీద ముద్దు పెట్టుకున్నాడు. పార్వతి సిగ్గుపడింది.

"ప్చ్.... నీ పాదం మీద ఎలా గీరుకుపోయిందో చూడు....."


ఆమె పాదాన్ని కాశీప్రసాద్ తాకబోగా వెంటనే ఆమె తనకాళ్ళు వెనక్కు లాక్కుంది.

"ఆ దొంగ వెధవ ఎవడో నీ కారు ఎక్కడం మంచిది అయ్యింది. లేకపోతే ఎంత ఘోరం జరిగిపోయి ఉండేది, నువ్వు నాకు దక్కావు. అదే చాలు.... అంతా మన ఇలవేలుపు ఆ వేణుగోపాలుడి దయ. ఓ రోజు ఆయనకు సహస్రనామార్చన చేయించాలి." అన్నాడు.

భర్త మాటలకూ చేతలకు పార్వతి చాలా పొంగిపోయింది.

(ఇంకా వుంది)

అనిల్ ట్రిక్కులు



అనిల్‌కపూర్ యిటీవల క్రొత్తరకం ప్రచారాన్ని మొదలుపెట్టాడు. పరిశ్రమలోని వాళ్ళను తిట్టమని చెప్పటం, ఎవరైనా యింటర్వ్యూ కోసం వస్తే ఫలానావాళ్ళు నన్ను తిడుతున్నారని ప్రచారం చేయటం చేస్తున్నాడట. ఈ ట్రిక్కు ఎవరు చెప్పారో గాని తూ. చ. తప్పకుండా పాటిస్తున్నాడు. ఇంతకీ ఈ ట్రిక్కు చెప్పిన పెద్దమనిషి మహేష్ భట్ అంటున్నారు గాస్సిప్ కింగ్స్.

యువతా! కవితా!!

చీకటి సత్యం

చీకటిని తిట్టకు!
నాకు చీకటంటే చాలా యిష్టం.
నాకే కాదు-
బయటికి చెప్పలేవుగానీ
నీకూ చీకటంటేనే యిష్టం.
ఎందుకంటే-
తెలతెల్లవారుతుందనగా
నువ్వూ నేనూ
ముఖాలకుతగిలించుకున్నమాస్కులను
రాత్రిపూట చీకట్లోనే తీసేసి
స్వేచ్ఛను స్వతంత్రించుకుంటాం గనుక!

-ఆప్త చైతన్య

ఏమిటి గ్యారంటీ?

రాని రేపుకు
రూపు కల్పించుకొని
హ్యాపీగా
తాపీగా– సాఫీగా
జీవితం సాగాలని,
సాగుతుందని
తీపి కలలు కంటే...
ఆరేపు– నీకుందని
అది నీకు–
తీపినే పంచుతుంద
ఏమిటి గ్యారంటీ?

–నేతి లక్ష్మీప్రసాద్

స్నేహం

లేవు స్నేహానికి కులాలు
కంటారు స్నేహితులు కలలు!
లేవు స్నేహానికి మతాలు
కలవు స్నేహితులకు అభిమతాలు!
లేవు స్నేహానికి ఎల్లలు
ప్రపంచంలో స్నేహితులు కోకొల్లలు!
సృష్టిలో తీయనిది స్నేహం
అందుకు కావాలి సహృదయం!
వీడని బంధం నేస్తం
తీయని అనుబంధం స్నేహం!!

-వంకదార మణిమాల

ధైన్యం లేని శూన్యం

ఆశ నిరాశల మధ్య
అవకాశం సంపాదించింది
శూన్యం
ఊహల అపోహల మధ్య
ఊపిరి పీల్చుకుంది
శూన్యం
పుణ్య పాపాల వలయంలో
గిరికీలు కొడుతున్నా
భయం లేదంటుంది
శూన్యం



నిషాలో తానీషాలా
హమేషా ఖుషీగా
మనజాలుతుంది
శూన్యం
అంతరాంతరాల్లోకి
అల్లుకుపోతుందే కాని
అంతుచిక్కను పొమ్మంటుంది
శూన్యం
శూన్యం నుండి శూన్యంలోకి
మానవాళి మనుగడ సాగిస్తున్నా
శూన్యానికి ధైన్యం మాత్రం మృగ్యం!

–మంతెన సూర్యనారాయణరాజు

ఇది "ఖర్మ"భూమి

కట్నం ఇచ్చుకోలేక
గుండెలో చిచ్చురగిలి
కంఠానికి ఉచ్చుబిగించుకొని
వచ్చని వసంతాన్ని
ఆహుతి చేసుకొని
బూడిదైన అబలల్ని
బ్రతికుండగనే బ్రతికించుకోలేని
ఈ భూమి
వేదభూమా?
అవును
ఇది వేదభూమే!
కట్నం పుచ్చుకొనే వాడికి
ఇది వేద భూమే
ఇచ్చుకోలేని వాడికే
ఇది "ఖర్మ"భూమి!

-ఎస్.వి.ఎన్. సాయిప్రసాద్

ప్రకటన

కులాలకుళ్లు కాలువలోకొట్టుకుపోతున్నవా
ళ్లకి
పవిత్రగంగని చూపించాలి.
మతాల మంటల్లో మాడిపోతున్నవాళ్ల
కొరకు
బృందావనాన్ని వెదకాలి.
ఇది ఓ ఉద్యోగ ప్రకటన.
ఇందు ఖాళీలు అనంతం
అర్ధమైన వాళ్లంతా అర్హులే!
పేరు దగ్గర మానవుడు,
చిరునామా దగ్గర మంచితనం,
కులం కాలమ్ ఉండదు.
మతం మార్కు చెయ్యమనం!
జీతం,
నీవొక దేశభక్తుడివన్న గౌరవమే!

-వియ్యస్సార్ కాండూరి

చిరంజీవి

మానవతా అనే 'మహావృక్షాన్ని'
దానవతా అనే గొడ్డళ్ళు
కసికసిగా నరుకుతున్నాయి!
బహుశా.....
వాటికి తెలియదు కాబోలు
తిరిగి ఆ వృక్షం చిగురిస్తుందని
ఈ ధరణిలో చిరంజీవిగా జీవిస్తుందని!

-తంగిరాల సత్యనారాయణ

ఈవారం లో మీ యోగం

20-4-1990 శుక్రవారం నుండి 26-4-1990 గురువారం వరకు

★ **మేషం:** పత్రికారంగాన బహుళ శ్రమ చేయు వారికి అనుకూలం. ఆదాయమందు అభివృద్ధి చెప్పదగిన వారం. అప్రయత్నంగా ధన రాబడి. అనుకూలదాయకం, శుభదాయకం. స్త్రీలకు: కళారంగాన అభివృద్ధి, సభారంగాన పెంపు.

★ **వృషభం:** 'గురుని' దయా విశేషం, ద్వితీయ స్థితి, ధనదాయకం అని గ్రహించగలరు. శుభ సమయంగా గుర్తించాలి. అపూర్వ వస్తు సంగ్రహణమునకు అనుకూలం. పరాయి వ్యక్తులు సహాయపడనున్నారనుకొనుట, రాజకీయ రంగాన మేలు జరుగుననుకొనుట మేలుగాదు. పత్రికా రంగాన శ్రమించువారికి ధనదాయక వారం. స్త్రీలకు: అనుగుణ్యమైన కాలం. అయినా అప్పుల బాధ.

★ **మిథునం:** గ్రహించండి, బహుశా శుభ సమయం రానున్నది. 'గురుని' ఉచ్ఛస్థితి రాగానే సకల సౌకర్యాలు చేకూరగలవు. ఉత్సాహజనకమైన సమయం రానున్నది. మరి యిప్పుడో! యత్న కార్యసిద్ధి. కళాసాహితి రంగాన మేలున్నది. గమనించండి. స్త్రీలకు: అభీష్టసిద్ధి, ఆదాయ వృద్ధి: కుటుంబానందం.

★ **కర్కాటకం:** బరువు బాధ్యతలు ఎరిగి ప్రవర్తించండి. అధికారమందున్న వారి సహాయమున్నది. జాగ్రత్తగా సరిజేసికోండి. రాజకీయాలందు అనుకూలమే, గ్రహింపగలరు. దూర ప్రాంతాల నుండి బంధువులు రానున్నారు. రాశియందున్న 'కేతువు' అపకారి గదా! స్త్రీలకు: నూతన మిత్ర సహాయం, వృత్తియందు పెంపు.

★ **సింహం:** సభా మర్యాద యున్నది. అప్పులుంటే, దీర్ఘంగా యత్నిస్తే, లాభమే. కృషి లోపం చేయరాదని గ్రహించాలి. బంధుమిత్ర సమాగమం, గ్రహించండి. యత్న కార్యసిద్ధి, సభా గౌరవం, ఆరోగ్యమందు మార్పు రానున్నది. బహు జాగ్రత్తగా సంచరించాలి. వ్యయ 'కేతువు' అపకారి. స్త్రీలకు: ఆదాయ వృద్ధి, కుటుంబానందం, ఏదో అనుకూల మార్పు కుటుంబమందు.

★ **కన్య:** విద్యావేత్తల సహాయమున్నది. రాజకీయ రంగాన మీ ప్రతిభ రాణింపునకు రానున్నది. శ్రమ అనక తిరిగి తిరిగి మీకు అందవలసిన పైకం వసూలు కానున్నది. సభా మర్యాద యున్నది. చలనచిత్ర రంగాన, కళా సాహితీ రంగాన శ్రమించు వారికి అనుకూలం. స్త్రీలకు: ప్రతిష్ఠాకరమైన దినాలుగా భావించాలి. 20 తా. నుండే ప్రారంభమయినాయి.

★ **తుల:** రాజకీయ రంగానుకూలత. ధన విషయంగా ఏ లోపం రాదు. దూర ప్రాంతాల నుండి బంధువులు రానున్నారు. సభా రంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది. వారాంతాన లేనిపోని తగాదాలు రావచ్చు. ఒకవేళ యిరుగు పొరుగు తగాదాలు రావచ్చు. స్త్రీలకు: వృత్తియందు పెంపు, నూతన మిత్రానుకూలం.

★ **వృశ్చికం:** అభిమానించే వారున్నారు. మీ ఆదాయం అభివృద్ధినందనున్నది. రాజకీయవాదుల పరిచయం లాభదాయకం. యత్న కార్యసిద్ధి, కొందరకు చిత్ర నిర్మాణావకాశం. రాజకీయంగా అనుకూలత గల వారం. స్త్రీలకు: శుభదాయకం. ప్రసిద్ధుల సహవాసం, గ్రహించండి.

★ **ధనుస్సు:** కళారంగాన సదవకాశాలు రానున్నవి, బహు దూరం వెళ్ళవలసిన అగత్యం ఏర్పడనున్నది. వృత్తియందు పెంపు, ఉద్యోగస్తులకు, పత్రికారంగాన పని చేయు ఈ రాశి స్త్రీ పురుషాదులకు మేలు. స్త్రీలకు: ఆరోగ్య వృద్ధి, అభిమానించు వారున్నారు, గ్రహించండి.

★ **మకరం:** రాశియందున్న 'శని, రాహు' గ్రహాలు ఏ విధంగా మేలు చేయరు. ఒక వేళ 'గురుగ్రహం' క్రమంగా అనుకూలించనున్నారు. 'రవి' సకల రీతుల యోగదాయకుడు కానున్నాడు. 'మూర్తి' బాగుండుటచే ఒకటి రెండు గ్రహాలు అనుకూలించనున్నది. స్త్రీలకు: వృత్తియందు అనుకూలం, గ్రహించాలి.

★ **కుంభం:** ప్రతిభకు రాణింపు, గుర్తింపు, పదిమందిలో ప్రసిద్ధి, నూతన వ్యక్తుల పరిచయం, రాజకీయ రంగాభివృద్ధి, బంధువర్గానుకూలత, సుఖశాంతులు, ఆనందం, కళాగంగాన సదవకాశాలు కొందరకు. స్త్రీలకు; వయసు మీరినవారు ఆరోగ్యరీత్యా జాగ్రత్త పడవలె. దాదాపు 7 1/2 సం. 'శని బాధ' చవిచూడనున్నారు.

★ **మీనం:** క్రమంగా 'గురు' గ్రహానుకూలత, 'రవి, బుధ, శుక్ర' గ్రహాల అనుకూలత గ్రహింపనున్నారు 'మీనరాశి' జాతకులకు విశిష్ట సమయం. ప్రజ్ఞావంతుల పరిచయం ఏర్పడుతుంది. ఇరుగు పొరుగువారి సహాయమున్నది. స్త్రీలకు: కళా సాహితీ రంగానుకూలత, ధనవసతి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

వినోదామృతం



వినోద్‌ఖన్నా కోసం నిర్మాతలు వెతుక్కో వలసిన అవసరం ఏర్పడుతోందట. వెతగ్గా వెతగ్గా చివరికి అమృతాసింగ్ యింట్లో దొరుకుతున్నాడు. 'వినోదామృతం'లో తేలిపోతున్న వినోద్‌ను డిస్టర్బ్ చేస్తే ఎలావస్తాడు? అయినా ప్రయత్నిద్దామని నిర్మాతలు ఫోను చేస్తే నేనిక్కడ వున్నాను. మీరెక్కడున్నారని తిరిగి వాళ్ళనే ప్రశ్నిస్తున్నాడట. వాళ్ళు కూడా తన మాదిరే వుంటారన్న వుద్దేశ్యంతో కాబోలు!



సీరియల్ ద్రౌపది

ప్రయాగ రామకృష్ణ



(గత సంచిక తరువాయి)

చివరివారం

మొదట గంగాతీరానికి వెళ్ళారు పాండవులు. అక్కడ నుంచి తూర్పుముఖంగా నడిచారు. యోగ బలంతో నదుల్నీ, పర్వతాల్నీ, ఘోరారణ్యాల్నీ దాటుకుంటూ తూర్పు సముద్రతీరం చేరారు.

అక్కడ వున్నట్టుండి దిక్కుల్నీ, ఆకాశం నిండేటంతటి పెద్ద వెలుగు చుట్టూ ఆవరించి వాళ్లను భయపెట్టింది.

ద్రౌపది వణికిపోతూ కళ్ళు మూసుకుంది.

అర్జునుడు చప్పున ఒక చేత్తో ధనుస్సు తీసుకుని మరో చేత్తో ద్రౌపదిని దగ్గరకు తీసుకున్నాడు.

ఇంతలో నిశ్శబ్దాన్ని చీలుస్తూ పెద్ద గొంతుతో 'అర్జునా! నేను అగ్నిని. భరించడానికి భారమవుతున్న ఈ వెలుగు నాదే. స్వర్గారోహణం చేస్తూ కూడా గాండీవం వదిలిపెట్టలేదు నువ్వు. దేవకార్యం కోసం వరుణ దేవుణ్ణి అడిగి తెచ్చి ఇచ్చాను నీకది. దానితో పని అయిపోయింది. మళ్లీ ఆయనకు ఇచ్చెయ్యాలి నేను' అన్నాడు.

అర్జునుడు గాండీవాన్ని తదేకంగా చూస్తూ చాలాసేపు వుండిపోయి నెమ్మదిగా తలెత్తాడు. ఆయన కళ్ల నిండుగా నీళ్లున్నాయి. గాండీవాన్ని రెండు కళ్లకూ అద్దుకుని సముద్రంలోకి విసిరేశాడు.

ద్రౌపది అతన్ని చూసి గాద్గదికమైన స్వరంతో "దేనిమీదా వ్యామోహం పెంచుకోవడం మంచిదికాదు నేస్తం. ఎవరికి ఎవరూ ఏమీ కారన్న సత్యం నీకింకా బోధపడనందుకు విచారంగా వుంది. నిన్ను కన్నతల్లీ, నువు కనిపెంచిన బిడ్డల్నీ, నీ బంధుమిత్రులే పోయాక ధనుస్సుల్నీ, గాండీవాల్నీ వుండి మాత్రం ప్రయోజనమేమిటి?" అంది.

అర్జునుడు మాట్లాడలేదు.

తలెత్తి చూసేసరికి అప్పుడే అన్నలిద్దరూ దక్షిణంగా ఆమడదూరం వెళ్ళారు.

అర్జునుడు వడివడిగా అడుగులు వేశాడు.

ద్రౌపది అర్జునుడితోపాటు నడవలేకపోతోంది. రొప్పుతూ అడుగులు వేస్తోంది. కొంచెం దూరం నడిచాక "నీకు తెలుసా విజయా- కేవలం నిన్ను దక్కించుకోవడానికే, అమాయకంగా మీ అమ్మ తన కొడుకులయిదుగురికీ నేను భార్యను కావాలన్నా ఒప్పుకున్నాను. కాని నేను ఒప్పుకోడానికి ముందే నా ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా మూర్ఖంగా మీ అయిదుగురూ నన్ను పంచుకోవాలనుకున్నారు. మిమ్మల్ని మందలించడానికి బదులు ఇదంతా విధి నిర్ణయమని వ్యాసుడు తీర్పు చెప్పాడు. నన్ను కన్న నా తండ్రి అదంతా నిజమే అనుకుని నేనేదో దేవకార్యం సఫలం చెయ్యడం కోసం ఉద్భవించిన మహనీయ మూర్తినని భ్రమసి నా గొంతు కోశాడు. నిజం చెప్పు అర్జునా - పంతుల ప్రకారం అయిదుగురితో కాపురం చెయ్యడం ఏ ఆడదానికైనా సహజమంటావా? సహజంకాని ఈ బాధ్యత తెచ్చిపెట్టే మానసిక సమస్యలతోపాటు మీ పెద్దన్నగారు తన రాజ్యమేదో తను చూసుకోకుండా మితిమీరిన మంచి తనానికిపోయి రకరకాల ఉచ్చులు బిగించారు నా కంఠానికి. నీ కోసమే పుట్టి, నీ కోసమే కలలుకని, నిన్ను రప్పించుకోవటం కోసమే స్వయంవరాన్నీ, మత్స్యయంత్రాన్నీ ఏర్పాటు చేసుకుంటే నీతోపాటు నీ అన్నల్నీ తమ్ముళ్ళ్నీ కూడా నన్ను బలవంతంగా చుట్టేసుకున్నారు. లోకంలో వున్న దురదృష్టవంతులందరిలోకీ దురదృష్టవంతురాల్ని కదూ నేను....." అర్జునుడు వింటూ నిలబడ్డాడు.

ఆలోచించిన కొద్దీ ద్రౌపది చెప్పేదంతా నిజమనిపిస్తోంది.

అతని కళ్లు అశ్రుపూరితాలయ్యాయి. 'నా కోసం ఇంత పెద్ద త్యాగం ఎందుకు చేశావు ద్రౌపదీ....' అని అడగాలనుకున్నాడు. దుఃఖంతో గొంతు పూడుకుపో



ఇంతవరకూ సాగినకథ - 36: కురుక్షేత్ర సంగ్రామానంతరం హస్తినలో ధర్మరాజు పట్టాభిషేకం జరుగుతుంది. కృష్ణుడి సలహాపై ధర్మరాజు అశ్వమేధ యాగం చేస్తాడు. అశ్వత్థామ శాప కారణంగా ఉత్తరకు జన్మించిన మృత కుమారుడికి కృష్ణుడు ప్రాణం పోస్తాడు. సతీసమేతంగా అడవులకేగిన ధృతరాష్ట్రుడు, కుంతీ స్వర్గస్థులవుతారు. పరీక్షితుడికి పట్టాభిషేకం చేసి పాండవులు మహాప్రస్థానాన్ని స్వీకరించేందుకు పయనమవుతారు.

యింది.

అర్జునుడు మాట్లాడకపోయే సరికి, ద్రౌపదే "ప్రేమించే ఆడదాని మనసు చాలా ఇరుకు అర్జునా! అందులో ఒక్కడికే చోటు వుంటుంది. అలాంటిది ఒక్కరి చోటులో అయిదుగుర్ని ఇముడ్చుకున్నాను. అయిదు రకాల దాహాలను తీర్చాను. ఇంతచేసినా ప్రతిఫలంగా మీరు నాకేమిచ్చారు? ధృతరాష్ట్రుడి కొలువులో అవమానం, అరణ్యవాసం, అజ్ఞాత బ్రతుకు, సుధేష్ణకు ఊడిగం చెయ్యడం, కడుపునపుట్టిన కొడుకు లైదు గురూ కూలిపోవడం...." అంటూ అరచేతుల్లో ముఖం దాచుకుని పెద్దగా ఏడ్చింది.

వెక్కిళ్ళ మధ్యే 'కొంతమంది వ్యక్తుల వల్ల కొందరి జీవితాలు ఆహ్లాదకరమవుతాయి. అలాగే నా చిన్ని బ్రతుకు నీవల్ల సుమధుర మవుతుందనుకున్నాను. కానీ నా ఆశ పేరాశ అయింది. నా ఆశ అడియాస అయింది' అంది.

అర్జునుడుకి ద్రౌపదిని చూస్తుంటే పిచ్చెక్కేలా వుంది. తలవంచుకుని ముందుకు కదిలాడు. దక్షిణ సముద్ర తీరంనుంచి పడమరవైపు మళ్ళారంతా. అక్కడ నుంచి ఉత్తరంగా తిరిగారు. ఆ తరువాత ద్వారకా నగరం చేరువగా

రు. 1000/-ల బహుమతులు గెలవండి!

ద్రౌపది వ్యాసరచన పోటీ

వ్యాసాలలో ఉత్తమమైన వాటికి
1) బ్రీఫ్‌కేసు 2) చిన్నకామెరా 3) గోడగడియారం 4) ట్రాన్సిస్టర్ రేడియో, మరికొన్ని చిన్న బహుమతులు ఉంటాయి!

ప్రయాగ రామకృష్ణ సీరియల్ 'ద్రౌపది' వ్యాసరచన పోటీ-1 (9-2-'90, 16-2-'90 సంచికలలో), వ్యాసరచన పోటీ-2 (23-2-'90, 2-3-'90 సంచికలలో) ప్రకటించిన విధముగా నాలుగు ప్రశ్నలు చదివి వెంటనే ఏ రెండు ప్రశ్నలకైనా జవాబు వ్రాసి కూపన్ నెంబర్-1 కూపన్ నెంబర్-2 రెండు జత చేసి ద్రౌపది వ్యాసరచన పోటీ, ఎడిటర్ , ఆంధ్రసచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3కి 12-5-'90 తేదీ లోపల చేరేలా పంపండి. ఇతర వివరాలకు 6-4-'90 సంచిక తిరగేయండి.

బహుమతుల సమర్పణ, నాగేశ్వరి పబ్లికేషన్స్, విజయవాడ-2 వారు-

ఎడిటర్

ద్రౌపది

వెళ్ళి, అక్కడనుంచి హిమవత్ పర్వతాన్ని చేరారు. అటు తరువాత ఎన్నో అడవులు, భూములూ, నదులూ, పర్వతాలూ దాటారు. తిన్నగా మేరు పర్వతం దగ్గరకు వెళ్లారు అంతే.

పాంచాల పుత్రిక నేలకూలింది.

'అన్నయ్యా! కృష్ణ పడిపోయింది' పెద్దగా అరిచాడు భీముడు.

'పడనీ' నిర్లిప్తంగా అన్నాడు ధర్మరాజు.

'అదేమిటి? తన అయిదుగురు భర్తల్లోకి పెద్దవాడివి నువ్వు నిలబడి ఎందుకిలా జరిగిందో విచారించే కనీస మానవత్వం కూడా లేకుండా పోయిందా నీకు' అని అడిగాడు భీముడు.

'అర్జునుడంటేనే ఇష్టం తనకు. ఆ పక్షపాత బుద్ధివల్లే ఆవిడ సుకృతాలు ఫలించలేదు' అని వెనక్కు తిరగకుండా ముందుకు సాగిపోయాడు ధర్మరాజు. భీముడు వప్పుకోనట్టు 'అయితేమాత్రం- మనిషికి ఒక్క మంచి తనమే కాదన్నయ్యా ఎదుటి వాళ్ల కష్టాలు చూసి కన్నీరు కార్చే దివ్యత్వం కూడా ఉండాలి' అన్నాడు.


'మరైతే నువ్వు నా వెనక రాకు' నడుస్తూనే అన్నాడు. అందుకు సమాధానం లేదు.

సమాధానం లేదని ధర్మరాజు వెనక్కి తిరిగి చూడలేదు.

ద్రౌపది జీవన విషాదం ధర్మరాజుకు అర్థమైతేగా నిలబడి రెండు కన్నీటి చుక్కలు వదలడానికి.

(అయిపోయింది)

సాహితీ పజిల్ — గెల్చుకోండి రు. 200



అంధ్రసచిత్రవారపత్రిక

పంపినవారి పేరు.......................................

పూర్తి చిరునామా.......................................

....పిన్ కోడ్.............

గళ్లనుడికట్టు-28

ఆధారాలు

నిలువు

1 అమ్మమ్మను సంస్కృతంలో పిలవండి

2 వెదురు విడనాడుట చాలా మంచిది

3 ఈయన తెనుగు హాస్యానికి సాక్షి

4 రంజన వెడితే విభక్తి తగిలించండి

7 జీవితం ఇలాంటిదే

9 మొయ్యరా విప్పు తెరగబడితే చిన్నేమిటి పెద్దేమిటి

10 పేనుకు పెత్తనం ఇస్తే తలంతా కొరికింది

11 ఈ మధ్య ప్రతివాడు దబాయించటం నేర్చుకున్నాడు

12 భారతవీరుల మగటిమి చూస్తున్నారుగదా

13 నీరాజనాలలో ధాన్యం

అడ్డం

1 బుద్ధుని కడుపార గన్నతల్లి.

3 ఒడ్డులేనివారం సముద్రం

5 నారింజను ఇలాకూడ అంటారు.

6 ఘటోత్కచుడి మామ

8 అల్లాటప్పా కాదు టీక తాత్పర్యం.

10 దేముడికి తగ్గ పెద్ద ఆయుధం.

12 వాల్మీకి ఇలా జపం చేశాడు

14 అద్దెను ఇలా అంటారు

15 ఈ మాట వ్రాసి పజిల్ ముగించండి

16 వేదవాక్కులు అమృతపు చినుకులు

ఆధారాలున్నాయి. నుడి కట్టు గళ్లు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి. ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు. 200/-లు బహుమతి లభిస్తుంది-ఒకరి కన్నా ఎక్కువ మంది కరెక్టు ఆన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే.

-ఎడిటర్

ముగింపు తేదీ : 30-4-90

-కూర్పు: పింగళి వి. కృష్ణారావు

గళ్లనుడికట్టు-26 ఫలితాలు-బహుమతులు

వందలాది మంది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు. వారందరికీ మా అభినందనలు! అయితే సరైన సమాధానం **ఏడుగురు** మాత్రం పంపగలిగారు. బహుమతి మొత్తం రు. 200 లను ఈ ఏడుగురికి పంచివేశాము. రు. 29 ల చొప్పున వీరికి త్వరలో నగదు రూపంలో పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి. పజిల్ ఒకరు ఎన్ని కూపన్‌లైనా పంపవచ్చు. కాని ఒక్క బహుమతికే అర్హులు. తెల్లకాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు. పత్రికలో కూపన్‌నే నింపి పంపాలి. మీరు పంపిన జవాబులు మావద్దగల సీలుచేసిన జవాబుకు సరిపోవాలి.

- ఎడిటర్.

■	1 కౌ	శి	2 సం	■	3 రా	బం	4 దు	■
■	మా	■	ధ	■	ణు	■	గ్ధ	■
5 సు	గ	■	6 కం	7 దు	లు	■	8 శ	9 చి
ని	■	■	■	మ్మ	■	■	■	ల
10 మాం	గ్జా	ల	ము	■	11 ప	సి	రి	క
జ్ఞ	■	■	■	12 కం	■	■	■	మ
13 క్షాం	14 హా	■	15 అ	ప	16 ర	■	17 క్రీ	ర్తి
■	రా	■	ర	■	ధాం	■	ర	■
■	18 హి	ర	ణ్యం	■	19 గం	డ	ము	■

సరైన జవాబులు పంపినవారి పేర్లు:

టి. వాణిశ్రీ (గుర్తూరు), వి. లక్ష్మీవెంకటరమణ (వరంగల్), జి. పుల్లప్ప (చాగలమర్రి), వింజమూరి సుబ్బలక్ష్మి (వరంగల్), టి. వి. కృష్ణయ్య (గుర్తూరు), టి. రఘు (కాజీపేట), హెచ్.ఎం.పి. సోమనాధశాస్త్రి (పెనికేరు).

మాకూ ఒక మనసున్నాది

రోజూ నాకు బోల్డంతమంది ఆడోళ్లు కన్పిస్తారు. ఆళ్లని సూత్తుంటే నాకు బలే ఇదైపోద్ది. ఆ ఇది కూడా రకరకాలుగా ఉంటాది. ఆళ్ల వొయుసునిబట్టి, అందాన్నిబట్టి, ఏసుకున్న బట్టల్ని బట్టి, ఒంటి రంగునిబట్టి, కొన్నిసార్లు బయటికి కన్పించే ఒళ్లునిబట్టి... రకరకాలుగా అయిపోద్ది నాకు. కొంతమందిని సూత్తుంటే ఇకారంగా ఖూడా ఉంటాది, అది వేరే ఇసయం!

ఇరవయ్యేళ్ల అందమైనఅమ్మాయి అందంగా, సంసార పచ్చంగా సీర కట్టుకొని హమ్సలాగా నడిచెల్తుంటే... నేనో పాతికేళ్ల అందమైన అబ్బాయినై ఫుల్ సేతుల చొక్కా ఫాంటు లోపల పెట్టుకొని, తోలు బెల్టు పెట్టుకొని ఆ అమ్మాయి ప్రక్కనే ఆ అమ్మాయి లాగే అందంగా నవ్వుతూ నడవాలన్పిస్తాది.

కొత్తగా పెళ్లైన జంట మోటారు సైకిలు మీద ఎల్లడం కన్పిస్తే ఆ ముందు కూకున్న ఆతగాడిని నేనే అయ్యి మోటారు సైకిల్ని అంతకంటె జోరుగా పోనివ్వాలన్పిస్తాది.


అనుకోడం తప్పగా ఉంటాదేమోగానీ... లుంగీల్లాంటివి, బనీనుల్లాంటివి ఏసుకొని ఏపుగా ఎదిగిన ఆడపిల్లలు ఎత్తు చెప్పలేసుకొని... అందులోనూ లోపలేమీ ఏసుకోకుండా జోరుగా నడుత్తా ఉంటే ఎగిరెగిరి పడే గుండె లకేసి నా చూపు పడినప్పుడు నా గుండె అదోలాగా అయిపోద్ది, చిరాకూ కలుగుద్ది !

కొంతమందైతే చక్కని చీరే కట్టుకుంటారుగానీ ఆడది పైట ఎందుకేసుకుంటుందో సరిగ్గా అందుకు కానట్టు ఏసుకుంటారు. పైగా పొట్ట, బొడ్డు కన్పించేలాగ చీరని... వీపంతా కన్పించేలాగ రవికనీ ఏసుకొని ఎల్లిపోయే ఆడోల్లని సూత్తున్నప్పుడు మాత్రం ముందు మనసు అదోలా అయిపోయి నా పని గొడవే మర్చిపోయినా తర్వాత నాలో నేనే గొణుక్కుంటాను.

అయినా నన్ను, నా ఆలోచనల్ని పట్టించుకొనే వొళ్ళెవర్లే?

డిగ్గిరీలు, డాక్టరుకోర్సులు సదివే అమ్మాయిలు... ఆల్లని సూత్తే నాకు ముచ్చటేస్తాది.

మరి కొంతమంది కన్పిస్తారు నాకు...



కోరుకొండ సత్యానంద

మమ్మీ అనో, అమ్మా అనో పిలిచే వరకూ ఆ మొదటావిద రెండో ఆవిడకు అమ్మవుతుందని పోల్చుకోలేను ఆవిడ ఏసుకున్న ఏసం చూసి.

ఏమైనా అల్లందరూ నా కంటే ఎంతో... ఎంతో అదరుష్టమంతులు. తింటారు, తిరుగుతారు, నవ్వుతారు, తుళ్ళుతారు.. కష్టాలున్నా అయ్యన్నీ ఒకెత్తు, వాళ్లకున్న జీవితం ఒకెత్తు.

నేనూ తింటాను, తిరుగుతాను... కానీ నా బతుకో? కుక్కబతుకు! అమ్మో, అలా అంటే కుక్కలకి కూడా కోపం వస్తాదేమో? ఎందుకంటే మనిషి కన్నా ముందు సంద్ర మండలానికి ఎల్లింది కుక్కేనంట కదా? (నా సిన్నప్పుడు ఎవురో అనుకుంటుంటే ఇన్నానండి!)

నిజానికి నేనసలు ఆల్లెవరి కంటిలోనూ పడనేమో? పడినా ఆల్లు నన్నసలు మనిసిలాగా సూత్తారా? నేనూ ఆల్లని మనుసుల్లాగా సూడను, దేవతల్లాగా సూత్తాను.. మనసు మాత్రం ఉంది కాబట్టి నా ఆలోచనలు, ఊహలు ఎక్కడెక్కడికో ఎల్లిపోతాయి. అయినా అంటులో ఒక్కటి కూడా జరగదు.

కొంతమంది సక్కని అమ్మాయిల్ని సూస్తుంటే నాకు ఏడుపొచ్చేస్తాది... అలాంటి అమ్మాయికి మొగుడ్నై బతుకుని బంగారంలాగా ఈడ్చే అదురుష్టం ఈ జన్మకి లేదని కుళ్ళి కుళ్ళి ఏడుత్తుంటాను. ఒక్కో రాతిరైతే కంటి మీద కునుకే ఉండదు. ఎంతేడిసినా నా బతుకు బంగారం ఎట్టా అవ్వుద్ది? ఒక్కోసారైతే అందరూ నాలాగా అయిపోతే ఎంత బాగుణ్ను అని అన్పిస్తాది... ఛ ఛ... అలా అయితే ఈ భూమ్మీద ఉండేది కన్నీళ్ళే కదా? అని మళ్లీ నేనే అనుకుంటాను.

ఒక్కోసారి సచ్చిపోదామన్పిస్తాది. కానీ ఎందుకో అంత ధైర్యం సేయలేకపోయానెప్పుడూ!

తన అందంతో నన్ను మురిపించే అమ్మాయి నాకు దొరక్కపోయినా, దొరకదని తెలిసినా... నేనంటే అభిమానం సూపించే 'మంగ' తోడే నాకు కన్పించే అందమైన అమ్మాయిల తోడు అని సరిపెట్టుకుంటాను.

* * *

రోజూ నాకు బోల్డంత మంది మగోళ్లు కన్పిస్తారు. ఆల్లని సూత్తుంటే నాకు బలే ఇదైపోద్ది. ఆ ఇది కూడా రకరకాలుగా ఉంటాది. ఆల్ల వొయసునిబట్టి, రంగుని బట్టి, నడకని బట్టి, దర్జానిబట్టి రకరకాలుగా అన్పిస్తాది నాకు. కొంతమందిని సూత్తుంటే ఇకారంగా కూడా ఉంటాది, అదివేరే ఇసయం!

పాతికేళ్ల అందమైన అబ్బాయి ఒక్కడే షీవిగా నడిచెల్లిపోతుంటే... నేనో ఇరవయ్యేళ్ళ నాజూకైన అమ్మాయినై... గులాబీ రంగు చీర, అదేరంగు రవిక, చీర కుచ్చిళ్లు చక్కగా పెట్టుకొని అతని చేయి పట్టుకొని నవ్వుతూ మాట్లాడుతూ నడవాలని అన్పిస్తాది...

కొత్తగా పెళ్లైన జంట స్కూటరు మీద ఎల్లడం కనిపిస్తే నేను ఎనక కూర్చున్న అమ్మాయినై అతని నడుం చుట్టూ ఒక చేయి వేసి దర్జాగా ఎల్లాలన్పిస్తాది.

కొంతమంది మగాళ్ళు దొరికిందంతా తినేస్తారేమో మరి, పొట్ట ముందుకు పెంచేసి నడవలేక నడవలేక నడుస్తారు. పైగా చొక్కాని పాంటు లోపల పెట్టి తనేదో పెద్ద అందగాడిలాగా రోడ్డుమీద ఎల్లిపోయే అమ్మాయిలకేసి మిర్రిమిర్రి చూస్తారు.

తాగుబోతులు, తిరుగుబోతులు.. అలాంటి మగోళ్లని చూస్తే చిరాకేసినా చక్కగా, అందంగా, పొడవుకి తగ్గ ఒళ్లు, ఒంటికి నప్పే బట్టలు ఏసుకునే కుర్రోళ్లని చూస్తుంటే నా మనసు అదోలా అయిపోద్ది.

ఏమైనా ఆళ్లందరూ అదురుష్టమంతులు. సినిమా హీరోల్లా ఉన్నా, తాగుబోతులైనా, తిరుగుబోతులైనా ఆళ్ళ జన్మలు ఏనాడో పెట్టి పుట్టేయి. అందుకే లోకంలో అందాన్ని చూసి ఆనందిస్తున్నారు, సుకాలు అనుభవిస్తున్నారు.

ఒక్కో వయసులో ఉన్న అబ్బాయిని చూస్తే నాకు ఏడుపొచ్చేస్తాది. అలాంటి అబ్బాయికి పెళ్లాన్నై బతుకుని బంగారంలాగా ఈడ్చే అదురుష్టం ఈ జన్మకి లేదని కుళ్లి కుళ్లి ఏడుస్తుంటాను. ఒక్కో రాతిరైతే కంటి మీద కునుకే ఉండదు. ఎంతేడిసినా నా బతుకు బంగారం ఎట్టా అవ్వుద్ది? ఒక్కోసారైతే మనుషులందరికీ నాలాగే అయిపోతే ఎంత బాగుణ్ను అనుకుంటాను పాపిష్టిదాన్ని.. మళ్లీ నాకే అన్పిస్తాది, అందరూ నాలాగే ఉంటే ఈ లోకంలో ఉండేది కన్నీళ్ళే కదా అని!

ఇలాంటి బతుకు బతకడం కంటే సచ్చిపోతేనే మంచిదని సానాసార్లు అనుకున్నాను గానీ ఎప్పుడూ సచ్చిపోలేకపోయాను.

అందగాడైన మగోడు నాకు మొగుడుగా రాకపోయినా, రాడని తెలిసినా... నేనంటే ఎంతో ఇదైపోయే 'సూరి'గాడి తోడే నేను చూసే అందమైన అబ్బాయిల తోడని సరిపెట్టుకుంటాను. సరిపెట్టుకోకపోతే అంతకంటే నేను చేయగలిగింది ఏముంది?

ఇంతలో ఇంత, ఇదైనా ఏనాడో చేసుకున్న పుణ్యమే! కాకపోతే 'పెద్ద రోగం' వొచ్చి మొండివైపోయిన చేతుల్తో అడుక్కుంటున్న నాకు అదే రోగంతో కాళ్ళు మొండిదేరిపోయి చక్రాల చెక్కబండిలో అడుక్కుంటున్న సూరిగాడి తోడైనా దొరక్కపోయి ఉంటే ఏ తోడూలేక నేనేమైపోయేదాన్నో!? ●

ఆంధ్రసచిత్ర వారపత్రిక 30-3-90 సంచికను (82 సంవత్సరాల చిరజవ్వని) చాలా అందంగా (పేపరు, ముద్రణతో సహా) ఆలోచనాత్మకంగా తీర్చి దిద్దిన మీ సంపాదకీయ ప్రతిభకు నా సుమాంజలులు. అమెరికాలోని ఆంధ్రులు మాతృ రాష్ట్రాన్ని మరువకుండా, తెలుగున వికసిస్తున్న వెలుగు దివ్వెలకు ఇన్సెంటివ్ పురస్కారాలందిస్తున్న తీరు కడు ప్రశంసనీయం. "మమ్మీ" "డాడీ" సంస్కృతి వైపు మొగ్గు చూపుతున్న మనం ఎటుపోతున్నామో ఒకసారి ఆత్మావలోకనం చేసుకోవడం మంచిది.

"తేట నీటి లాంటివాడు,
నికార్సయిన తెలుగు వాడు!
ఏ పాత్రలో పోసిన
ఆరూపం దాల్చును వాడు"

అన్న అపప్రథను అమెరికా ఆంధ్రులు పూర్వ పక్షం చేస్తుంటే, తెలుగు గడ్డ నడిబొడ్డున మనం "మమ్మీ, డాడీ" సంస్కృతికి దాసోహ మనడం ఎంతవరకు సమంజసం.

–పులిచేరి రామమోహనరావు, విజయవాడ.

కార్డు చాలక....

'అనితారాజ్' ముఖచిత్రం (30-3-90)తో వెలువడిన మా(మీ) పత్రిక చూసిన తర్వాత కార్డు సరిపోదని అనిపించి, ఈ ఇన్‌లాండ్ లెటర్ ద్వారా నా అభిప్రాయం వ్రాస్తున్నాను.

శ్రీ వీరాజీగారి ఎడిటోరియల్ ప్రతివారం ఎంతో బాధ్యతాయుతంగా సాహితీ ప్రియులు మెచ్చుకునే విధంగా చక్కగా ఉంటుంది. ఈ వారం నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'బడ్జెట్' గురించి చాలా వివరంగా ఎన్నో విషయాలు తెలిపారు. ప్రతి పాఠకుడు చదవ వలసింది తెలుసుకునే విధంగా ఉంది.

శీర్షికలెన్నో ఉండి పాఠకులు పాల్గొనే విధంగా చేస్తున్న ఎడిటర్‌గార్కి నా సాహితీ నమస్సులు

వీక్లీ పోస్ట్

(4 వ పేజీ తరువాయి)

తప్పనిసరిగా తెలపవలసిన విధిగా భావిస్తున్నాను. డా. కొత్త రవీంద్రబాబుగారి 'హల్లో డాక్టర్! నేనేం చెయ్యాలి?' ఈ వీక్లీకి ఆయువుపట్టులా ఉంది, విజ్ఞానదాయకంగా ఉంది.

పర్యావరణ మంత్రిగా ఉంటూ వన్య ప్రాణుల ప్రాణాలు కాపాడటం కోసం ఎంతో కృషి సల్పుతున్న, చివరకు ప్రధాని సింగ్ గారి టోపీ కూడా మార్పించిన శ్రీమతి మేనకా గాంధీగారు అభినందనీయులు. ఇక పోతే టానా, పత్రిక పోటీల్లో పాల్గొని గెలుపొందిన కథలు, కవితలు ప్రతివారం బాగుంటున్నాయి. ఇలాంటి పోటీలు అప్పుడప్పుడు తప్పనిసరిగా ఉండి తీరాలి. "యువతా! కవితా!" శీర్షిక పత్రికకే హైలెట్. ఎందరో యువ కవులు పాల్గొనే శీర్షిక ఇది. న్యాయ చట్టం గురించి న్యాయవాది శ్రీ బి. భాస్కరరావుగారు వెలుబుచ్చుతున్న ఇస్తున్న న్యాయానికి థాంక్స్. "టిట్‌ఫర్ టాట్"ఫన్నీ శీర్షిక. సినిమా – వారఫలం– వీక్లీ పోస్టులకు మీరిస్తున్న ప్రాధాన్యత అభినందనీయం.

-పి. వెంకటాచారి, బోడుప్పల్

మీ జి. కె. ఎంత? జవాబులు

(1) మైఖేల్ కాలిన్స్. మొట్ట మొదటిసారి చంద్రునిమీద అడుగు పెట్టిన యిద్దరు అమెరికన్‌లతో పాటు వెళ్ళిన మూడవ వ్యక్తి.
(2) 1911 సంవత్సరం డిశంబర్ 27వ తేదీన కలకత్తా సమావేశంలో.
(3) భాను అతయా
(4) పి. కె. అయ్యంగార్
(5) ప్రముఖ శాస్త్రవేత్త మేడమ్ క్యూరీ
(6) సిమ్లా
(7) అంగారకుడు
(8) హైదరాబాద్
(9) మోనోపలీస్ అండ్ రిస్ట్రిక్టివ్ ట్రేడ్ ప్రాక్టీసెస్ కమిషన్.
(10) జూలై 4

కాలం

ఉగాది సంచికలో శ్రీ భాగవతుల సుబ్రహ్మణ్యంగా రందించిన గడియారాలు మారుతున్నాయి కాని కాలం మారడం లేదు శీర్షిక గమ్మత్తుగా వుంది. చరిత్రతో పాటు వివిధ గడియారాలు చూసే భాగ్యం కల్గింది.

-బాలు, నారాయణపేట

"యూ షటప్"

సూపర్ హీరో సీరియల్ నూతన శైలిలో సూపర్ స్పీడ్‌గా సాగుతుంది. పత్రిక చేతిలోకి [illegible] గబగబా పేజీలు తిరగేసి ముందుగా ఈ సీ[illegible] చదువుతాను. ఈ సీరియల్ చదువుతున్నంతసే[illegible] పాఠకులందరూ నాలాగే ఉత్కంఠకు గు[illegible] అవుతారనిపిస్తుంది. పత్రికకు ఇది మరో [illegible] సీరియల్ అయింది. రచయిత్రికి, హృదయాభినందనలు. కథలన్నీ సంతరించుకుంటున్నాయి. ఈవారం నయవంచన, బహుమతి పొందిన [illegible] కథలు బావున్నాయి.

అనపర్తి రాంబ[illegible]

కథలు

30-3-90 సంచికలోని స్త్రీ నైజం కవిత [illegible]ంది. అంతే స్త్రీకి ఎవరో ఒకరు అండగా వుండవలసిందే. తను తన కోసం కాక, తన[illegible] జీవిస్తున్న స్త్రీని మన సమాజం ఒక ఆదర్శ మహిళగా, ఒక ఉదాత్త చరితగా ఆదరించిననాడు మన సమాజం సమ సమాజ నిర్మాణం వైపు దూసుకు వెళ్లటం ఖాయం!

కుమారి కుంతల,

న్యాయ చట్టం

మీ(మా) అభిమాన పత్రికలో న్యాయ[illegible] శీర్షికకు పాఠకులు పంపేందుకు [illegible] కూపన్‌లో ప్రశ్నకి ఒక [illegible] ప్రచురిస్తున్నారు. పెద్ద ప్రశ్న రా[illegible] ఉండేట్టు కూపన్ ప్రచురిస్తే బా[illegible] అభిప్రాయం. విభిన్న తరహా [illegible] శీర్షికలతో ప్రతివారం పాఠ[illegible] అలరిస్తున్న మా అభిమా[illegible] అభివృద్ధిలోకి పరుగుతీయాలని [illegible]....

మీ(మా) ఆంధ్రసచిత్ర వారపత్రిక రెగ్యులర్ పాఠకులు శ్రీమతి చే ట్రోలు నాగరంజని, పెయ్యేటి చాముండేశ్వరి,ఒంగోలు.

(కూపన్‌లో ప్రశ్న రాయకూడదు వేరే రాయాలి. –ఎడి)

Editorial Adviser: *S. RADHAKRISHNA*, Editor: *VEERAJI*,
Printed and Published by *S. NAGESWARARAO* for Nageswara Rao Estates Ltd.,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003.
Phones: Editorial: 75667, Business: 61247, 61248.


పుట్టింట కలల పంట
మెట్టింట వలపుల జంట
కట్టింది సరితా చీరంట
SARITA®
FABRICS
BOMBAY-1
SAREES, DRESS MATERIALS, PUNJABI SUITS, 100% POLYESTER DHOTIS.
FILMSTAR BHANUPRIYA IN SARITA FABRICS — POONAM SAREE (GALA BORDER)